శ్రీరస్తు.

శ్రీలీలా శుకయోగీంద్ర విరచితంబగు

శ్రీకృష్ణకర్ణామృతము

ఇయ్యది.

వెలగపూడి- వెంగళామాత్య రచితాంధ్ర

పద్యములతోడం జేర్చి టీకాతాత్పర్యసహితంబుగ

—*[*]*—

గుజిలిబజారు నెం ౧౩ అంగట్లోయుండు

బుక్ సెల్లర్ బెంగుళూరు - రత్ననాయకర్ చే

రామానంద ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపం బడియె.

చెన్నపట్టణము.


౧౯౦౫.



శ్రీరామాయనమః.

—(*)—

శ్రీకృష్ణకర్ణామృతము - ప్రథమాశ్వాసము,



క॥ హృద్యానవద్యకిన్నర విద్యాధరవాద్యమానవీణాద్యుతికిన్। ఖద్యోతసమద్యుతిచక్రాద్యాయుధతతికి వేంకటాచలపతికిన్॥

క॥ భండనముఖతాండవితా। ఖండితకోదండచండకాండోద్ధతికిన్। మండలితపిచండగతా। జాండావిష్కృతికి వేంకటాచలపతికిన్॥

క॥ సంభద్ధోస్తంభగదా। స్తంభితమదజృంభమాణ సాంభకధృతికిన్ సంభృతకనకాంబరతటి। దంభోదాకృతికి వేంకటాచలపతికిన్॥

ఉ॥ ఈ సుహనీయమూర్తికి త్రయీగృహపతికి। శేషభూధర స్వామికి దార్క్ష్యగామికి। భుజంగమశాయికి నిష్టదాయికిన్ మామకవాఙ్మరంద రసమాధురికి। న్మదిసొంపునం పుకర్ణామృతమాంధ్రవైఖరిం సమర్పణమొనానరింతు వేడుకన్॥

శ్రీరస్తు-

శ్లో॥ చిన్తామణిర్జయతి సోమగిరిర్గురుర్మే శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపిఞ్ఛమౌళిః। యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః॥ ౧

శా॥ శ్రీచింతామణియోగి సోమగిరియున్ శ్రీకృష్ణదేవుండుం దా। రాచార్యస్థితిం జెందఁదద్వరింగా కల్పాంకురారవిందముల్ మౌళిపై। దాం చంగల్గినవాంఛాచితవయంతం బానలీలన్ శుభ। శ్రీచాతుర్యముతో వరించు జయలక్ష్మీకన్య ప్రౌఢాకృతిన్॥ ౧

టీక॥ చిన్తామణి - చింతామణియను మాత్రము, జయతు - సర్వోత్కర్షముగానుండుగాక - చిన్తామణిః - చింతామణియను వేశ్య, జయతు, చింతామణిః. చింతామణివలెనభీష్టములనిచ్చునట్టి. సోమగిరిః - సోమగిరియను - మే - నాయొక్క - గురుః - ఆచార్యుండు, జయతు, శిక్షాగురుః, శిక్షా - ప్రవృత్తినివృత్తులకు. గురుః - గురుండును, భగవాన్ - ఐశ్వర్యాదిషడ్గుణసంపన్నుండైన, శిఖిపిఞ్ఛమౌళిశ్చ, శిఖిపిఞ్ఛ - నెమలిపురి, మౌళిః శిరస్సునకలిగిన శ్రీకృష్ణస్వామియు. జయతు, యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు, య

తే-ఎవరియొక్క, పాద-పాదములనెడు, కల్పతరుపల్లవశేఖరేషు-కల్పవృక్షముయొక్క
శ్రేష్ఠమయినచిగురుటాకులయందు-జయశ్రీః- జయలక్ష్మి, లీలాస్వయంవరరసమ్, లీ
లా-విలాసముతోడ, స్వయంవర-తానేవరించుటయందు, రసం-అభిలాషను, లభతే-
పొందుచున్నదో-అట్టిగురువులనియన్వయము, యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు అను
చోట-యత్పాదకల్పతరుపల్లవములు-శేఖరేషు-శిరోభూషణములుగాగలిగినవారల
యందు అనియు నర్థముగలదు-

తాత్పర్యము-కవి-తానారంభించినగ్రంథము నిర్విఘ్నముగా నెరవేఱు
టకొఱకు ఈశ్లోకముచేత మంగళము నాచరించుచున్నాడు-అదియెట్లన్నను-
తనకు సద్విషయమందు నుపయోగింపదగిన విద్యను గలుగఁజేసిన చింతామణి
యను మంత్రమును కేవలవిషయప్రవణుఁడగు తన్ను భగవద్విషయమందు ప్ర
వర్తింపఁజేసిన చింతామణియను వేశ్యయు భగవత్సాక్షాత్కారసాధ
నమగు నుపదేశంబు నొసంగి తనకోరికలనన్ని యీడేర్చినసోమగిరియను
నాచార్యుండును సదాచారానుగ్రహమువడసినతనయొక్క హృదయంబు
నవసించినసత్కార్యములఁ బ్రవర్తింపఁజేయుటంబట్టి యుదుష్కార్యముల
నివర్తింపఁజేయుటంబట్టియు బరమగురుఁడై సకలజనులచేత నుపాసింప
దగిన బ్రహ్మము దానేయగుటకు నిరూపకంబులైనట్టి జ్ఞానవీర్యవైరాగ్యై
శ్వర్యయశశ్శ్రీలను షడ్గుణంబులుంగలిగి యస్మదాది దీనులు జీవించుటకు
మూలమైనసౌలభ్యంబను మహాగుణంబునకు సూచకమైన శిఖిపింఛాద్య
లంకారములతోడఁ గూడిగోపవేషముతోడ విలసిల్లు శ్రీకృష్ణమూర్తియును స
ర్వోత్కృష్టులై వర్తింతురుగాక యని వారియందలి ప్రేమాతిశయము చేవ
చించుటవలన నిదియాశీస్సును మంగళమాయెను-కల్పతరుపల్లవము వలెసక
లార్థములనివ్వఁజాలినట్టి వారిపాదములను, జయలక్ష్మి తనంతఁగోరి వరించు
చున్నది అనఁగా ఆపాదములనుపాసించువారికి సర్వకార్యములయందు జ
యముగలుగునని ముఖ్యతాత్పర్యము- ఇదియునుంగాక ఈశ్లోకమందు ఉత్త
రార్థపదములస్వారస్యముచేత లోకమందు చక్కని భూషణంబులుగల
పురుషులయందు కన్యకలాశపడునట్లుగా నీజయలక్ష్మియనుకన్య పల్లవ
ములను శిరోభూషణములు గలవారలయందు నభిలషించెననియు తా
త్పర్యము ఈలాగున నీశ్లోకమందుగాని తక్కినశ్లోకములయందుగాని తరుచు
గాఁ దాత్పర్యవర్ణనము సేయఁదగును-అయినను గ్రంథవిస్తరభీతిచేత బాలు
రకు దురూహమవునను భీతిచేతను నిష్కృష్టతాత్పర్యమునే చెప్పంబూనితిమి ఇ

దియుగాక కొందఱు ఈశ్లోకమందు మఱికొన్ని యర్థముల వర్ణనము జేయుచున్నారు. అవి యతిక్లిష్టకల్పనముగాన నుపేక్షింపంబడియె-

శ్లో॥ అస్తి స్వస్తరుణీకరాగ్రవిగళత్కల్పప్రసూనాప్లుతమ్।
వస్తుప్రస్తుతవేణునాదలహరీనిర్వాణనిర్వ్యాకులమ్।
స్రస్తస్రస్తనిరుద్ధనీవివిలసద్గోపీసహస్రావృతమ్।
హస్తన్యస్తనతాపవర్గమఖిలోదారంకిశోరాకృతిః॥

శా॥ కోకల్జాఱఁగ గేలబూనిగుములై గోపాంగనల్గొల్వ నా।కౌ
కస్త్రీతతినుండి కల్పసుమముల్నిండారవర్షింపగాఁ। లోకస్వేణువి
నోదనాదలహరిం జొక్కించుచుం జొక్కుచున్। శ్రీకైశోరముబూ
ను దేవుని నతశ్రీముక్తిదుం గొల్చెదన్॥ 3

టీక-ప్రస్తుత—నిర్వ్యాకులమ్-ప్రస్తుత=కొనియాడబడిన, వేణు- పిల్లనగ్రోవియొక్క-నాద=ధ్వనియొక్క, లహరీ=ప్రవాహముచేతనైన, నిర్వాణ-సుఖముచేతను నిర్వ్యాకులమ్= నిశ్చలమైన-స్వస్తరుణీ—ఆప్లుతం=స్వస్తరుణీ-దేవతాస్త్రీలయొక్క-కరాగ్ర=చేతికొనలనుండి, విగళత్ =జారుచున్న-కల్పప్రసూన-కల్పవృక్షపుష్పములచేత, ఆప్లుతమ్= వ్యాపింపబడినట్టి, స్రస్త-ఆవృతం, స్రస్తస్రస్త= అడుగడుగుకుజాఱుచున్నవానితో సమానమగుచు, నిరుద్ధ=నిరోధింపబడిన-నీవి-పోకముళ్ళచే విలసత్-ప్రకాశించుచున్నట్టి, గోపీ-గోపికలయొక్క, సహస్ర-వేలచేత-ఆవృతమ్-చుట్టుకోబడినట్టి, హస్త—వర్గం, హస్త-చేతిలో-న్యస్త-ఉంచబడిన, నత- శరణాగతులయొక్క-అపవర్గం- మోక్షముగల్గినట్టి, అఖిలోదారమ్, అఖిల - సకలదేవతలకంటెను ఉదారమ్, మహోదాతయైనట్టి, కిశోరాకృతిః, కిశోర-బాలునియొక్క-ఆకృతిః-ఆకారముగలిగిన, వస్తు-వస్తువు- అస్తి, ఉన్నది. ఈశ్లోకముచేత కవిగురుపూర్వకముగా ప్రార్థింపబడిన దైవము లేదనువారలను ధిక్కరించి శ్రీకృష్ణరూపంబై బ్రహ్మము విలసిల్లుచున్నదియని చెప్పి నందునవస్తునిర్దేశమంగళంబు నాచరించినవాఁడాయెను.

తా. సకలవ్యామోహకమయిన వేణుగానము జేయుచు ఆనాదవైఖరిచే తాను నానందనిర్భరుండయి ఆకాశమందు ప్రేమపరవశలై దేవస్త్రీలు కల్పకుసుమముల వర్షింపగా గోపికలు కామాతిశయముచే వీడెడి పోకముళ్లను చేతులనడచిపట్టుకొని చుట్టుకొనియుండ నీలాగున జగమును తనచరణారవిందప్రవణము జేసి అపవర్గమునిచ్చుటవలన సకలదేవతాశ్రేష్ఠంబైన సకలాశ్రయణీయత్వహేతువగు సౌలభ్యంబునకు నిరూపకంబగు బాలభావంబుచే విలసిల్లుచు పరత్వము చేసినట్టిదియని నిరూపింపగూడక కేవలవస్తువని మా

త్రము చెప్పఁదగిన శ్రీకృష్ణరూపబ్రహ్మంబు వ్రేపల్లెయందున్నదియనుట॥ స్మృ
తిః॥ ఏవం విన్యస్తదేహస్సన్। ధ్యాయేత్కృష్ణం హృదంబుజే కళాయకుసు
మశ్యామ మంభోరుహనిభేక్షణమ్। వేణుగానరతం దేవం బర్హిబర్హావతం
సకం। దివ్యపీతాంబరధరం పూర్ణచంద్రనిభాననమ్। వన్యైర్న్యస్తమాలపు
ష్పైశ్చ శోభితం వనమాలయా। నేత్రోత్పలైశ్చ గోపీనా మర్చితం సుందరా
కృతిమ్ ।హారకేయూరమకుట కుండలోదరబంధనైః। విరాజమానం శ్రీవ
త్సకౌస్తుభోద్భాసితోరసం గోపాంగనా పరివృతం మూలే కల్పతరోస్థిత
మ్। హేమపీఠే సువిమలే సర్వగత్నోపశోభితే ।రుక్మిణీసత్యభామాభ్యాం
పార్శ్వస్థాభ్యాం విరాజితే। గోపాలైర్గోసమూహైశ్చ వన్యసత్త్వైర
మత్సరైః । ఆవృతం దేవతా భృంగైః పుష్పవృష్టికరైర్దివి। వేణునాదస
మాకృష్టచిత్తవృత్తిభిరర్చితమ్।దివ్యేన వేణునాదేన నయంతం స్వవశం జగత్
ఏవం గోపాంగనానాథం ధ్యాత్వా హృదయపంకజే । సమాహితమనా
భూత్వా జపేదస్త్రమనుత్తమమ్॥

శ్లో॥ చాతుర్యైక నిధాన సీమ చపలా పాఙ్గచ్ఛటా మన్థరమ్।
లావణ్యామృత వీచి లాలితదృశం లక్ష్మీకటాక్షాదృతమ్।
కాళిందీపులినాఙ్గణప్రణయిన కామావతారాఙ్కురమ్। బాలం నీల
మమీ వయం మధురిమస్వారాజ్యమారాధ్నుమః॥ 3

శా॥ బాలున్మంజుల తాలవాలచపలాపాంగోల్లసల్లీలునిం। గాళిం
దీపులినాంగణప్రణయశృంగారయుకఖేలుఁ శుభ। శ్రీలోలుంగరుణావలో
కన సుధాశీలున్నినీలప్రభా । జాలుంగొల్చెద రామణీయక రసస్వారాజ్య
పాలున్మదిన్॥

టీక॥ చాతుర్య___మన్థరమ్, చాతుర్య-చమత్కారమునకు, ఏక-అద్వితీయమయి
న, నిధాన-నిక్షేపముయొక్క, సీమ-మేరలయినట్టి, చపల-చంచలములైన, అపాఙ్గ-కడ
గన్నులయొక్క, ఛటా-సమూహముచే మన్థరం, భారముగలిగినవాఁడగు-లావణ్యామృ
తవీచిలాలితదృశం, లావణ్య-ముత్యపుతేటవంటి కాంతియను, అమృత-అమృతము యొ
క్క, వీచి-అలలచేత, లాలిత- కొనియాడఁబడిన-దృశం- చూపుగలవాఁడగు-లక్ష్మీక
టాక్షాదృతం- లక్ష్మీ-శ్రీమహాలక్ష్మియొక్క, కటాక్ష-కడగంటిచూపులచే, ఆదృతం
ఆదరింపఁబడినవాఁడగు, కాళిన్దీ-ప్రణయినం' కాళిందీ=యమునానదియొక్క-పులి
న=ఇసుకదిన్నెలయొక్క-అంగణ, ప్రదేశములయందు, ప్రణయినం=ప్రేమగలవాఁడ
గు, కామావతారాఙ్కురం-కామ-మన్మథునియొక్క, అవతార-అవతారమునకు, అ

ష్పూరం-మొలకయియున్నవాఁడగు-మధురిమస్వారాజ్యం-మధురిమ-సౌందర్యమునకు, స్వారాజ్యం-స్వర్గరాజ్యమువలెనతిశయోత్పన్నుఁడయినవాఁడగు- నీలం-నీలవర్ణుఁడు నగు,బాలం-చిన్నవానిని,అమీ- ఈసంసారులగు,వయం. మేము-ఆరాధ్నుమః ఆరాధింతుము గాక॥

*

తాత్పర్యము- పూర్వంబుకలదని ప్రతిపాదించినబ్రహ్మమగుశ్రీకృష్ణుఁడనుబాలుడే సంసారనివృత్తికాముల కుపాస్యుఁడు గనుకవానినారాధించెదము-వాఁడెట్టివాఁడంటే - దీనికతిశయించినచాతుర్యములేదనిచెప్పదగిన చాతుర్యముతో చంచలించుచున్నకడగన్నులనునిగనిగమెఱయు తళుకుక్కరను చూపులునుగలిగి యమునాపులినములో కామోద్రేకముగలుగునట్లుగా నీలమణివన్నెతో వతిఱంచుచు శ్రీదేవిచే ప్రేమతోఁ విలోకితుండై దర్శనమాత్రంబున సకలజనులకు విశ్వాసంబుబుట్టించునట్టిసౌందర్యాతిశయంబును బాల్యంబునఁబూనియుండువాఁడనుట-

శ్లో॥ బర్హోత్తంసవిలాసికుంతలభరంమాధుర్యమగ్నాననమ్।
ప్రోన్మీలన్నవయౌవనం ప్రవిలసద్వేణుప్రణాదామృతమ్।
ఆపీనస్తనకుట్మలాభిరభితోగోపీభిరారాధితమ్।
జ్యోతిశ్చేతసినశ్చకాస్తిజగతామేకాభిరామాద్భుతమ్॥ ౪

ఉ॥ చకటానిముద్దునెమ్మొగము చందమునందవుమందహాసముం।జోకటౌవుజవ్వనంబు సిగఁజుట్టినబర్హము వేణుగానము। నెక్కొనుఁజొక్కి-గోపికలు నిండుతమిన్గుచకుట్మలాలిచే । నొక్కుచుఁ గారవించినమనోహర తేజము వాల్చె నామదిన్॥

టీక- బర్హా—భరమ్- బర్హ-శిఖిపింఛములను,ఉత్తంస, శిరోభూషణములచేత, విలాసి-ప్రకాశించుచున్నట్టి, కుంతల=ముంగురులయొక్క, భరమ్-భారముగలిగినట్టి, మాధుర్య - సౌందర్యవిశేషమందు, మగ్న-మునిఁగిన, ఆననమ్ - ముఖముగలిగిన, ప్రోన్మీలన్నవయౌవనమ్, ప్రోన్మీలత్ = వర్ధిల్లుచున్న,నవ-నూతనమయిన, యౌవనమ్- యౌవనముగలిగిన. ప్రవిలసత్—అమృతమ్ - ప్రవిలసత్-మిక్కిలి విలసిల్లుచున్నట్టి, వేణు = వేణువుయొక్క, ప్రణాద - ధ్వనియను , అమృతమ్ - అమృతముగలిగిన , ఆపీన - స్తనకుట్మలాభిః , ఆపీన = పొంగిన , స్తనకుట్మలాభిః- మొగ్గవంటి స్తనములుగల , గోపీభిః - గోపికలచేత, అభితః=నలుప్రక్కలను,ఆరాధితమ్ - ఉపచారముచేయబడిన, జగతామ్-లోకములకు ఏకాభిరామాద్భుతమ్ , ఏక - అద్వితీయమయిన, అభిరామ= సుందరవస్తువుగా

పున, అద్భుతమ్ =ఆశ్చర్యకరమయిన -జ్యోతిః- తేజస్సు,నః- మాయొక్క, చేతసి- చిత్తమందు- చకాస్తి- ప్రకాశించుచున్నది,

తా- కవి- పూర్వశ్లోకముచే నారాధింపంగోరిన దేవుండు ధ్యానరూపంబగు నారాధనంబుచేయ హృదయంబున సాక్షాత్కరించినప్రకారంబు ననుసంధించుచున్నాడు- శిఖిపింఛాలంకృతంబయిన కేశభారముతోడ సౌందర్యపూర్ణంబగు మొగముతోడ ప్రతిక్షణవిలక్షణమైనయావనముతోడగూడి అమృతమువలెనత్యంతమధురముగా వేణుగానముజేయు,తదాకారరసంబునం బొడముకామము చేనొప్పెడి స్తనములతోగోపికలుచుట్టుకొనితమ కోరికలు నెఱవేర్చుకొన నుపచారములు సేయగా లోకంబాశ్చర్యమగ్నంబగునట్లు మనోహరుండై భగవంతుఁడు తేజోరాశిగా తోచెననుట

శ్లో॥మధురతరస్మితామృతవిముగ్ధముఖామ్బురుహమ్మదశిఖిపిఞ్ఛలాఞ్ఛిత మనోజ్ఞకచప్రచయమ్। విషయవిషామిషగ్రసనగృధ్నునిచేతసి మే విపులవిలోచనఙ్కిమపిధామచకాస్తిచిరమ్॥

చ॥వదల కసహ్యమౌవిషయ వాంఛకు లోనయి సంచరించునా। మదశిఖిపింఛభూషణ సమంచితకుంతలభవ్యవేషముఁ । మృదుమధురస్మితామృత సమృద్ధముఖాబ్జములోలదృష్టులిం । పొదవినదివ్యతేజము సమున్నతి నున్నది నిత్యసిద్ధమై॥ ౫

టీక, మధుర——అమ్బురుహమ్- మధురతర - అత్యంతమనోహరమయిన ట్టి- స్మిత-చిరునవ్వనే, అమృత-అమృతముచేత,విముగ్ధ - మిక్కిలిసుందరమయిన,ముఖామ్బురుహమ్-కమలమువంటిముఖముగలిగిన,మద——ప్రచయమ్- మద-మదముగలిగిన శిఖి- నెమలియొక్క, పిఞ్ఛ బర్హము చేత,లాఞ్ఛిత- గురుతుగలదిగాఁ జేయఁబడిన, మనోజ్ఞ - మనోరంజకంబయిన, కచప్రచయమ్- కేశపాశముగలిగిన, విపులవిలోచనమ్,విపుల-విశాలములయిన,విలోచనమ్- నేత్రములుగలిగిన,కిమపి-అనిర్వచనీయమయిన, ధామ, తేజస్సు, విషయవిషామిషగ్రసనగృధ్నుని. విషయ- శబ్దాదివిషయములనెడి, విష-విషముగలసిన, ఆమిష -మాంసముయొక్క, గ్రసన- మ్రింగుటయందు, గృధ్నుని - ఆశపడియున్న, మే- నాయొక్క, చేతసి -హృదయమందు,చిరమ్- చిరకాలముగా, చకాస్తి ప్రకాశించుచున్నది-

తా సుఖమునకంబో లేదుఃఖమునకుఁ గారణములగుటవలనవిషముతోడఁగూడిన మాంసముతో సమానంబులగు శబ్దాదివిషయంబులనింద్రియ

ముల తెరువునందగులువడిననాదుహృదయమందువిలక్షణములయినయప్రా
కృతవిషయములకాస్పదమయినభగవంతునిదివ్యమూర్తినాదు భాగ్యవశ
మునదోచుచున్నది-తన్మూర్తియెట్టిదియంటే సేవించువారిచిత్తమురంజిల
జేయుదరస్మితంబుగలమొగంబుతో-పలువన్నెలుగల నెమలిపురిచేతనలంక
రింపబడిన నల్లనికురులతో - మోహముంతయునెఱయబొలసి మురయొక
న్నులతోడంగూడి- యిట్టిదియనినిరూపింపంగూడని పొలువుమీఱిన తేజోమ
యమయివిలసిల్లుచున్నది యనుట-ఇచ్చట కొన్నివిశేషణములుపూర్వోక్త
ములయిననుభక్తిపారవశ్యముచేత వేఱువేఱుగాఁజెప్పుటచేతఁపౌనరుక్త్య
శంకకు అవకాశంబు లేదు॥

శ్లో॥ ముకుళాయమాన నయనాంబుజం విభో ర్మురళీనినాద మక
రన్ద నిర్భరమ్ । ముకురాయమాణ మృదుగణ్డమణ్డలం ముఖపఙ్కజం మన
సి మే విజృమ్భతామ్॥ ౬

మ॥మురళీనాదమరంద బిందులహరీ మోదంబుచే లోచనాంబు
రుహంబుల్ముకుళింపనోష్ఠ మణిసొంపుల్మీఱనాదర్శభా ॥ సురగండస్థలియొ
ప్పుప్రసక్తచికురస్తోమంబుఫాలంబుపై । మురువుల్పొల్పఁజెలంగు కృష్ణవద
నాంభోజంబు భావించెదన్॥ ౬

టీక ॥ ముకుళాయమాన- అమ్బుజం - ముకుళాయమాన - మోడ్చినట్లు
న్న-అనఁగా ముకుళించిన వానివలెనాచరించుచున్న, నయనామ్బుజం- తామరలవం
టికన్నులుగలిగిన-మురళీ—నిర్భరం, మురళీ-వేణువుయొక్క, నినాద, ధ్వనియనియెడి
మకరన్ద-తెనెచేత, నిర్భరం-సంపూర్ణమయిన, ముకురాయమాణ—మణ్డలం-ముకురా
యమాణ-అద్దములవలెనాచరించుచున్న, మృదు-మెత్తనయిన, గణ్డమణ్డ ం-చెక్కిలితా
వులుగలిగిన, విభోః-శ్రీకృష్ణదేవునియొక్క, ముఖపఙ్కజం - మోము దామర-మే-నా
యొక్క, మనసి-హృదయమందు, విజృమ్భతాం-ప్రకాశించుగాత॥

తా॥ ముందు-ప్రకాశించినవస్తువుమఱియుం బ్రకాశించుగాకయ
నిప్రార్థించుచున్నాడు-వేణుగానముచేయునపుడు తామరరేకులవంటిక
న్నులు కొంచము మూసుకొని వేణువు నూదుటచేత నుబ్బి యద్దములవ
లెనున్నగా మెఱయుచున్నచెక్కిళ్లతోఁగూడిమకరందమువంటి తియ్యనిధ్వ
నిగలిగిన శ్రీకృష్ణునిముఖారవిందమునాహృదయంబునందోచుచున్నదనుట॥

శ్లో॥ కమనీయకిశోరముగ్ధమూర్తేః కలవేణుక్వణితాదృతాననేన్దోః॥

మమవాచివిజృమ్భతామ్మురారేర్మధురిమ్ణఃకణికాపికాపికాపి॥

మ ॥కలవేణుక్వణితాదృతాననము రాకాచంద్ర సాంద్రద్యుతిన్। దిలకింపంగమనీయముగ్ధశిశుమూ ర్తిస్ఫూ ర్తివ ర్తిల్లును।త్పలపత్త్రోజ్జ్వలనీలవ ర్ణగుణసంధామాధురీసాగను। రీతులలోనించుకమైన నావచనసందోహం బులం జెందెడిన్॥ ౭

టీక॥కమనీయ——మూర్తేః-కమనీయా,యిచ్ఛగింపదగినట్టి,కిశోర,బాల్యముతో గూడిన-ముగ్ధ-సుందరమయిన-మూర్తేః-దేహముగలిగిన,కల-ఆననేన్దోః.కలఅవ్యక్తమధురమయిన వేణుక్వణిత-వేణుధ్వనిచేత,ఆదృత-ఆదరింపబడిన.ఆననేన్దోః-చంద్రునివంటిముఖముగలిగి, మురారేః-శ్రీకృష్ణునియొక్క,మధురిమ్ణః-సౌందర్యముయొక్క-కాపికాపి.అతిసూక్ష్మమయిన-కణికాపి-లేశమయినను,మమ-నాయొక్క.వాచి,వాక్కునందు-విజృమ్భతాం-ప్రకాశించుగాక॥ *

తా॥ యెల్లవారును మాటిమాటికిఁ జూడనాశపడునట్టి చక్కదనమునుం బాల్యమునుంగల దివ్యదేహముగలవాఁడై చంద్రునివంటిముఖమందు అమృతమువంటి వేణునాదము విలసిల్లుచున్నట్టికృష్ణునియొక్క తాత్కాలికవిలక్షణసౌందర్యమనుతేనెయొక్క చిన్నబిందువైనా నావాలికయందుపడుగాక అనఁగా ఆసౌందర్యమందుఁ యించుకంతైన నేనువర్ణింతుగాక యనుట-

శ్లో॥మదశిఖణ్డిశిఖణ్డవిభూషణమ్।మదనమన్థరముగ్ధముఖామ్బుజమ్ వ్రజవధూనయనాఞ్చలవఞ్చితమ్। విజయతాం మమవాఙ్మయజీవితమ్॥ ౮

ఉ। చక్కనిముద్దుమోము సుమనాయకు పెక్కులధిక్కరింపగాఁ। జొక్కపునెమ్మిబోదనుమ సోగరసంబు శిరంబునందుఁబెం। పెక్క వ్రజాంగనాజన నిరీక్షణ వంచితమైన నాదుస। మ్యక్కృతవాక్యజీవిత మజాండకటాహము నిండియుండెడిన్॥ ౮

టీక॥మదన——అమ్బుజమ్-మదన-మన్మథునిచేత-మన్థర-మాంద్యముగలిగిన-ముగ్ధ సుందరమయినట్టి-ముఖామ్బుజమ్- ముఖకమలముగలిగిన-వ్రజ-వఞ్చితమ్,వ్రజవధూ-గోపికలయొక్క-నయన-కన్నులయొక్క- అంచల-కొనలచేత.వఞ్చితమ్-వంచింపబడిన,మదశిఖణ్డిశిఖణ్డవిభూషణం-మదశిఖణ్డి-మదముగలనెమలియొక్క- శిఖణ్డ పింఛమును,విభూషణం-భూషణముగలిగిన,వస్తువు-మమ-నాయొక్క-వాఙ్మయజీవితం - వాఙ్మయకవితకు జీవితం_జీవనమయి,విజయతామ్ సర్వోత్కర్షముగానుండుగాక-

తా॥మన్మథావేశముచేత విలాసముబొంది మనోహరమైన ముఖ

ముతోఁగూడిగోపికల కనుకంటిచూపులచే - తద్వశమయి తిరుగుచున్నట్టి శిఖిపింఛభూషణమగు వస్తువు - అనఁగా- శ్రీకృష్ణుఁడు నాకు విశ్వమునకుజీవనమయి- అనఁగా- నాకే ... పంచబడువాఁడై-వర్ధిల్లుగాక యనుట.

శ్లో॥ పల్లవారుణపాణిపఙ్కజసఙ్గివేణురవాకులం ఫుల్లపాటలపాటలీపరివాదిపాదసరోరుహమ్ । ఉల్లసన్మధురాధరద్యుతిమఞ్జరీసరసాననమ్ । బల్లవీకుచకుమ్భకుఙ్కుమపఙ్కిలం ప్రభుమాశ్రయే॥ ౯

ఉ॥ పల్లవకోమలంబులగు పాణులఁ బూనిన వేణువాదిఁ బల్లెదు మోముందమ్మిపయి జేర్చిన వేణుప్రమోదమొసఁగుచు । స్వల్పవకాపిసీజనఘనస్తనకుంకుమపంకభాసురూ । పల్లిత పాటలాటవి నవీనపదాబ్జవిభుం దలంచెదన్॥ ౯

టీక॥ పల్లవ... ఆకులమ్, పల్లవ-చిగుళ్లవలె, అరుణ-యెఱ్ఱనైన, పాణి-హస్త-ములనియెడి, పఙ్కజ-కమలములలో, సఙ్గి-చేర్చబడియున్న, వేణు-వేణువుయొక్క, రవ-నాదముచేత, ఆకులమ్-ఆసక్తిగలిగిన, ఫుల్ల... సరోరుహమ్, ఫుల్ల-వికసించిన, పాటల-కలుగొట్టుపూవుయొక్క, పాటలీ-సమూహమును, పరివాది-దూషించుచున్న-పాద-పాదములనియెడి, సరోరుహం-తామరలుగలిగిన, ఉల్లసత్—సరసాననం ఉల్లసత్-ప్రకాశించుచున్నట్టి, మధుర-మాధుర్యముగల, అధర-మోవియొక్క-మఞ్జరీ-సమూహముచేత, సరస-సరసమైన, ఆననం-ముఖముగలిగిన, బల్లవీకుచకుమ్భకుఙ్కుమపఙ్కిలం బల్లవీ-గోపికలయొక్క, కుచకుమ్భ-కుంభములవంటిస్తనములయొక్క, కుఙ్కుమ-కుంకుమచేత, పఙ్కిలమ్-మలినమైయున్న, ప్రభుమ్-ప్రభువైనకృష్ణుని, ఆశ్రయే-సేవించుచున్నాను.

తా॥ కలుగొట్టుచిగురులవంటి పాదములఁ బొలిచి వేణువునుచిగురువంటిచేతులచేపట్టి వాయించునప్పుడు పుష్పగుత్తులవలె ముఖయుమోవికాంతులు ముఖమందు ప్రసరించుచుండగా ... కామప్రేమ పరవశలైగోపికలు ఆలింగనము సేయఁగా వారిస్తనములందంటియుండెడికుంకుమపంకము మేనెల్లవ్యాపించియున్నట్టి నాశ్రితరక్షణ సమర్థుఁడైనట్టికృష్ణుని యాశ్రయించెదననుట. ఇదిగాక నిండుగువిశేషణముచేతను వేణుగానముసేయు నాకసమయంబునభగవంతుఁడు యెట్లునిల్చియుండెనో ఆలాగునలీలతోఁ జెప్పబడియున్నదని చెప్పవచ్చునది. ౯

శ్లో॥ అపాఙ్గరేఖాభి రభఙ్గురాభి రనఙ్గలేఖా రసరఞ్జితాభిః।
అనుక్షణం వల్లవసున్దరీభి రభ్యర్చ్యమానం విభు మాశ్రయామః॥

ఉ॥ ఇంచుకనైన జాలునని యెంచక ప్రేయలమించుచుబోండ్లగ్రొ। మ్మించులమించులీనెడు నపేయుసునోభ వమూఁధురీరసో। దంచితగారుచం చలదృగంచలధారలసారెపూజఁగా। వించఁగఁ జెల్వు మీఱు విభు వేణువినోదవినోదుఁగొల్చెదన్॥ ౧౦

టీ॥ వల్లవసున్దరీభిః - గోపస్త్రీలచేత, అనఙ్గలేఖారసరఞ్జితాభిః, అనఙ్గ-మన్మథుని యొక్క, లేఖా- పత్రికలయొక్క, రసః రసభూతమైన సామర్థ్యముచేత, రఞ్జితాభిః- ప్రకాశింపఁజేయఁబడినట్టి, అభఙ్గురాభిః- దీర్ఘములైనట్టి, అపాఙ్గరేఖాభిః - కడకంటిచూపులపంక్తులచేత, అనుక్షణమ్ - మాటిమాటికి, అభ్యర్చ్యమానమ్-పూజింపఁబడుచున్న, విభుమ్- విభుడైనకృష్ణుని, ఆశ్రయామః- ఆశ్రయించుచున్నాము. ... ...

తా॥ వేణుగానావసరమందు గోపస్త్రీలు కామాతిశయముచేక డకన్నులతోఁ జూచునట్టి సర్వలోకేశ్వరుఁడయిన - శ్రీకృష్ణస్వామి నాశ్రయించెదము - అక్రేగంటిచూపులెట్టివన్నను - మన్మథుడు పంపించినచీటివలె కామోద్రేకముగలుగఁజేయునట్టి సామర్థ్యముతోఁగూడి దీర్ఘములై వెలుగుచున్నవియనుట వీనిచేతనర్చింపఁబడుచున్నవిభుని యనఁగా అట్లు చూచుటయేభగవంతునకారాధనమౌనని తాత్పర్యమౌచున్నది.

శ్లో॥ హృదయే మమ హృద్యవిభ్రమాణాం హృదయం హర్ష
విశాలలోలనేత్రమ్। తరుణం వ్రజబాలసున్దరీణాం తరళం కిఞ్చన
ధామ సన్నిధత్తామ్॥ ౧౧

ఉ॥ మంజువిలాసవిభ్రమ సమాశ్రయమున్వ్రజభామినీ మనో
రంజకయౌవనాకరము రాజితహర్షవిలాసదృక్ప్రభా। పుంజము పింఛభూషణవిభూషితధామము నెమ్మినామనః। కంజనివాసమై మనుచుఁగా వృత సత్కరుణాధురీణమై॥ ౧౧

టీ॥ తరుణం - యౌవనముతోఁగూడినదిగనుకనె -తరళం - చంచలమైనట్టి, హర్షవిశాలలోలనేత్రం, హర్ష - సంతోషముచేత, విశాల - వెడల్పైనట్టి, లోల- చంచలించుచున్న, నేత్రమ్ - నేత్రములుగలయట్టిన్ని-హృద్యవిభ్రమాణా - హృద్య - మనోహరములైన, విభ్రమాణా - విలాసములుగల - వ్రజ

బాలసున్దరీణాం, వ్రజ - వ్రేపల్లెయందుండిన, బాల - లేప్రాయముగల, సున్దరీణాం - స్త్రీలయొక్క, హృదయం - హృదయమునందున్న, కిఞ్చన - చెప్పనలవిగాని, ధామ - తేజము, మమ - నాయొక్క, హృదయే - చిత్తమందు, సన్నిధత్తాం - ఉండుగాక.

తా॥ కవి పూర్వశ్లోకములచే భగవంతుని ననేకవిధములుగా ధ్యానించి మనోవాక్కాయంబులను త్రికరణములచే నారాధించి మఱికొన్ని విధములుగా ధ్యానించి యారాధించుచున్నాడు యౌవనముచేత తరతరలాడుచు నిత్యమయిన సంతోషముచేత మిక్కిలి వికసించి విశాలము లైన నేత్రములుగలవారై కామాతిశయముచేత చాంచల్యము పోలడము మొదలగు సొగసులుగల గొల్లజవరాండ్లచేత హృదయంబున తమకింపైన విధముగా భావింపఁబడినట్టి తేజోవిశేషమై విలసిల్లుచున్న కృష్ణుఁడు నామనంబునతో పుచునుండుగాత యనుట॥

శ్లో॥ నిఖిలభువనలక్ష్మీనిత్యలీలాస్పదాభ్యాం కమలవిపినవీథీగ
ర్వసర్వఙ్కషాభ్యామ్। ప్రణమదభయదానప్రౌఢిగాఢోద్ధతా
భ్యాం కిమపి వహతు చేతః కృష్ణపాదామ్బుజాభ్యామ్॥ ౧౨

మ॥ లలితాశేషదిశాధినాథనగరీ లక్ష్మీవిలాసాస్పదం। బులు నీరే
రుహగర్వసర్వవిభవ ప్రోన్మూలనశ్రీపదం। బులు వంచారుమనోరథార్థ
ఘటనాపూర్ణానుకంపాస్పదం। బులు శ్రీకృష్ణపదంబులూనిమనమామో
దంబునం బొందెడుఁ॥ ౧౨

టీ॥ నిఖిలభువనలక్ష్మీనిత్యలీలాస్పదాభ్యాం, నిఖిల - సమస్తమయిన, భువ - లోకములయందలి, లక్ష్మీ - కాంత్యధిదేవతకు, నిత్య - నిరంతరమును - లీలాస్పదాభ్యాం - విహారస్థానములైనట్టివియు, కమలవిపినవీథిగర్వసర్వఙ్కషాభ్యాం - కమలవిపిన - పద్మవనములయొక్క, వీథీ - సమూహముయొక్క, గర్వ - అహంకారముయొక్క, సర్వఙ్కషాభ్యాం - నిర్మూలకములైనట్టివియు, ప్రణమదభయదానప్రౌఢిగాఢోద్ధతాభ్యాం - ప్రణమత్ - నమ్రులైనవారలకు, అభయదాన - అభయంబునిచ్చుటచేతనైన, ప్రౌఢి - ఆధిక్యముచేత, గాఢ - దట్టమైనట్టుగాను, ఉద్ధతాభ్యాం - అతిశయించిన, కృష్ణపాదాంబుజాభ్యాం, కృష్ణ - శ్రీకృష్ణమూర్తియొక్క, పాదాంబుజాభ్యాం - పాదకమలములవల్లను, మమ - నాయొక్క, చేతః - చిత్తము, కిమపి - చెప్పనలవిగాని సంతోషమును, వహతు - వహించుఁగాక.

కవి ఈశ్లోకముచేత సంసారసాగరమును దాటించునావఁబోలు భగ

వక్షస్స్థలారవిందములనాశ్రయించుటంమ శక్యోపాయంబనిదలంచి శ్రీకృష్ణ
పాదములనుస్మరించి ప్రార్థించుచున్నాడు॥

తా॥ సకలలోకంబులంగల కాంతులను, శోభ-డనే విహరించుచున్నవి
యనునట్లుగా సాంద్రమైన తామరపుష్పములకంటె నతిశయము గల
వై సేవకులకభయమొసంగెడి ప్రౌఢిమగలిగి విలసిల్లుచున్న కృష్ణుని చర
ణారవిందములను ధ్యానించి నామనంబు సంతసిల్లుగాత యనుట.

శ్లో॥ ప్రణయపరిణతాభ్యాం ప్రాభవాలమ్బనాభ్యాం ప్రతి
పదలలితాభ్యాం ప్రత్యహం నూతనాభ్యామ్। ప్రతిముహురధి
కాభ్యాం ప్రస్నువల్లోచనాభ్యాం ప్రభవతు హృదయే నః ప్రా
ణనాథః కిశోరః॥

చ॥ ప్రతిదినము న్విలాసరసభాసురమై నిరతంబు జూచినన్। మతి
హితమై ప్రభుత్వమహిమంబున కెల్లను బట్టుగొమ్మనై। యతులదయా
కలోదితములై విలసిల్లెడు కన్నుదోయితో। సతతము ప్రాణబంధుడగు
చక్కనిబాలుడు దోచుగావుతన్॥ ౧౩

టీ॥ ప్రణయపరిణతాభ్యాం - స్నేహమయములైనట్టి, ప్రాభవాలమ్బనా
భ్యామ్, ప్రాభవ - ప్రభుత్వమునకు, ఆలమ్బనాభ్యామ్ - ఆశ్రయములైనట్టి, ప్రతి
పదలలితాభ్యాం - ప్రతిపద - ప్రతిక్షణమును, లలితాభ్యాం - సుందరములైనట్టి, ప్ర
త్యహమ్ - ప్రతిదినమును, నూతనాభ్యామ్ - క్రొత్తలైనట్టి, ప్రతిముహుః - మాటి
మాటికి, అధికాభ్యాం - విశాలములగుచున్న - ప్రస్నువల్లోచనాభ్యామ్ - ప్రస్ను
వత్ - ఆశ్రితాభీష్టములవర్షించుచున్న, లోచనాభ్యాం - నేత్రములతోడ, కిశోరః -
బాలుడైన - ప్రాణనాథః - ప్రాణనాథుడైన కృష్ణుడు, నః - మాయొక్క, హృద
యే - చిత్తమందు - ప్రభవతు - తోచుగాక.

తా॥ స్నేహమయములై దొరతనంబున కెల్లం బట్టుగొమ్మలై ప్ర
తిదినము క్రొత్తలై ప్రతిక్షణమును విలాసంబులచే నెక్కువలై యాశ్రయిం
చిన వారల కభీష్టంబుల నొసగుకన్నులతో ప్రాణబంధుడగు బాలుం
డు నామనంబున దోచుగావుత యనుట. *

శ్లో॥ మాధుర్యవారిధి మదాన్ధతరఙ్గభఙ్గీ శృఙ్గారసఙ్కలిత
శీతకిశోరవేషమ్। ఆమన్దహాసలలితాననచన్ద్రబిమ్బ మానన్దసంప్ల
వమనుప్లవతాం మనో మే॥ ౧౪

చ॥ కెంపళితస్మితాస్యవికాసముఖాబ్జముమాధురీవిని । వృందతరంగభంగినవయౌవనవిభ్రమగోపవేషమా।నందరసైకరూపమగునందకుమారసుధాబ్ధిలోన నా। డెందము దేలియాడఁగఁగడెందియుఘంబును పంకమంటు నే॥   ౧౪

టీ॥ ఆమన్దహాసలలితాననచన్ద్రబిమ్బమ్, ఆమన్దహాస - చిఱునగవుచేత లలిత-మనోహరమైన, ఆనన - ముఖమను, చన్ద్రబిమ్బమ్ - ఇందుబింబముగలయట్టి మాధుర్యకిశోరవేషమ్, మాధుర్య-సౌందర్యమను, వారిధి-సముద్రముయొక్క, మదా న్ధ - మదప్రయుక్తములైన, తరఙ్గ- అలలయొక్క, భఙ్గీ - వఙ్కులచేతనైన, శృఙ్గార- శృంగారరసముతోడ, సఙ్కలిత - కూడినట్టి, శీత - చూచెడివారలకన్నులకు సుఖకరమయిన, కిశోరవేషమ్ - బాలునియాకృతిగల, ఆనన్దనన్దనమ్ - ఆనందస్వరూపుఁడగుకృష్ణుని, మే-నాయొక్క, మనః - మనస్సు, అనుప్లవతామ్ - అనుసరించుగావుత-

తా॥ చిఱునగవుచేసొగసునెమ్మోము చందురుంగలిగిసౌందర్యంబనియెడి సముద్రము నలలచేనయినసింగారంబుతోఁగూడి - సేవించెడివారలకన్నులకుసుఖంబుఁజేయుచు బాలభావంబుచేఁ దేజరిల్లుసత్యజ్ఞానానందస్వరూపుఁడగు శ్రీకృష్ణుని నామనం బనుసరించుగాకయనుట.

శ్లో॥ అవ్యాజమఞ్జులముఖామ్బుజముగ్ధభావైరాస్వాద్యమాననిజవేణువినోదనాదమ్।ఆక్రీడతామరుణపాదసరోరుహాభ్యామార్ద్రేమదీయహృదయే భువనార్ద్రమోజః॥   ౧౫

మ॥ హసదవ్యాజమనోహరాననముతో నాలోలదృక్పాళితో।
నసకృల్లీఢనిరూఢవేణులతతో నాత్రాసుకమ్రాంఘ్రిసా।రసయు
గ్మంబునచెంపుసొంపులుదలిర్పంచాండవంబాడుచు। న్వసియించుక్
భువనార్ద్రితేజము మహానందంబునన్నామదిన్॥   ౧౫

టీ॥ అవ్యాజ—ముగ్ధభావైః-అవ్యాజ-నిరుపాధికమైన, మఞ్జుల - సౌందర్యముగల, ముఖామ్బుజ-ముఖకమలముయొక్క, ముగ్ధ- సుందరమైన - భావైః-చేష్టలచేత, ఆస్వాద్యమాననిజవేణువినోదనాదమ్-ఆస్వాద్యమాన- అనుభవింపబడుచున్న, నిజ- స్వకీయమైన, వేణు - పిల్లనగ్రోవియొక్క, వినోద- వినోదార్థమయిన నాదం ధ్వనిగలయట్టి, భువనార్ద్రమ్ - భువన - లోకములయందు, ఆర్ద్రమ్- (చూచువారలచూపులకు) సుఖమును జేయుచున్న, ఓజః - తేజము, అరుణపాదస

నోరుహాభ్యాం- అరుణ -ఎఱ్ఱనయిన- పాదసరోరుహాభ్యామ్-పాదకమలములచేత- ఆర్ద్రే- ఆర్ద్రమయిన, మదీయహృదయే - మదీయ-నాసంబంధియగు, హృదయే చిత్తమందు, ఆక్రీడతామ్-విహరించుగాత.

తా॥ స్వతస్సిద్ధసౌందర్యంబుచే నమరియున్న ముఖకమలసంబంధియైనభ్రూవిక్షేపాది శృంగారచేష్టలచేతను సేయుచున్న వేణుగానమును మెచ్చుచును లోకంబులవారలు చూపులకుసుఖముం జేయుచున్న తేజంబుఎఱ్ఱనగునడుగుందామరలచేత - భక్త్యతిశయముచేగరగుచున్న నామనంబందు విహరించుగాతయనుట॥

శ్లో॥ మణినూపురవాచాలం వన్దే తచ్చరణం విభోః। లలితాని
యదీయాని లక్ష్మాణి వ్రజవీథిషు॥ ౧౬

చ॥ హలకులిశాదిలక్షణసమాహితముద్రసచంచలస్థితిన్। వెలసిసిరింజెలంగువ్రజ వీథులనూపుర రత్నకింకిణీలలితఝుళంఝుళారవములన్నలుదిక్కులు పిక్కటిల్లఁగాఁదలవరినాఁబ్రవర్తిలు పదద్వయిఁగొల్తుహరిన్భజించెదన్॥ ౧౬

టీ॥ యదీయాని-ఏనాదసంబంధములైన-లక్ష్మాణి-పద్మాంకుశాదిరేఖారూపములైన,) చిహ్నములు- వ్రజవీథిషు, వ్రజ - వ్రేపల్లియొక్క, వీథిషు-వీథులయందు, లలితాని- మనోజ్ఞములయినవో, విభోః-వ్యాపకుండైనశ్రీకృష్ణస్వామియొక్క, మణినూపురవాచాలమ్- మణి- పద్మరాగాదిమణులతోఁగూడిన, నూపుర-కాలియందియలచేత, వాచాలమ్- మ్రోయుచున్న, తచ్చరణమ్- తత్- ప్రసిద్ధమైన; చరణమ్- పాదమునుగూర్చి, వన్దే- నమస్కరింపుచున్నాను॥

తా॥ హలకులిశాంకుశాదిరేఖాలక్షణంబులచే వ్రేపల్లియవీథులనలంకరించుచు నందియలమ్రోఁత నలుగడల నిండంజేయుశ్రీకృష్ణునిచరణంబుల భజియించెదననుట. *

శ్లో॥ మమ చేతసి స్ఫురతు వల్లవీవిభోర్మణినూపురప్రణయి
మఞ్జుశిఞ్జితమ్। కమలావనేచరకళిందకన్యకాకలహంసకణ్ఠకలకూ
జితాదృతమ్॥ ౧౭

మ॥ దినము న్నాదుహృదంతరాళమున వర్తిల్లుంగళిందాత్మజా।
వనజాళి న్విహరించునంచకలరావంబు న్విడంబించునవ్వనజ తేక్షణుపా

దనూపురమణి ధ్యానంబు గోషింగనా । జనరాసోత్సవ నృత్తగీతకలి
నాసాచివ్యధారేయమై॥ 2

టీక॥ కమలా—అదృతమ్, కమలా - లక్ష్మీదేవియొక్క, పద్మ
మైనపద్మవనమందు, చర - సంచరించుచున్న యట్టి, కళిందకన్యకా - యమునా న
దియందుండెడి, కలహంస - హంసములయొక్క, కణ్ఠ - కంఠములయందలి, కల-
అవ్యక్తమధురములగు, కూజిత - ధ్వనిచేత, ఆదృతమ్-ఆదరింపబడుచున్న (ఇక్కడ-
ఆదృతం.. అనిపాఠాంతరముగలదు ఈపక్షమందు - కూజితముతో - ఆదృతం-
సమమైనదియనియర్థము - ఇట్లనివ్యాఖ్యాతృదభిప్రాయము) విభోః శ్రీకృష్ణమూ
ర్తియొక్క, మణి—శింజితమ్, మణి - రత్నమయములైన, నూపుర - కాలియందియ
లయొక్క, ప్రణయి - స్నేహయుతమైనట్టి, మంజు - మనోజ్ఞమైన, శింజితమ్-
ధ్వని, మమ - నాయొక్క చేతసి - చిత్తమందు, స్ఫురతు తోచుగాక.

తా॥ యమునానదీకమలవనమందువిహరించునంచలయొక్క-అవ్య
క్తమధురములగుకంఠధ్వనులకుసమానమైన శ్రీకృష్ణునికాలియందియలమ
నోజ్ఞంబగుమ్రోత యింపగుచునామనంబునదోచుగావుతయనుట.

శ్లో॥ తరుణారుణకరుణామయ విపులాయతనయన కమలా
కుచకలశీభరపులకీకృతపులకమ్ । మురలీరవతరలీకృతమునిమాన
సనలిన మ్మమ ఖేలతి మమ చేతసి మధురాధర మమృతమ్॥ ౧౮

మ॥ తరుణాబ్జారుణలోచనద్వయి గృపాధారేయమైయొప్ప
సా।గరకన్యాకుచకుంభపాళిఁబులకల్గన్పట్టమానేంద్ర హ్మా। త్స
రసీజంబులు సంచరింప మురళీసంజాతగీతామృత । స్ఫురణన్
బ్రాల్గరఁగంజరించుహరిక్రైశోరంబు భావించెదన్॥ ౧౮

టీక॥ తరుణారుణ - —నయనమ్ - తరుణారుణ - కెంపుమగానైనై
నట్టి, కరుణామయ - దయాస్వరూపములైనట్టి, విపుల - వెడల్పులైనట్టి, ఆయ
త - పొడవులైనట్టి, నయనం - నేత్రములుగలయట్టి, కమలా-పులకం - కమలా-
లక్ష్మీదేవియొక్క, కుచకలశీ - కలశములసంటి స్తనములయొక్క, భర-భారము
చేత, పులకీ - గగ్గురుచేత, కృత - చేయఁబడిన, పులకం - గగ్గురుపాటుగలయట్టి.
మురళీ-నలినం - మురళీరవ-వేణునాదముచేత, తరళీకృత - చంచలముగాఁజే
బడిన, ముని - మునులయొక్క, మానస - మనస్సులను, నలినం - కమలములుగా
లయట్టిన్ని, మధురాధరం- మధు-మనోజ్ఞమైన, అధరం- అధరోష్ఠముగల, అమృ

తం - మోక్షస్వరూపమగు శ్రీకృష్ణాఖ్యవస్తువు, మమ - నాయొక్క, మదచేతసి - మత్తచిత్తమందు, ఖేలతి - క్రీడించుచున్నది.

తా॥ లేతయెఱ్ఱదనంబమర వెడలుపుత్రై నిడుపులై కృపారసంబు గురియుకన్నులచేఁ జెజరిల్లి బంగరుకుండలంబోలిన భరంబులగు మెఱుఁగుచన్నులు గగుర్పొడవ ననురాగంబు చేయుచున్న సిరింగాంచియప్పుడ మొల్కలెత్తు ననురాగంబునందోఁచు గగ్గురుపాటు చేనొప్పెడి నెమ్మోముఁ గల్గి మనోహారంబగు నధరంబు మోక్షస్వరూపంబగు శ్రీకృష్ణాఖ్యమైనవస్తువు నామదించిన చిత్తంబునం గ్రీడింపఁగాతయనుట.

శ్లో॥ ఆముగ్ధ మర్ధనయనామ్బుజచుమ్బ్యమానహర్షాకుల
వ్రజవధూమధురాననేన్దోః। ఆరబ్ధవేణురవ మాదికిశోరమూర్తే
రావిర్భవన్తి మమ చేతసి కేపి భావాః॥ ౧౩

మ॥ మురళీగానసుధాపయోనిధి మదిఁ బొంగన్ దరంగావళుల్ । ద్రికిన్ మీఱి తెనంగటీతటమకూలంబు ల్వడిన్ జాలన।
బ్బురపుం గొల్లమిటారినీటు లరమోడ్పుం గన్నులం గాంచుబి।
త్తరపున్ ముద్దులగోపబాల కువినోదప్రౌఢి భావించెదన్॥ ౧౪

టీక॥ అర్ధ—ఆననేన్దోః - అర్ధ - అర్ధనిమీలితములైన నయనామ్బుజ - కమలములవంటికన్నులచేత, చుమ్బ్యమాన - చుంబనముఁ జేయబడుచున్నట్టి, హర్ష - సంతోషముచేత, ఆకుల, వ్యాకులమైనట్టి, వ్రజవధూ - గోపస్త్రీలయొక్క, మధుర - మనోజ్ఞమయిన, ఆననేన్దోః - ముఖచంద్రుఁడుగలిగిన, ఆదికిశోరమూర్తేః - బాలకృష్ణమూర్తియొక్క - కేపి - యిట్టివియని చెప్పనలవిగాని, భావాః - చేష్టలు - ఆముగ్ధమ్ - అంతటను సుందరమౌనట్టుగాను - ఆరబ్ధవేణురవం - ఆరబ్ధం ఆరంభించబడిన, వేణురవ - వేణునాదముగల్గునట్టుగాను - ఆవిర్భవంతి - స్ఫురించుచున్నవి.

తా॥ వేణుగానంబును వినిన యంతన సంతోషంబుపిక్కటిలమనోజ్ఞంబులగు చంద్రుని బోలి వెలుంగు గోపికల లెమ్మొగంబులనరమోడ్చిన కన్నుదామరలచే జూచుచుండు బాలకృష్ణుని చెప్పనలవిగాని మనోహారంబులైన చేష్టలు నామదింపోఁచుచున్నవి యనుట.

శ్లో॥ కలక్వణితకంకణం కరనిరుద్ధపీతాంబరం క్రమప్రసృతకుంతలం గళితబర్హభూషం విభోః। పునః ప్రకృతిచాపలం ప్రణయినీభుజాయంత్రితం మమ స్ఫురతు మానసే మదనకేళిశయ్యోత్థితమ్॥ ౨౦

చ॥ అడివిరిబాఱుకుంతలము లట్టిట్టు విడిన పింఛముం గరవ
లయంబు ఘల్లురనఁ గైకొను పట్టుపుట్టచేలముం బరగఁగ సెజ్జ డి
గ్గుతఱిఁ బ్రియవెలందిఁ గౌఁగిలించుచుం దిరుగ రమింపఁగా దను
గు జేష్టలు నామది నాశ్రయించెడిన్॥ ౨౦

టీక॥ కలక్వణితకంకణమ్ - కల - అవ్యక్తమధురమైన, క్వణిత - ధ్వనిగలిగిన, కంకణమ్ - కడియములుఁ గలదియు, కరనిరుద్ధపీతాంబరమ్ - కర - హస్తముచేత, నిరుద్ధ - ఆడ్డగింపబడుచున్న, పీతాంబరమ్ - పీతాంబరముఁ గలదియు, క్రమప్రసృతకుంతలమ్ - క్రమ - క్రమముగాను, ప్రసృత - జాఱుచున్న, కుంతలం - కేశములుగలదియు, గళితబర్హభూషమ్ - గళిత - పడిన, బర్హభూషమ్ - పింఛభూషణముఁ గలదియు, పునఃప్రకృతిచాపలమ్ - పునః - తిరిగి, ప్రకృతి - జాతిసహజమగు చాపలమ్ - ఇచ్ఛాకేళిఁ గలదియు, ప్రణయినీభుజాయంత్రితమ్ - ప్రణయిని - ప్రియురాలియొక్క, భుజా - బాహువులచేత, యంత్రితమ్ - ఆలింగనము సేయబడుచున్న, విభోః - కృష్ణమూర్తియొక్క, మదనకేళిశయ్యోత్థితమ్ - మదనకేళి - రత్యర్థమయిన, శయ్యా - శయ్యనుండి, ఉత్థితమ్ - లేచుచున్నశరీరము, మమ - నాయొక్క, మానసే - చిత్తమందు, స్ఫురతు - ప్రకాశించుఁగాత. ... ...

తా॥ అవ్యక్తమధురంబగు కడియంబుల రవళిచేఁ గనుపట్టు కరంబున జాఱుచున్న పీతాంబరము నడ్డగించుచు క్రమంబున జాఱుచుండెడు కుంతలంబులను - పింఛపు నెమలిదండల నెప్పటియట్ల సవరించుకొనుచు- ప్రణయినీ రతికొఱకై ప్రియురాలిచేఁ గౌఁగిలింపఁబడుచు శయ్యనుండి లేచుచున్న శ్రీకృష్ణుని దివ్యవిగ్రహంబు నామనంబునం బ్రకాశించుఁగాతయనుట.

శ్లో॥ స్తోకస్తోకనిరుధ్యమానమృదులప్రస్యందిమందస్మితం ప్రేమోద్భేదనిరర్గళప్రసృమరప్రవ్యక్తరోమోద్గమమ్। శ్రోతృశ్రోత్రమనోహరవ్రజవధూలీలామిథోజల్పితం మిథ్యాస్వాపముపాస్మహే భగవతః క్రీడానిమీలద్దృశః॥ ౨౧

చ॥ పలప్రలఁగుల్కు [illegible] కలవారిసొంపు కాఁగుకోడనాడుమా

టులఁ జెవికింపుగాఁ బిసదొడంగి తనర్చిన మందహాసముల్। బలుపు
జనాగి మేను గరుపాఱఁగ నూరక కన్ను మోడ్చునర్। జలరుహ
పత్రనేత్రుని యుపస్యపు నిద్దుర నేను గ్రమొకటదల్॥ ౨౧

టీక॥ స్తోకస్తోక- కొంచెము కొంచెముగాను, నిరుధ్యమాన- నిరోధిం పఁబడుచున్నట్టి, మృదుల - కోమలము గనుకనట్టి గాన, ప్రస్యన్ది - ప్రవర్తించుచున్న, మందస్మితమ్ చిఱునగవుగలయట్టి, ప్రేమ—ఉద్భేదమ్- ప్రేమ-ప్రేమయొక్క, ఉద్భేద-ఆవిర్భావము చేత, నిరర్గళ-అడ్డము లేనట్టిగాను, ప్రస్ఫుర- ప్రవర్తించుచున్నయట్టి, ప్రవ్యక్త-మిక్కిలి తెలియుచున్న, రోమోద్గమ్- గగ్గురుపాటుగలయట్టి, శ్రోతృ—జల్పితమ్- శ్రోతృ- వినువారలయొక్క- శ్రోత్ర- కర్ణములకు, మనోహర- మిక్కిలి వినదగిన, వ్రజవధూ- గోపస్త్రీలయొక్క, లీలా - విలాసములతోఁ గూడిన, మిథోజల్పితమ్ - అన్యోన్యవచనములుగలయట్టి- భగవతః - శ్రీకృష్ణమూర్తి యొక్క, క్రీడానిమీలద్దృశోః- క్రీడా- విలాసార్థమయి- నిమీలత్ - మూసికొను, దృశోః- నేత్రములయొక్క, మిథ్యాస్వాపమ్- కపటనిద్రను, ఉపాస్మహే- ఉపాసించుచున్నాము, క్రీడానిమీలద్దృశః అని పాఠాంతరముంగలదు- ఈపక్షమున నీపదము, భగవతః అనుశబ్దమునకు విశేషణముఁ జేయవలెను, క్రీడానిమీలద్దృశః- క్రీడా- పరిహాసార్థముగ- నిమీలత్- మూసికొను, దృశః- నేత్రములుగల, భగవతః- శ్రీకృష్ణమూర్తియొక్క, అని యన్వయము. ... ...

తా॥ కొంచెముతో సముగునట్టుగా నడ్డగింపంబడుచు గోమలంబుగ నుండెడి చిరునగవును-ప్రేమావిర్భావంబుచేఁ బొడమి యెల్లరకుం దెలియు గగ్గురుపాటును-వినియెడివారల చెవులకింపగు గోపికల యుపాలంభవచనంబులుం గలిగి వెలయు నరమోడ్పుగన్నుదోయిగల శ్రీకృష్ణుని కపటపు నిద్దుర నుపాసించుచున్నాననుట॥

శ్లో॥ విచిత్ర పత్రాఙ్కుర శాలి బాలా స్తనాన్తరం మానిను నోన్తరంవా। అపాస్య బృందావనపాదపాస్య ముపాస్య మన్యాన్నవిలోకయామః॥ ౨౨

చ॥ లలితవిచిత్రపత్రమహాళాకుచపాళిగళిందజా వన। స్థలల వలీలతాగృహ వితర్దికలుల్ మునిమానసాబ్జముల్। జలరుహపత్రనేత్రుని విలాసనివాసము లిందుఁదక్క- నే। నెందును నైనఁ గన్గొనగ నేతుణమె ఘూర్ణిభావతంసుఁడన్॥ ౨౩

టీక॥ చిత్ర—అనుకరమె. విచిత్ర- నానావిధములయిన, పత్రాంకుర- మకరికాపత్రవిశేషములచేత, శాలి- ఒప్పుచున్న, బాలా- శ్రీరాధాప్రభృతులయొక్క, స్తన- చన్నులయొక్క, అన్తర- మధ్యప్రదేశమును, మానినీనాం తరంగా- మానినులయొక్క, మనః- మనస్సుయొక్క, అన్తరంగా- మధ్యమును, బృందావనపాదపాశ్రయమ్, బృందావన- బృందావనమందలి, పాదప- వృక్షముయొక్క, ఆశ్రయం- ఊపికిపట్టునదు, ఉపాస్య- విడిచి, ఉపాస్యం- శ్రీకృష్ణునివాసస్థానమును, అన్యత్- ఇతరమును, నవలోకయామః- చూడము.

తా॥ నానావిధంబులగు మకరికాపత్రవిశేషంబులచేనొప్పు తేజస్వినంపు చేడియల కుచమధ్యంబులను- మానులమనంబులను - బృందావనంబుతరువుల మొదలను దక్క దక్కిన నెలవులు గృష్ణమూర్తిని గనుఁగొనన రిదియనుట. ... ... ❋

శ్లో॥ సార్ధం సమృద్ధై రమృతాయమానై రాధ్మాయమానై ర్ము
రళీనినాదైః। మూర్ధాభిషిక్తం మధురాకృతీనాం బాలం కదా
నామ విలోకయిష్యే॥ ౨౩

ఉ॥ చక్కనివాకిఁ జెల్లి నెకసక్కెములాడెడు చక్కనయ్యనై
చొక్కుచుఁ దానమానలయశోభితగానరసామృతంబున। ద్రిక్కు
లం బిక్కటిల్ల మురళింబలికించెడి బాలునెన్నఁడో। గ్రక్కునఁ గాం
చి నెత్తుకొని కన్నులనొత్తుదుం దప్పదాజ్ఞముల్॥ ౨౩

టీక॥ ఈశ్లోకంబు మొదలు నాలుగుశ్లోకములచేత మనంబునఁదోఁచిన శ్రీకృష్ణమూర్తిని గన్నుల గనుఁగొనఁగోరి ప్రార్థించుచున్నాడు - ఆధ్మాయమానైః- ముఖవాయువుచే సంపాదింపబడుచున్నట్టి, సమృద్ధైః- సంపూర్ణములైనవగునట్టి, అమృతాయమానైః- అమృతమువలెనాచరించుచున్న, మురళీనినాదైః స్సార్ధమ్- వేణునాదములతోఁగూడ, మధురాకృతీనాం- సుందరజనులలోపల, మూర్ధాభిషిక్తం- సార్వభౌముఁడగు, బాలం - బాలుఁడైన శ్రీకృష్ణమూర్తిని, కదా నామ - ఏసమయమందు విలోకయిష్యే- చూడగలను. ... ...

తా॥ వేణుస్వనంబులు ఇంపుగ నాదంబులచేనతిశయిల్లినకతంబున నమృతంబువలె నాచరించుచున్నవియై ముఖమారుతంబున సంపాదింపబడియెడి వేణుధ్వనులతోడ వన్నెకాండ్రకెల్లఁ బ్రాఁదైన యెలుఁగుబాలుఁడైన కృష్ణమూర్తి నేఁటికిం గాంచెదననుట. ❋

శ్లో॥ శిశిరీకురుతే కదా ను నః శిఖిపింఛాభరణః శిశుర్దృశోః।
యుగళం విగళన్మధుద్రవస్మితముద్రామృదునా ముఖేందునా॥ ౨౪

మ॥ తలఁదుగ్ధప్రభమాద్రకప్రసుధఁజెందంగ మందహాసంబు
వె। న్నెల గ్రక్కం దళుకొల్ల నెన్నొసరి వన్నెచ్చేగుల్లన్ మీఱ ని। ర్మ
లుకల్ క్రీడనవరశోవిలాసమునఁ జేరన్వచ్చి కందోయి శీ। తలముం
జేయఁగ నందనందనుని యాస్యాంగాంబుధింకెన్నఁడో॥ ❋

టీక॥ శిఖిపింఛాభరణః శిఖిపింఛ - నెమలిపురి - ఆభరణః - భూషణముగా గలిగిన, శిశుః - బాలుఁడగు కృష్ణుండు, విగళన్మధునా, విగళత్ - జాఱుచున్న, మధుద్రవ - తేనెయుఁగాఱుచుండు, స్మిత - చిఱునగవుయొక్క, ముద్రా - ముద్రచేత, మృదునా - కోమలమైన, ముఖేందునా - చంద్రునివంటిముఖముతోడ, నః - మాయొక్క, దృశోః - నేత్రములయొక్క, యుగళం - ద్వంద్వమును, కదా ను - ఎప్పుడుయనుచు, శిశిరీకురుతే - చల్లగాఁజేయును.

తా॥ శిఖిపింఛాభరణముగలిగి తేనెవలె సన్నంపు మందహాసులై, మందహాసముతోఁగూడె చంద్రునివలె ప్రసన్నమైనట్టి ముఖముచే కృష్ణుడు నాకన్నులు నెన్నడు చల్లగాఁజేసునో యిట్లుగా నాయందుదయఁజేసితన ముఖమును జూపునో యనుట ఇచ్చట చల్లగాఁజేయుటకు కారణంబుగా ముఖమందు చంద్రసాదృశ్యంబు జెప్పి యాసాదృశ్యము స్పష్టపడుటకై చంద్రుని యందమృతమువంటిదైన వెన్నెల ప్రసరించునట్లు ముఖమందు తేనెయుకారుచున్న చిఱునగవు ప్రసరించుచున్నదియని నిరూపించెను. ❋

శ్లో॥ కారుణ్యకర్బురకటాక్షనిరీక్షణేన తారుణ్యసంవలితశైశవవైభవేన। ఆపుష్ణతా భువనమద్భుతవిభ్రమేణ శ్రీకృష్ణచంద్ర శిశిరీకురు లోచనం మే। ౨౫

శా॥ కూడెంగూడని ప్రాయపు న్నొసగు చెన్నుల్మిక్కిలై చక్కఁగా। నీడం జోడుసుతేజ పీయూషసుధావృష్టిన్ జగత్పుష్టికిన్। దోడున్నైడగు గోపలాంబుధిచంద్రుంగాంతిసాంద్రుండమిన్। జూడం జూడఁగ దృక్చకోరికను గాంచున్ సంతతానందమున్॥ ౨౫

టీక॥ అద్భుత విభ్రమేణ - అద్భుత - గోవర్ధనోద్ధరణాది కార్యములచేత నాశ్చర్యకరములైన, విభ్రమేణ - విలాసములఁగలదిగనుక నైన, భువనం - లోకమును

ఆవృష్టతా- పోషించుచున్నట్టి కారుణ్య—నిరీక్షణేన- కారుణ్య- దయచేత, కరు ర-చిత్రవర్ణముతోఁగూడిన, కటాక్ష- కడకన్నులయొక్క-నిరీక్షణేన- చూపులుగల, తారుణ్య—వైభవేన, తారుణ్య - యౌవనముతోడ, సంవళిత- కూడుకొన్న, శైశవ- బాల్యముయొక్క, వైభవేన - సంపదచేత, శ్రీకృష్ణచన్ద్రి- చంద్రసదృశుఁడవైనయో శ్రీకృష్ణస్వామి, మే-నాయొక్క, లోచనం- నేత్రమును, శిశిరీకురు- చల్లగా జేయుము. ... .

తా॥ గోవర్ధనోద్ధరణంబుమొదలగునాశ్చర్యకరంబులగు విలాసంబులంగలిగి- జగంబునెల్లఁబోషించెడిదై- కృపారసంబుచేనైన చిత్రవర్ణంబుతోఁగూడినకడకంటిచూపులఁగలిగి-జవ్వనంబుతోడంగూడినబాల్యంబుగలిగి- తేజరిల్లు దివ్యమంగళ విగ్రహంబుచేత ఓ కృష్ణస్వామి- నాకన్నులం గానంబడుమనట- ❋

శ్లో॥ కదా వా కాళిన్దీకువలయదళశ్యామలతరాః కటాక్షా
లక్ష్యన్తే కిమపి కరుణావీచినిచితాః। కదా వా కన్దర్పప్రతిభటజటా
చన్ద్రశిశిరాః కమప్యన్తస్తోషం దదతి మురళీకేళినినదాః॥ ౨౬

ఉ॥ ఎన్నఁడొ యామునోత్పలసితేతరలోలదయార్ద్రదృగ్విలా।
సోన్నతి నాపయిం గనికడియుండుట శంభుజటాటవీతటా। సన్నసు
ధాంశుశీతలసమ్మురళీనినదామృతంబుచే। వెన్నుఁడు నాదువీనుల
కుపిందొనరింపఁదలంచు టెన్నఁడో॥

టీక॥ కాళిందీకువలయదళశ్యామలతరాః, కాళిందీ- యమునయందలి, కువలయ-నల్లకలువలయొక్క-దళ-రేకులవలెను, శ్యామలతరాః - మిక్కిలి శ్యామలవర్ణముగల, కటాక్షాః-కడకన్నులు, కిమపికరుణావీచినిచతాః-కిమపి-చెప్పనలవిగాని, కరుణా- దయయొక్క, వీచి- అలలచేత, నిచితాః - వ్యాపింపంబడినవియై, కదా వా- ఎప్పుడు, మయా- నాచేత, లక్ష్యన్తే- చూడబడుచున్నవి, కందర్పప్రతిభటజటాచంద్రశిశిరాః, కందర్ప-మన్మథునియొక్క, ప్రతిభట- శత్రుఁడగుహరునియొక్క, జటా- జడలయందుండెడి, చంద్ర- చంద్రునివలె, శిశిరాః- ఆహ్లాదకరములగు మురళీకేళినినదాః, మురళీ- వేణువుయొక్క, కేళి- క్రీడార్థమైన, నినదాః- నాదములు, కిమపి- చెప్పనలవిగాని, అంతస్తోషమ్- అంతఃకరణాహ్లాదమును, కదా వా-ఎప్పుడు, దదతి-ఇచ్చుచున్నవి-

తా॥ యమునయందలి నల్లకలువరేకులకైవడి నల్లనగుచు జెప్పనల

విగాహికరయుతాంతరంగంబులనిండింపంబడుకటకన్నులు నాచేనెన్నఁడొగాంచనం బడును- శివునిజడయందలిచంద్రునికరంపి ఆహ్లాదంబు నొసంగంజాలిన వేణువినోదనాదంబులెన్నఁడు నామనంబునకు సంతోషంబు జేయునోయనుట.

శ్లో॥ అధీర మాలోకిత మార్ద్రజల్పిత గతఞ్చ గమ్భీరవిలాసమన్థరమ్। అమన్ద మాలిఙ్గిత మాకులోన్మదస్మితఞ్చ తే నాథ వదన్తి గోపికాః॥

ఉ॥ అందముగుల్కునీచుపులసయ్యనముమాటలతేనెసోనమే। జెం
దమ్మృదుస్మితంపుసుధఁజెందుఁగటాక్షములౌరమించుకున్। విందు
లుగాఁగిలింతకడుచింతయొటంచునుగోపకాంతలా। నందముతోడఁ
బల్కెదరు నాథ భవన్మహిమానుభావమున్॥ ౨౭

టీక॥ హే నాథ- ఓకృష్ణస్వామీ, తే-నీయొక్క, ఆలోకితమ్, చూచుటను, అధీరమ్- చపలమునుగాను, గతం-నడచుటను, గమ్భీరవిలాసమన్థరమ్- గమ్భీర-తెలియనశక్యమైన, విలాస- విలాసములచేత, మన్థరమ్- మందమునుగాను, ఆర్ద్రజల్పితం- సరసంబుగా మాటాడుటను, ఆకులోన్మదస్మితం, ఆకుల- వ్యాప్తములు, ఉన్మద- మిక్కిలిమదముతోఁగూడిన, స్మితం-నగవునుగలదానిగాను, ఆలిఙ్గితం - కౌఁగిలించుటకును, అమన్దమ్- గాఢమయినదానిగాను, గోపికాః - గోపికలు, వదన్తి- చెప్పుచున్నారు. ... .

తా॥ ఓశ్రీకృష్ణమూర్తి- నీచూపునతిచపలంబుగను - గమనంబునతిమందంబుగ, నాలింగనంబునతిగాఢంబుగను, వచనంబునతివిలాససరస దరహాసంబుగ నెల్లగోపికలుంబల్కెదరుగావున నాకన్నుఁగవ నీదర్శనంబు గోరుచున్నదియనుట.

శ్లో॥ అస్తోకస్మితభర మాయతాయతాక్షం నిశ్శేషస్తనమృదితం వ్రజాఙ్గనాభిః। నిస్సీమస్తబకితనీలకాన్తిధారం దృశ్యాసం త్రిభువన సున్దరం మహస్తే॥

ఉ॥ మబ్బుజిగిన్నగందగుసమంచితకోమలనీలదేహమున్। గు
బ్బచిటారిచన్నవలఁగ్రొత్తిసివ్రేతలుగాఁగిలింపఁగా। నుబ్బుచు మందహా
సరుచి యొప్పఁగఁ గొప్పగుకన్నుదోయిచే। నబ్బురమైనచక్కని
యొయారపుతేజముఁ గాంచెద న్మరిన్॥ ౨౮

టీక॥ అస్తోకస్మితభరం, అస్తోక - అధికమయిన, స్మిత - చిఱునగవుయొక్క, భరమ్ - భారముగలట్టి, ఆయతాయతాక్షం, ఆయతాయత - దీర్ఘములైన నయనములతో సమములయిన, అక్షిమ్ - నేత్రములుగలట్టి, వ్రజాఙ్గనాభిః - గోపస్త్రీలచేత, నిశ్శేషస్తనమృదితం - నిశ్శేష - మిగులనట్టుగాను, స్తన - స్తనములచేత, మృదితం - పీడింపఁబడినట్టి, నిస్సీమస్తబకితనీలకాన్తిధారమ్, నిస్సీమ - హద్దులేనట్టుగాను, స్తబకిత - సంజాతపుష్పములుగాఁ జేయఁబడిన, నీల - నల్లనిదియైన, కాంతి - కాంతులయొక్క, ధారం - ధారలుగలట్టి, త్రిభువనసుందరం - త్రిభువన - మూఁడులోకములయందుండెడివారలకంటెను, సుందరం - సుందరమైన, తే - నీయొక్క, మహః - తేజస్విశరీరము, పశ్యాసమ్ - చూచెదఁగాత.

తా॥ అతిశయించుచున్న హాసంబును మిక్కిలిగొప్పలగు కన్నులుం గలిగి గోపికలవాలిండ్లచే నధికంబుగ పీడింపంబడుచు మేరలేని నల్లనైన కాంతిప్రవాహంబు గలిగి లోకత్రయంబు నందుండు సోయగంబులకుం బ్రకయి పడి వెలుంగు నీ తేజశ్శరీరంబు చూచెదం గాతయనుట.

శ్లో॥ మయి ప్రసాదం మధురైః కటాక్షై ర్వంశీనినాదానుచ
రైర్విధేహి। త్వయి ప్రసన్నే కిమిహాపరై ర్న స్త్వయ్యప్రసన్నే
కిమిహాపరై ర్నః॥

ఉ॥ నీవు ప్రసన్నదృష్టిఁ గరుణించిన నాకు నమెట్టి దేనియుక్।
పావనమాను నీకృపకుఁ బాత్రము గాక చరించు వేళ న। న్నావగఁ
జాలరెవ్వరునుఁ గాన సు వేణురవానుసారి లీలావహమౌ కటా
క్షమున లాలనఁ జేయుము నందనందనా॥

టీక॥ వంశీనినాదానుచరైః, వంశీనినాద - వేణునాదమును, అనుచరైః - అనుసరించుచున్నట్టి, మధురైః - మనోజ్ఞములైన, కటాక్షైః - కడకంటిచూపులచేత, మయి - సంసారిబద్ధుఁడనైన నాయందు, ప్రసాదమ్ - అనుగ్రహమును, విధేహి - చేయుము, త్వయి - (సర్వేశ్వరుఁడవైననీవు) ప్రసన్నే సతి - ప్రసన్నుఁడవగుచుండఁగ, ఇహ - ఈలోకమందు, అపరైః - ఇతరులతోడ, నః - మాకు, కిమ్ - ఏమిప్రయోజనము, త్వయి - నీవు, అప్రసన్నే సతి - ప్రసన్నుఁడవుగాకుండఁగ, ఇహ - ఈలోకమందు, అపరైః - ఇతరులతోడ, కిమ్ - ఏమిప్రయోజనము,

తా॥ నీవు ప్రసన్నుండవైనప్పుడీలోకంబున నితరులతో నేమి ప్రయోజ

జనంబు- నీవప్రసన్నుండవు గాకయుండిన నీలోకంబున నితరులతోడ నేమి కార్యంబు కావున సంసారబద్ధుండనగు నాయందు వేణుగానంబు ననుసరించు మనోహరంబులగు కడకంటిచూపులచే ననుగ్రహంబు జేయుచునుట.

శ్లో॥ నిబద్ధమూర్ధాఞ్జలి రేష యాచే నీరన్ధ్రదైన్యోన్నతముక్తకణ్ఠమ్ । దయామ్బుధే దేవ భవత్కటాక్ష దాక్షిణ్యలేశేన సకృన్నిషిఞ్చ॥.

ఉ॥ వేమఱుఁగేలు మోడ్చి నిను వేఁడెద నేనెలుఁగెత్తి యుత్తరీక్ । వామెఱుయాలకింపు కరుణానిధిదీనశరణ్య సంతతో।ద్దామ భవత్కృపారససుధామధురాబ్ధితరంగపాళిలో । నేమికొ అంతె నాపయి నొకించుక నించిన నందనందనా॥ ౩౦

టీక॥ ఏషః- ఈ నేను- నిబద్ధమూర్ధాఞ్జలిస్సన్- నిబద్ధ- కూర్పఁబడినయట్టి మూర్ధ- మూర్ధమయిన, అఞ్జలిస్సన్- కేల్మోడ్పుఁగలవాఁడనై- నీరన్ధ్రదైన్యోన్నతముక్తకణ్ఠమ్- నీరన్ధ్ర-దట్టమయిన, దైన్య, దీనతచేత, ఉన్నత-ఎత్తఁబడిన - ముక్త-గద్గదముగాఁ జేయఁబడిన, కణ్ఠమ్- కుత్తుకఁగల్గునట్టుగాను, యాచే- యాచించుచున్నాను, దయామ్బుధే- దయాసముద్రుఁడవైన, హేదేవ - ఓశ్రీకృష్ణస్వామి- భవత్కటాక్షదాక్షిణ్యలేశేన, భవత్ - నీయొక్క, కటాక్ష - కడకన్నులయొక్క, దాక్షిణ్య- వితరణముయొక్క, లేశేన- కొంచము చేత, సకృత్ - ఒకమాఱు, నిషిఞ్చ- తడుపుము.

తా॥ ఓదయానిధియయినకృష్ణస్వామి, నీవాకపాయినాయందు మన ర్వార్థములవివ్వఁజాలిన కడకంటిచూపుల ననచి తాపత్రయంబును పోఁగొట్టవలయునని శాస్త్రోక్తవిధులేమియు నెఱుంగక నూరకే చేతుల మోడ్చుకొని దైన్యాతిశయంబుచే గలుగుగద్గదస్వరముతోడ నినును వేడెద ననుట.

టీక॥ పిఞ్ఛావతంసరచనోచితకేశపాశే పీనస్తనీనయనపఙ్కజపూజనీయే । చన్ద్రారవిన్దవిజయోద్యతవక్త్రబిమ్బే చాపల్యమేతి నయనం తవ శైశవే నః॥

మ॥ పొగరుఁ జెసిబ్బెపుఁగుబ్బలిబ్బఁగఁ దమిఁ బూబోణ్లు గం దోయిదమ్మికమిఁ బూజలొనర్ప నెమ్మిపురి [illegible] నిమ్ముంచుట సిగ దట్టనై। [illegible]

సొగసుం బ్రాయముఁజూచినానయనముల్ సొంపొందఁగాఁగో
రెడిన్॥

టీక॥ పిఞ్ఛ—పాశే-పిఞ్ఛ- నెమలిపురియను- అవతంస- భూషణముయొక్క, రచనా- అలంకారక్రియకు, ఉచిత- తగిన, కేశపాశే- సిగగలయట్టి, పీనస్తనీ—పూజనీయే- పీనస్తనీ- జవ్వనులయొక్క, నయన- నేత్రములనియెడు, పఙ్కజ- కమలములచేత, పూజనీయే, పూజింపఁదగినయట్టి, చన్ద్రారవిన్ద—వక్త్రబిమ్బే- చన్ద్ర- చంద్రునియొక్క, అరవిన్ద- కమలములయొక్కయు, విజయ - జయించుటయందు, ఉద్యత, ఉద్యుక్తమయిన, వక్త్రబిమ్బే- ముఖమండలముఁగల, తవ- నీయొక్క, శైశవే- బాల్యమందు, నః-మాయొక్క, నయనమ్- నేత్రము, చాపల్యమ్- చపలత్వమును, ఏతి- పొందుచున్నది.

తా॥ నెమలిపురియనుభూషణంబుచేఁగై సేయందగినసిగగలిగి జవరాండ్రకన్నుఁదామరలచేఁ బూజింపందగి - చంద్రునికమలంబును జయింపనుద్యుక్తంబగుచున్న ముఖమండలంబునుంగలిగిన నీబాల్యంబందు- నామనంబాసఁజేయుచున్నదియనుట.

శ్లో॥ త్వచ్ఛైశవ న్త్రిభువనాద్భుత మిత్యవైమి యచ్చాపల
మ్మమ వాగవివాదగమ్యమ్। తత్కిఙ్కరోమి విరణన్మురళీవి
లాస ముగ్ధంముఖామ్బుజ ముదీక్షితు మీక్షణాభ్యామ్। ౩౨

మ॥ పరమాశ్చర్యము నీదు శైశవము సెప్పన్ రాదు లో
కంబునన్। వరుస న్నాచపలత్వ మట్టిద యనిర్వాచ్యంబు చర్చింపు
మా। మురళీనాదసుధామనోహరముఖాంభోజాతమీకన్నులన్।
బరిశీలింపఁగఁగోరినాఁడ సులభంబాలారతవ్యజ్ఞతల్॥

టీక॥ త్వచ్ఛైశవమ్ - త్వత్ - నీయొక్క, శైశవమ్ - బాల్యము, త్రిభువనాద్భుతమ్ - త్రిభువన -మూఁడులోకములకును, అద్భుతమితి - ఆశ్చర్యసంపాదకమని, అవైమి - ఎఱుంగుదును, మమ-నాయొక్క, చాపలమ్- చపలమనునది, యత్ - ఏదిగలదో, తత్ - అది, అద్భుతమ్ - ఆశ్చర్యసంపాదకమని, అవైమి- ఎఱుంగుదును, వాగవివాదగమ్యమ్ - వాక్ - వాక్కులచేత, అవివాద - వివాదములేనట్టుగాను, గమ్యమ్ - తెలుసుకోఁబడినయట్టి, విరణన్మురళీవిలాసముగ్ధమ్- విరణత్ - మిక్కిలిమ్రోయుచున్న, మురళీ-వేణువుయొక్క, విలాస - గానవిశేషములచేత, ముగ్ధమ్ - సుందరమైన, ముఖామ్బుజమ్ - ముఖకమలమును, ఉదీక్షితుమ్-చూచుటకొఱకు, కింకరోమి - ఏమిచేయుదును.

తా॥ నీబాల్యంబు ముల్లోకంబులకు నాశ్చర్యంబుఁ బుట్టించెడిదియ
ని యెఱుంగుదు - విషయంబుల వెంటనంటు నాచాపల్యంబు నట్టిదయ
ని యెఱుంగుదు నెఱింగియు నిర్వివాదంబుగ నావాక్కులకు విషయుమై వే
ణుగానామృతంబుచే సుందరంబగు నీనెమ్మోముఁ బామరుం జూడఁగోరి
యున్నాఁడ నేమి సేయుదుననుట.

శ్లో॥ పర్యాచితామృతరసాని పదార్థభఙ్గీ ఫల్గూనివల్గితవి
శాలవిలోచనాని । బాల్యాధికాని మదవల్లవభావితాని భావే
లుఠ న్తి సుదృశాం తవ జల్పితాని॥ ౩౩

ఉ॥ కమ్మని తేనియల్గులుకఁగా వెల దేఱనిమానికమ్ములన్ ।జిమ్ము
చుఁ దెళ్కుఁజూపువిలసిల్లఁగ వల్లవభావితమ్ములై । యిమ్ముగబా
ల్యరీతికెనయింపఁగరాని నిజోక్తిబాలిక । లెమ్మది నెంచి యెంచి
తమినెక్కొనఁ జేర్చిన శౌరిఁ గాంచెదన్॥

టీక॥ పర్యాచితామృతరసాని- పర్యాచిత - స్రవించుచున్న, అమృతరసా
ని -సుధారసముగలయట్టి, పదార్థభఙ్గీఫల్గూని -పదార్థ - మణిసువర్ణాదులయొ
క్క, భఙ్గీ-పఙ్క్తులయొక్క, ఫల్గూని- అసారములుగాఁగలయట్టి, వల్గితవిశాల
విలోచనాని - వల్గిత - దుముకుచున్నట్టి, విశాల- విశాలములయిన, విలో
చనాని - నేత్రములగలయట్టి, బాల్యాధికాని -బాల్యాతిరిక్తములయినట్టి, మదవల్ల
వభావితాని-మద-యౌవనవంతులైన, వల్లవ - గోపకులచేత, భావితాని - చెప్పఁ
బడిన, తవ - నీయొక్క, జల్పితాని - వచనములు, సుదృశామ్ - విద్వాంసులయొ
క్క, (గోపికలయొక్కయనియర్థాంతరము) భావే - మనస్సునందు, లుఠన్తి-
వర్తించుచున్నవి. ... ...

తా॥ స్రవించుచుండు నమృతంబుఁగల్గి మణిసువర్ణాదులయం
దిసారత్వంబుఁ దెలుపునవియై రతిమొదలగువానిసూచించు చేష్టలఁగలక
న్నులంగలిగిబాల్యంబు నతిక్రమించినవియై యౌవనవంతులగు గోపాల
కులచే సంభావింపఁబడిన నీవచనంబులు విద్వాంసుల మనంబులయందుఁ
దిరుగుడుపడుచున్నవియనుట.

శ్లో॥ పునః ప్రసన్నేన ముఖేన్దు తేజసా పురోవతీర్ణస్య కృ
పామహామ్బుధేః। తదేవలీలామురళీరవామృతం సమాధివిఘ్నా
య కదాను మే భవేత్॥ ౩౪

ఉ॥ అందెలుఘల్లుఘల్లురన నాడుచు వేణువునందు గీత మా|నం
దముతోడఁబాడుచును నాటి తెఱంగునఁ గన్పడోయిక! క్రొందు
ఘటిల్లఁగ మైమఱపు నిప్పు|ప్రసన్నముఖాంబుజంబుతో| నందకుమా
రుఁడెప్పుడొకొ నన్నునో నాదుసమాధిభంగముగ॥ ౩౪

టీక॥ ప్రసన్నేన-మిక్కిలిస్వచ్ఛమైన, ముఖేన్దు తేజసా - ముఖేన్దు-ముఖచంద్రుని యొక్క, తేజసా - తేజస్సుతోఁగూడ, పురోవతీర్ణస్య - పురః-పురోభాగమందు, అవతీర్ణస్య - అవతరించిన, కృపామహాంబుధేః - దయాసముద్రుండైన శ్రీకృష్ణస్వామియొక్క, తత్ - అప్రసిద్ధమయిన, లీలామురలీరవామృతమ్, లీలా - విలాసముతోఁగూడిన, మురళీరవామృతమేవ - అమృతమువంటి వేణునాదమే, మే - నాయొక్క, సమాధివిఘ్నాయ- సమాధి - ధ్యానముయొక్క, విఘ్నాయ - విఘ్నముకొఱకు, కదాను - ఎప్పుడు, భవేత్ - అగును,

తా॥ మిక్కిలిస్వచ్ఛంబగు నెమ్మొగంబను చందురుని తేజంబుతోద
యాసముద్రుండై నాముందటం గానుపించిన శ్రీకృష్ణమూర్తియొక్క వి
లాసంబుతోఁగూడిన వేణుగానంబు నాసమాధి నెప్పుడు భంగము సేయుచుఁగాత
యనుట.

శ్లో॥ భావేన ముగ్ధచపలేన విలోకనేన మన్మానసే కిమపి చా
పల ముద్వహన్తమ్ । లోలేన లోచనరసాయన మీక్షణేన లీలా
కిశోర ముపగూహితు ముత్సుకాస్మి॥

ఉ॥ చక్కని మోముతోఁ జెలిమి సల్పెడుముద్దుల కోడిగంబు
తోఁ జొక్కపునవ్వుతోఁ దెలుకుచూపులతోఁ దమిఁగొల్పుబాలకుం!
గ్రక్కున నక్కుఁజేర్చుకొని కన్నులపండువుగా మనంబులో । న
క్కఱదీరఁ గాంచెద నహర్నిశము వసుదేవభాగ్యము॥ ౩౫

టీక॥ ముగ్ధచపలేన - ముగ్ధ - సుందరమైన, చపలేన-చంచలమైనట్టి, వి
లోకనేన - చూపుచేత, భావేన- చేష్టచేతను, మన్మానసే - మత్- నాయొక్క, మానసే - చిత్తమందు, కిమపి - అనిర్వాచ్యమైన, చాపలమ్- చపలత్వము, ఉద్వహన్తమ్ - చేయుచున్నట్టి, ఈక్షణరసాయనమ్ - ఈక్షణ - చూపులకు, రసాయనమ్ - శ్రేష్ఠమైనదయిన, లీలాకిశోరమ్ - లీలా-విలాసముతోఁగూడిన, కిశోరమ్ - బాలుఁడైన శ్రీకృష్ణుని, లోలేన - శ్రీకృష్ణదర్శనాకాంక్షయగు, ఈక్షణేన-

చూపు చేత, ఉపగూహితుం - ఆలింగనముసేయుటకొఱకు, ఉత్కణ్ఠాస్మః - ఉద్యుక్తులమైతిమి. ... ...

తా॥ సుందరంబగు చూపుచే జెప్పనలవిగాని చపలంబగు చేష్ట చేతను నా మనంబు జలింపంజేయుచున్నకన్నులపండువగు బాలకృష్ణ మూర్తిని మిక్కిలియాసక్తింజేయుచూపుచే గౌగిలింపనుద్యుక్తుండనైతిననుట.

శ్లో॥ అధీరబిమ్బాధరవిభ్రమేణ హర్షార్ద్రవేణుస్వరసమ్పదాచ। అనేన కేనాపి మనోహరేణ హాహన్త హాహన్త మనో ధునోతి॥ ౩౬

మ॥ చలబింబాధరలీల గ్రొమ్మొఱుఁగుఁగా శారీరకాంతిచ్ఛటల్। జలదాసీకముగారణన్మురళిగర్జారీతిగా నెంచి సి। చ్ఛలునాట్యంబు మనోమయూరమొనరింప న్మెచ్చుకందోయికిన్। ఫలమీమోహనరూపముంగనెడు సౌభాగ్యంబు చింతింపఁగన్॥ ౩౬

టీక ॥ కేనాపి - వచింపనశక్యమయినట్టి, మనోహరేణ - మిక్కిలిమనోజ్ఞమైన, అనేన - ఈలోచుచున్న, అధీరబిమ్బాధరవిభ్రమేణ- అధీర-చపలమైన, బిమ్బ-దొండపండువంటి, అధర - అధరోష్ఠముయొక్క, విభ్రమేణ, విలాసముచేత, హర్షార్ద్రవేణుస్వరసమ్పదాచ - హర్ష - మనోజ్ఞములుగాజేయంబడిన, ఆర్ద్ర - సుఖకరములైనట్టి, వేణుస్వర - పిల్లనఁగ్రోవియందలిసప్తస్వరములయొక్క, సమ్పదాచ - సమృద్ధిచేతను, మనః - మనస్సు, ధునోతి - చలించుచున్నది, హాహన్త - అన్యాయము, హాహన్త - అన్యాయము. ... ...

తా॥ మనోహరంబగుచుఁ జెప్పనలవిగాకయుండె యీముందటందోచుచున్నచలించుచున్న కెమ్మోవిలీలచేతను మనోహరంబుగాఁ జేయఁబడిన వేణునాదసంపదచేత నామనంబుచలించుచున్నదియనుట. *

శ్లో॥ యావన్నమే నిఖిలమర్మదృఢాభిఘాతనిస్సన్ధిబన్ధన ముపైతి నవోపతాపః। తావద్విభో భవతు తావకవక్త్రచన్ద్రచన్ద్రాతపద్విగుణితా మమ చిత్తధారా॥ ... ...

మ॥ శతపత్రాంబులమీఁదనొంపుదురవస్థన్ జెందిలోఁగుందిబా। ధితమైయింద్రియగోళముల్మిగులసంధీభూతముల్గాకముం। దతినుపొప్పింగెడుఁ గాతదావకసుధాధారాళవేణుస్వనో। న్నత

లావణ్యరమానివాసముఖచంద్రజ్యోత్స్న ష్నాముందటఁ॥ ౩౭

టీక॥ హేవిభో - ఓయిశ్రీకృష్ణా, నవోపతాపః - మరణవేదనావిశేషము, మే - నాయొక్క, నిఖిలమర్మదృఢాభిఘాతనిస్సన్ధిబన్ధనమ్ - నిఖిల - సమస్తమైన, మర్మ - నెఱికలయందు, దృఢ-మిక్కిలి, అభిఘాత - కొట్టుటచేత, నిస్సన్ధిబన్ధనమ్- పోఁగొట్టఁబడిన అవయవవిశేషములుగలుగునట్లుగాను, యావత్ - ఎంతకాలము, నోదేతి - పుట్టకయుండునో, తావత్ - అంతపర్యంతము, మమ- నాయొక్క, చిత్తధారా- చిత్తపరంపర - తావకవక్త్రచన్ద్రచన్ద్రాతపద్విగుణితా- తావక - నీసంబంధియైన-వక్త్రచన్ద్ర - ముఖచంద్రునియొక్క, చన్ద్రాతప - వెన్నెలచేత, ద్విగుణితా - రెండింతలుగాచేయఁబడినది, భవతు - అగుగాత.

తా॥ ఓయిశ్రీకృష్ణమూర్తీ—ఎంతకాలంబు సమస్తమర్మస్థానఘాతంబువలన నవయవంబులసంధిబంధమునువదిలిపోనట్లు నాకుమరణంబు కలగకయుండునో అంతపర్యంతంబులో నాచిత్తవృత్తి నీనెమ్మోముచందురువలనం బొడమువెన్నెలచే నుప్పొంగఁగాత॥ ❀

శ్లో॥ యావన్నమే నరదశా దశమీ దృశోపి రన్ధ్రాదుదే
తి తిమిరీకృతసర్వభావా। లావణ్యకేళిసదనన్తవ తావదేవ ల
క్ష్మ్యాస్సముత్క్వణితవేణుముఖేన్దుబిమ్బమ్॥ ౩౮

టీక॥ తిమిరీకృతసర్వభావ - తిమిరీకృత - చీకటులుగాఁజేయఁబడిన, సర్వ - సమస్తమైన, భావా - పదార్థములుగలిగిన, దశమీ - పదియవదియైన, నరదశా - నర- మనుష్యులయొక్క, దశా-అవస్థ, మే- నాయొక్క, దృశః- నేత్రములయొక్క, రన్ధ్రాత్ - రంధ్రమువల్లను, యావత్ - ఎంతకాలము, నోదేతి - పుట్టదో, తావత్ - అంతపర్యంతము, లక్ష్మ్యా-సౌందర్యముచేత, లావణ్యకేళిసదనం - లావణ్య - కాంతివిశేషమునకు, కేళిసదనం - క్రీడాగృహమైనట్టి, తవ- నీయొక్క, సముత్క్వణితవేణుముఖేన్దుబిమ్బమ్ - సముత్క్వణిత- మిక్కిలియుత్పత్తియగుచున్నధ్వనివిశేషముగల- వేణు - పిల్లనఁగ్రోవిగలిగిన, ముఖ - ముఖమనియెడి, ఇన్దుబిమ్బమ్ - చంద్రబింబమును, చిత్తధారా - చిత్తపరంపర, ఏతు- పొందుగాత, ఈరెండుశ్లోకంబులకును దాత్పర్యంబొక్కటియగాన నాంధ్రకవిపద్యంబొక్కటియె సెప్పెనని తెలియునది. ... ...

శ్లో॥ ఆలోలలోచనవిలోకనకేళిధారానీరాజితాగ్రసరణైః

కరుణాఽమ్బురాశేః। ఆర్ద్రాణి వేణునినదైః ప్రతినాదపూర్ణై రా
కర్ణయామి మణినూపుర శిఞ్జితాని॥ ౩౯

మ॥ ననురక్షించు కృపాపయోధియగు కృష్ణస్వామిలోలా
వలో । కనధారారుచిరాపకారతులాసంగంబుచున్స్వేఁకమై।
జనుదేరఁ బ్రతినాదపూరపురళీసంగీత తాళానుగం। జనముంజేక
రవామృతంబు చెవినించఁ బిందునింపొందఁగన్॥ ౩౯

టీక॥ ఆలోల—అగ్రసరణేః - ఆలోల - చంచలములైన లోచన - నే
త్రములుగల గోపస్త్రీలయొక్క, విలోచన - చూపులయొక్క, కేళి - విలాసము
తోఁగూడిన, ధారా - పఙ్క్తులచేత, నీరాజిత - నివాళించఁబడిన, అగ్రసరణేః - పు
రోభాగముగల, కరుణాఽమ్బురాశేః - దయాసముద్రుఁడైన శ్రీకృష్ణమూర్తియొక్క,
ప్రతినాదపూర్ణైః - ప్రతినాద - ప్రతిధ్వనులచేత, పూర్ణైః - సంపూర్ణములైన
వేణునినదైః - వేణుధ్వనులతోఁగూడి, ఆర్ద్రాణి - రసవంతములైన, మణినూపు,
రశిఞ్జితాని - మణి - రత్నమయములైన, నూపుర - కాలియందియలయొక్క, శిఞ్జి
తాని - ధ్వనులను, ఆకర్ణయామి - వినుచున్నాను ...

తా॥ చంచలంబులగుతనచూపులయందలి విలాసంబులచే నీవాళిం
పంబడుచున్న పురోభాగంబుగల దయాసముద్రుఁడైన శ్రీకృష్ణునియొక్క
ప్రతిధ్వనులచే నెగడు వేణునాదంబులతోఁగూడిన రత్నమయంబులైన కా
లియందియలనాదంబువినుచున్నాననుట. ...

శ్లో॥ హే దేవ హే దయిత హే జగదేకబన్ధో హే కృష్ణ హే
చపల హే కరుణైకసిన్ధో। హే నాథ హే రమణ హే నయనాభిరా
మ హా హా కదాను భవితాసి పదం దృశో ర్మే॥ ౪౦

శా॥ ఓ దేవోత్తమ యోరమేశ దయితా యోలోకరక్షామ
ణీ! యోదామోదర కృష్ణచంచలహరీ యోసత్కృపాంభోనిధీ!
యోదీనావననాథ యోరమణ నిన్నొప్పారురమ్యాకృతిన్ మో
దంబొప్పఁగఁజూతు నెన్నటికి నామోహంబు ఫలదిల్లఁగన్॥ ౪౦

టీక॥ హే దేవ - ఓయి దేవ, హే దయిత - ఓయి ప్రియుఁడా, హే జగదేక
బన్ధో - ఓయి జగద్బంధుఁడా, హే చపల - ఓయి చపలుఁడా, హే కరుణైకసిన్ధో - ఓ
యి దయాసముద్రుఁడా, హే నాథ - ఓ నాథుఁడా, హే రమణ - ఓయి రమణుఁడా,

హేనయనాభిరామ - ఓయి నేత్రమనోహరుఁడ, హేకృష్ణ - ఓయికృష్ణుఁడ, మే
నా యొక్కయొ దృశోః - నేత్రములయొక్కయొపదమ్-కిసుమాయొ హాహా- అకటాయొక
దాను - విష్ణుగృహవిలాస - అగుచున్నావు. ... .

తా॥ లీలాశుకుం డప్రత్యక్షుండగు శ్రీకృష్ణునిఁగనంగోరి యతం
డే కారణంబుల నగపడకుండునోయని యూహించి తదనుకూలంబు
లగు నుత్తరంబుల శ్రీకృష్ణమూర్తిఁగూర్చి విన్నపంబుఁ జేయుచున్నాఁ
డవియెట్టులనిన హాకృష్ణమూర్తీ అకటా నాకన్నులకున్నగపడింపరాదా
హాయని ప్రార్థించి అప్రకాశమానుండనగు నేను నీకెటుల ప్రత్యక్షం
బుగా నేర్తునని శ్రీకృష్ణుండు పలుకునోయనిశంకించి దేవుండవుగాన స్వత
స్సిద్ధప్రకాశభావంబు నీయందయునికిజేసి నాకగపడుట కేమికొఱతయని
విజ్ఞాపనంబొనరించి స్వతసిద్ధప్రకాశభావంబునాయందుగలిగియుండిన
ను. నాకునీవు ప్రేమాస్పదుండవుగావుగాన నీకు నేగానుపించ ననునోయ
ని శంకించి, హాయికృష్ణ నీవునాకుదయితుండవుగావున నీకునే ప్రేమాస్ప
దుండఁగాకపోవు టెట్లనివివరించి, హాయినాకునీవుప్రేమాస్పదుండవైన
ను నీయట్టివానికెమఱి యెవ్వనికైన నగపడుదుంగాక, నీకగపడనోపన
నునోయని యూహించి,చపలుండవుగావున చాపల్యంబునం జేసినాకన్ను
లకగపడియెదవనివచియించిచాపల్యంబునం జేసి నీకునే నగపడకయుండె
దననునోయని యెంచి, కరుణైకసింధుండవుగానఁ జాపల్యంబుకన్న దయ
యధికంబుగ నీయందుండుటం జేసి యవశ్యంబును నీవునాకుం గానంబడ
వలయునని విన్నపంబాచరించి దయాసముద్రుండనయ్యును నీకు నాకు నే
మివిశేషసంబంధంబుగల్గినప్రత్యక్షుంబగుదుననునోయనియాలోచించి,నా
కునీవు నాథుండవుగావున స్వస్వామిభావరూపవిశేషసంబంధంబు నీకునా
కుంగలిగియుండు ననికారణంబుగ నాముందటందోచుటనీకవశ్యకర్తవ్యం
బనివేఁడుకొని-ఇట్టివిశేషసంబంధము నాకెల్లరయందుండుటం జేసి బహు
స్త్రీనాయకుండగువాఁడొక్కతెయందు విశేషానురాగంబు జేయుపగిది
యెటొకానాకనికిం గానంబడియెద-ననునోయనితలంచి-రమణుండవైనకా
రణంబున నెల్లరయందు నిరుపాధికుఁడవై సమంబుగ రమియించుట నీకు
స్వభావంజేకదా - దానం జేసి నైనను ప్రత్యక్షుండవుగావలయునని ప్రా
ర్థించి-రమణుండవైనను నీమనంబునం రమియించెదంగాక కన్నులకెటు

ల గానంబడియొదననునో యనితలంచి నయనాభి రాముండవుగావున నా కన్నులకుం బందువుగ బ్రత్యక్షంబొసంగుట యెన్నడోకోయని ప్రార్థింతుననుట. *

శ్లో॥ అమూన్యధన్యాని దినాన్తరాణి హరే త్వదాలోకన మన్తరేణ। అనాథబన్ధో కరుణైకసిన్ధో హాహాన్తహాహా న్త కథం నయామి॥ ౪౧

శా॥ నిన్నుంగానక నీకథల్వినక నిన్నేమాయుఁ జిత్తంబులో। నెన్నంజాలక నిన్నుఁజేరఁగనక నిన్నెవేళఁబూజింప లేకన్నా యాతఁడనికేతనాంగణనిధీ యయ్యోదయావారిధీ। యెన్నేనిం దినముల్ గ్రమించితి వృథా యేమందు నాదుర్దశన్॥ ౪౧

టీక॥ కరుణైకసిన్ధో - దయాసముద్రుడవైనయట్టి, అనాథబన్ధో- దీనబంధుఁడవైన, హేహరే, ఓకృష్ణ, త్వదాలోకనమన్తరేణ - నీదర్శనంబుమాని, అధన్యాని - కృతార్థములుగాని, అమూని - ఈనిదర్శనరహితములైన, దినాన్తరాణి - దినములను, హాహాన్తహాహాన్త - అకటకటా, కథమ్ - ఏప్రకారము, నయామి-గడపుచున్నాను. ... ...

తా॥ దయాసముద్రుండవై దీనబంధుండవైన యోకృష్ణ నీదర్శనంబులేక కృతార్థంబులుగాని యీదినంబుల నకటకటా యెవ్విధంబునం గడపఁజాలుదు ననుట.

శ్లో॥ కిమిహకృణుమః కస్య బ్రూమః కథం కృతమాశయా కథయత కథా మన్యాం ధన్యా మహో హృదయే శయః। మధురమధురస్మేరాకారే మనోనయనోత్సవే కృపణకృపణా కృష్ణే తృష్ణా చిర మ్బత లమ్బతే॥ ౪౨

శా॥ ఏశాస్త్రంబుల విందు నేగురునితో నేమందు నెట్లన్ననో। యాశన్ ధన్యులు చెల్పలేరకద ప్రత్యక్షంబుగా నద్దయా। రాశిన్ నేత్రమనోభిరాము స్మితవక్త్ర ప్రాభవుం యాదవా। ధీశానాగోరిమదీయతృష్ణ యకటా దీనత్వముం జెందెడిన్॥

టీక॥ బత - ఓజనులారా, మధురమధుర - స్మేరాకారె - మధురమధుర-సుందరసదృశమయినట్టి, స్మేర-కాంతియుతమైన, ఆకారె - ఆకృతిగలయట్టి, మనోనయనోత్సవే, మనః - మనస్సునకు, నయన - నేత్రములకు, ఉత్సవే - సంతోష

కారణుండై. కృష్ణ - శ్రీకృష్ణమూర్తియొక్క గ్రహణ [illegible] కృపణ [illegible]
మైన తృష్ణా - ఆశ విలమ్ - బహుకాలము [illegible] లక్ష్మీ [illegible]
దీ ఆశయా - [illegible] - విప్రకారము [illegible]
[illegible]
[illegible]
[illegible] - కృతార్థమైన కథాం - కథనము [illegible] అ-
నుష్ఠించుచుం. ... ...

తా॥ అధికసౌందర్యసంపన్నుండగు నాకామినీ [illegible] ననంబున
[illegible] నేత్రంబులు [illegible] శ్రీకృష్ణుని [illegible]
లంబుమండె [illegible] సనే
నేను [illegible] జగత్ప్రసిద్ధుండు [illegible]
యంబున [illegible] కుపాయంబు [illegible]

శ్లో॥ ఆస్యాం విలోక [illegible] జదళీలలిత లోచన మస్బా
లవ్యా [illegible] యదీ [illegible] వైన సామగ్ర్య॥

ఉ॥ [illegible] బాలుండని [illegible] గ్రుచ్చి
[illegible] మలంగెడు భుజ [illegible]
డుమ నే [illegible]
[illegible] మైన మనుకూలమంగానుం నేమి సేయు
దాన॥ ౪౩

టీక॥ ఆస్యాం - [illegible] మహా [illegible] జాత [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] సామగ్రి - [illegible]
రియగు యున్నది [illegible] అన్వయము. ... ...

తా॥ [illegible] వులంగాంచనో [illegible] బు
లగు [illegible] పుండరీకాక్షు [illegible]
నా [illegible] మైన [illegible] దివ్యచకితా [illegible] *

శ్లో॥ అశ్రాన్తస్మిత మరుణారుణాధరోష్ఠం హర్షార్ద్రద్వి
గుణమనోజ్ఞవేణుగీతమ్ । విభ్రామ్యద్విపులవిలోచనార్ధ ముగ్ధం
వీక్షిష్యే తవ వదనాంబుజం కదా ను॥ ౪౪

మ॥ మురళీగానసుధాఘుసీకలిత సమ్మోదంబు సిందారఁగా।
నరమోదృంగనుదోయి జాళ్కుమరఁగా నాతామ్రబింబాధర ।
స్ఫురణ స్వీన్నలసెట లేనగవు లోత్సాహించు సమ్మోముఁదా ।
మరసేవింపఁగఁగల్గు నెన్నఁడనుసంభావింపుచుంటి కెన్నఁడో॥ ౮౮

టీక॥ అత్రాంతస్మితమ్ - అత్రాంత - ఎడతెగని స్మితమ్ - చిఱునగవుగలయట్టి, అరుణాధరోష్ఠమ్ - అరుణాః - ఎఱ్ఱనగుదానితో సమమైన, అధరోష్ఠమ్ - అధరముగలయట్టి, హర్షార్ద్రద్విగుణమనోజ్ఞవేణుగీతమ్ - హర్షార్ద్ర - సంతోషంబుతోఁగూడి, ద్విగుణ - రెండంతలై, మనోజ్ఞ - మనోహరంబగు, వేణుగీతమ్ - వేణుగానముగలయట్టి, విభ్రామ్యద్విపులవిలోచనార్ధముగ్ధమ్ - విభ్రామ్యత్ - చలించుచున్న, విపుల - పెద్దలగు, విలోచన - కన్నుల యొక్క, అర్ధ - ఏకదేశముచేత, ముగ్ధమ్ - సుందరమైన, తవ - నీయొక్క, వదనాంబుజం - ముఖకమలమును, కదాను - ఎప్పుడు, వీక్షిష్యే - చూచుచున్నాను.

తా॥ ఎడతెగనిచిఱునగవుగలిగి - మిక్కిలి యెఱ్ఱనగునధరోష్ఠంబుగలిగి - సంతోషంబునం జేసి ద్విగుణంబై మనోహరంబైన వేణుగానంబుఁగలిగి చలించుచున్న నేత్రైకదేశంబుచే సుందరంబై వెలుంగు నీ నెమ్మోముఁ దామర నెన్నటికిఁ గాంచుచున్నాననుట.

శ్లో॥ లీలాయతాభ్యాం రసశీతలాభ్యాం నీలారుణాభ్యాం
నయనాంబుజాభ్యాం । ఆలోకయే దద్భుతవిభ్రమాభ్యాం కా
లే కదా కారుణికః కిశోరః॥ ౮౯

ఉ॥ తిన్ననికల్వచెల్వు లోకదిక్కున నాకెడఁ గన్నుదమ్మి
క్రొ । న్నిన్నులఁ గ్రుమ్మరించు నవమేచకశోణితమించుమించులీల
స్సరసించు నస్తులవిలాససనాథతలంబులౌ । కన్నులనన్ను నె
న్నటికిఁ గాంచునో బాలకుఁడాదరంబునన్॥ ౯౦

టీక॥ కారుణికః - దయాప్రధానుఁడగు, కిశోరః - బాలకృష్ణమూర్తి, లీలాయతాభ్యామ్ - లీల - విలాసములచే, ఆయతాభ్యామ్ - పొడవులయినయట్టి, రసశీతలాభ్యామ్ - రస - శృంగారరసముచే, శీతలాభ్యామ్, మనోహరములయినయట్టి, నీలారుణాభ్యామ్ - నీల - నల్లనైనట్టి, అరుణాభ్యాం - ఎఱ్ఱనైనయట్టి, అద్భుతవిభ్రమాభ్యామ్ - అద్భుత - ఆశ్చర్యసంపాదకములైన, విభ్రమాభ్యామ్ - విలాసములుగల, నయనాంబుజాభ్యామ్ - నేత్రకమలములచేత, కాలేకదా - ఏతఱియందు, మామ్ - నన్ను, ఆలోకయేత్ - చూచున. ... ...

రా॥ విలాసంబులచేనతిశయిల్లుశృంగార రసంబునం దేలియు
తిమనోహరంబులై సుకుమారకాంతులం దేజరిల్లి యాశ్చర్యకరంబులగు
విలాసంబులం గని వెలయుకన్నుఁదామరలచే ఒయ్యారపుగా సంచరించు
బాలకృష్ణుం డెన్నటికినన్నుఁజూచునోయనుట. *

శ్లో॥ బహులచికురభారం బద్ధపింఛావతంసం చపలచపల
నేత్రం చారుబింబాధరోష్ఠమ్। మధురమృదులహాసం మన్దరోదా
రలీలం మృగయతి నయనం మే ముగ్ధవేషం మురారేః॥ ౪౬.

చ॥ లలితపుఁగెంపుసొంపుఁగళిల స్వలసిల్లెడు మోవిసవ్వఁ
దే। టలు సునుగొప్పకొప్పునఁ బెడంగగుపింఛము జెలువొందుచూ
పులున్ । సలలితమందరాద్రి ధృతిసంపదయుం జెలువారుశౌరి
మం। జులతరవేషమున్వెదకిచూడఁగనాకనుఁబోయిగోరెడిన్॥

టీక॥ బహులచికురభారమ్ - బహుళ - గొప్పదైన, చికురభారమ్ - కేశ
సమూహముఁగలయట్టి, బద్ధపింఛావతంసం - బద్ధ - కూర్పబడిన, పింఛ - నెమలిపు
రి, అవతంసమ్ - శిరోభూషణముగాఁగలయట్టి, చపలచపలనేత్రమ్ - చపలచ
పల - చంచలసదృశములైన, నేత్రం - కన్నులుగలయట్టి, మధురమృదులహాసం
మధుర - మనోజ్ఞమైన, మృదుల - కోమలమైన, హాసం - నవ్వుగలయట్టి, మన్ద
రోదారలీలం - మన్దర - మందరపర్వతముయొక్క, ఉదార - గంభీరములగు, లీ
లం - విలాసముగలయట్టి, మురారేః - శ్రీకృష్ణునియొక్క, ముగ్ధవేషం - ముగ్ధ
సుందరమైన, వేషమ్ - వేషమును, మే - నాయొక్క, నయనమ్ - నేత్రము, మృగ
యతి - వెదకుచున్నది, ...

తా॥ గొప్పయగు కొప్పునై నలంకరించిన నెమలిపురిదండల
ను చంచలంబులగునేత్రంబులను - సుందరంబైనదొండపండువంటి యధ
రంబును మనోజ్ఞంబై కోమలంబైననగవును - మందరసమానంబగుధై
ర్యంబునుంగల్గిన శ్రీకృష్ణుని సుందరవేషంబును నాకన్నుదోయి చూడం
గోరియున్నదనుట.

శ్లో॥ బహులజలదచ్ఛాయాచోరం విలాసభరాలసం మద
శిఖిశిఖాలీలోత్తంసం మనోజ్ఞముఖామ్బుజమ్ । కమపి కమలా
పాఙ్గోదగ్రప్రసన్నజగజ్జితంమధురిమపరీపాకోద్రేకం వయం
మృగయామహే।

మ॥ తపనాపత్యాకటాక్షవీక్షణములన్ త్రైలోక్యజాడ్యంబు
లెల్ల నివారింప మనోహరాననముతో లావణ్యవేషంబుతో ఘ
నఘాంగాధరకాంతితో శిఖిశిఖాకర్ణావతంసంబుతో ఘనువైభవం
డెడువాని నాయనుమనుస్స్ఫూర్తి సేవించెదన్॥ ౪౨

టీ॥ బహుల—చోళం బహుల - అధికమగు జలద - మేఘముయొక్క ఛాయా - కాంతిని చోరం - దొంగిలించుచున్నవా ట్టి, విలాస ఆలస - విలాసభర - విలాసములచేత అలసం - అలసమైన ట్టి, మదశిఖిశిఖావలీ ఉత్తంసం మదశిఖి - మత్తమయూరముయొక్క శిఖా - పింఛము శ్రీలాం - విలాసభూషణముయగు ఉత్తంసం - భూషణముగాగలయట్టి, మనోజ్ఞముఖాంబుజం - మనోజ్ఞ - సుందరమయిన ముఖాంబుజము - ముఖపద్మముగలయట్టి, కమలాపాంగోదగ్రప్రసన్నజగజ్జితం - కమల - తామరరేకులవంటి అపాంగ - కడకన్నులయొక్క ఉదగ్ర - లేశములచేత ప్రసన్న - కృతార్థములుగాఁజేయబడిన జగత్ - లోకములందలి జితం - తుష్టపదార్థములుగలయట్టి కమపి - అనిర్వాచ్యమయిన మధురిమపరిపాకోద్రేకం - మాధురిమ - సౌందర్యముయొక్క పరిపాక - పరిపాకముయొక్క ఉద్రేకం - అతిశయముగలకృష్ణుని వయం - మేము మృగయామహే - వెదకుచున్నాము. ...

తా॥ నీలమేఘంబుబోలె నల్లనగుశరీరకాంతిగల్గి యొయ్యారంబుల నలసుండై నెమలిపురి కర్ణావతంసంబుగల్గి మనోజ్ఞంబగుముఖకమలంబుగల్గి తామరరేకులవంటికడకన్నులచే నెల్లలోకంబులపదార్థంబులను పవిత్రంబులుగాఁజేయుచు సౌందర్యాతిశయంబుచే దనరల్లి వెలయుశ్రీకృష్ణదేవుని వెదకుచున్నామనుట.

శ్లో॥ పరామృష్టాష్టోపనిషది మునీనాం వ్రజవధూదృశాం
దృశ్యం శశ్వత్ త్రిభువనమనోహారివదనమ్। అనామృశ్యం వా
చా మనిదమురంభానామపి కదా దరీదృశ్యే దేవన్దరదళితనీలో
త్పలరుచిమ్॥ ౪౩

మ॥ మనిలో నిల్పెదఁ గోపికానయనపద్మశ్రేణి కెల్లప్పుడున్।
విదితంబై మునినాయకాగ్రసభ కన్వేషింపఁ గాదూరమై। యి
దమిద్ధంబని వేదపాళికనువై యొంచన్ బరింపన్ మొద। ల్లుదలేన
ట్టి నవోత్పలాభమగు వస్తుస్తోమ హాకారమున్॥ ౪౩

టీ॥ అభిమనురధూనాం - ఇష్టివేగకాంబుజముచిరనని తెలిమున

లవిగాని, వాచాం - వేదాంతవాక్యములచే. అవాచ్యస్య - ప్రతిపాదింపబలవి గానివాఁడగుటకతే, పరిపద - పుణ్యస్థలవిశేష [illegible] - వేదాంతవి దులైనమునులకుఁ [illegible] మనంగమ్యుఁడైన [illegible] - దూ రుఁడగుచును, వ్రజవధూదృశాం - వ్రజవధూ - గోపస్త్రీలయొక్క, దృశాం - నేత్రము లచేత, దృశ్యం - చూడఁదగినట్టి, [illegible] - వాలాయముగాను, త్రిభువన — [illegible] త్రిభువన - మూల్లోకములకును, మనోహరి - మనోజ్ఞంబగు, [illegible] - ముఖముగలయట్టి, [illegible] నీలోత్పల [illegible] - [illegible] - కాంచెమువికసించిన, నీలోత్పల - నల్లగలువ లయొక్క, రుచి - కాంతివంటికాంతిగల, దేవం - దేవుడగునట్టివాని, కదా - ఏసమయమునందు, దరిదృశ్యే - లెస్సగాజూచుచున్నాను. ... ...

తా॥ ఇట్టి దేశకాలంబులం బొడమినవియని తెలియఁబడవిగానివే దాంతవాక్యంబులచేఁబ్రతిపాదింప నశక్యుండుగనుకనే నైమిశారణ్యాది పుణ్యస్థలంబులం దుండునధీత వేదాంతులైనమునులమనంబులకు గమ్యుండ య్యును [illegible] గోపస్త్రీనేత్రంబులచేఁ [illegible] ముల్లోకంబుల వారలకును మనోజ్ఞంబగుముఖంబుచే [illegible] కాం తివంటికాంతిచే వెలయు శరీరంబుఁగలిగి వెలుంగు దేవుని నెప్పుడు చూచుచు న్నాననుట. ❊

శ్లో॥ లీలాంబుజానన మధీర ముదీక్షమాణం నర్మాణి వేణు
వివరేషు నివేశయన్తమ్। లోలాయమాననయనం నయనాభిరా
మం వన్దే కదాను దయితం వ్యతిలోకయిష్యే॥ ౪౯

ఉ॥ ఏతఱిఁ జూచి మ్రొక్కఁగల నేతఱిఁ జూచునదెంతు నన్న
రో। జాతముఖున్ [illegible] వేణుగీత [illegible]। కేత
ముగాఁ గోపికలఁ గేళికినైజతఁ [illegible] । నూతనపంచ
సాయక మనోహరమూర్తిఁ గంటికింపుగాఁ॥ ౪౯

టీక॥ లీలాంబుజాననమ్ - లీలా - విలాసముతోఁ గూడిన, అమ్బుజ - కమల మువంటి, ఆననం - ముఖముగలయట్టి, అధరమ్ - చంచలమగునట్టుగాను, ఉదీ క్షమాణమ్ - చూచుచున్నయట్టి, వేణువివరేషు - వేణు - పిల్లనగ్రోవియొక్క, వివరేషు - రంధ్రములయందు, నర్మాణి - సంకేతములను, నివేశయన్తమ్ - ప్రవే శింపఁజేయుచున్నట్టి, లోలాయమాననయనం - లోలాయమాన - ఈషచ్చం చలములైన, నయనం - నేత్రములుగలయట్టి, నయనాభిరామమ్ - నయన - నేత్రము

లకు, అభిరామం - ఆహ్లాదము చేయుచున్న, దయితం - ప్రియుఁడైన కృష్ణుని, ఏ వానిని, ఎప్పుడు, క్వాపి లోకయిష్యే - చూచుచున్నానో, కదా, ఎప్పుడు, వర్ణే-న మస్కరించుచున్నాను ... ...

తా॥ విలాసయుతంబగు కమలంబుబోలియున్న నెమ్మోగంబుఁ గల్గి చంచలంబగునటుజూచుచు వేణురంధ్రంబులయందు గోపికలసంకేతం బుల దెలుపుచు నీషచ్చంచలంబులగు నేత్రంబులుఁగలిగి చూచువారలచూ పులకు నాహ్లాదంబుఁబుట్టించుచు వెలుఁగు ప్రియుండగు కృష్ణు నే సమయం బునం గాంచుదు నెత్తరనమస్కరింతునసుట. *

శ్లో॥ అన్తొ ముహుః క్వనసి లప్పుటనమ్ప్రిదాయం రేఖావ లేఖిని రసజ్ఞమనోజ్ఞ వేషమ్। లజ్జన్మృదుస్మిత మధుస్నపితాధరాం శు రాకేన్దులాలిత ముఖేన్దు ముకున్ద బాల్యమ్॥ ౫౦

ఉ॥ సన్నుతసర్వ్య నివ్వటిలు చందురు కావి మెఱుంగు మోవి యుక్। బున్నమచందమామయుఱపు న్నగు మోము ను ముద్దుగు ఱ్ఱ లీ। లాన్నొలనైన మోహనవిలాసముఁ గాంచిన గోపవేష సం। పన్నుఁడఁ జిన్ని। వ్రాయ మెడఁబాయక వ్రాసిన యట్టు లుండెడుఁ॥ ౫౦

టీక॥ రసజ్ఞ—వేషక - రసజ్ఞ - సారగ్రాహియైనట్టి, మనోజ్ఞ - సుం దరమైయున్న, వేషం - అలంకారమునుఁగల, లజ్జత్—బాల్యం - లజ్జత్ - లజ్జించు చున్నయట్టి, మృదు - కోమలమైన, స్మిత - మందహాసమనుచిరునవ్వు, మధు - తేనియచే, స్నపిత - తడుపబడిన, అధర - అధరముయొక్క, అంశు - కాంతులుగలిగి నట్టి, రాకేన్దు - పూర్ణిమాచంద్రునిచేత, లాలిత - సమ్మానింపఁబడిన - ము ఖ - ముఖమనెడు - ఇన్దు - చంద్రునిగలిగిన - ముకున్ద - శ్రీకృష్ణమూర్తియొక్క - బాల్యం - శైశవము - రేఖావలేఖని - రేఖా—శ్రీకృష్ణరూపరేఖయొక్క, అవలేఖ ని—చిత్తరువుఁగల-మే-నాయొక్క - మనసి - మనసునందు - ముహుః - మాటిమాటికిని - లగ్నం - కూడుచున్నదియై - లప్పుటనమ్ప్రదాయం - ఆయాసమునిచ్చెడిది - భవ తి - అగుచున్నది.

తా॥ సారవంతంబై మనోహరంబగు నలంకారంబుఁగలిగి లజ్జిం చుచున్నకోమలంబగు చిఱునగవను తేనియచే దడపంబడిన యధరోష్ఠం బుకాంతులఁగలిగి పూర్ణిమాచంద్రునిచే లాలింపఁబడుచున్న ముఖచం

డ్రుఁనిగల శ్రీకృష్ణబాల్యము నాయనంబున వ్రాసినయటులుండి కన్నులకగ
బడక యాయాసంబుం జేయుచున్నది యనుట.   ౕ

శ్లో॥ అహిమకరకరనికరమృదుమృదితలక్ష్మీ సరసతరసరసి
రుహసదృశదృశి దేవే। వ్రజయువతిరతికలహవిజయినిజలీలామ
దముదితవదనశశి మధురిమణి లీయే॥   ౫౧

చ॥ రతికలహమ్మునన్ సతుల రాయిడిఁజేసి జయించి మించు చు
నుం। ధృతిగనుపించు లేనగవు నందముగు లెఱుడు మోముఁదమ్మి
చే। నతులవిభాతభానుకిరణాప్తి వికస్వరభాస్వరాంబుజా। యతి
తనయనద్వయిం జెలఁగు నామధురద్యుతి లీనమయ్యెదన్॥ ౫౧

టీక॥ అహిమకర—దృశి - అహిమకర=సూర్యుని యొక్క, కర - కిర
ణముల యొక్క, నికర - సమూహము చేత, మృదు - కోమలమగునట్టుగాను,
మృదిత-కొంచెముగా స్పృశింపబడిన, లక్ష్మీ- కాంతి చేత, సరసతర -మిక్కిలి సరస
మయిన, సరసిరుహ- కమలములకు, సదృశ- సమానమైన, దృశి- నేత్రములుగల,
దేవే-శ్రీకృష్ణుని యందు, వ్రజయువతి—మధురిమణి- వ్రజయువతి-గోపికల యొక్క,
రతి - రతమునందే, కలహ - కలహమందు, విజయ - జయము చేతనైన, లీలామద-
విలాసమదము చేత, ముదిత - సంతోషించుచున్న, వదనశశి- ముఖచంద్రునిగల, మ
ధురిమణి - సౌందర్యమందు, లీయే-లీనుఁడనగుచున్నాను.   ...   ...

తా॥ సూర్యకిరణ సమూహంబుచే మృదువగునటుల స్పృశిం
పంబడిన కాంతిచే సుందరంబులగు కమలంబులకు సమానంబులైన నేత్రం
బులుగలిగి గోపస్త్రీలతోడ నసలుపురతులని యెడి యుద్ధంబులనైన జయం
బునం బొడముచున్న కీర్తియగు లీలామదంబున సంతసిలు ముఖచంద్రునిఁగ
లిగి వెలుంగు శ్రీకృష్ణ దేవుని సౌందర్యంబునందు లీనుండనగుచున్నానను.

శ్లో॥ కరకమలదళకలితలలితతరవంశీకలనినదగళదమృతఘనస
రసి దేవే। సహజరసభరభరితదరహసితవీథీ సతతవహదధర
మణిమధురిమణి లీయే॥   ౫౨

చ॥ లలితకరాంగుళీదళదళన్మురళీమధురస్వరామృతా। జ్వ
లసరసిన్ మనోజ్ఞసహజస్మితకందళచంద్రచంద్రికా। వలదరుణా
ధరోష్ఠసుధువాసితచారు ముఖాంబుజంబునన్। దొలఁగక నామ
మానసమధుపతమియ్యెడ లీనమయ్యెడిన్॥   ౫౨

టీక॥ కరకమల — నగరని - కరకములు హస్తపద్మములయొక్క - దళ - శ్రే
ణిచేత - దళిత - స్వరభేదములను బొందింపఁబడినయట్టి లలితతర - మిక్కిలి శ్రా
వ్యములైన - వంశీ - వేణువుయొక్క - కల - అవ్యక్తమధురములగు - నినద - ధ్వనిచేత,
గళత్ - జారుచున్న - పీయూష - అమృతముయొక్క - ఘన - అధికమయిన - సరసి - స
రస్సుగలయట్టి - సహజమధురిమ - సహజ - స్వాభావికమైన - రసభర - రసముచేత,
భరిత - నిండింపబడిన - దర హసిత - మందహాసములయొక్క - వీథీ - పఙ్క్తులను,
సతత - ఎల్లప్పుడును, వహాత్ - వహించుచున్న, అధర మణి - అధరరత్నముయొక్క,
మధురిమణి - సౌందర్యమందు, దేవే - శ్రీకృష్ణునియందు లీయే లీనుఁడగుచున్నాను.

తా॥ వ్రేళ్లచే స్వరభేదంబులు కలుగునట్లు చేసి యూదఁబడుపిల్లఁగ్రోవియొక్క నాదంబులనియెడు నమృతంపుకాలువ గలయట్టి యనఁగా మధురంబులైన వేణునాదంబులు నిండియుండెడుస్థానంబై స్వభావంబుగా మనోహరంబులైన చిఱునవ్వులచే నెల్లప్పుడుఁ బ్రకాశించుచున్న కెంపువంటి యధరముగల శ్రీకృష్ణదేవునియందు లయించుచున్నాననుట. ※

శ్లో॥ కుసుమశరశరసమరకుపితమదగోపీకుచకలశఘుసృణ
రసలసదురసి దేవే మదలులితమృదుహసితముషితశశిశోభా ము
హురధికముఖకమలమధురిమణి యే॥ ౫౩

ఉ॥ పువ్వుటమ్ములవ్వఁగాఁ గనలుకఁ బూనినవల్లవపల్లవాధరల్।
గొబ్బునవ్రచ్చునట్టి జనుగుత్తులనొత్తిన కుంకుమంబునన్। నివ్వ
టిలన్ శశాంకుజిగినేటులతేటలఁగొల్లలాడు లేనవ్వులగోముమో
మునఁగనందమ్మునందపుమాధురిఁజెందెదన్॥ ౫౩

టీక॥ కుసుమశర - ఉరసి, కుసుమశర - మన్మథునియొక్క, శర - బాణములైన పు
ష్పములచేతనైన, సమర - యుద్ధమునందు, కుపిత - కోపయుక్తలైన, మద - మత్తలైన
గోపీ - గోపికలయొక్క, కుచకలశ - కలశములవంటి స్తనములయందలి, ఘుసృణ - అఁ
గరాగవిశేషముయొక్క, రస - రసముచేత, లసత్ - ప్రకాశించుచున్న, ఉరసి - వక్షము,
గలయట్టి, మద - మదముతోడ, లులిత - కలసియున్న, మృదుహసిత - మందహాసము
చేత, ముషిత - అపహరింపఁబడిన, శశి - చంద్రునియొక్క, శోభా - కాంతిచే
త, ముహుః - అధికమైన, ముఖకమల - నెమ్మోముదామరయొక్క, మధురిమ
ణి - సౌందర్యముగల, దేవే - శ్రీకృష్ణమూర్తియందు, లీయే - లీనుఁడగుచున్నాను

తా॥ పూబంతులాటలో వ్రేసికొను సమయమునందుఁ బ్రొవ

కోపముతోఁడంగూడిన గోపికాంగనల బంగరుకుండలంబోని చన్నులరాఖ
డినంటిఁ కుంకుమపూఁతచే వెలుఁగువక్షంబును, మదంబుతోఁగూడిన కోమ
లంబగు చిఱునగవుచే వెన్నెలంగొల్లలాడు సమ్మోముచక్కఁదసంబునుం గ
లిగి తేజరిల్లు శ్రీకృష్ణదేవునందు లీనుండగుచున్నానసనుట.

శ్లో॥ ఆనమ్రామసితభ్రువోరుపచితా మక్షీణపక్ష్మాఙ్కురే
ష్వాలోలామనురాగిణోర్నయనయో రార్ద్రాం మృదౌజల్పితే।
ఆతామ్రామధరామృతే మదకలా మమ్లానవంశీరవే
ష్వాశాస్తే మమ లోచనం వ్రజశిశో ర్మూర్తిం జగన్మోహినీమ్॥ ౫౮

టీ అసితభ్రువోః- అసిత- నల్లనైన, భ్రువోః-కనుబొమలయందు
ఆనమ్రామ్-కొంచెమువక్రమైనట్టి, అక్షీణపక్ష్మాఙ్కురేషు- అక్షీణ-దట్టమై
న,పక్ష్మ-రెప్పలయొక్క, అఙ్కురేషు-రోమాంకురములయందు,ఉపచితాం-
వృద్ధినొందినయట్టి,అనురాగిణోః-దయగలిగిన, నయనయోః-నేత్రములయం
దు,ఆలోలాం-చంచలమయినట్టి, మృదౌ-మృదువైన,జల్పితే మాటయందు
ఆర్ద్రామ్-సరసమైనట్టి, అధరామృతే-అమృతమువంటియధరమందు, ఆతా
మ్రామ్ అరుణమైనట్టి, అమ్లానవంశీరవేషు- అమ్లాన గంభీరమైన, వంశీరవే
షు- వేణునాదములయందు, మదకలామ్ మద-మదముచేత, కలామ్-అవ్యక్త
మధురమైనట్టి, జగన్మోహినీమ్- జగత్ లోకములకు, మోహినీమ్-మోహ
సంపాదకమయిన, వ్రజశిశోః- గోపాలబాలునియొక్క, మూర్తిమ్- దివ్య
మంగళవిగ్రహమును, మమ-నాయొక్క, లోచనమ్- నేత్రము, ఆశాస్తే-
ప్రార్థించుచున్నది. * * * *

ఉ॥ కాంచుటయెన్నఁడీక్షణ సుఖంబుగఁదొంగలి ఱెప్పలుంబరా।
యించినవింటివంటిబొమ లింపగుమాటలు కెంపుమోవిబోం।
కించినపిల్లఁగ్రోవిఁబలి కించుహళాహళియుర్ణ దమోన్నతిన్।
మించినబెళ్కుఁజూపుఁగల మిక్కిలిచక్కని ముద్దుబాలకున్॥ ౫౮

తా. ఈషద్వక్రంబులగు నల్లనికనుబొమలును బెంపొందిదట్టంబులగు
ఱెప్పలందలి వెంట్రుకలును జంచలంబులై కరుణారసంబుఁదొలుకు కన్నులు మి
సరస బును గంభీరంబునగు వేణునాదంబునుం గలుగుటం జేసి జగంబులకానం
దజనితసమ్మోహంబును త్పాదించునట్టి గోపాలబాలుని దివ్యమంగలవిగ్రహం
బుగనంగోరెడిననుట.

శ్లో॥ తత్కైశోరంతచ్చవక్త్రారవిందంతత్కారుణ్యం తేచ లీలాకటాక్షాః।
తత్సౌందర్యంసాచమందస్మితశ్రీ స్సత్యంసత్యందుర్లభం దేవతేషు॥

టీక. తత్కైశోరమ్-తత్ -నామనంబందు.దోఁచినయట్టి, కైశోరం బాల్యమును,తచ్చ-నాచిత్తమందుఁదోఁచినయట్టి,వక్త్రారవిందమ్-ముఖకమలమును, తత్కారుణ్యం- తత్, నామనంబందగుపడినయట్టి, కారుణ్యాదయయును, తే, నాహృదయమందుఁగానుపించినయట్టి, లీలాకటాక్షాశ్చ, లీలా, విలాసములతోఁగూడిన, కటాక్షాశ్చ, కడకంటిచూపులును, తత్సౌందర్యంచ తత్, నాచిత్తంబున సాక్షాత్కరించినయట్టి, సౌందర్యంచ, సోయగమును, సా,నామెదయందుఁగానంబడిన, మందస్మిత శ్రీశ్చ, మందస్మిత, లేనగవుయొక్క, శ్రీశ్చ, సంపదయును, దేవతేషు, ఇంద్రుండు మొదలగు వేలుపులయందు దుర్లభమ్,లేదు, సత్యం, యథార్థము, సత్యం, యథార్థము. *

శా॥ ఆకారుణ్యకటాక్షవీక్షణము లాయందంపులేఁబ్రాయమా।
యాకారద్యుతియాదరస్మితముతీరా మోముచక్కందనం।
బాకెంజాయపదంబురానడలయొ య్యారంబులే వేల్పులం।
దేకాలంబున లేదులేవనుచు నేనెం దేనిఁజాటించెదన్॥ *

తా. సమాధినిష్ఠుండనగునాహృదంబరికించిన చోనగుపడిన శ్రీకృష్ణదేవునియబాల్యంబునద్దయయు నాసెమ్మోముఁదామరయు నాకడకన్నుల చూపులు నాసోయగంబు నాలేనగవు నవేల్పులయం దేనియు లేవనుచు నిక్కంబుగాఁబల్కెదననుట. *

శ్లో॥ విశ్వోపప్లవశమనైకబద్ధదీక్షం విశ్వాసస్తబకితచేతసాంజనానామ్।
పశ్యామఃప్రతినవకాంతి కందళార్ద్రం పశ్యామః పథిపథిశైశవం మురారేః॥ *

టీ. మురారేః,శ్రీకృష్ణమూర్తియొక్క, శైశవమ్,బాల్యమును.ప్రతినవకాంతికందళార్ద్రం- ప్రతినవ- ప్రతిక్షణనూతనములైన,కాంతి కాంతులయొక్క,కందళ మొలకలచేత,ఆర్ద్రం నరసమైనదానిగాను,పశ్యామః మనముచేనెఱుంగుచున్నాము,విశ్వాసస్తబకితచేతసాం-విశ్వాస విశ్వాసముచేత, స్తబకిత సంజాతగుచ్ఛములుఁగల, చేతసాం చిత్తములుగల,జనానాం జనులయొక్క,పథిపథి ఆయాయిస్థలములయందు, విశ్వోపప్లవశమనైకబద్ధదీక్షం విశ్వ సమస్తమైన,ఉపప్లవ- ఉపద్రవములయొక్క, శమన శాంతియందు,ఏకముఖ్యముగునటుల,బద్ధ ఘటింపఁబడిన,దీక్షం నియతిగలదానిగాను,పశ్యామః

మనంబుచేఁ నెఱుంగుచున్నాము. *

మ॥ నుతధారాధరకాంతికందళము కన్నుల్ చల్లఁజేయన్ సమ।
గ్రతరాతంకపరంపరాశమనదీక్షన్ దేహముల్వ్రజకా।
యతగాంచన్నెఱనమ్మినట్టిప్రజకత్యానందమై దేవకీ।
సుతుఁడొయ్యారపుబాలలీలగనవచ్చున్నాఁడు దృగ్వీధులన్॥ *

తా. ఆశ్రితులగుజనంబులసర్వోపద్రవంబులంబోవ నడుచునియమంబుగలిగి ప్రతిక్షణంబును గ్రొత్తలగుకాంతులచే సరసంబై వెలుంగుశ్రీకృష్ణుని బాల్యంబును గనుంగొనుచున్నాననుట. *

శ్లో॥ మౌళిశ్చంద్రకభూషణామరకతస్తమ్భాభిరామంవపు
ర్వక్త్రంచిత్రవిముగ్ధహాస మధురం బాలేవిలోలేదృశౌ।
వాచశ్శైశవశీతలామదగజశ్లాఘ్యావిలాసస్థితి
ర్మందంమందమయేకఏషమధురా వీథీమితోగాహతే॥

టీ॥ అయేబాలే-ఓవనిత, మౌళిః సిగ, చంద్రకభూషణా-చంద్రక నెమలిపురియనెడి, భూషణా ఆభరణముగలది, వపుః శరీరము, మరకతస్తంభాభిరామం-మరకత ఇంద్రనీలమణియొక్క, స్తంభ స్తంభమువలె, అభిరామం సుందరము, వక్త్రం ముఖము, చిత్రవిముగ్ధహాసమధురం-చిత్ర విచిత్రమైనట్టి, విముగ్ధ మిక్కిలిసుందరమైనట్టి, హాస చిఱునగవుచేత, మధురం మనోహరము, దృశౌ కన్నులు, విలోలే చంచలములు, వాచః పలుకులు, శైశవశీతలాః శైశవ బాల్యముచేత, శీతలాః చల్లనైనవి, విలాసస్థితిః- విలాస లీలయొక్క, స్థితిః ఉనికి, మదగజశ్లాఘ్యా- మదగజ మదపుటేనుఁగువలె, శ్లాఘ్యా కొనయాడఁదగినది. [ఇట్టిగుణంబులుగలిగి] మందంమందం మెల్లమెల్లన, ఇతః ఇటునుండి. మధురావీథిం-మధురా మధురాపట్టణముయొక్క. వీథిమ్ వీథిని. కఏషగాహతే-వీఁడెవ్వఁడుప్రవేశించుచున్నాఁడు.

ఉ॥ మౌళితటిన్ ఘటించినసమంచితపింఛము మందహాసమున్।
లోలవిశాలలోచనములుంజిఱునవ్వనుముద్దుమాటలున్।
నీలపుడాలునేలుమెయి నిగ్గులుగలిగినబాలుఁడెవ్వఁడో।
వ్రాలెడువీనిఁజూడుమధు రాపురవీధులఁబాటలాధరా॥

తా. మధురాపురంబు తెఱువుప్రవేశించునట్టి శ్రీకృష్ణునింగని యొకదివ్యవిలాసిని మరియొకదివ్యవిలాసిని తోడంబలుకుచున్నది. నెమలిపురిచే నలంకరింపఁబడిన సిగయును విచిత్రంబుసుందరంబునగు చిఱునగవుగల నెం

మొగంబును జంచలంబులగుకన్నులును బాల్యంబువలన సరసంబులగు నా
లాపంబులును మత్తగజంబువలె కొనియాడఁదగిన విలాస బునుం గలిగి మె
ల్లమెల్లననటనుండి మధురాపురంబు తెరువుంబ్రవేశించు వీఁడెవ్వఁడు వీనిం
జూడుమనుట. *

శ్లో॥ పాదౌపాదవినిర్జితాంబుజవనౌ పద్మాలయాలంకృతౌ।
పాణీ వేణువినోదనప్రణయినౌ పర్యాప్తశిల్పశ్రియౌ।
బాహూదోహదభాజనమ్మృగదృశాం మాధుర్యధారాగిరో।
వక్త్రంవాగ్విభవాతిలఙ్ఘితమహో బాలఙ్కిమేతన్మహః॥ ౪౭

టీక. పాదవినిర్జితాంబుజవనౌ- పాద అంశముచేత,వినిర్జిత జయింపఁబడిన, అమ్బుజవనౌ కమలవనములుగల;యస్య ఏశ్రీకృష్ణునియొక్క, పాదౌ పాదములు,పద్మాలయాలంకృతౌ పద్మాలయా లక్ష్మీదేవిచేత, అలంకృతౌ పూజింపబడినవియో, వేణువినోదనప్రణయినౌ- వేణు పిల్లనఁగ్రోవియొక్క,వినోదన వాయించుటయందు, ప్రణయినౌ ప్రీతిగల,యస్య ఏకృష్ణునియొక్క, పాణీ హస్తములు, పర్యాప్తశిల్పశ్రియౌ-పర్యాప్త పరిపూర్ణమైన,శిల్ప విన్నాణముయొక్క, శ్రియౌ సంపదగలవియో,యస్య ఏకృష్ణునియొక్క,బాహూ భుజములు,మృగదృశాం స్త్రీలకు,దోహదభాజనం-దోహద దోహదక్రియకు.భాజనం స్థానమో. [దోహదమనఁగాగాన సమయమందుఁ దరులతలనుబుష్పింపఁజేయుక్రియ అటులశ్రీకృష్ణునిబాహువులు స్పృశించుటమాత్రంబున బాలికలనైన ప్రౌఢలనుగాఁజేయుసామర్థ్యముగలవియనుట] యస్య-ఏకృష్ణునియొక్క, గిరః మాటలు,మాధుర్యధారాః మాధుర్య తియ్యదనముయొక్క,ధారాః ప్రవాహముగలవియో,యస్య ఏశ్రీకృష్ణునియొక్క,వక్త్రం ముఖము,వాగ్విభవాతిలంఘితం- వాగ్విభవ వాగ్వైభవమును,అతిలంఘితం అతిక్రమించినదియో, ఏతత్ ఈకృష్ణరూపమైన, మహః- తేజస్సు,బాలకిం-శిశువాయేమి- అహో, ఆశ్చర్యము. *

చ॥ చెలువలకెల్లదోహదముఁ జేయుకరంబులులచ్చికాకరం।
బులుజితపద్మముల్ చరణ ముల్మురళీరచనాచమత్క్రియా।
కలితము కేలుదమ్మిముఖ కాంతులువింతలు తేనెలూటలుమా।
టలుగలయట్టిశైశవ విడంబన తేజమిదేమిచిత్రమో॥ ౪౭

తా. శ్రీమహాలక్ష్మిచేత గంధపుష్పాదుల నలంకరింపంబడు నడుగుఁదామరలును పిల్లనఁగ్రోవిని మ్రోయించుటయందుఁ బూర్ణంబగు విన్నాణం

ఋగల కరంబులు నవాఙ్మానసగోచరంబగు నెమ్మొగంబునుంగల యీ తేజము నుశిశువని చెప్ప నలవియగునే యనుట. *

శ్లో॥ బర్హం నామ విభూషణం బహుమతం వేషాయ శేషైరలం
వక్త్రం ద్విత్రవిశేషకాంతిలహరీ విన్యాసధన్యాధరమ్।
శీలైరల్పధియామగమ్యవిభవై శ్శృంగారభంగీమయ
ఞ్చిత్రఞ్చిత్రమహో విచిత్రతమహో చిత్రం విచిత్రం మహః॥ ४౭

టీక. వేషాయ అలంకారముకొఱకు శేషైః ఇతరములగు భూషణములచేత అలమ్-సాధ్యము లేదు బర్హం నామ బర్హమని ప్రసిద్ధమయిన విభూషణం రవణము బహుమతం అంగీకరింపఁబడియెను వక్త్రం ముఖము ద్విత్రవిశేషకాంతిలహరీ విన్యాసధన్యాధరం, ద్విత్ర- రెండుమూఁడయిన విశేష తిలకములయొక్క కాంతి-కాంతులయొక్క లహరీ ప్రవాహముయొక్క విన్యాస వ్యాప్తిచేత ధన్యా హృద్యమైన అధరం మోవిగలది అల్పధియాం స్వల్పబుద్ధిగలవారలకు అగమ్యవిభవైః అగమ్య అగోచరమైన విభవైః వైభవముగల శీలైః-స్వభావములచేత శృంగారభంగీమయం శృంగార- శృంగారముల యొక్క భంగీమయం- పరంపరాప్రాచుర్యముగల మహః- తేజస్సు చిత్రం- ఆశ్చర్యము చిత్రం- ఆశ్చర్యము అహో ఆశ్చర్యము, విచిత్రం ఆశ్చర్యముగలది అహో- ఆశ్చర్యము చిత్రం- ఆశ్చర్యము విచిత్రం- మిక్కిలి యాశ్చర్యము. *

ఉ॥ సొమ్ములు మేనికందమని చూడక పింఛమె పూని మోముపై
గమ్మని బొట్లు దొంతరలు గావిలసిల్లఁగఁ గావిమోవిచే
ల్వమ్ము రసోత్తరంగవిభవమ్మునగమ్యమునై తనర్పఁ జి
త్రమ్మొకపాటివారికిఁదరం బెనుతింపనొయారి తేజముల్॥ ४౮

తా. కాంచనరత్నమయంబులైన భూషణంబులంగైకొనక నెమలిపురి యొమేలైన భూషణంబుగ ధరించి చందనకస్తూర్యాది తిలకంబులచే నందంబగు ముఖారవిందంబున రసోత్తరంబగు కెమ్మోవి మెరయ సింగారంబుల రాశియో యనవెలుంగు శ్రీకృష్ణరూపంబగు తేజంబతివిచిత్రంబై యుండుఁగాననిట్టి తేజంబు నల్పబుద్ధులగు వారలకు నుతింపనలవియగునే యనుట. *

శ్లో॥ అగ్రేసమగ్రయతి కామపి కేళిలక్ష్మీ మన్యాసు దిక్ష్వపి విలోచనమేవ సాక్షీ।
హాహంతహస్తపథదూరమహో కిమేత దాసీత్కిశోరమయమమ్బ జగత్త్రయం మే॥ *

టీక. హ స్తపథదూరం హ స్తపథ-హ స్తప్రహరణమునకు దూరం- దూర మగునట్లుగాను అగ్రే ముందటను కామపి నుతువనలవిగాని కేళిలక్ష్మీం-కేళి విహారముయొక్క లక్ష్మీం సంపదను సమగ్రయతి నిండింపఁజేయుచున్నది అన్యాసు- ఇతరములయిన దిక్ష్వపి దిక్కులయందును కేళిలక్ష్మీం విహారసంప దను సమగ్రయతి నిండింపఁజేయుచున్నది లోచనమేవ నేత్రమే సాక్షి ప్ర మాణము హాహాంత అకటకటా హేఅమ్బ ఓతల్లి జగత్రయం-లోకత్రయము ను మే నాకు కిశోరమయం- బాలమయముగాను ఆసీత్ ఆమెను ఎతత్-ఇది కిం యేమి అహో-ఆశ్చర్యము. *

శా॥ చూడంజూడమనోహరాకృతికడుం జోద్యంబుగాబాలకుం।
డాడక్ముందటఁగౌఁగిలింతునని డాయంజిక్కఁడాఁరీతి నే।
క్రీడించుక్దిశలందునిందులకు నక్షిద్వంద్వమేసాక్షియౌ।
జాడక్ముజ్జగమంబ బాలమయమాశ్చర్యంబునా కెంతయుక్॥ ౪౯

తా॥ చూడఁజూడమనోహరఁబయి యాడుచుఁ గౌఁగిలింపఁబోవదూ రంబయియెల్ల దెనలయందుఁ గ్రీడించుచుండునిందులకుఁ గన్నుఁగవయసాక్షి యోతల్లిముజ్జగఁబును బాలమయంబయ్యె నీదియేమివిచిత్రంబనుట. *

శ్లో॥ చికురంబహుళంవిరళంభ్రమరం మృదులంవచనం విపులంనయనం।
అధరంమధురం వదనంలలితంచ పలంచరితంచకదానుభ వే॥ ౫౦

టీక. కృష్ణస్య-శ్రీకృష్ణమూర్తియొక్క బహుళం దటమయిన చికు రం- కుంతలములను విరలం-పలచనైన భ్రమరం ముంగురులను మృదులం కోమలమయిన వచనం- వాక్యమును విపులం విశాలమైన నయనం నేత్రముల ను మధురం-మనోజ్ఞమయిన ఆధరం-అధరోష్ఠమును లలితం-సుందరమయి న వదనం-ముఖమును చపలం-చంచలమయిన చరితంచ-చరిత్రమును కదా యెప్పుడు అనుభవమె చూచుచున్నాను. *

ఉ॥ వెన్నెలఁగోపకాంతలను వేడుకఁగోరెడుచాపలంబుతోఁ।
గన్నులబెళ్కుతోనగు మొగంబునవాఁలు ఛలాలకాళితోఁ।
దిన్ననిపల్కుతోముడిచి దిద్దినగొప్పశిరోజపాళితో।
నెన్నఁడునాదుమోఁలజరియించునో వెన్నుఁడుకావిమోవితోఁ॥ ౫౦

తా॥ గోపికలంగోరెడుచపలంబును విశాలంబులగుకన్నులునుసొగస గునగు మొగమునంగ్రాలు ముంగురులును నునుమెరుంగు గొప్పకొప్పునుఁ ది య్యదనంబుఁదెల్పుముద్దుపల్కులును మనోజ్ఞంబగుకెమ్మోవియుంగలిగి తేజ

రిల్లు శ్రీకృష్ణమూర్తి నెప్పటికింగాంచెదనోయనుట.

శ్లో॥ పరిపాలయనః కృపాలయేత్యస కృజ్జల్పితమాత్మబాంధవః।
మురళీమృదులస్వనాంతరే విభురాకర్ణయితాంకదానునః॥ ౭౧

టీక. హేకృపాలయ- ఓయిదయావంతుఁడ నః-మమ్మును పరిపాలయ రక్షింపుము ఇతి ఇట్లని అసకృజ్జల్పితం అసకృత్- మాటిమాటికినుడివెడు జల్పితం వచనమును విభుః శ్రీకృష్ణమూర్తి ఆత్మబాంధవస్సన్ ఆత్మ నాకు బాంధవస్సన్ బంధువుఁడగుచును మురళీమృదులస్వనాంతరే మురళి వేణువుయొక్క మృదుల కోమలమయిన స్వనాంతరే- ధ్వనిమధ్యమందు. కదాను యెప్పుడు ఆకర్ణయితామ్-వినును. *

చ॥ నిరుపమ వేణుగానమహనీయసుఖానుభవైకసుగ్నతన్।
గరఁగిపరాకుఁగైకొనిన కంజదళాక్షుఁడుదప్రచిత్తుఁడై।
నిరతమునన్ను గావు నవనీతహరాయని మాటిమాటికిన్।
మొరయిడునట్టినావచనముల్ దయతో నెవుడాలకించునో॥ ౭౧

తా. తులలేని వేణుగానంబువనైనసుఖానుభవంబున బరాకుబొందిన శ్రీకృష్ణవిభుండు నాకుబంధుఁడై వనురక్షింపుమోదయానిధియని మాటిమాటికి మొరయిడుచున్న నావచనం బెన్నటికివినునోయనుట. *

శ్లో॥ కదానుకస్యాన్నువిపద్దశాయాం కైశోరగంధిః కరుణాంబుధిర్నః।
విలోచనాభ్యాం విపులాయతాభ్యాం వ్యాలోకయిష్యన్విషయీకరోతి॥

టీక. కస్యాన్నువిపద్దశాయాం-ఏయాపత్సమయంబున కైశోరగంధిః- ఈషద్బాల్యముగల కరుణాంబుధిః- దయాసముద్రుఁడగుకృష్ణమూర్తి విపులాయతాభ్యామ్-విపుల వెడలుపులైనట్టి ఆయతాభ్యాం-నిడుపులయినట్టి విలోచనాభ్యాం నేత్రములచేత వ్యాలోకయిష్యన్-మిక్కిలిచూచుటఁగలవాఁడై నః-నన్ను కదాను యెప్పుడు విషయీకరోతి- గోచరునిఁగాఁజేయుచున్నాఁడు.

చ॥ ఒకవలవంతఁజెంతిలుచునుండెడినన్ను శిశుత్వంగధమా।
ప్రకలితయావనంబుడనరన్ గరుణావరుణాలయుండువా।
యకశతపత్రపత్రవిపులాయతలోచనలీలఁజూచుచూ।
డ్కకిఁదగువీఁడటంచుఁబరికించుటయెన్నఁడుగల్గనేర్చునో॥ ౭౨

తా. ఎట్టియాపత్కాలంబుననైనను కొంచెంబుగనుండుబాల్యంబుగలిగి వెలయుదయాసముద్రుండైన శ్రీకృష్ణదేవుండు వెడలుపులైనిడుపులైన వెలుంగుకన్నులచేఁజూడవీడుహర్షుండకదాయనినను నెప్పుడుగాంచునోయనుట.

శ్లో॥ మధురమధరబింబే మంజులం మందహాసె శిశిరమమృతవా క్యేశీతలందృష్టిపాతె। విపులమరుణనేత్రె విశ్రుతం వేణునాదె మరకత మణినీలమ్బాలమాలోకయేను॥ ౬౩

టీక. అధరబింబే- దొండపండువంటి యధరమందు, మధురమ్- తి య్యనయినయట్టి,మందహాసెచిరునగవందుమంజులమ్ మనోజ్ఞమఇనయట్టిఅ మృతవాక్యే-అమృతమువంటిమాటయందు, శిశిరమ్-చల్లనయినయట్టిదృష్టి పాతె-చూపందు, శీతలం-చల్లనయినట్టి,అరుణనేత్రె-అరుణ -యెర్రనయిననే త్రె- నేత్రమందు, విపులమ్- విశాలమైనయట్టి, వేణునాదె- వేణుధ్వనియం దు, విశ్రుతమ్- మిక్కిలివినుచున్నయట్టి, మరకతమణినీలమ్- మరకతమణి- ఇంద్రనీ లమణినలెను: నీలమ్- నల్లనైన, బాలమ్- బాలగోపాలుని, ఆలో కయేను- చూచుచున్నానాయేమి.

చ॥ చల్లనిచెల్వుఁజూపుసుధఁ జల్లెడుమాటలుదియ్యమోవియుఁ।
నల్లలితారుణద్యుతి విశాలవిలోచనముల్ మృదుస్మితో,
త్ఫుల్లముఖాంబుజంబుఁబరిపూరిత వేణువినోదనాదముఁ।
నల్లనిమేనిక్రొమ్మెరుఁగునన్వొలసిల్లన బాలుఁగాంచెదఁ॥ ౩౪

తా. తియ్యదనంబుఁదెల్పుకెమ్మోవియు మనోహరంబగుచిరునగవు నమృతంబునొలుకుముద్దుపలుకును జల్లనగుచూపును గెంజాయరంజిల్లువెడ లు వగుకన్నుగవయును బరిపూర్ణమైన వేణుగానంబునుంగలిగి యింద్రనీలర త్నంబుఁబోలు నెమ్మేనిచాయచేఁ దేజరిల్లు బాలకృష్ణునింజూచెదననుట.

శ్లో॥ మాధుర్యా దపిమధురం మన్మథతాతస్య కిమపికైశోరమ్ । చాపల్యాదపిచపలంచేతోమమహరతిహంతకింకుర్మః॥ ౬౪

టీక. మాధుర్యాదపి- సకలజనసిద్ధసౌందర్యంబుకన్నను, మధురం- సుందరమైనయట్టి, చాపల్యాదపి- సకలజనచపలతకన్నను, చపలం-చంచల మైనయట్టి, కిమపి చెప్పనలవిగాని, మన్మథతాతస్య- మన్మథ- ప్రద్యుమ్నుని కి, తాతస్య-తండ్రియైనశ్రీకృష్ణునియొక్క, కైశోరమ్-బాల్యము, మమ-నా యొక్క చేతః- చిత్తమును, హరతి- హరించుచున్నది: కింకుర్మః- ఏమిసే యుదును: హంత- అకట.

ఉ॥ గబ్బిమెరుంగుబోఁడ్లు తటకాపడిలోలతఁ జూచునంతలో।
నిబ్బరమైనతత్తరము నెక్కొనవనందముకన్ననందముకన్ననందమై। యబ్బర మైనబాల్యముననద్దిరయంగజుఁగన్నతండ్రియా। గుబ్బననామదింగలుగుగు

ట్టుఁగలంచెఁ గేమిసేయుదుర॥ *

తా॥ సకలజనంబులందుండెడి సౌందర్యంబునకన్న నధికంబగు సౌందర్యంబుగలిగి సకలలోక చాపల్యంబునకన్న నధికంబగు చంచలంబుగలిగి వెలుఁగు మరునితండ్రియగు శ్రీకృష్ణదేవుని చెప్పనలవిగాని బాల్యంబు నామనంబుఁగలంచుచున్నది యికనేమిసేయుదుననుట *

శ్లో॥ వక్షస్థలేచవిపులం నయనోత్పలేచ మందస్మితేచ మృదులం మదజల్పితేచ। బిమ్బాధరేచమధురం మురళీరవేచ బాలంవిలాసనిధిమాకలయేకదాను। ౬౫

టీక. వక్షస్థలేచ- వక్షస్థలమందును, నయనోత్పలేచ- కలువవంటినేత్రమందును. విపులం- విశాలమైనయట్టి, మందస్మితేచ- చిరునగవందును, మదజల్పితేచ మద-మఱియు క్షమైన, జల్పితేచ-వచనమందును, మృదులం కోమలమైనయట్టి, బిమ్బాధరేచ బిమ్బ దొండపండువంటి, అధరేచ- మోవియందును, మురళీరవేచ వేణుగానమందును, మధురం-హృద్యమైనట్టి,విలాసనిధిం- విలాస విలాసములకు, నిధిం-నిక్షేపమైన, బాలం-బాలుఁడైనకృష్ణుని, కదా ఏప్పుడు, ఆలోకయేను- చూచుచున్నాను. *

మ॥ భళిరాకన్నులబెళ్కులోమ్ము జిగిఁజెప్పరాదు వేణుధ్వనుల్।
దరమాయెంచఁగఁగావిమోవిరుచివింతల్ దేఁటలేనవ్వని।
గ్గులుమఱుఁ రెనుధామనోహరమృదూక్తుల్ మాయురేయిట్టిమో।
వ్వులకుప్పందిలకించుభాగ్యమహిమంబుల్ మాకునింకెన్నఁడో॥

తా. విశాలంబగువక్షంబునుగన్నులుంగలిగి కోమలంబగుమందహాసంబుచువచనంబునుంగలిగితీయనగునధరంబును వేణుగానంబునుంగలిగి,విలాసంబులనిక్షేపంబగుచుఁ దేజరిల్లుబాలకృష్ణునెన్నఁడుకింగాంచెదనోయనుట.

శ్లో॥ మారస్స్వయంను మధురద్యుతిమండలంను
మాధుర్యమేవనుమనోనయనామృతంను।
వాణీమృజంనుమమజీవితవల్లభోను
బాలోయమభ్యుదయతే మమలోచనాయ॥ ౬౬

టీక. మమ-నాయొక్క,లోచనాయ-నేత్రముకొఱకు బాలః-బాలుఁడు,అభ్యుదయతే ఆవిర్భవించుచున్నాఁడు,అయం -ఈబాలుఁడు,మారస్స్వయంను మన్మథుఁడాయేమి మధురద్యుతిమండలంను-మధురద్యుతి-చంద్రునియొక్క మండలంను బింబమాయేమి మాధుర్యమేవను సౌందర్యమేనాయేమి,

మనోనయనామృతంను మనః-మ న్సుయొక్కయు,నయన నేత్రములయొక్కయు అమృత.ను అమృతమాయేమి వాణీమృజంను వాక్పారిశుద్ధ్యమాయేమి మమ-నాయొక్క జీవితవల్లభోను,ప్రాణనాథుఁడాయేమి.

ఉ॥ మారుఁడొకొ కాకయంబుధిను మారుఁడొ మానసచలోచనామృతా।
కార మొమాధురీగుణవి కార మొమంజులవాక్చమత్కృతియా।
సార మొనాదుజీవమణి సార మొ లేకమ తేమిచిత్రమొ।
మీ యీడు బాలభావముప మెచ్చులుగు లెక్కడు గాదుచూడ్కికిన్॥

తా. నాకన్నులకుం గాననగుచున్న యిబ్బాలుండుమన్మథుడో లేక చందురుండో సౌందర్యంపురాశియో నానునో నయనామృతమో వాక్చమత్కారమో లేక నాప్రాణవల్లభుండోయని యిత్తెరంగుననిశ్చయంబున వికల్పించెననుట. *

శ్లో॥ ఆర్ద్రావలోకితదయాపరిణద్ధనేత్రమావిష్కృతస్మితసుధామధురాధరోష్ఠమ్। ఆద్యంపుమాంసమవతంసితబర్హిబర్హమాలోకయంతికృతినః కృతపుణ్యపుంజాః॥ ౬౭

టీ ఆర్ద్రావలోకితదయా పరిణద్ధనేత్రమ్- ఆర్ద్ర-సరసములైన, అవలోకిత చూపులుగలయట్టి దయా-దయతోడ,పరిణద్ధ-కూర్పఁబడిన, నేత్రమ్ నేత్రములుగలయట్టిఆవిష్కృతంస్మితాసుధామధురాధరోష్ఠమ్-ఆవిష్కృత ప్రకాశిపఁబడినస్మిత లేనగవ నసుధా. అమృతముచేతమధుర-మనోజ్ఞమైన అధరోష్ఠమ్ మోవిగలయట్టి అవతంసితబర్హిబర్హమ్- అవతంసిత శిరోభూషణముగాఁజేయఁబడిన, బర్హిబర్హమ్-నెమలిపురిగలయట్టి ఆద్యమ్-జగత్కారణుఁడైన పుమాంసం-శ్రీకృష్ణమూర్తిని కృతపుణ్యపుంజాః- పుణ్యసమూహముకలకృతినః విద్వాంసులు,అలోకయంతి చూచుచున్నారు. *

ఉ॥ అంపముచిందుమోముదరహాససుధామధురాధరోష్ఠము।
స్పందదయావలోకనవిశాలవిలోచనముల్ శిరంబునం।
బొందుగనెమ్మిపింఛమును బూనినయాద్యునిదేవదేవుని।
న్నందరుమాపఁగాంతురునవాతసపుణ్యమునన్ బుధోత్తముల్॥ *

తా. సరస బులగుచూపులుగలిగి దయాకరంబులైవిశాలంబులగునేత్రంబులునుప్రకాశించుచిఱునగవను నమృతంబుచేమనోహరంబగునధరంబునుశిరోభూషణంబుధరించిన నెమలిపురియునుంగలిగి సర్వజగంబులకుందాన వలికనైయొవేలయు శ్రీకృష్ణదేవునిబుణ్యంబుచేసినపెద్దలుచూచుచున్నారుగదాయనుట,

శ్లో॥ బాలోయమాలోలవిలోచనేన వక్త్రేణచిత్రీకృతదిఙ్ముఖేన।
వేషేణ ఘోషోచితభూషణేన ముగ్ధేన దుగ్ధే నయనోత్సవం నః॥ ౫౨

టీక. ఘోషోచితభూషణేన, ఘోష-గొల్లపల్లియకు ఉచిత-తగిన భూషణే న-సొమ్ములుగల వేషేణ-అలంకారముచేత ముగ్ధేన-సుందరమైనట్టి, ఆలో లవిలోచనేన.ఆలోల చంచలములైన, విలోచనేన-నేత్రములుగలయట్టి, చి త్రీకృతదిఙ్ముఖేన- చిత్రీకృత చిత్తరువుగలవానిగాఁజేయఁబడిన దిఙ్ముఖేన ది ఙ్ముఖములుగల, వక్త్రేణ-ముఖముచేత అయంబాలః-ఈబాలుఁడు నః మా యొక్క,నయనోత్సవం-చక్షుస్సంతోషమును,దుగ్ధేన పాదించుచున్నాఁడు.

ఉ॥ యెల్లెడఁజిత్రరూపము వహించినచక్కని మోముదమ్మితో।
గొల్లవిలాసవేషమున కుందగుసొమ్ములతోఁజలత్పయో।
జొల్లసదక్షిశీతలస మున్నతితోవిలసిల్లు బాలకుం।
డుల్లము పల్లవింపనయ నోత్సవమారఁజరించుచున్నఁడో॥ ౫౩

తా. గొల్లపాళెంబు కుఁదగినసొమ్ములచే నలంకరింపఁబడివిశాలంబు లగునయనంబులు గలిగి యెల్ల దెసలంజిత్రించినయటుల వెలుంగునెమ్మోముచే దేజరిల్లునిబ్బాలుండు నాకన్నులకత్యంతసంతోషంబుఁ జేయుచున్నాఁడనుట.

శ్లో॥ ఆందోళితాగ్రభుజమాకులనేత్రలీల
మార్ద్రస్మితార్ద్రవదనాంబుజచంద్రబింబమ్।
శింజానభూషణశతం శిఖిపింఛమౌళిం
శీతంవిలోచనరసాయనమభ్యుపైతి॥ ౫౪

టీక. ఆందోళితాగ్రభుజమ్- ఆందోళిత-ఈషత్కంపితములగు-అగ్ర భుజం భుజాగ్రములుగలయటి ఆకులనేత్రలీలం-ఆకుల-వ్యాకులమయిన నేత్ర లీలం-నేత్రవిలాసముగలయట్టి, అర్ద్రస్మితార్ద్రవదనాంబుజచంద్రబింబం- ఆ ర్ద్ర సరసమయిన స్మిత చిఱునగవుచేత ఆర్ద్ర సరసమయిన వదనాంబుజ చంద్రబింబమ్- చంద్రునివంటిముఖకమలముగలయట్టి శింజానభూషణశతం శింజాన- మ్రోయుచున్న భూషణశతమ్- ఆభరణశతముగలయట్టి శిఖిపింఛ మౌళిమ్-శిఖిపింఛ-నెమలిపురి మౌళిం-శిరమందుఁగలయట్టి శీతమ్ [చూచు వారలనేత్రములకు] చల్లనైనయట్టి, లోచనరసాయనం- లోచన-నేత్రములకు రసాయనఁ తియ్యనైనశ్రీకృష్ణాఖ్యావస్తువు, మమ నాకు అభ్యుపైతి అభిముఖ ముగావచ్చుచున్నది. *

ఉ॥ అందెలుమువ్వలున్మొరయ హస్తములూపఁగఁగంకణధ్వనుల్।

నందడిఁజేయునావపవిలాసముచందురుఁ బ్రేణిసేయనా।
నందవిశాలలోలనయనమ్ములతో శిఖిపింఛమాలతో।
నందముఁజెందులోచనర నాయనముల్లదెవచ్చెఁజల్లఁగన్॥

తా. కొంచెముగాన చలించుచున్న మూవులుఁబ్రకాశించుచున్నవిశాలంబులగునేత్రవిలాసంబులును సరసంబగుచిరునగవుచేఁ దేజరిల్లునెమ్మోముదామరయును బ్రోయుచున్నభూషణశతంబును నెమలిపురిచేనలంకరింపబడినసిగయునుంగలిగిచూచువారలచూపులకుఁజలవనంబునైయుపుకన్నులపండువవగుశ్రీకృష్ణరూపంబగువస్తువు నాకభిముఖంబుగ వచ్చుచున్నదియనుట.

శ్లో॥ పశుపాలబాలపరిషద్విభూషణం శిశురేషశీతలవిలోలలోచనః।
మృదులస్మితార్ద్రవదనేందుసమ్పదా మదయన్మదీయహృదయం విగాహతే॥ *

టీక. పశుపాలబాలపరిషద్విభూషణం- పశుపాలబాల గోపాలబాలురయొక్క పరిషత్-సభకు, విభూషణం-అలంకారభూతుఁడైనయట్టి, శీతలవిలోలలోచనః శీతల చూచువారలరక్షించుచున్నయట్టి విలోలచ చలములైన లోచనః నేత్రములుగల ఏషః శిశుః-ఈబాలుఁడు మృదులస్మితార్ద్రవదనేందుసమ్పదా-మృదుల-కోమలమయిన స్మిత-లేనగవుచేత ఆర్ద్ర-సరసమయిన వదనేందు ముఖచంద్రునియొక్క సమ్పదా సమృద్ధిచేత మదీయహృదయం-మదీయ-నాస బంధమయిన హృదయం-హృదయమును మదయన్ మదముగలదానిఁగాఁజేయుచు, విగాహతే-పొందుచున్నాఁడు *

చ॥ వికవికనవ్వుచున్నదుట బ్రేలుకుఱుల్ నునుపాలబంగరుం।
జిలిబిలిమొఱుంగుచూపురహిఁ జెందఁగనాననశీతలద్యుతిన్।
ప్రకటితగోపబాలకసభాసనభూషణమై చెలంగు బా।
లఁకుఁడుమదీయమానసతలంబువనిల్చెనుసొంపుని చుమన్॥

తా. గోపాలబాలకసభయందు భూషణంబులఁ దేజరిల్లుచుఁజూచువారలకురక్షకంబులై చంచలంబులగు కన్నులుగల యిబ్బాలుండు కోమలంబగు చిరునగవుచే సరసంబగునెమ్మోగంబు చందురునందంపుసమృద్ధిచే వెలుంగుచు నాహృదయంబుమదింపంజేయుచుఁ గానవచ్చుచున్నాఁడనుట.

శ్లో॥ తదిదముపనతంతమాలనీలం తరళవిలోచనతారకాభిరామమ్।
ముదితముదితవక్త్రచంద్రబింబం ముఖరితవేణువిలాసజీవితమ్॥ ౨౭

టీక. తమాలనీలం-తమాల-చీకటిమ్రానులవలె, నీలం నల్లనిదైనయ

ట్టి, తరళవిలోచనతారకాభిరామం- తరళ-చంచలములైన విలోచన-కన్నులయొక్క తారక-గ్రుడ్లచేత అభిరామం-సుందరమైనయట్టి ముదితముదితం మిక్కిలిసంతోషించునట్టి వక్త్రచంద్రబింబమ్ చంద్రమండలమువలెనున్న ముఖముగలయట్టి ముఖరితవేణువిలాసజీవితమ్-ముఖరిత మ్రోయుచున్న వేణు-పిల్లనగ్రోవియొక్క విలాస-స్వరవిశేషములకు జీవితం-ప్రాణంబైన కృష్ణుఁడనెడివస్తువు మే నాకు, ఉపనతం-యెదురయ్యె. *

ఉ॥ నీలఘనాభమైయతివినిర్మలవేణునినాదజీవమై।
లోలతటిల్లతాలలితలోచనతారకమై ప్రసన్నతో।
ల్లోలముఖేందుమండల పీనవిలాసకలాకలాపమై।
బాలునిలీలవచ్చికను పట్టెమహాద్భుతతేజమియ్యెడన్॥ ౭౧

తా॥ నీలమేఘమువలె నల్లనియయినిగ్గులుగలవాఁడును చంచలంబులగువిలోచనంబుచే మనోహరుండును సంతోసంబునొందుక తనఁజంద్రుఁబోనివదనంబుగలవాఁడును వేణునాదవిలాసంబులకుంబ్రాణంబునునగుశ్రీకృష్ణుండునాకెదురయ్యెననుట.

శ్లో॥ చాపల్యసీమచపలానుభవైకసీమచాతుర్యసీమచతురాననశిల్పసీమ। సౌరభ్యసీమసకలాద్భుతకేళిసీమసౌభాగ్యసీమతదిదంవ్రజభాగ్యసీమ॥

టీక. చాపల్యసీమ-చాపల్య దుష్టచేష్టలకు,సీమ-పొలిమేరయయినట్టి చపలానుభవైకసీమ- చపలా లక్ష్మియొక్క, అనుభవే- భోగంబునకు,ఏక-ముఖ్యమైన, సీమ-ఇరవైనయట్టి, చాతుర్యసీమ- చాతుర్య-చతురవచనములకు, సీమ- ముఖ్యస్థానమైనయట్టి, చతురాననశిల్పసీమ చతురానన- బ్రహ్మయొక్క, శిల్ప నిర్మాణముసేయునేరతనమునకు సీమ-పొలమేరయైనట్టి, సౌరభ్యసీమ-సౌరభ్య సకలపరిమళవస్తువులకు,సీమ ముఖ్యస్థానమై యట్టి, సకలాద్భుతకేళిసీమ- సకల సమస్తములైన,అద్భుతకేళి ఆశ్చర్యవిలాసములకు, సీమ ముఖ్యస్థానమైనయట్టి,సౌభాగ్యసీమ- సౌభాగ్య సౌందర్యమునకు సీమ ముఖ్యస్థానమైనయట్టి,వ్రజభాగ్యసీమ-వ్రజ గొల్లపల్లెలోనున్నజనులయొక్క భాగ్య అదృష్టఫలమునకు, సీమ పొలిమేరయయిన,తత్ కృష్ణుఁడనెడివస్తువు ఇదం- నాయెదుటనున్నది. *

చ॥ కలిమినెలంతవేడుకలకంరువపంటవిలోలవృత్తికిన్।
నెలవుశుభాళికాస్పదము నేర్పులపోవజశిల్పికల్పనా।

ఫలమతిచిత్రలీలలఁ దనరా శేముతావులకెల్లదావుగో।
కులజనభాగ్యపీఠమిదిగో కనుఁగొంటినిగంటికింపుగన్॥

తా. అనేకంబులగు మృష్టచేష్టలకును లక్ష్మీవిలాసంబులకును సకలచాతుర్యంబులకును బ్రహ్మనిర్మాణసామర్థ్యంబులకును సకలపరిమళపదార్థంబులకును సమస్తాశ్చర్యవిలాసంబులకును సకలసౌందర్యంబులకును గోపాలకులభాగ్యఫలంబులకును ముఖ్యస్థానంబగు కృష్ణాభిధానలోకోత్తర వస్తువునాకెదురయ్యెననుట. *

శ్లో॥ మాధుర్యేణద్విగుణశిశిరంవక్త్రచంద్రంవహంతీవంశీవీథీవిగళదమృతస్రోతసాసేచయంతీ। మద్వాణీనాంవిహరణపదంమత్తసౌభాగ్యభాజాంమత్పుణ్యానాం పరిణతిరహోనేత్రయోస్సన్నిధత్తే॥

టీక మద్వాణీనామ్- నావలుకులకు, విహరణపదమ్ విహార స్థానమయిన, మత్తసౌభాగ్యభాజాం అధికసౌందర్యమొందిన, మత్పుణ్యానాం నాయదృష్టములయొక్క, రిణతిః పరిపాకము [అనఁగాశ్రీకృష్ణస్వామి] మాధుర్యేణ సౌందర్యముచేత, ద్విగుణశిశిరం భక్తులిమాహ్లాదంబు నుత్పాదించునట్టి, వక్త్రచంద్రం చంద్రునివంటిముఖ బును, వహంతి వహించుచున్నదై వంశీవీథీవిగళదమృతస్రోతసా వంశీ పిల్లనఁగ్రోవియొక్క, వీథీ రంధ్రపరంపరనుండి, విగళత్ జారుచున్న, అమృతస్రోతసా అమృతప్రవాహసదృశమైనగానవిలాసముచేత, సేచయంతి కర్ణానందముసేయుచున్నదై [మమ-నాయొక్క] నేత్రయోః కన్నులకు, సన్నిధత్తే- సమీపించుచున్నాఁడు.

శా॥ లావణ్యాంబుధిచంద్రబింబముఖలీ లన్దాల్చివంశీనినా।
దావిర్భూతసుధాప్రవాహమున నోలాడంబ్రవర్తిల్లునా।
దైవాకారమునావచోవిహరణ స్థానంబునాపుణ్యస।
ద్భావంబారఁబ్రసన్నమయ్యెనుయశోదాపుత్రరూపంబునన్॥

తా. నావలుకులకువిహారస్థానంబును, సర్వోత్తమంబులగు నాయదృష్టంబులయొక్క ఫలపరిపాకంబునునగు శ్రీకృష్ణుండు సౌందర్యంబుచే నకలజనానందంబు సంపాదించుచున్నచ దురుబింబోని ముఖంబునువహించుచున్నవాడును, పిల్లనఁగ్రోవిసందులనుండి వెడలుచున్న యమృతంబువోనిగానంబుచేఁ జెవులకింపుసేయునట్టివాఁడునునై నాకుఁబ్రత్యక్షమయ్యెననుట.



ప్రథమాశ్వాసము.



—* ఇట్లు ప్రత్యక్షమైన శ్రీకృష్ణునికి నమస్కరించుచున్నాఁడు. *—

శ్లో॥ తేజసేస్తు నమోధేనుపాలినే లోకపాలినే।
రాధాపయోధరోత్సంగశాయినే శేషశాయినే॥ ౨౮

టీక. శేషశాయినే - శేష ఆదిశేషునియందు శాయినే పవ్వళించినట్టి, రాధాపయోధరోత్సంగశాయినే - రాధా - రాధయొక్క పయోధరా స్తనములయొక్క ఇత్సంగ మీఁదను, శాయినే పవ్వళించినట్టి, లోకపాలినే జగద్రక్షకమయునట్టి, ధేనుపాలినే - ధేను గోవులను పాలినే కాచునట్టి, తేజసే తేజముకొఱకు, నమః నమస్కారము, అస్తు అవుఁగాక. *

ఉ॥ పాయనిభక్తిమ్రొక్కెదనపార కృపారసధేనుసౌఖ్యసం।
ధాయికిలోకరక్షణవిధాయికిభానుర రాధికాకుచ।
స్థాయికిఁబన్నగాధిపవిశాలఫణామణిసౌధవీథికా।
శాయికిగోపికానయన సారససారఫలప్రదాయికిన్॥ ౨౯

తా. శేషశయనుండును సకలలోకపరిపాలకుండును పరబ్రహ్మంబయ్యును దనసౌలభ్యము తెలియఁజేయుటకై రాధాస్తనంబులందుఁ బరుండువాఁడును నావులఁగాచువాఁడునయిన శ్రీకృష్ణునికొఱకు నమస్కారము సేసెద ననుట. *

శ్లో॥ ధేనుపాలదయితాస్తనస్థలీధన్యకుంకుమసనాథకాంతయే।
వేణుగీతగతిమూలవేధసే తేజసే తదిదమోంనమోనమః॥

టీక. ధేనుపాలదయితాస్తనస్థలీధన్యకుంకుమసనాథకాంతయే ధేనుపాల గోపాలురకు, దయితా - ప్రియురాండ్రయిన వేఁతులయొక్క, స్తనస్థలీ స్తనప్రదేశములందు ధన్య కృతార్థమైన, కుంకుమ - పసుపు మొదలగు చూర్ణవిశేషములతోడ, సనాథ - కూడుకొన్న కాంతయే కాంతిగలయట్టి, వేణుగీతగతి మూలవేధసే - వేణు, పిల్లఁగ్రోవియొక్క, గీత, గానముయొక్క, గతి - సర్వవిశేషములకు, మూలవేధసే మూలబ్రహ్మమైన, తేజసే - శ్రీకృష్ణరూపమైన తేజంబుకొఱకు, తదిదమ్ అయీ, ఓంనమోనమః ప్రణవపూర్వకములయిన [illegible] జేయు నమస్కారములు.

మ॥ పసిగాపుంజిగురాకుఁబోఁడ్లమెఱుఁగుం బాలిండ్లకాశ్మీరపుం।
రసముల్ జొబ్బిలనుబ్బినిర్భరపరీరంభస్థితిం దెల్పను।
ల్లసితంబై మురళీనినాదగతి మూలబ్రహ్మమైకంటికిం।
పొసఁగంజాలెడుమూర్తికిన్ మెఁగడుఁగేలోంకారపూర్వంబుగన్

తా॥ గోపికా స్తనంబులయందలికుంకుమంబుతోఁగూడినశరీరకాంతిగలయదియును వేణుగానంబులకుమూలబ్రహ్మంబైన తేజంబునకుఁబ్రణవపూర్వకంబుగాఁగఁబలుమాఱునమస్కరించెదనట-ఇట్లునమస్కరించి-పిమ్మట తనకెదుటవచ్చుచున్నశ్రీకృష్ణునివిలాసంబువర్ణించుచున్నాఁడు. *

శ్లో॥ మృదుక్వణన్నూపురమన్థరేణ బాలేనపాదాంబుజపల్లవేన।
అనుస్వనన్మంజులవేణుగీత మాయాతిమేజీవితమాత్తకేళి॥

టీక. ఆత్తకేళి- ఆత్త-పొందఁబడిన, కేళి విహారంబులుగల, మేజీవితమ్- నాప్రాణంబైన శ్రీకృష్ణుండను తేజంబు, మృదుక్వణన్నూపురమన్థరేణ-మృదు- చెవులకింపగునట్లుగా, క్వణత్ మ్రోయుచున్న, నూపుర-అందియలచేత, మన్థరేణ- మందసంచారముగలయట్టి, బాలేన-చిన్నవాఁడైనట్టి, పాదాంబుజపల్లవేన-తామరచిగురులవంటిపాదంబులచేత, అనుస్వనన్మంజులవేణుగీతమ్-అనుస్వనత్- అందియలననుసరించిపుట్టుచున్నట్టి, మంజుల-మనోహరమైన. వేణుగీతమ్- వేణునాదముగలుగునట్టుగా, ఆయాతి-వచ్చుచున్నది.

ఉ॥ చల్లనివేణుగీతికను సారిగతాళగతుల్సలంగిఘల్।
ఘల్లురటంచునందియలుగజ్జలునొక్కటఁబిక్కటిల్లగాఁ।
బల్లవకోమలాంఘ్రులచుబాలకుఁడాడుచుఁబాడుచుండనా।
వేల్లితవృత్తివచ్చెఁగనువిందుగజీవముచ్చుకైవడిన్॥

తా. నాప్రాణభూతుండగుకృష్ణుండు విహారంబులనొందుచు మృదువుగమ్రోయుచున్నయందియలచేమందసంచారంబు నొందు నియునుదామరచిగురులుంబోనివియునునగుచిన్నియడుగులచేనూపురంబుల కనురూపంబుగా ధ్వనిచేయుచున్న వేణుగానంబునకు సమానంబుగనర్తనంబుసేయుచు వచ్చుచున్నాఁడనుట. * * * *

శ్లో॥ సోయంవిలాసమురళీనినదామృతేన సించన్నదశ్చితమిసం మమకర్ణయుగ్మమ్। ఆయాతిమేనయనబంధు రనన్యబంధు రానన్దకందళిత కేళికటాక్షలక్షః॥

టీక. అనందకనందళితకేళికటాక్షలక్షః ఆనందకనందళిత ఆనందాంకు

రములఁ జేయుచున్నట్టి, కేళీ-విలాసప్రధానములైన, కటాక్ష- కడకంటిచూ
పులయొక్క, లక్షః లక్షలు గలయట్టి, మే-నాయొక్క, నయనబంధుః- న
యన-నేత్రములకు, బంధుః బంధువైనయటి, అనన్యబంధుః-సర్వబంధువైన
శ్రీకృష్ణుఁడు, ఉదఞ్చితమ్- వినుటకునుద్యుక్తమైన, మమ నాయొక్క, కర్ణ
యుగ్మమ్-కర్ణ-చెవులయొక్క, యుగ్మమ్-జటంను, విలాసమురళీనినదామృ
తేన విలాసవినఁదగిన మురళి పిల్లనఁగ్రోవియొక్క నినద-ధ్వనియనెడి అమృతే
న-అమృతముచేత సిఞ్చన్- తడుపుచున్నవాఁడై ఆయాతి వచుచున్నాఁడు.

ఉ॥ నాలిమిచేసిగోపికలమానమునాచినవాఁడువీఁడెకాఁ।
బోలునునేడు వేణురవముంజెవినింపుచునాదుకంటికిన్।
మేలలరంబ్రమోపరసనిర్భరకేళికటాక్షలక్షుఁడై।
బాలుఁడనన్యబంధుడెడవాయకయిట్లలయింపవచ్చెఁగా॥

తా. ఆనందాంకురంటులనుత్పాదించు ట్టియసంఖ్యేయంబులగువిలా
సకటాక్షంబులుగలవాఁడును సర్వబంధుఁడును నానయనంబులకు నత్యంతప్రి
యుండునునగు కృష్ణుంజాశగలదైన నాకర్ణద్వయంబును మనోహరంబగుము
రళినాదామృతంబుచేఁదడుపుచున్నవాఁడై వచ్చుచున్నాఁడనుట.

శ్లో॥ దూరాద్విలోకయతివారణఖేలగామీ ధారాకటాక్షభరితేనవి
లోచనేన। ఆరాదుపైతిహృదయఙ్గమ వేణునాద వేణీదుఘేనదశనావర
ణేన దేవః॥ ౫౫

టీక. హృదయఙ్గమవేణునాదవేణీదుఘేన-హృదయఙ్గమ హృద్యమైె
న, వేణునాద- వేణుధ్వనియనియెడి, వేణీ-ప్రవాహమును, దుఘేన-పిదుకు
చున్న, దశనావరణేన-అధరోష్ఠముచేత, ఉపలక్షితః-చూడఁబడుచున్న, దేవః-
శ్రీకృష్ణుఁడు, ధారాకటాక్షభరితేన - ధారా - ప్రవాహముగాఁజేయఁబడిన,
కటాక్ష కడకన్నులచేత, భరితేన- నిండింపఁబడిన, విలోచనేన- కన్నుఁదో
యిచేత, దూరాత్ దూరమునుండి, విలోకయతి-చూచుచున్నాఁడు, వారణ
ఖేలగామీ- వారణ-యేనుఁగువలె, ఖేలగామీ- లలితమగునట్టుగమనశీలుఁడ
గుచు, ఆరాత్ - సమీపమునుండి, ఉపైతి- వచ్చుచున్నాఁడు.

మ॥ ఘనమత్తేభవిలాసయానముసెలంగన్ దవ్వులంజూచిచ।
ల్లనిధారాళకటాక్షవీక్షణసము ల్లాసంబుతోఁజెంగటం।
జనువేళన్ దశనచ్ఛదంబువెలయన్ నాస్వామిసమ్మోదమో।
హనవంశీనినదప్రవాహముఖలీలావాప్తిఁదెల్పన్ దయన్॥ ౫౬

తా. మనోహరంబగు వేణునాదంబనియెడి ప్రవాహంబుంబిదుకు కె మ్మోవిచేఁగానంబడు శ్రీకృష్ణదేవుండు ప్రవాహంబుగఁజేయఁబడిన కడకంటి చూపులచేనిండింపంబడిన కన్నుంగవచేఁదూరంబుగనుండి చూచుచు మత్తగజంబువలె సుందరమగుగమనంబు గలవాఁడగుచు సమీపమునుండివచ్చుచున్నాఁడనుట.

శ్లో॥ త్రిభువనసరసాభ్యాం దివ్యలీలాకులాభ్యాం।
దృశిదృశిశిశిరాభ్యాం దీప్తభూషాపదాభ్యాం।
అశరణశరణాభ్యామద్భుతాభ్యాం పదాభ్యా
మయమయమనుకూజద్వేణురాయాతి దేవః॥ ౭౯

టీక. దేవః-శ్రీకృష్ణమూర్తి, అనుకూజద్వేణుః -అనుకూజత్ మ్రోయుచున్న, వేణుః- పిల్లనఁగ్రోవిగలవాఁడగుచు, త్రిభువనసరసాభ్యాం-త్రిభువన- ముల్లోకములకును సరసాభ్యామ్-మనోహరములయినవియు అద్భుతాభ్యాం-ఆశ్చర్యసంపాదకములయినవియు దీప్తభూషాపదాభ్యాం-దీప్త ప్రకాశించుచున్న భూష-భూషణములకు పదాభ్యాం- నివాసములైనవియు దివ్యలీలాకులాభ్యాం-దివ్య దేవసంబంధములైలలీలా విలాసములచేత అకులాః వ్యాకులములయినవియు దృశిదృశి ప్రతిదర్శనమందును శిశిరాభ్యామ్ ఆహ్లాదసంపాదకములైనవియు అశరణశరణ్యాభ్యా -అశరణ- గతికులకు శరణాభ్యాం రక్షకములైనవియునైన పదాభ్యాం-పాదములచేత అయమయం-వీఁడు, ఆయాతి-వచ్చుచున్నాఁడు.

శా॥ క్రీడాభూషణధాములై యశరణ శ్రేయశ్శరణ్యంబులై।
చూడంజూడఁజల్లనై సొగసునై చోద్యంబులై దేవతా।
చూడారత్నములైన పాదములరా సొంపొంది వేణుధ్వనుల్।
జాడల్ దెల్పఁగ వీఁడె వీఁడె మననా స్వామిన్ విలోకించెదన్॥

తా. మ్రోయుచున్న పిల్లనఁగ్రోవి గలవాఁడగుచు ముల్లోకంబులకు మనోజ్ఞంబులై యాశ్చర్యంబుగలుగఁజేయునవియై ప్రకాశించుచున్న భూషణంబులకు నెలవులై దివ్యవిలాసంబులతోడం గూడి చూడజూడఁ జల్లనివియై యశరణ్యంబులైన పాదంబులచేనితండితఁడెయనుసటుల సమీపంబున శ్రీకృష్ణుండు వచ్చుచున్నాఁడనుట.

శ్లో॥ సోఽయంమునీంద్రజనమానసతాపహారీ।
సోఽయంమదవ్రజవధూవసనాపహారీ।

సోయం తృతీయభువనేశ్వరదర్పహారీ।
సోయం మదీయహృదయాంబురుహాపహారీ॥ ౮౦

టీక. యః ఎవ్వఁడు, మునీంద్రజనమానసతాపహారీ- మునీంద్ర- ముని శ్రేష్ఠులయొక్క జన-సమూహముయొక్క మానసతాప- మనస్తాపమును హారీ-పహరింపసమర్థుఁడో, సః-ఆపురుషుఁడు అయం-ఇతఁడే, యః-ఏపురుషుఁడు, మదవ్రజవధూవసనాపహారీ-మద- మత్తులైన, వ్రజవధూ గోపస్త్రీలయొక్క, వసన-వస్త్రములను, అపహారీ-హరింపసమర్థుఁడో, సః వాఁడు, అయం ఇతఁడే, యః-ఎవఁడు, తృతీయభువనేశ్వరదర్పహారీ- తృతీయభువనేశ్వర ఇంద్రునియొక్క, దర్ప గర్వమును, అపహారీ అపహరింపసమర్థుఁడో, సః అతఁడు, అయం- ఇతఁడే, యః ఏవఁడు, మదీయహృదయాంబురుహాపహారీ మదీయ సంబంధమయిన, హృదయ-ఎదయనిమెడి, అంబురుహ-కమలమును, అపహారీ అపహరింపసమర్థుఁడో, సఃవాఁడు. అయం ఇతఁడే.

ఉ॥ చిక్కరనాడుగోపికల చేలములెత్తికొంగ శైలముల్।
చెక్కులుసేయువానిమద జృంభమునాచి దొంగభక్తిచే।
నెక్కొనుమానికోటిమది నిల్చినపాపముఁ బాపుదొంగనా।
చొక్కపుఁజిత్తసారసము జారలుగాగొనుదొంగ నేటికిన్॥

తా. ఎవ్వఁడు సకలమునులమనంబులంబొడము తాపంబులంగొల్లలాడెనవ్వండెలజవ్వనంపు ప్రేతలచేలంబులఁ జారగొనెనే పురుషుండింద్రగర్వం బపహరించె నెవఁడు నాడెందంపుఁదామరంగొల్లగొనియె నట్టిపురుషుండితండేయనుట.

*

శ్లో॥ సర్వజ్ఞత్వే చ మౌగ్ధ్యే చ సార్వభౌమమిమం మమ।
నిర్విశన్నయనం తేజో నిర్వాణపదమశ్నుతే॥

టీక. సర్వజ్ఞత్వే చ-సర్వజ్ఞత్వమందును మౌగ్ధ్యే చ-సౌందర్యంబునను, సార్వభౌమం- సర్వభూమి సర్వాతిశాయియగు, ఇమం- ఈపురోవర్తియయిన, తేజః తేజముఁగూర్చి, నిర్విశత్- ప్రవేశించుచున్న, మమ-నాయొక్క, నయనం నేత్రము, నిర్వాణపదం- మోక్షసుఖమును, అశ్నుతే- అనుభవించుచున్నది.

మ॥ వినుసర్వజ్ఞతయందుమౌగ్ధ్యమునను ర్వీసార్వభౌమంబునాఁ।
జనునీ తేజముఁజూచినానయనము స్వారూప్యముంజెందెఁబో।
డనియాలోకముఁజేయఁగాధ్రిమరకీటన్యాయముంగాంచి కా।

దనజ్ఞానేంద్రియాహ్లాదికన్నులమునే లోకల్గునూహింపఁగ౯॥ ౮౧

తా. సర్వజ్ఞత్వంబున సౌందర్యంబున సర్వాతిశాయియై యీముం దుగానంబడు తేజంబుఁగూర్చి ప్రవేశించునానయనంబు మోక్షసుఖంబు నను భవించుచున్నదియనుట. *

శ్లో॥ కృష్ణానమేతత్పునరుక్తశోభ ముష్ణేతరాంశోరుదయాన్ముఖేందోః।
తృష్ణాంబురాశిం ద్విగుణీకరోతి కృష్ణాహ్వయం కించన జీవితం మే॥

టీక. మే-నా యొక్క జీవితం-జీవనమైనదియు కించన-ఇట్టిదియని చెప్పనలవిగానిదియు కృష్ణాహ్వయం శ్రీకృష్ణాఖ్యముననగు ఏతత్ - ఈపురో వర్తి-వ సువు ముఖేందోః-ముఖచంద్రునివలన ఉష్ణేతరాంశోః-చంద్రునియొ క్క ఉదయు -ఆవిర్భావమును పునరుక్తశోభం-పునరుక్త-ద్విగుణితమగుశో భం-కాంతిగలదిగా కృష్ణానం-చేయుచున్నదియై తృష్ణాంబురాశిం ఆశాసము ద్రమును మే-నాయందు ద్విగుణీకరోతి- రెండంతలుగాఁజేయుచున్నది. *

మ॥ కమలోల్లాసకమైనిరంతరకళల్ గన్పట్టుశీతాంశుబిం।
బముకంటె౯ ద్విగుణాభిరూప్యమున రమ్యంబైన నెమ్మోముఁబు।
న్నమజాబిల్లివెలుంగుదోఁవెలయుకృష్ణాభిఖ్యమానాదుజీ।
వముకృష్ణాబ్ధితరుంగల౯ ద్విగుణమై వర్తిల్లఁజేసెన్మదిన్॥

తా. నాజీవితంబగుచుం జెప్పనలవిగాని శ్రీకృష్ణాఖ్యంబగు నీముందు కానంబడువస్తువు నెంమొగంపుఁజందురునివలనఁ బూర్ణిమయందుఁ బొడ ముచందురునికి వన్నియంగల్పించునదియై నాయందాశాసముద్రంబును నెగ ళ్లంజేయుచున్నదియనుట. *

శ్లో॥ తదేతదాతామ్రవిలోచనశ్రీ సంభావితాశేష వినమ్రవర్గమ్।
ముహుర్మురారేర్మధురాధరోష్ఠం ముఖాంబుజం చుంబతి మానసం మే॥

టీక. ఆతామ్రవిలోచనశ్రీ సంభావితాశేషవినమ్రవర్గం- ఆతామ్ర ఈషదరుణములయిన విలోచన-నేత్రములయొక్క శ్రీ కాంతిచేత సంభావిత- బహూకరింపఁబడిన అశేష- సమ సమయిన వినమ్రవర్గం- నతజనసమూహ ముగలదియు మధురాధరోష్ఠం- మధుర-మనోజ్ఞమగు అధరోష్ఠం-అధరము గలదియుననగు మురారేః-శ్రీకృష్ణమూర్తియొక్క యత్-ఏ ముఖాంబు జం-ముఖకమలమును మే నాయొక్క మానసమ్ మనస్సు చుంబతి-ధ్యానము చేయుచున్నదియో తత్-ఆప్రసిద్ధమైనముఖము, ఏతత్-ఇది.

చ॥ కలశపయోధిశీకరని కాయముచేనును గెంపుమీరుక।

న్నలనతపాళికిం బ్రియము నూల్కొనఁ జేయుచుఁ దత్సుధాకణం।
బులుమధురాధరోష్ఠమునఁ బూనిఁ యాదిమదేవు మోముగా।
వలెనదిగాక యున్నయెడఁ బల్మరు నామది యానఁ గోరు నే॥

తా. ఈషదరుణంబులగు నయనంబుల కాంతిచే సమ్మానింపఁబడియెడి యశేష సేవక సమూహంబుగలిగి మనోజ్ఞంబగు నధరంబుచేఁ దేజరిల్లు శ్రీ కృష్ణుని మోముదామరను నామనంబానఁ గోరునో అట్టిముఖం బెయ్యదియగు పదెముముఖంబనుట.   *

శ్లో॥ కరౌశరదుదఞ్చితాంబుజవిలాసశిక్షాగురూ పదౌవిబుధపాద
పప్రథమపల్లవోల్లంఘినౌ। దృశౌదళితదుర్మదత్రిభువనోపమానశ్రి
యౌవిలోకయవిలోచనామృతమహో మహచ్ఛైశవమ్॥   *

టీ. హేవిలోచన- ఓ నేత్రమా, అమృతమహః అమృత అమృతము వలె, మహః తేజముగలిగిన, మహచ్ఛైశవం మహత్ శ్రీకృష్ణమూర్తియొక్క, శైశవం బాల్యమును, విలోకయ చూడుము, కరౌ హస్తములు, శరదుదఞ్చితామ్బుజవిలాసశిక్షాగురూ శరత్ శరత్కాలంబున, ఉదఞ్చిత పుట్టిన, అమ్బుజ కమలములయొక్క, విలాస కాంతివిశేషములయొక్క, శిక్షా శిక్షించుటయందు, గురూ నియామకములు, పదౌ పాదములు, విబుధపాదపప్రథమపల్లవోల్లంఘినౌ విబుధపాదప కల్పవృక్షములయొక్క, ప్రథమ నూతనములయిన, పల్లవ చిగుళ్లను, ఉల్లంఘినౌ అతిక్రమింప సమర్థములు, దృశౌ నేత్రములు, దళితదుర్మదత్రిభువనోపమానశ్రియౌ- దళిత విదారింపబడిన, దుర్మద గర్విష్ఠము లయిన, త్రిభువన ముల్లోకంబుల పదార్థంబులయొక్క- శ్రియౌ కాంతులుగలవి.   *

ఉ॥ పాదములటిమ్మావిబుధ పాదపనూతనపల్లవావళిం।
గాదనుగన్నదోయిసరి కాంతివిశేషముముజ్జగంబునన్।
లేదనుశారదాబ్జవన లీలల గేలవ గేరులోచనా।
హ్లాదమయాశైశవవిలాసముగంటిమినందసూతికిన్॥   *

తా. శరత్కాలంబునం బొడము కెందమ్ములం గేరు కేల్గవయును వేలుపుమ్రాకులం బుట్టిన క్రొత్తచిగుళ్లం దెగడునడుగులును ముల్లోకంబులందుం డెడి గర్విష్ఠంబులగు పదార్థంబుల కాంతివిశేషంబులఁ బోవం దోలు కన్నుగవయుంగలిగి యమృతంబోలి వెలయు శ్రీకృష్ణుని బాల్యంబు నో నయనం బా చూడుమనుట.

శ్లో॥ ఆచిన్వానమహన్యహన్యహనిసాకారాన్విహారక్రమా
న్నారున్ధానమరున్ధతీ హృదయ మప్యార్ద్రస్మితాస్యశ్రియా।
ఆతన్వానమనన్యజన్మ నయనశ్లాఘ్యా మనర్ఘ్యాం దశా
మామన్దం వ్రజసున్దరీ స్తన తటీసామ్రాజ్య ముజ్జృమ్భతే॥

టీక. అహన్యహన్యహని ప్రతిదినమును, సాకారాన్ ఆకారములతోఁ గూడిన, విహారక్రమాన్- విహారవిధులను, ఆచిన్వానం- సంపాదించుచున్నదియు, ఆర్ద్రస్మితాస్యశ్రియా-ఆర్ద్ర-సరసమైనదియు, స్మిత-చిఱునగవుగలదియునగు, ఆస్య మొమ్మొగయొక్క, శ్రియా- సంపదచేత, అరున్ధతీహృదయమపి అరున్ధతీ-(పతివ్రతాశిరోమణియగు) వసిష్ఠభార్యయొక్క, హృదయమపి- హృదయమునేనియు, అరున్ధానం, కొంచెమభిముఖముగఁజే యుచున్నదియు, అనన్యజన్మనయనశ్లాఘ్యాం అనన్యజన్మ-మన్మథునియొక్క, నయన నేత్రము లచేత, శ్లాఘ్యాం- కొనియాడఁదగినదియు, అనర్ఘ్యాం- శ్రేష్ఠమైన, దశాం- అవస్థను- ఆతన్వానం విస్తరింపఁజేయుచున్నదియునగు, వ్రజసున్దరీస్తనతటీసామ్రాజ్యమ్- వ్రజసుందరీ- గోపస్త్రీలయొక్క, స్తనతటీ- స్తనప్రదేశములయందు, సామ్రాజ్యం ఆధిపత్యరూపమైన శ్రీకృష్ణాఖ్యవస్తువు, ఆమందం అమన్దమగునటుల, ఉజ్జృంభతే ప్రకాశించుచున్నది. *

మ॥ నలినాస్త్రుండునుజొక్కికగ్గొనుచునానందించెనెమ్మోముశ్రీం।
దళుకున్నవ్వులరుంధతీహృదయమైనం జో నీకాఁగవిం।
తలుగాఁ బ్రొద్ధొకరూపమైలఁగు విన్నాణంబులం దేలిని।
శ్చలనంద వ్రజసుందరీస్తనతటీసామ్రాజ్యముప్పొంగిడిన్॥

తా. ప్రతిదినంబునాకారవంతంబులగువిహార క్రమంబుల నెఱియంజేయుచునరసంబగుముఖకాంతిచే నరుంధతీహృదయంబునైన స్వవశంబుగఁజేయంజాలి కమ్మవిల్తునివలపింపజాలిన గోపస్త్రీస్తన సామ్రాజ్యరూపంబగు శ్రీకృష్ణాఖ్యవస్తువునాకన్నులయెదుటం బ్రకాశించుఁగాతయనుట *

శ్లో॥సముచ్ఛ్వసితయౌవనం తరళశైశవాలఙ్కృతం
మదచ్ఛురితలోచనం మదనముగ్ధహాసామృతమ్।
ప్రతిక్షణవిలోచనం ప్రణయపీతవంశీముఖం
జగత్త్రయవిమోహనంజయతిమామకంజీవితమ్॥

టీక. సముచ్ఛ్వసితయౌవనమ్- సముచ్ఛ్వసిత- లెస్సగా నావిర్భవించుచున్న, యౌవనమ్- ఎలప్రాయమునుగలదియు, తరళశైశవాలఙ్కృతమ్ తరళ

చంచలమైన, శైశవ-బాల్యముచేత, అలఙ్కృతమ్- అలంకరింపఁబడినదియు, మదచ్ఛురితలోచనం-మద- మన్మథమదచేత, ఛురిత. పూయఁబడిన, లోచనం-నేత్రములుగలదియు, మదనముగ్ధహాసామృతమ్- మదన మన్మథునిచేత ముగ్ధ సుందరమయిన, హాసామృతమ్-అమృతమునంటినగవుగలదియు, ప్రతిక్షణవిలోచనమ్- ప్రతిక్షణ- అనుక్షణమును, విలోచనమ్- చూచువారలకు మోహమునుసంపాదించుచున్నదియు, ప్రణయపీతవంశీముఖం-ప్రణయ- ప్రేమచేత.పీత పానముచేయఁబడిన, వంశీముఖం- వేణుముఖముగలదియు, జగత్త్రయవిమోహనం-జగత్త్రయ- మూఁడులోకములకు, విమోహనం-మోహకజనకమయినయదియునగు, మామకం-నాసంబంధమయిన, జీవితం-ప్రాణప్రదమయినశ్రీకృష్ణాఖ్యవస్తువు, జయతి సర్వోత్కర్షముగావర్తించుచున్నది.

మ॥ తలవంతంకునీటుదేఱఁ దళుకొందఁజూచె బాల్యంబువె।
న్నెలనేలొందెలినవ్వు క్రొందళుకు లీనన్నేత్రములున్మవికిఁ।
గలవంశీముఖచుంబనంబమరెలోకంబుల్విలోకించియు।
న్వెలులూచెన్మదినాదుజీవితప్రతీవింబర్వెఁగృష్ణాకృతిఁ॥

తా. తెల్లంబుగఁగనఁబడుజవ్వనంబుగల్గుటంజేసిజాఱుచున్న బాల్యంబుచేనలంకరింపంబడిమదనమాంద్యబుఁ దెల్పుకందోయిసెలఁగనమృతంబుం బోని లేనగవుప్పతిల్లఁ బ్రతిక్షణంబునుజూచువారలకు మోహంబుత్పాదించుచు నతిప్రేమంబున వేణుముఖంబుఁ జుంబనంబుచేయుచు జగత్త్రయమనోహరంబై వెలయునాజీవితప్రాయంబైన శ్రీకృష్ణాఖ్యవస్తువు సర్వోత్కర్షముగా వర్తించుచున్నదియనుట. *

శ్లో॥ చిత్రంతదేతచ్చరణారవిందంచిత్రంతదేతన్నయనారవిదం
చిత్రంతదేతద్వదనారవిందం చిత్రంతందే తత్సర చిత్రమ్॥

టీక. తదేతచ్చరణారవిందంమ్ తత్ -ఆశ్రీకృష్ణమూర్తియొక్క, ఏతత్ ఈయగుపడుచున్న. చరణారవిందం, పాదకమలము, చిత్రంఆశ్చర్యజనకమయినది, తదేతన్నయనారవిందం -తత్- ఆశ్రీకృష్ణమూర్తియొక్క, ఏతత్ - ఈయగుపడుచున్న. నయనారవిందం నేత్రకమలము , చిత్రం ఆశ్చర్యసంపాదకమయినది, తదేతద్వదనారవిందం తత్ ఆశ్రీకృష్ణమూర్తియొక్క ఏతత్ ఈయగుపడుచున్న వదనారవిందం ముఖకమలము చిత్రం ఆశ్చర్యకరమయినది హేఅంబ ఓతల్లీ పునః వెండియు తదేతత్ జట్టి పాదారవిందాద్యవయవవిశిష్టమయిన శ్రీకృష్ణాఖ్యవస్తువు . చిత్రంచిత్రం మిక్కిలి యాశ్చర్య

*

మయినది

ఉ॥ లోకములోనమోహములు విలోచనమల్పదము ల్పహస్రసం।
ఖ్యాకములంచు నెంచు శ్రుతులాపురుషో త్తము నిర్వ్యధంబుగా। నీకను
దమ్మిదోయిచెలువీముఖసారస మీపదాబ్జముల్ । చేకొనఁజిత్రమం
చుఁ దితిచేయఁగఁబల్మ యునంబశక్యమే॥ ... ౮౭

తా. ఇట్టిదియని చెప్పఁగలవిగానియడుగుదామరలునుగనుదమ్ములు ను
నెమోమ్ము విరదమ్మియునుంగలశ్రీకృష్ణునినుతింపఁగనోయంబా మిక్కిలిచి
త్రమనుట

శ్లో॥ అఖిలభువనైకభూషణమధిభూషితజలధిదుహితృకుచకుమ్భమ్।
వ్రజయువతిహారవల్లీ మరకతనాయకమహామణింవన్దే॥ ౮౮

టీక అఖిలభువనైకభూషణం-అఖిల-సమస్తమయిన, భువన-లోక
ములకు-ఏకభూషణం. ముఖ్యభూషణమయినట్టియుఅధిభూషితజలధిదుహితృ
కుచకుమ్భం- అధిభూషిత-అలంకరింపఁబడిన- జలధిదుహితృ లక్ష్మియొక్క
కుచకుమ్భం-కలశములవంటి స్తనములుగలయట్టియు- వ్రజయువతిహార వల్లీ
మరకతనాయక మహామణిం- వ్రజయువతి-గోపికలయొక్క హారవల్లీ - తీగ
లవంటి హారములయొక్క మరకత- మరకతమణియనెడి- నాయక మహా
మణిం స్థూలనాయకరత్నమయిన శ్రీకృష్ణమూర్తినిగూర్చి -వన్దే- నమస్క
రించుచున్నాను. *

చ॥ జలనిధికన్యకాఘనకుచ స్థలిపచ్చలతాళిగోపికా।
విలసితహారనీలమణి విశ్వజగద్వలయప్రకాశకో।
జ్జ్వలమహనీయరత్నమని వారితకాళియ భోగిభోగమం।
డలగిరివజ్రిశ్మై వెలయు నందతనూజుభజింతునామదిన్॥ ౮౭

తా. యెల్లలోకంబులకు భూషణంబై మహాలక్ష్మి స్తనమండలంబునకలం
కారరత్నంబై గోపస్త్రీహారమధ్యంబుల నిగ్రనీలనాయకమణియై వెలయు
శ్రీకృష్ణదేవునింగూర్చి మ్రొక్కెదననుట.

శ్లో॥ కాంతాకచగ్రహణ విగ్రహబద్ధలక్ష్మీ
ఖండాంగరాగరస రంజితమంజుల శ్రీః।
గండస్థలీముకుర మండలఖేలమాన
ఘర్మాంకురంకిమపి ఖేలతికృష్ణతేజః॥ ౮౯

టీక. కాంతాకచగ్రహణ విగ్రహబద్ధలక్ష్మీ ఖండాంగరాగరసరంజిత

లశ్రీః- కాంతా-ప్రియురాలియొక్క కచగ్రహణ-కేశగ్రహణము యొక్క. వి గ్రహ కలహమందు బద్ధ గ్రహింపఁబడిన లక్ష్మీ-రుక్మిణీదేవియొక్క ఖండ చిటిలిన అంగరాగ మెయిం తచేత- రంజిత-అలంకరింపఁబడిన మంజుల-మనోహరమయిన శ్రీః-సం గలయట్టి గండస్థలీముకురమండలఖేలమానఘర్మాంకురమ్- గండస్థలీముకుర మండల అద్దములవంటి చెక్కిళులయందు ఖేలమాన-నృత్యముచేయుచున్న ఘర్మాంకురమ్-చిఱుచెమ్మటగలయట్టి శ్రీకృష్ణతేజము కిమపి-ఇట్టిదియని చెప్పనలవిగానిదియై- ఖేలతి ప్రకాశించుచున్నది.

మ॥ తళుకున్నిద్దపుఁజెక్కుటద్దములపై ఘర్మాంకురంబూఁటగా।
గలికాభోగపయోధరాంతరలస త్కాశ్మీరసంబంధగం।
ధిలవక్షస్థలుఁడై గృహీతఘన వేణీ బంధుఁడై నెయ్యపుం।
జెలియంజుంబిన కేళిదేల్చు హరినా చిత్తంబునం జెందెడున్॥ ౧౯

తా. కేశగ్రహణకలహంబునకుండాల్చిన రుక్మిణీదేవి స్తనమండలంబునం జిటిలినయంగరాగంబుచే నలంకరింపఁబడినదియై యద్దంబులంబోలు చెక్కిళులం జిఱుచెమటలూరం జెరంగు శ్రీకృష్ణతేజంబు సెప్పనలవిగాక వేలుంగుచున్నదియనుట.

శ్లో॥ మధురంమధురంవపురస్య విభోర్మధురంమధురంవదనంమధురమ్।
మధుగంధిమృదుస్మితమేతదహో మధురంమధురంమధురంమధురం॥

టీక. అస్య-ఈముందటనగుపడియెడి విభోః-శ్రీకృష్ణమూర్తియొక్క వపుః శరీరము మధురంమధురం మిక్కిలిసుందరము మధుగంధిమృదుస్మితం మధు మకరందమువలె గంధి-పరిమళముగల మృదు-కోమలమయిన-స్మితం లేనగవుగల అస్యవిభోః-ఈకృష్ణమూర్తియొక్క మధురం సుందరమయిన వదనం ముఖము మధురంమధురం- మిక్కిలిసుందరము - ఏతత్ - ఈకానంబడుచున్నశ్రీకృష్ణతేజము- మధురంమధురంమధురంమధురం- మిక్కిలిమనోహరమయినది- అహో-ఆశ్చర్యము. *

శా॥ చూడంజూడఁగ మేనదానినుమడించు న్మాధురీసంపదల్।
సూడంజూడఁగ మోముగోముమది మెచ్చుల్లులుక్కుముహూర్తాటికిం।
జూడంజూడమరందభిందువుల మించున్మందహాసంబునీ।
జాడంబల్మరుమాధురింజెలగు నాస్వామిన్ విలోకించెదన్॥ ౨౦

తా. చూడంజూడనెమ్మేన సోయగంబినుమడించు మకరందబిందువులం దెగడు లేనగవునెమ్మొగముం దుసండడించునిట్టివేషంబులంగలిగి-ఈయగుప

ము శ్రీకృష్ణతేజంబందలి సౌందర్యాబత్యాశ్చర్యంబుఁ బుట్టించుచున్నదియనుట.

శ్లో॥ శృంగారరససర్వస్వం శిఖిపింఛవిభూషణమ్।
అంగీకృతనరాకార మాశ్రయే భువనాశ్రయమ్॥ ౯౧

టీ. శృంగారరససర్వస్వం- శృంగారరస శృంగారరసముల యొక్క, సర్వస్వం-సర్వార్థరూపమయినవాడును, శిఖిపింఛవిభూషణం- శిఖిపింఛ-నెమలి పురి విభూషణం-అలంకారముగాగలవాడును అంగీకృతనరాకారం-అంగీకృత స్వీకరింపబడిన నరాకారం మనుష్యశరీరముగలవాడును భువనాశ్రయం-లోకాధారుడునైన శ్రీకృష్ణుని, ఆశ్రయే- సేవించుచున్నాను.

ఉ॥ చక్కనివానిముద్దువెద జల్లెడువానిదయారసంబుచేఁ
జెక్కొనువానిమౌళితటి నించినపింఛము వానిలోకముల్।
మ్రొక్కఁగ నేలువానినతి మోహనమానుష వేషధారియై।
యక్కడ లేనివానిజగదాశ్రయు నెప్పుడు నాశ్రయించెదన్॥ ౯౧

తా. రాశిగాఁజేయబడిన శృంగారరసంబుకగుణింౘ దేజరిల్లుచు నెమలి పురియలంకారంబుగ ధరియించి మనుష్యదేహంబుచే వెలుంగులోకాశ్రయుండయిన శ్రీకృష్ణమూర్తిని నాశ్రయించుచున్నాననుట. *

శ్లో॥ నాద్యాపి పశ్యతి కదాచన దర్శనేన చిత్తేన చోపనిషదా సుదృశాం సహస్రమ్। సత్వం చిరం నయనయోరనయోః పదవ్యాం స్వామిన్ కదాను కృపయా మమ సన్నిధత్తే॥

టీక. సుదృశాం-విద్వాంసులయొక్క సహస్రం సహస్రసంఖ్యగల సమూహము అద్యాపి ఈదినమందైనను కదాచన-మఱియొక కాలంబననైనను దర్శనేన- నేత్రములచేత చిత్తేన-చేతస్సుచేత ఉపనిషదా చ- వేదాంతశాస్త్రముచేతనైన త్వాం- నిన్ను చిరం-బహుకాలమనుండినపశ్యతి-చూడదు హేస్వామిన్-ఓకృష్ణ, సత్వం ఆనీవు మమ-నాయొక్క, అనయోః-ఈప్రకృతిసంబంధములగు నయనయోః కన్నులయొక్క పదవ్యాం మార్గమునందు కృపయా-దయచేత కదాను-ఎప్పుడు సన్నిధత్తే-సన్నిధానము చేయుచున్నావు.

ఉ॥ కొందరు యోగదృష్టినొక కొందఱు వేదవిచారవాసనం।
గందురు నిన్ను నెప్పుడొయొకానొక వేళ సభిజ్ఞులైనవా।
రందరు సిట్టిని పుకరుణాంబుధి పాత్రకృత దృష్టి జెందునా।
ముందట నిల్చి యెన్నఁడుప్రబ మోవమొ తుణ వుసందనందనా॥

తా. వేలసంఖ్యలంగల విద్వాంసులుఁగొందరు యోగనిష్ఠంబుగు మనం

బునసైన విజ్ఞానవంతంబగుచూపునసైన వేదాంతశాస్త్రంబునసైన నెంతకా
లంబునకునిన్నుంగాంచనోప రట్టియవాఙ్మానసగోచరుండవగు నీవు కేవలప్ర
కృతిసంబంధముగల నాకన్నులకెన్నటికిం గానంబడువాఁడవోకదా యనుట

శ్లో॥ కేయంకాంతిః కేశవత్వన్ముఖేందోః కోయంవేషః కాపి వాచామభూ
మిః। సేయంసేయంస్వాదుతామంజులశ్రీ ర్భూయోభూయోభూయ శస్త్వాం
నమామి॥ *

టీ. హే కేశవ ఓశ్రీకృష్ణ త్వన్ముఖేందోః త్వత్ నీయొక్క ముఖేందోః
ముఖచంద్రునియొక్క, ఇయంకాంతిః ఈకాంతి కా యెయ్యదియని చెప్పవ
చ్చును, అయంవేషః- ఈయలంకారము, కః-యెద్దియనవచ్చును, సాసా-ఆ
యాప్రసిద్ధ బగు ఇదుమిదుస్వాదుతా-ఈలావణ్యము మంజులశ్రీః-సౌంద
ర్యలక్ష్మియును వాచామభూమిః-వాగగమ్యము తత్-ఆకారణమువలన భూ
యోభూయః మాటిమాటికి భూయశః-అధికముగ త్వాం-నినుగూర్చి నమా
మి-మ్రొక్కుచున్నాను. *

ఉ॥ యెక్కడిగోపరూపమది యెక్కడిముద్దుమొగంబుసోయగం।
యెక్కడసీకళావిభవ మెక్కడనేమనియెన్నవచ్చున।
న్నెక్కయగోచరంబుభవ దాకృతిపద్మభవాదిసూక్తికి।
మ్రొక్కెదసారెసారెకున మోహరయేయనినందనందనా॥ ౯౩

తా ఇట్టిదియనిచెప్ప నలవిగాని నెంమొగంపు జందురునికాంతియు
వాచామగోచరంబగు నలంకారమునునుడువ నశక్యంబగులావణ్యంబునుమ
నోవారంబగు సౌందర్యసంపదయుం గల్గియుండుగాన నిట్టినినుంగూర్చి మ్రొ
క్కుచున్నాననుట. *

శ్లో॥ వదనేందువినిర్జితశ్శశీ దశధాదేవపదంప్రపద్యతే।
అధికాంశ్రియమశ్నుతేతరాం తవకారుణ్యవిజృంభితంకియత్॥ ౯౪

టీక. హే దేవ ఓకృష్ణ శశీ-చంద్రుడు తవనీయొక్క వదనేందువిజితః-వ
దనేందు ముఖచంద్రునిచే వినిర్జితః తిరస్కరింపబడినవాడై, దశధా-పదిన
ఖములగుచు పదం-పాదయుగళమును ప్రపద్య పొంది అధికాం-అధికమయిన
శ్రియం-కాంతిని అశ్నుతేతరాం-పొందుచున్నాఁడు తవ-నీయొక్క కారుణ్య
విజృంభితం కారుణ్యాతిశయము, కియత్-యెంతనవచ్చును. *

ఉ॥ ఆననకాంతితోడ నెదు రానిశశాంకుడునిల్వలేకనీ।
మానితపాదపద్మముల మాటున జేరినఖాంకురాకృతిం॥

ఉ॥ నిభజించినంతనెన మున్నతిశ్రీలొనగూర్చితౌరసీ।
దీనదయాపరత్వము నుతింఁగశక్యమెనందనందనా॥ *

తా. చందురుండు నీముఖచంద్రు నెదిరించియోడి పదితెరంగులనీప దంబులనఖరూపంబున నాశ్రయించినంతనధికంబగు కాంతినొందె నిట్టినీదయ కెయ్యదియు సాటిలేదనుట, *

శ్లో॥ తత్త్వంముఖ కథమివాబ్జనమానకక్ష్యం।
వాఙ్మాధురీబహుళ పర్వకళాసమృద్ధం।
తత్కింభవేత్తదపరం భువనైకకాంతం।
యస్యాస్త్వ దాననసమా సుషమాసదాస్యాత్॥ *

టీక. వాఙ్మాధురీబహుళపర్వకళాసమృద్ధం- వాఙ్మాధురీ- వచోమాధుర్యమనియెడి బహుళ అధికమయిన పర్వకళా-పూర్ణిమాకళలచే సమృద్ధం అతిశయించిన తత్-ఆప్రసిద్ధమైన త్వన్ముఖం-త్వత్-నీయొక్క ముఖం-నెమ్మొగము అబ్జసమానకక్ష్యం అబ్జ- చంద్రకమలములతోడ సమానకక్ష్యం- సమానకోటిగలది,కథం ఎటుల,భవేత్ అయ్యెను,యస్య ఏపదార్థముయొక్క, సదా యెప్పుడును,త్వదాననసమా- త్వదానన నీముఖముతోడ,సమా సమానము,సుషమా ఉత్కృష్టకాంతి,స్యాత్ అయ్యెను,అపరం మఱియొకటి,భువనైకకాంతం- భువన లోకములయందు, ఏక ముఖ్యమగు,కాంతం సుందరము,స్యాత్ అయ్యెను,తత్ అది, కిం ఏది. *

చ॥ సరసిజమంటిమాతగదు సాటికెసారదపూర్ణిమాసుధా।
కరరుచియంటిమానసము గాదికవేతెజగంబునన్నునో।
హరమగువస్తునొండొకటి యారసిచూడనొకానొకప్పుడుం।
బురుడుఘటిల్లునేనుపన మోహననీముఖకాంతికాంతికిన్॥ *

తా. వచోమాధుర్యంబును బూర్ణిమకళలచే సమృద్ధంబగునీమోముతోడం జంద్రకమలంబులు సమంబులెటులగును నీమోముతోడ భువనంబులనెల్లపదార్థంబులు సమంబులనుచుం జెప్ప నెయ్యదియుగానంబడమిసిద్ధంబుగాన నీసమానుండొక్కండును లేడనుట.

శ్లో॥ శుశ్రూషసేయదినచ శృణుమామకీనం పూర్వైర్వరపూర్వక విభిన్నకటాక్షితంయత్।నీరాజచంద్రమధురంభవదాననేందోర్నిర్వాజమహాతిచిరాయశిశుప్రదీపః॥ ౯౭

టీక. హే కృష్ణ ఓకృష్ణ, శుశ్రూషసేయదిని వినసిచ్ఛయించితేని,పూ

శ్చైవ్యః మొదటివారలయిన, అపూర్వకవిభిః, అపూర్వ చమత్కారసంపాద కప్రబంధములను జెప్పిన, కవిభిః వాల్మీకాది మహాకవులచేత,యత్ ఏవాక్యము,నకటాక్షితం చెప్పబడలేదో,మామకీనం నాసంబంధమైన,వచః వాక్యము ను,శ్రుణు వినుము,శశిప్రదీపః, శశి చంద్రరూపమయిన, ప్రదీపః దీపము,భవదాననేందోః,భవత్ నీయొక్క,ఆననేందోః ముఖచంద్రునియొక్క, నీరాజనక్రమధురం, నీరాజన నివాళియొక్క, క్రమ విధియొక్క, ధురం భారమును గూర్చి,నిర్వ్యాజం ఉపాధిలేనటులు,చిరాయ బహుకాలము, అర్హతి తగుచున్నది.

చ॥ తొలుతటివ్యాసముఖ్యకవి ధుర్యులుపల్కనిసాహసంబునే।
పలికెదవింటివేనివిను పంకజలోచననీదుమోములో।
గలువలరేనిసాటియన గాదగదారతిపళ్లెరంబులో॥
పలవిడిదివ్వెగానతని బట్టినివాళియొనర్పగాదగున్॥

తా. ఓకృష్ణా నాపలుకొక్కటివింటివేని వినుము పూర్వులగువాల్మీకివ్యాసాది మహాకవులచే జెప్పబడనిసాహసంపు మాటనుజెవె నెట్లనిన జంద్రుడనియెడిదీపంబు నారతిపళ్లెరంబుననిడి నీనెమ్మోము జందురునికి నివాళి యొనర్పందగుననుట.

శ్లో॥ అఖండనిర్వాణరసప్రవాహై ర్విఖండితాశేషరసాంతరాణి।
నియంత్రితోద్వాంతసుధార్ణవాని జయంతిశీతాని తవస్మితాని॥

టీక. అఖండనిర్వాణరసప్రవాహైః, అఖండ పరిపూర్ణమైన, నిర్వాణ సుఖమనియెడి,రస ఉదకముయొక్క, ప్రవాహైః ప్రవాహములచేత,విఖండితాశేషరసాంతరాణి. విఖండిత కొట్టబడిన,అశేష సమస్తమైన రసాంతరాణి ఇతరరసములుగలవియు, నియంత్రితోద్వాంతసుధార్ణవాని, నియంత్రిత యథేచ్ఛమగునటుల,ఉద్వాంత బయలువెడలుచున్న, సుధార్ణవాని అమృతసముద్రముగలయవియు, శీతాని చూచుజనులకుమనోహరమయినవియునగు,తవ నీయొక్క, స్మితాని లేనగవులు, జయంతి- సర్వోత్కర్షముగా వర్తించుచున్నవి.

మ॥ కలితానందమహానుభావమున వేడ్కం జెందియుంతేంతకుం।
దెలియంబొంగుసుధాతరంగితపయోధిన్ లీలగన్పించుచుం।
దళితాశేషరసాంతరంబులగు లేనవ్వుల్ మిటారింపనో।
వలకాంతాజనభోగభాగ్యమహిమాంభఃపూర్వంబుసెబ్బొందెడిన్॥

తా. సంపూర్ణంబగు సుఖరసప్రవాహంబులచే నిరసింపంబడన యు తరరసంబులుగలిగియథేచ్ఛ రుగునటులబయలు వెడలునమృతనము క్రంబుగ లిగి చూచువారలకు సుఖంబొనగ్చు నీచిఱునగవులు సర్వోత్కర్షముగా వర్తిల్లుచున్నవియనుట. *

శ్లో॥ కామంసంతుసహస్రశః కతిపయేస్వారస్యధౌరేయకాః। కామంవా కమనీయతాపరిమళస్వారాజ్యబద్ధవ్రతాః। నైవైవైనంవివ దామహేనచవయం దేవప్రియంబ్రూమహేయత్సత్యం రమణీయ తాపరిణతి స్త్వయ్యేవపారంగతా॥ ౯౦

టీక. కతిపయే - కొందఱు, స్వారస్యధౌరేయకాః- సౌందర్యవంతు లు, కామం-యథేచ్ఛముగాను- సంతు-ఉందురుకాక, కమనీయతాపరిమళ స్వారాజ్యబద్ధవ్రతాః- కమనీయతా సౌందర్యముయొక్క, పరిమళ-అధిక్య మునియెడి, స్వారాజ్య - స్వర్గరాజ్యమందు, బద్ధకూడుకొన్న, వ్రతాః - పు ణ్యావిశేషములుగల, సహస్రశః- వేలసంఖ్యలు, కామం- యథేచ్ఛముగను, సంతు ఉందురుగాక, హేదేవ ఓకృష్ణ తైః- ఆయధికసుందరులయినవారితో డ, నవివదామహే వివాదమునుజేయము, ఏవం- ఈప్రకారము, ప్రియంచ ప్రియమును, నబ్రూమహే నుడునము,యత్ -ఏకారణమున,రమణీయతా పరిణతిః - రమణీయతా - సౌందర్యముయొక్క, పరిణతిః-పరిపాకము, త్వ య్యేవ నీయందే,పారంగతా-సంపూర్ణముగానుండును సత్యం- యథార్థము.

ఉ॥ లోకములోపలన్ రసిక లోకమనేకముగల్గుఁగాకయ।స్తోక మనోహరావయవశోభితులుందురుగాకవారితో। నేకలహింపనేల మొగమిచ్చకమేటికిసత్యమాడెదన్। నీకమనీయతామహిమనీకతగు న్మతికానమెయ్యెడన్॥

తా లోకంబునసనేకరసికజనంబుబుందురుగాక యధికసౌందర్యసం పన్నులనేకులుందురుగాకవారితోడంగలహంబునుబ్రియంబునుబలుకనేలయ థార్థంబుగనుడివెద నీసౌందర్యంబుతోడంబురణింపనెట్టివారలుంజాలరనుట.

శ్లో॥ మందారమూలేమద నాభిరామంబిమ్బాధరాపూరితవేణు నాదమ్। గోగోపగోపీజనమధ్యసంస్థ గోపంభజేగోకులపూర్ణ చంద్రమ్॥

టీక. మందారమూలే మందార- కల్పవృక్షముయొక్క, మూలే- మొదటియందు, గోగోపగోపీజనమధ్యసంస్థమ్- గో- గోవులయొక్కయును,

గోప - గోపాలకులయొక్కయును, గోపీ - గోపస్త్రీలయొక్కయును, జన. సమూహములయొక్క, మధ్య - నడుమను, సంస్థమ్ - కూర్చున్నవాఁడును. బిమ్బాధరాపూరితవేణునాదమ్ బిమ్బ - దొండపండువంటి, అధర - అధరోష్ఠముచేత, ఆపూరిత - లెస్సగాఁబూరింపఁబడిన, వేణునాదమ్ - వేణుధ్వనిగలవాఁడును, గోకులపూర్ణచంద్రమ్ గోకుల - గోసమూహమునకు, పూర్ణచంద్రమ్ - రాకాశశాంకుఁడైనవాఁడును, మదనాభిరామమ్ - మదన - మన్మథునికన్నను, అభిరామం - సుందరుఁడైనవాఁడునగు, గోపం - బాలగోపాలుని, భజే - భజించుచున్నాను. *

ఉ॥ గోపికఁబోపికల్పకలి కొల్లఁగ గోపులు గోపులాడఁగాఁ। గ్రేపులు మేపులాని పరికింపఁగఁ గెంజిగురాకు మోవిపై । మోపిన వేణువగ్గలము మ్రోయఁగఁ గల్పవనిస్వసించు నా। గోపకుమారమన్మథుని గోకులవార్థిశశిన్ భజించెదన్॥

తా. కల్పవృక్షమూలంబున గోవులయు, గోపాలకులయు, గోపికలయు నడుమనుండి కెమ్మోవియందు మోపిన వేణువుమ్రోయించుచు మన్మథమన్మథుండై గోకులవార్థిపూర్ణచంద్రుండై వెలయు బాలగోపాలుని భజియించెద ననుట. *

శ్లో॥ గంద్వ్రీడాలోలామదనవనితా గోపవనితా మధుస్ఫీతంగీతం కిమతిమధురాచాపలధురాః। సముజ్జృమ్భా గుమ్భా మధురిమగిరాంమాదృశగిరా స్త్వయి స్థానేజాతే దధతిచపలంజన్మసఫలమ్॥

టీక. గతద్వ్రీడాః - నిర్లజ్జలయిన, గోపవనితాః - గోపస్త్రీలు, లోలాః నీయందాసక్తలయి, మదనవనితాః రతితుల్యలు, జాతాః - అయిరి, గీతం నీసంబంధమయినగానము, మధుస్ఫీతం - మధు - తేనియవలె, స్ఫీతం - స్ఫీతిగలదియై, కిమపి - చెప్పలవిగానిది, జాతమ్ - అయినది, చాపలధురాః. చాపల - నీసంబంధమయిన చాపల్యముయొక్క, ధురాః భారములు, మధురాః - మనోహరములు, జాతాః - అయినవి, మాదృశగిరాం - మాదృశ - నావంటియప్రతిజ్ఞులయొక్క. గిరాంవాక్యములయొక్క. గుమ్భాః గుంభనలు. మధురిమగిరాం వాల్మీకిమొదలగు వారియొక్క వాక్యములవలె. సముజ్జృమ్భాః అతిశయములు. జాతాః అయినవి. త్వయి - నీవిషయము. జాతేసతి, అగుచుండఁగా. చపలం చపలమైన. జన్మ జన్మమును సఫలం ఫలసహితమగునటుల, దధతి వహించుచున్నవి. స్థానే యుక్తము.

ఉ॥ నానఁదొ యంగిత స్తర మునన్మరు లై త్తిన గోప కామినుల్। దేని యఁగుల్కు పాటలును దియ్యని మాటలు నీకతింబునం। బూని ఫలంబుఁ జెందు క్రియ మోదము తోడను సన్నుతింపఁగా। నానుదువుల్లసిలించెఁజ నసంబు గృతార్థతఁ జెందు నెంతయున్॥

తా. గోకులంబునం గ్రుమ్మరుటం జేసియరసిక లై నిర్లజ్జలై న గోస్త్రీల సౌందర్యంబులును గానంబులును జాపల్యంబులును నీయందవిని యోగించుక తంబున న్వ సమానాధిక రహితంబులైన భంగి న ప్రతిజ్ఞుండనగు నా వచనంబుల సందర్భంబును వ ల్మీకి మునలగు వారలవచోగరిమంబుకై పడిం బ్రసిద్ధంబగు చునీవలన వెలసెను సఁగృతార్థుండ నై తి ననుట.

శ్లో॥ భువనం భవనం విలాసినీ శ్రీః స్తనయా తామర సాసనస్మరౌ చ। ప రిచారపరమ్పరా సురేన్ద్రా స్తదపి త్వచ్చరితం విభో విచిత్రమ్॥

టీక హే విభో ఓకృష్ణా, భువనం లోకము, భవనం గృహము, శ్రీః లక్ష్మీదేవి, విలాసినీ పాణిగ్రహణభార్య, తామరసాసనస్మరౌ చ తామరసా సన బ్రహ్మదేవుఁడును, స్మరౌ చ మన్మథుఁడును, తనయా కుమారులు, సు రేన్ద్రాః - దిక్పాలకాదులు, పరిచారపరమ్పరాః పరిచార పరిచారకులయొ క్క, పరమ్పరాః సమూహము, తదపి అటుసనైనను, త్వచ్చరితం త్వత్ నీ యొక్క, చరితం చరిత్రము, విచిత్రం మిక్కిలియాశ్చర్యము.

మ॥ లలనారత్నము శ్రీవధూటి జగమెల్లం గేళికాసౌధమా। జల జాతాసన శంబరారులు సుతుల్ శక్రాది దిక్పాలవర్యులు భృత్యుల్వి వరింపనీ మహిమలో హో యిట్టివై యుండగో। కులవాటంబున జా రచోరకృతిలో కుల్ నవ్వఁగాంక్షింతు రే।

తా. ఇల్లు ముజ్జగంబు భార్య లోకైకమాతయగు సిరి చతురాననుండు మమన్మథుండును కొమరులు ఇట్టినీవు గోకులంబున నుండుట గడు చిత్రంబనుట

శ్లో॥ దేవస్త్రిలోకీ సౌభాగ్య కస్తూరీ తిలకాఙ్కురః। జీయాద్వ్రజాఙ్గనానఙ్గ కేళీ లలితవిభ్రమః॥

టీక. త్రిలోకీసౌభాగ్య కస్తూరీతిలకాఙ్కురః త్రిలోకీ మూఁడులోకములయొక్క, సౌభాగ్య అవయవసౌష్ఠవమునకు, కస్తూరీతిలకాఙ్కుర కస్తూరిబొట్టువంటివాఁడును, వ్రజాఙ్గనానఙ్గకేళీలలితవిభ్రమః వ్రజాఙ్గ నా- గోపస్త్రీలయొక్క, అనఙ్గకేళి - మన్మథక్రీడలయందు, లలిత - సరస

మనుస-విభ్రమః-విలాసములుగలవాఁడునునగు, దేవః-శ్రీకృష్ణమూర్తి, జీయాత్-సర్వోత్కర్షముగావర్తించుగాక. *

మ॥ కులుకుం జెక్కులఁ బిక్కటిల్లుపులకాంకూరంబు శోరంబుగాఁ।
గళుకుం గస్తురిబొట్టునన్నొసలిపైఁ ద్రైలోక్య భాగ్యాకృతిం।
జెలగన్ గోపని తంబినీరతికళా శృంగారభావోన్నతుల్।
దొలుకం గన్నులపండువై నవిసఁ గాంతున్ భాగ్యసంసిద్ధికిన్॥

తా. ముల్లోకంబుల సౌభాగ్యావయవంబులకుఁ గస్తూరితిలకంబైగోపస్త్రీలతో సనంగ క్రీడం జేయుట యందత్యంతవిలాసంబులుగల శ్రీకృష్ణదేవుం డుసర్వోత్కర్షంబుగావర్తించుననుట. *

శ్లో॥ ప్రేమదంచ మే కామదంచ మే
వేదనంచ మే వైభవంచ మే।
జీవనంచ మే జీవితంచ మే
దైవతంచ మే దేవ నాపరమ్॥ ౧౦౩

టీక. హే దేవ-ఓకృష్ణ, మే-నాయొక్క, ప్రేమదంచ-ప్రేమంబునిచ్చు వస్తువును, మే-నాయొక్క, కామదంచ-కోరికనిచ్చువస్తువును, మే నాయొక్క-వేదనంచ జ్ఞానమును- మే నాయొక్క, వైభవంచ-ఐశ్వర్యమును మే నాయొక్క, జీవనంచ-ప్రాణమును, మే-నాయొక్క, జీవితంచ-జీవనహేతువస్తువును, మే నాయొక్క, దైవతంచ దైవతమును, అపరం మఱియొకటి, నాస్తి లేదు.

ఉ॥ కోరికలిచ్చువన్నెవను గూర్చిన జీవిన జీవితంబు లే।
దారినొసర్చువం దెలివిఁ దాల్చినకల్మియుఁ ప్రేమయుంబ లే।
న్నేరములోర్చినందిరుగ నేర్పుగదీర్చిఁ గల్మిఁ యిచ్చినన్।
భారము నీదె కాని మఱి పంకజనాభ యెఱుంగ నన్యులన్॥ *

తా, కోరికనిచ్చినం బ్రియంబు జేసిననీవనాజ్ఞానంబు నైశ్వర్యంబును జీవనంబును జీవనహేతువగువస్తువును నా దైవతంబును నీవ కాని మఱి యన్యునే నెఱుంగననుట. *

శ్లో॥ మాధుర్యేణవిజృంభన్తాం
వాచో న స్తవ వైభవే।
చాపల్యే సవివర్ధన్తాం
చిన్తా న స్తవ శైశవే॥ *

టీక. నః-నాయొక్క, వాచః-వాక్యములు, తవ నీయొక్క, వైభవే గోవర్ధనోద్ధరణాదివైభవమందు, మాధుర్యేణ- శ్రావ్యము గుటచే, విజృంభంతాం-మిక్కిలియతిశయించుంగాక, నః-నాయొక్క, చింతాః మనోవ్యాపారములు,తవ- నీయొక్క, శైశవే- బాల్యమందు చాపల్యేన-చపలతచే,వివర్ధన్తాం- వృద్ధినొందుఁగాక. *

ఉ॥ నీనుభవత్కథామృతములనెన్నెడు పల్కులుదీయనూ క్తిసం।
తానముమాధురీగుణవితానముఁజెందిపొనంగుఁగాతనా।
మానసవృత్తినీమసుకుమారకిశోరపయోవిహారము।
ల్పూనిపరించునట్టులతి లోలతఁగాంచిమెలంగుఁగాపుత౯॥

తా. నావచనంబులునీగోవర్ధనోద్ధరణాదివైభవంబులనతిమాధుర్యంబుగనతిశయించుఁగాక నామనోవ్యాపారంబులునీబాల్యంబునతిచాపల్యంబునంబె పొందుఁగాకయనుట. *

శ్లో॥ యానిత్వచ్చరితామృతాని రసనాలేహ్యాని ధన్యాత్మనాం।
యే శైశవచాపలవ్యతికరా రాధాపరాధోన్ముఖాః।
యా వాభావిత వేణుగీతిగత యోలీలాముఖాంభోరుహే॥
ధారావాహికయా వహన్తు హృదయే తాన్యేవ తాన్యేవ మే॥

టీక. ధన్యాత్మనాం కృతార్థమనస్సులయొక్క, రసనాలేహ్యాని- రసనా- జిహ్వలకు, లేహ్యాని - లేహ్యవిశేషములయిన, త్వచ్చరితామృతాని - త్వత్-నీయొక్క ,చరితామృతాని- అమృతమువంటిచరిత్రములు, యాని - ఏవిగలవో, రాధాపరాధోన్ముఖాః- రాధా - రాధావిషయమయిన, అపరాధ-అపరాధములే,ఉన్ముఖాః- ముఖ్యముగాఁగలవి, శైశవచాపలవ్యతికరాః,

శైశవ- బాల్యమంకలి,చాపలచాపల్యముచేత,వ్యతికరాః- ఉద్వృత్తములు యేవి-యవ్వియగలవో, లీలాముఖాంబుజస్య- లీలా విలాసయుతమయిన, ముఖాంబుజస్య- ముఖకమలముయొక్క, భావిత వేణుగీతగతయః- భావిత పుట్టుచున్న వేణుగీతి, వేణుగానముయొక్క,గతయః- భేదములు- యానివి-ఏవిగలవో, తాన్యేవ తాన్యేవ-ఆవియవియే-మే-నాయొక్క,హృదయే-హృదయమందు ధారావాహితయా-ధారారూపముచేత,వహన్తు- ప్రవహించుగాక-

మ॥ అలఘుశ్రీధన్యులకే కథామృతము జిహ్వాగ్రసేవ్యంబు బాల్యచా
పలముల్ రాధపై నెయ్యముంగినుకనాపాదించునేయంపము।
ల్సెలయున్నామున వేణుగానకలనన్వామాఱువాదివ్యచ।
ర్యలెనామానసవీధి వేడెదను ధారాళంబుగానిల్వఁగన్॥

తా. కృష్ణార్థ లనాలుకకు సేవ్యంబుంబోలెనుండుచీచదితామృతంబెలెవ్వియో రాధకుఁ బ్రియంబు నపరాధంబును జేయుసిచాపల్యోద్రేకము లెవ్వియో విలాసయుతంబగునీనెమ్మోముఁ దామరయందుం బొడమిన వేణుగాన ప్రభేదంబు లెవ్వియో యవియవి నామనంబున ధారారూపంబుగఁ బ్రవహించుచుండుఁ గాకయనుట. *

శ్లో॥ భక్తిస్త్వయి స్థిరతరా భగవన్ యది స్యాత్।
దైవేనః ఫలితదివ్యకిశోరవేషే।
ముక్తిస్స్వయం ముకుళితాఞ్జలి సేవతేఽస్మాన్।
ధర్మార్థకామగతయస్సమయప్రతీక్షాః॥

టీక. హే భగవన్-షడ్గుణైశ్వర్యసంపన్నుఁడవైనయో శ్రీకృష్ణా,నః-మాయొక్క-దైవేన-అదృష్టవిశేషముచేత ఫలితదివ్య కిశోరవేషే-ఫలిత-స్వఫలముచేసఁ బాదింపఁబడిన. దివ్య-అసాధారణమైన, కిశోరవేషే- బాలవేషముగల,త్వయి-నీయందు-భక్తిః-భక్తి-స్థిరతరా- మిక్కిలిదృఢమైనది, యది స్యాత్ అయినా-ముక్తిః- మోక్షము-ముకుళితాఞ్జలిః- ముకుళిత- మోడ్చఁబడిన-అఞ్జలిః- దోయిలిగలదియై అస్మాన్- మమ్ము-సేవతే- సేవించుచున్న

ఇది ధర్మార్థకామగతయః ధర్మార్థకామ ధర్మార్థకామములయొక్క గతయః సంచారములు- సమయప్రతీక్షాః- సమయ- అవసరమును- ప్రతీక్షాః- కోరుచున్నవి. *

ఉ॥ గోపకుమారవేషమున గూడిన నీయెడ భక్తిదైవమా!
ప్రాపై నైజపదిక్కృతా- రంబుగనిచ్చిన ముక్తికన్యకా।
దాపున గేలుమోడ్చి సతతంబును గొల్వగ వేచియుండు మ।
మ్మ్రొక్కుచు నిల్చి వీర్వురలు సేవిత ధర్మము నర్థకామముల్॥

తా॥ మన్మథోత్కృష్ట ప్రద్యుమ్నుడవైన శ్రీకృష్ణ నాభాగ్యంబు గోపాల వేషంబు దాల్చిన నీయందు నత్యంత భక్తి గలిగి నట్లుండెనేని ముక్తికాంత నే లోనప్పుడు నన్ను సేవించుచుండు ధర్మార్థకామంబులు నాయ వసరంబులు కాంక్షించుచు నుండుగాన నీయందలి భక్తి గలిగిన నెద్దియు నాకు దుర్లభంబు లేదంట. *

శ్లో॥ జయజయజయ దేవదేవ దేవ త్రిభువనమంగళ దివ్యనామధేయ।
జయజయజయ బాలకృష్ణదేవ శ్రవణమనోనయనామృతావతార॥

టీక. శ్రవణమనోనయనామృతావతార-శ్రవణ-కర్ణములకును- మనః-మనస్సునకును, నయన నేత్రములకు- అమృత- అమృతమువలె అవతార-అవిర్భావము గల హే దేవ-ఓకృష్ణ- జయజయజయ సర్వోత్కృష్టముగా వర్తింపుము త్రిభువనమంగళదివ్యనామధేయ- త్రిభువన- మూడులోకములకు మంగళ-శుభప్రదమయిన, దివ్య-అనితరసాధారణమయిన-నామధేయ-నామములుగల- హే బాలకృష్ణ-ఓ బాలకృష్ణుండ- జయజయజయ-సర్వోత్కర్షముగా వర్తింపుము- దేవదేవ- దేవ- దేవులకైన-హే దేవ ఓకృష్ణ జయజయ సర్వోత్కర్షముగా వర్తింపుము. *

చ॥ జయజయ దేవకృష్ణ రిపుసైన్యమహాద్రివిభేదవర్ధనా!
జయజయ శౌరి భువనసన్నుతమంగళనామధేయసం!
జయజయ నవబోధసాధకవచ శ్రుతినేత్రమనోమనోహరా।

జయజయవిశ్వజన్మలయశాసనగాఢతమోనిరాసనా॥ *

తా. శ్రోత్రంబులకు నేత్రంబులకు మనంబునకు నమృతంబువలె సుఖంబు జేయునుద్భవంబుగలిగి ముల్లోకంబులకును శోభనకరంబులగుచు నితరాసాధారణంబులగు దివ్యమంగళనామంబులుగలిగి దేవదేవుండవై వెలయుచున్న యోకృష్ణా వరోత్కృష్టుండవైయుండుమనుట,

శ్లో॥ తుభ్యం నిర్భరహర్షవర్షవివశావేశస్ఫుటావిర్భవ
చ్చాపల్యే విభూషితేషు సుకృతాం భావేషు నిర్భాసతే।
శ్రీమద్గోకులమండనాయ మహతే వాచాంవిదూరస్ఫుర
న్మాధుర్యైకరసార్ణవాయ మహసే కస్మైచిదస్మై నమః॥ ౧౦౭

టీక. నిర్భరహర్షవర్షవివశావేశస్ఫుటావిర్భవచ్చాపల్యేన- నిర్భర-అతిశయమాయిన- హర్షవర్ష సంతోషవర్షముచేత- వివశావేశ బాహ్యాజ్ఞానశూన్యతయందు-స్ఫుట- వ్యక్తమగునటుల- ఆవిర్భవత్- పొడముచున్న, చాపల్యేన-చపలతచేత- విభూషితేషు-అలంకరింపబడిన- సుకృతాం- ధన్యులయొక్క-భావేషు- మనోవ్యాపారములయందు- నిర్భాసతే - మిక్కిలిప్రకాశించుచున్నవాఁడును, శ్రీమద్గోకులమణ్డనాయ- శ్రీమత్ - సంపత్కరమయిన, గోకుల - గోసమూహమునకు, మణ్డనాయ - అలంకారమైనవాఁడును, మహతే-వ్యాపకుఁడయినవాఁడును - వాచాం - ఉపనిషత్తులకు- విదూరస్ఫురన్మాధుర్యైకరసార్ణవాయ - విదూర - మిక్కిలిదూరమైన, స్ఫురత్ - ప్రకాశించుచున్న - మాధుర్య సౌందర్యమనియెడి - ఏక- ముఖ్యమైన - రస రసమునకుఅర్ణవాయ- సముద్రుఁడయినవాఁడును - కస్మైచిత్ - చెప్పనలవిగాని, అస్మై. ఈయెదురనున్న - మహసే - తేజోరూపుఁడయినవాఁడునైన- తుభ్యం నీకొఱకు - నమః -నమస్కారము.

శా॥ ఆనందంబున బాహ్యముల్మఱచి యాత్మారామలీలారతిన్।
ధ్యానుల్గొల్వఁగమింగలన్నిలిచి వాచాగోచరంబై యశో।
దానందాంగణ రత్నమై మధురిమాధారార్ణవంబై నెనం।
దేనమోజ్జ్వలమట్టి తేజమునకెంతేమర్కృతన్మ్రొక్కెదన్॥ ౧౦౮

తా॥ సంపూర్ణంబగు సంతోషవర్షంబుచే బాహ్యంబు మఱచి వ్యక్తంబగు సటులంభావము బాహ్యంబున నలంకరింపంబడిన ధన్యుల మనంబులం బ్రకాశించుచుం గోకులంబు నలంకరించుచు నుపసర్గనుంబయ్యు నుదారంబగు సౌందర్యాది గుణసముదయంబను రసంబుఁ బూర్ణుడయి యువాహ్మానన గోచరుండయి యీ ముంగలం గానుపించు తేజోమూర్తుండవగు నీకు ప్రమొక్కెదనుట

శ్లో॥ ఈశానదేవచరణాభరణేన నీవి
దామోదరస్థిర యశస్తబకోద్గమేన।
లీలాశుకేన రచితం తవ దేవకృష్ణ
కర్ణామృతం వహతు కల్పశతాంతరేపి॥

టీక. దేవ- దేవుడవయిన- హేకృష్ణ- ఓకృష్ణ- ఈశానదేవచరణాభరణేన- ఈశానదేవ శివునియొక్క చరణ- పాదములే- ఆభరణేన- భూషణముగాగలవాడును- నీవిదామోదరస్థిర యశస్తబకోద్గమేన- నీవి మూలధనమయిన- దామోదర- శ్రీకృష్ణమూర్తియొక్క- స్థిర-నిశ్చలమయిన-యశః- కీర్తియనెడి స్తబక- పువ్వులగుత్తియను- ఉద్గమేన- ఉన్ముఖుడయిన లీలాశుకేన, పోవ్యశుకంబుబోని లీలాశుకునిచేత రచితమ్, చేయబడిన శ్లోకసమూహము కల్పశతాంతరేపి ఏప్పుడును- తవ నీకు- కర్ణామృతం కర్ణ. చెవులకు- అమృతం అమృతమయి వహతు, పొందుగాక.

మ॥ ఫలవాంఛన్ హరికీర్తిగుచ్ఛతతియున్ ఫాలాక్షుపం సేవయున్।
గలలీలాశుకవాక్యముల్ దెలుగునన్ గర్ణామృతఖ్యాతిగా।
నలరం జేసితి వెల్లపూడి ఘనపెద్దామాత్య వెంగన్ననే।
నలువందోయిలి మ్రొక్కి గైకొనుము కృష్ణా కల్పన స్థాయిగన్॥

తా. ఓయి శ్రీకృష్ణ శివుని పాదంబు లాభరణంబుగ మనంబున ధరియించి యునగ శివునియందలి ద్వేషంబు తనకు లేదనుట దామోదరుండవైన నీకీర్తియని మెడ పువ్వులగుత్తియందు ఫలాపేక్షచే బోవ్యశుకంబుబోలె వెలయు లీలాశుకునిచే రచియింపబడిన శ్లోక సమూహంబు నీకర్ణంబు

ల కమృతం బగుచు గల్పశతంబుల పర్యంతంబును శాశ్వతంబుగ నుండుంగా
క యనుట, *

ఆశ్వాసాంత్యము.

—[*]—

మాలిని॥ తనజితజలవాహా తారతశ్వేతవాహా।
జనకృతతతమోహా శాంతిమదాంతమోహా।
యనఘగుణసమూహా యాతనారక్షస్సమూహా।
వినతవిషయగేహా వేంకటాహార్యగేహా।



మ॥ ఇదికృష్ణాశ్రయయోగిపుంగవకృపా వీక్షాత్తసారస్వతా।
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధచిదచిద్భేదక్షమాశాంతిస।
త్యదయాభూషణవెల్లపూడిమణిపెద్దామాత్యవెంగాగ్రణీ।
గదితాశ్వాసముపొల్చుబ్రాథమికమైకర్ణామృతశ్రీకృతిన్॥ *



శ్రీకృష్ణకర్ణామృతము- ప్రథమాశ్వాసము,

సంపూర్ణము.

—[*]* (*) *[*]—



శ్రీ ర స్తు.

శ్రీకృష్ణకర్ణామృతము- ద్వితీయాశ్వాసము.

శ్లో॥ అభినవనవనీత స్నిగ్ధమాపీతదుగ్ధం
దధికణపరిదిగ్ధం ముగ్ధమంగం మురారేః।
దిశతు భువనకృచ్ఛ్రచ్ఛేది తాపింఛగుచ్ఛచ్ఛవి
నవశిఖిపింఛాలాంఛితం వాంఛితం నః॥ ౧

టీక. అభినవనీతస్నిగ్ధమ్- అభినవ-మిక్కిలినూతనమైన నవనీత వెన్నచేత స్నిగ్ధమ్ స్వచ్ఛమైనట్టిదియు - ఆపీతదుగ్ధమ్-ఆపీత - పానముచేయంబడ్డ - దుగ్ధమ్- క్షీరముగలదియు- దధికణపరిదిగ్ధం దధి పెరుగుయొక్క క ణ - బిందువులచేత - పరిదిగ్ధమ్ - అంతటంబూయంబడిన యదియు - తాపిఞ్ఛగుచ్ఛచ్ఛవి - తాపిఞ్ఛ - కానుగుచెట్టు యొక్క గుచ్ఛ , పువ్వులగుత్తు యొక్క ఛవి , కాంతివంటికాంతిగలయదియు , నవశిఖిపిఞ్ఛాలాఞ్ఛితం- నవ- నూతనమైన , శిఖిపిఞ్ఛ , నెమలిపురిచేత , ఆలాఞ్ఛితం , లెస్సగానలంకరింపంబడినయదియు , భువనకృచ్ఛ్రచ్ఛేది - భువన , లోకముల యొక్క , కృచ్ఛ్ర , ఉపద్రవములను , ఛేది , పోనడువసమర్థమునైన , మురారేః , శ్రీకృష్ణమూర్తియొక్క , ముగ్ధం , సుందర మైన , అంగం , శరీరము , నః , మాయొక్క , వాఞ్ఛితమ్ , అభీష్టార్థమును, దిశతు, యిచ్చుంగాక.

శా॥ తాపింఛచ్ఛవిదైవినీలనవనీ తస్నిగ్ధమై చుగ్ధమై।
యాపీతామితదుగ్ధమై దధికణా కాదిగ్ధమై లోకకృ।
ఛ్రచ్ఛేదవిమ్మై విసలశిఖిపింఛాలాంచితంబై వ శ్రీ।
గోపాల ప్రభుమూర్తి వాంఛిత మొసంగున్మాకునశ్రాంతము॥

తా॥ క్రొత్తయగువెన్నచే నచ్చంబగును బానంబుచేయంబడినక్షీరంబుగలిగిదధికణంబులచేత బూయంబడినదియయి లోకంబులయుపద్రవంబులబోనడుపసమర్థంబయి కానుగుపువ్వులకాంతివంటి కాంతిగలదియయి నెమలిపురిచే నలంకరింపబడినదియయి సుందరంబగు శ్రీకృష్ణునిశరీరంబుమాకఖిలాభీష్టంబులనిచ్చుంగాక యనుట

శ్లో॥ యాంద్రష్ట్వాయమునాంపిపాసురనిశంవ్యూహో గవాంగాహతే।
విద్యుత్వానితినీలకంఠనివహో యాం ద్రష్టుముత్కంఠతే॥ ❋

ఉత్తంసాయతమాలపల్లవమితి చ్ఛిందంతియాః గోపికాః
కాంతిః కాళియశాసనస్యవపుషస్సాపావనీపాతునః॥

టీక. పిపాసుః-పానము చేయనిచ్ఛయించుచున్న, గవాం-గోవులయొక్క, వ్యూహాః సమూహము, యాం-ఏకాంతిని, యమునాం-యమునానదిని గా, దృష్ట్వా చూచి, అనిశం-ఎప్పుడును, గాహతే ప్రవేశించుచున్నదియో, నీలకంఠనివహాః నీలకంఠ- నెమళులయొక్క, నివహాః-సమూహము, యాం-ఏకాంతిని-విద్యుత్వానితి-మేఘమనుగా, ద్రష్టుంచూచుటకొరకు, ఉత్కంఠతేన తోషము జేయుచున్నదియో, గోపికాః-గోపికలు- యాం ఏకాంతిని. తమాలపల్లవమితి తమాల,పల్లకానుగుచెట్టుయొక్క, పల్లవమితి చిగురుగా,దృష్ట్వా-చూచి,ఉత్తంసాయ,శిరోభూషణముకొరకు- చిందంతి- ఛేదింపదలంచుచున్నారో, కాళియశాసనస్య,శ్రీకృష్ణమూర్తియొక్క. వపుషః శరీరముయొక్క,సా-అప్రసిద్ధమైన, పావనీ-పావనమునైన, కాంతిః- కాంతి,నః-మమ్ము ను, పాతు పరిపాలించుగాక. *

చ॥ అనిశముయామునాంబువిది యానెసమంచునుగోగణంబులె।
ల్లనుజోరబర్హిణావం క్తులువలాహకమంచును వేడ్కతోడఁగన్।
గొనగఁదమాలపల్లవము కొప్పునకౌననిగోపకామినుల్।
చినుకఁగనొప్పుకృష్ణుని విశేషతనుద్యుతినన్నుఁబ్రోవుతన్॥ *

తా. గోసమూహంబును నెమళులపిడునుప్రవేశబునే కాంతిఁగనంగా ని యమునానదియనియు మెఘములగుంపనియు గానుగుచిగుళ్ళనియు మనంబులందలంచచి త్రావనుంజూడనుంజిమమనుంగమకించునో యట్టిశ్రీకృష్ణుని నెమ్మేనిచాయ మనుంబ్రోచుగాక యనుట. *

శ్లో॥ దేవఃపాయాత్పయసివిమలే యామునేమజ్జతీనాం యాచంతీనామనునయపదై ర్వంచితాన్యంశుకాని। లజ్జాలోలైరలసవిలసైరున్మిషత్పంచబాణై ర్గోపస్త్రీణాంనయనకుసుమై రర్చితఃకేశవోనః॥

టీక. విమలే-నిర్మలమైన,యామునే యమునానదీసంబంధమైన పయసి-నీటను, మజ్జతీనాం- స్నానముచేయుచున్నవారును, వంచితాని- దాచఁబడిన,అంశుకాని-వస్త్రములను, అనునయపదైః-వినయపుమాటలచేత, యాచంతీనామ్- యాచించుచున్నవారునగు; గోపస్త్రీణాం గోపికలయొక్క,అలసవిలసైః- అలస సౌమ్యములగుటచే, విలసైః ప్రకాశించుచున్న, లజ్జాలోలైః లజ్జా సిగ్గుచేత,లోలైః. చంచలములైనవియు- ఉన్మిషత్పంచబాణైః-

ఉన్మిషత్-ఆవిర్భవించుచున్న, పంచబాణైః-మన్మథుడుగలవియును, నయనకుసుమైః, నయన-నేత్రములనియెడి, కుసుమైః-పువ్వులచేత, అర్చితః- పూజింపబడిన కేశవః శ్రీకృష్ణమూర్తి, నః-మమ్మును, పాయాత్ రక్షించుగాక.

ఈశ్లోకము గోపాలకృష్ణమంత్రరాజమందలి వస్త్రాపకర్షణప్రయోగధ్యానమనిసనత్కుమారసంహితయందుజెప్పంబడియున్నది.

శ్లో॥ కదంబవృక్షమారూఢం గోపీవస్త్రాపహారిణం। కృష్ణంధ్యాత్వార్థరాత్రేతుజపేన్మంత్రంసహస్రకం। దశరాత్రజపాద్దేవ నాగకన్యానాగకన్యకాం కన్యకాస్త్రిదశాదీనాం కింపునర్మర్త్యయోషితః॥ *

మ॥ యమునావేణికయందుగోపికలు నీరాడఁగాస్వకీయాంశుకో।
ఘములందాచగసిగ్గుచేమృదులవాక్యప్రౌఢితో వేడుకన్।
సముదంచన్మదనాలసోల్లసనిరీక్షానీలనీరేజమా।
ల్యములన్వారలుపూజచేయఁగు నయ్యబ్జాక్షునింజూచెదన్॥ *

తా, నిర్మలంబగు యమునోదకంబునవోలలాడుచు దాచ బడినచేలంబులననునయవచనంబులచే వేడఁగాను వ్రేతలయొక్క లజ్జయనియెడి యుపాధివలనఁజంచలంబులై మన్మథోద్దీపకంబులై యలసంబులైవిలసిల్లు నేత్రదామరలచేనర్చింపబడు శ్రీకృష్ణుండునన్నురక్షించుగాకయనుట. *

శ్లో॥ మాతర్నాతఃపరమనుచితం యత్ఖలానాం పురస్తాదస్తాశంకంజఠరపీఠరీపూర్తయేనర్తితాసి। తత్క్షంతవ్యంసహజసరళే వత్సలేవాణికుర్యాం ప్రాయశ్చిత్తంగుణగణనయా గోపవేషస్యవిష్ణోః॥ ౮

టీక, సహజసరళే- సహజ-స్వభావమయిన, సరళే-ఋజుహృదయముగలయదియు, మాతః-తల్లిమైనదియు, వత్సలే దయావతియైన యునగు, హె వాణి ఓసరస్వతీ, జఠరపీఠరీపూర్తయే-జఠర- ఉదరమనియెడి-పీఠరీ- వంటియొక్క, పూర్తయే పూరణముకొరకు- ఖలానామ్- దుర్జనులయొక్క, పురస్తాత్-ముందరను- అనాశంకమ్-సందేహములేనటుల- మయా-నాచేత-నర్తితాసీతియత్- నర్తనమునబొందింపబడితివనుపదియేదికలదో, అతః-ఇంతకన్నను-పరం-అన్యము అనుచితం- ఉచితముకానిది-నాస్తి-లేదు- తత్-అది, క్షంతవ్యం సహింపదగినది- గోపవేషస్య-గోపాలవేషముగల,విష్ణోః-శ్రీకృష్ణమూర్తియొక్క, గుణగణనయా- గుణకీర్తనముచేత, ప్రాయశ్చిత్తం- నిష్కృతిని, కుర్యాం-చేయుచున్నాను. *

చ॥ ఉదరమునించగోరిఖలులుండెడిచాపులుచేరివారికిం।

ఎదుటనశంకనిన్నుసటియింపగజేసినపాతకంబులన్‌।
సదయతనోర్వఁగావలె ప్రసన్నమతిన్ననుగన్నతల్లి శా।
రదయదువంశనాయకుని ప్రస్తుతినిష్కృతినేనొనర్చెదన్‌॥ *

తా. స్వభావసిద్ధంబగు బుజత్వంబుగలిగిన నిమిత్తంబున మదీయప్రార్థనంబువిఫలంబుచేయనోపకయుండి జగంబులకెల్లదల్లియైనకతంబుననాకుఁదల్లియైయత్యంతదయావతియైమదీయవాగ్రూపంబునంబరిణమించినయోసరస్వతీదుర్జనులయెదుటనినునర్తనంబుచేయించిన పాతకంబునసహింపవలయుఁగ శ్రీకృష్ణునిగుణకీర్తనంబునందత్పాపప్రాయశ్చిత్తంబుజేయుచున్నానసుట.

శ్లో॥ అంగుళ్యగ్రైరరుణ కిరణై ర్ముక్త సంరుద్ధరంధ్రంవారంవారం వదన మరుతా వేణుమాపూరయంతం।వ్యత్యస్తాంఘ్రిం వికచకమల చ్ఛాయవిస్తారనేత్రం వందేబృందావనసుచరితం నందగోపాలసూనుమ్॥ ౫

టీక. అరుణకిరణైః-అరుణ-యెఱ్ఱనైన, కిరణైః-మయూఖములుగల.అంగుళ్యగ్రైః-వ్రేలికొనలచేత, ముక్తసంరుద్ధరంధ్రం-ముక్త- విడువబడినదియు,సంరుద్ధ-కప్పబడుచున్నదియునగు, రంధ్రం-వివరములుగలిగినటుల, వేణుం పిల్లనగ్రోవిని, వదనమరుతా-ముఖవాయువుచేత- వారం వారం-మాటిమాటికిని పూరయంతమ్ ని డింపజేయుచున్నవాడును, వ్యత్యస్తాంఘ్రిం-వ్యత్యస్త-వ్యత్యయముగానైన,అంఘ్రిం-పాదములుగలవాడును, వికచకమలచ్ఛాయావిస్తారనేత్రం వికచ వికసించిన కమల-తెల్లదామర రేకులయొక్క, ఛాయ కాంతివంటికాంతిగల,విస్తార విశాలములైన-నేత్రంకన్నులుగలవాడును బృందావనసుచరితం- బృందావన-బృందావనమందు- సుచరితం, శోభనసంచారముగల నందగోపాలసూనుం-నందగోపాల-నందునియొక్క-సూనుం-కుమారుండయినశ్రీకృష్ణమూర్తినిఁగూర్చి వందే నమస్కరించుచున్నాను. *

మ॥ అరుణశ్రీదరుకొత్తనంగుళులనొయ్యం గప్పుచువిప్పుచు।
న్మురళీరంధ్రములాస్యమారుతమునం బూరించునొయ్యారమై।
చరణద్వంద్వముమార్చ డన్నిలుచుకంజాతాయతాలోకభా।
సురబృందావనమందిరాంతరచరిష్ణుంగృష్ణుగీర్తింతుఁజెదన్‌॥ *

తా. కెంపుసొంపులందేజరిల్లు నంగుళాగ్రంబులవేణురంధ్రంబులంగప్పుచువిప్పుచును ముఖమారుతంబున సారెసారెకును వేణువుంబూరించుచువామదక్షిణపాదంబుల దక్షిణవామభాగంబుల దనరఁబృందావనంబుఁజరించుచు గోపాలకృష్ణునింగూర్చి మ్రొక్కుచున్నానసుట. *

శ్లో॥ మందంమందంమధురనినదై ర్వేణుమాపూరయంతం బృం దావనభువిగవాంచారయంతంచరన్తమ్। ఛందోభాగే శతమఖముఖ ధ్వంసినాందానవానాం హంతారంతం కథయరసనే గోపకన్యాభుజంగమ్॥

టీక. మధురనినదైః మధుర-మనోహరములయిన- నినదైః-ధ్వనులచే త-మందంమందం మెల్లమెల్లన, వేణుం-పిల్లనగ్రోవిని, ఆపూరయంతం- నిం డింపజేయుచున్నవానిని- బృందావనభువి బృందావనప్రదేశమందు గవాం- గోవులయొక్క-బృందం-సమూహమును,చారయంతం-ను చరింపంజేయుచు న్నవానిని- ఛందోభాగే- వేదైకదేశమయిన వేదాంతమందు, చరంతం సంచ రించుచున్నవానిని- శతమఖముఖధ్వంసినాం- దేవేంద్రుండు మొదలగువార లనడచుచున్న-దానవానాం-దనుజులను, హంతారం నాశనముచేయుచున్న వాడును తం-అప్రసిద్ధుడునైన-గోపకన్యాభుజంగమ్ గోపికావిటుడైనకృ ష్ణుని, హేరసనే-ఓ నాలుకా,కథయ-కీర్తింపుము. *

శా॥ బృందారణ్యతటప్రదేశములగోబృందంబులన్మేపుచు।
న్మందంబౌమధురధ్వనిన్మురళికింబల్మారుఙ్నిన్వోదింపుచున్।
ఛందోవీధిజరించుచున్విమతరక్షస్తోమవిధ్వంసనా।
నందుండైనవ్రజాంగనావిటురసజ్ఞాప్రజ్ఞగీర్తింపుమా॥ *

తా- మనోహరంబగునాదంబుచే మెల్లమెల్లన వేణువునిండింప జేయుచు బృందావనంబునగోగణంబులను మేపుచును వేదాంతవీధులంజరియించుచు నెల్లదానవులంబోనడుచుచు లోకప్రసిద్ధుండై వెలయుగోపికావిటుని నోనాలు కాగీర్తింపుమనుట.

శ్లో॥ వేణీమూలేవిరచితఘనశ్యామపింఛావచూడో విద్యుల్లేఖా వలయితఇవస్నిగ్ధపీతాంబరేణ। మామాలింగన్మరకతమణి స్తంభగ మ్భీరబాహుస్స్వప్నేదృష్టస్తరుణతులసీభూషణోనీలమేఘః॥

టీక. వేణీమూలే-వేణీ-కేశబంధవిశేషముయొక్క- మూలే-మొదట ను-విరచితఘనశ్యామపింఛావచూడః- విరచిత- ఉంచబడినదియు, ఘన-మే ఘమువలె- శ్యామ-నల్లనయిన- పింఛ-నెమలిపురి అవచూడః-శిరోభూషణ ముగలవానిని,స్నిగ్ధపీతాంబరేణ,స్నిగ్ధ-స్వచ్ఛమయిన-పీతామ్బరేణ,పీతాం బరముచేత, విద్యుల్లేఖావలయితః, విద్యుత్, మెరుపులయొక్క, లేఖా పంక్తిచే త,వలయితః,చుట్టుకొనబడిన, నీలమేఘఇవ-నీలమేఘమువలెనున్నవాడును- మరకతమణిస్తంభగంభీరబాహుః, మరకతమణి, ఇంద్రనీలవికారమైన- స్తం

మ్భ- స్తంభమువలె- గంభీర-గంభీరములైన- బాహుః, బాహువులుగలవా
డును తరుణతులసీభూషణః-తరుణ- లేతయగు- తులసీ-తులసీమాలిక-భూష
ణః అలంకారముగాగలిగినవాడునైన, శ్రీకృష్ణమూర్తిః, మాం రుక్మిణీదేవిని-
అలింగ్య కౌగిలించినవాడగుచు, స్వప్నే-స్వప్నమందు మయా-నాచేత-దృ
ష్టః-చూడబడియెను॥ ఈశ్లోకార్థంబుగోపాలకృష్ణషోడశాక్షరమంత్రధ్యానం
బని సనత్కుమారసంహితయందు జెప్పబడియున్నది- *

శ్లో॥ వామాంకస్థితయా వామపాణిపద్మస్థపద్మయా।
పద్మావతారయాశ్లిష్టం రుక్మిణ్యాకనకాభయా।
హరింతాపింఛసంఛాయ మాసీనాంకాంచనాంబుజే।
ఆశ్లిష్యంతంప్రియందేవ్యా ఫలోద్యద్వామపాణినా।
సౌవర్ణవేత విలసద్దక్షపాణితలంస్మరేత్।
పీతాంబరధరందివ్యం భూషామాలావిభూషణం॥

చ॥ అలరుమెరుగు గురంగుగల హాటకశాటిసమాళిపాళిభా।
సిలునవపింఛకంబుతుళసీదళదామముగల్గినట్టిమే।
ఘలలితమూర్తిమానికవు గంబముబోలిభుజద్వయంబుచే।
నలమిరమావధూటిజెలు వందగలన్గనుపించెస్వప్నగన్॥ *

తా- తొలుకారు మెరుంగురంగులందెగడు బంగరువలెవాటునవశాలిత
లంబునంగనుపట్టునెమలిఫురియుచుం దులసీదామంబునుంగలిగినీలమేఘుంబు
బోలిన శ్రీకృష్ణమూర్తిః నీలంపుకంబంబులందెగడు బాహుయుగళంబుచేరుక్మి
ణింగౌగిలించుకొని నాస్వప్నంబునంగానంబడియెననుట.

శ్లో॥ కృష్ణేహృత్వానిచయనిచయం కూలకుంజాధిరూఢే। ముగ్ధాకా
చిన్ముహురనునయైఃకిన్వితివ్యాహరంతీ॥ సభ్రూభంగంసదరహసితం
సత్రపంసానురాగంఛాయాశౌరేః కరతలగతాన్య బలాన్యాచకర్ష॥

టీక, నిచయనిచయం-నిచయ-వస్త్రములయొక్క- నిచయం,సమూ
హమును-హృత్వా- హరించి-కృష్ణే- శ్రీకృష్ణమూర్తి కూలకుంజాధిరూఢే
కూల- యమునాతటమందలి- కుంజ పొదయందు అధిరూఢేసతి-యెక్కినవాం
డగుచుండగా కాచిత్-ఒకానొకతయైన-ముగ్ధా-మద్దరాలు-ముహుః-మా
టిమాటికిని- అనునయైః- ప్రియవచనములచేతి-కిన్వితి-యేమి ప్రయోజనమని
వ్యాహరంతీం చెప్పుచున్నదియై సభ్రూభంగ--బొమముడితోగూడినటు
లను- సదరసహితం- చిరునగవుతోగూడినటులను- సత్రపం-సిగ్గుతోడగూడి

సటులను-సానురాగః, అనురాగముతోఁగూడినటులను. ఛాయాశౌరేః-శ్రీకృష్ణచ్ఛాయయొక్క. కరతలగతాని కేలనున్న, అంబరాణి వస్త్రములను. ఆచకర్ష లాగెను॥ ఈశ్లోకార్థంబుగోపాలకృష్ణమంత్రరాజవస్త్రాకర్షణ ప్రయోగధ్యానమని గోపాలకల్పమందు జెప్పఁబడియున్నది॥ *

శ్లో॥ కదంబవృక్షమారూఢంగోపీవస్త్రాపహారిణం। కృష్ణంధ్యాత్వార్ధరాత్రేతు జపేన్మంత్రంసహస్రకం। దశరాత్రజపాదేవ మాకర్షేన్నాగకన్యకాః। కన్యకాస్త్రీదశాదీనాం కింపునర్మర్త్యయోషితః॥ ౮

ఉ॥ కోకలుముచ్చిలి చెతట కుజగ్రంబునఁబవ్వసిగ్గునన్।
భ్రూకుటియుఁ దరస్మితని రిత్తయు ప్రేమముఁదోఁపఁగట్టుకున్।
రాకయిదేమి రాతగదురాయని ముగ్ధవధూటిసెటిలో।
చేకొనబూనెసీడయగు చిన్నిముకుందునిచేతిచేలముల్॥ *

తా. వస్త్రసమూహంబుల నపహరించి శ్రీకృష్ణుండు యమునాతటమ్మునందుండిన వృక్షంబునధిరోహింపనొకకముగుదయాయినగోపిక ప్రియవచనంబులనిదియేమి ప్రయోజనంబని నుడువుచు బొమముడియును చిరునగవునుసిగ్గు ననురాగంబునుందెలుపుచు నీడయగు కృష్ణునికరతలంబులందుండిన చేలంబుల నాకర్షించెననుట. *

అవతారిక॥ కవియొకానొకగోపిక మనోరథము జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అపిజనుషిపరస్మిన్నాత్తపుణ్యోభవేయంతటభువియమునాయాస్తాదృశోవంశనాళః। అనుభవతియఏషశ్రీమదాభీరసూనోరధరమణిసమీపన్యాసధన్యామవస్థాం॥ *

టీక పరస్మిన్-ఇతరమయిన- జనుషి-జన్మమందు-ఆత్తపుణ్యః- ఆత్త పొందబడిన పుణ్యః పుణ్యముగలదగుచు యమునాయాః యమునానదియొక్క- తటభువి తీరదేశమందు తాదృశః శ్రీకృష్ణాదరమునుబొందదగ్యమయిన వంశనాళః. వేణువు- భవేయమపి అయినప్పటికిని- యఏషః- యేయమునాతీరమందుఁ బుట్టిన యీవేణువు శ్రీమదాభీరసూనోః శ్రీమత్ సంపత్తరుండయిన, ఆభీరసూనోః శ్రీకృష్ణమూర్తియొక్క అధరమణిసమీపన్యాసధన్యాం అధరమణి మణివంటియధరముయొక్క సమీప ప్రాంతమందు న్యాస ఉంచుటచేత ధన్యాం కృతార్థమయిన అవస్థాం దశను అనుభవతి అనుభవించుచున్నది * * *

ఉ॥ నందతనూజుమోవిరత నంబుసమీపము చేరిధన్యత॥

బొంకెగళింక జాతటము పొంతవసించి పంళనాళమా।
యంకము గాంతునా క్కొ జనవాంతరంబు దియశేషసత్క్రియా।
బృందము వెంటనంటిఫలమియ్యంగఁగోగ్కు లవంటపండఁగ

తా. శ్రీకృష్ణ సికెమొన్నవి రతిన బుపొంతంజేరి యమునాతటంబునం బొడమిన వంశనాళంబు పవిత్రంబయ్యె నేనునటులజన్మాంతరంబున నైన శేషస త్కర్మఫలంబులచే నైనను దాదృశవంశనాళంబుపోల్కి కృతార్థత్వంబునొందు దునో యని యొక ప్రేత సంబుసందలంచె ననుట.

శ్లో॥ అయి నరచనుచే ప్రాతరమ్భోజనేత్రం కబరకలితచఞ్చత్పి ఞ్ఛదామాభిరామమ్। వలభిదుఫలనీలం వల్లవీభాగధేయం నిఖిలనిగమవ ల్లీమూలకన్దం ముకుందమ్॥

టీక. అయి-ఓ-చేతః-చిత్తమా. ప్రాతరమ్భోజనేత్రం-ప్రాతరమ్భో జ-ప్రాతఃకాలకమలములవంటి నేత్రం- కన్నులుగలవాఁడును కబరకలితచ ఞ్చత్పిఞ్ఛదామాభిరామమ్-కబరసిగయందు-కలిత-చుట్టబడి చఞ్చత్, ఓప్పు చున్నపిఞ్ఛదామ- నెమలిపురిదండచేత- అభిరామం-సుందరుఁడై నవాఁడును వలభిదుఫలనీలనీల వలభిదుఫలం ఇంద్రనీలమణివలెనీలం నీలవర్ణుఁడైనవాఁడు ను-వల్లవీభాగధేయం-వల్లవీ గోపస్త్రీలయొక్క- భాగధేయం- భాగ్యస్వ రూపుఁడైనవాఁడును-నిఖిలనిగమవల్లీమూలకందం-నిఖిల సమస్తమైన-నిగమ వేదములనెడి వల్లీ తీవియలయొక్క-మూలం, మొదటిదియగు కందం గడ్డయై నవాఁడును. ముకుందం, శ్రీకృష్ణమూర్తినిగూర్చి పరిచినుపరిచయము చేయుము

మ॥ లలితాంభోరుహనేత్రు గోపరమణీలావణ్యపాత్రుస్ఫుము।
జ్వలపౌరందరనీలగాత్రుఁ గబరాంచత్పింఛలీలన్విని।
శ్చలవేదాంతలతాలవాలు మురళీసంగీతలోలుం గాదయా।
నిలయుం గాసన్మతిమీరఁగోరి మనమా నిత్యంబు సేవింపుమా॥ *

తా. ఓమనంబా ప్రాతఃకాలపద్మంబునం బోల్పు విరిగమ్మరేకులం బోలికన్నుం గనచేఁ దేజరిల్లిసిగయందు సలంకరింపఁబడిన నెమలిపురిదండచే నభిరాముఁడగు చు నింద్రనీలరత్నంబువలె నీలకాంతిగలిగి గోపస్త్రీభాగ్యరూపంబై యెల్ల వేదంబులకు నాదికారణుండై వెలయు శ్రీకృష్ణమూర్తిం గూర్చి మిక్కిలి యుంబరి చయంబు చేయుమనుట.

శ్లో॥ అయి ముకళితకుంద స్మేరవక్త్రారవిందం
శ్వసనమనుసరజ్ఞే త్వాం ప్రణమ్యాస్య యాచే।

అధరమణిసమీపంప్రాప్తవత్యాంభవత్యాం
కథయరహసికర్ణే మద్దశాంనందసూనోః॥ ౧౭

టీక- ముకుందస్మేరవక్త్రారవిందశ్వసనమధురసజ్ఞే ముకుంద శ్రీకృష్ణమూర్తియొక్క స్మేరవక్త్ర నగుమొగమనియెడి అరవింద కమలముయొక్క శ్వసన విశ్వాసమనియెడి మధు మకరందముయొక్క రసజ్ఞే రసమును తెలిసిన అయిమురళి ఓవంశనాళమా త్వాంనిన్నుగూర్చి అద్య యిప్పుడుప్రణమ్య నమస్కరించి యాచే యాచింపుచున్నాను భవత్యాం నీవు అధరమణి సమీపం-అధరమణి మణివంటియధరయొక్క సమీపం సమీపమును ప్రాప్తవత్యాం పొందుచుండగా నందసూనోః శ్రీకృష్ణమూర్తియొక్క కర్ణే చెవియందు రహసి యేకాంతమున మద్దశాం నాయవస్థను కథయా-చెప్పుమా

చ॥ హరియధరాంతికస్థలవి హారమునన్ స్మితపూర్ణవక్త్రితా।
మరసననీరసీధురస మాధురిజెందిననిన్నువేడెద।
స్మరశిరోనందసూనుమది నూల్కొనగాజెవిదండనుండియో।
వ్వరువినకుండనాదువల వంతసమస్తముదెల్పుమొక్కెదన్॥ ✽

తా॥ శ్రీకృష్ణనినగుమొగంబు దామరంబోడము నిట్టూరుపు తేనియ చవినెరిగిన యోపిల్లనగ్రోవినినుంగూర్చి మ్రొక్కి వేడెదనీపురతనంబుబోని యధరంబునసమీపంబున జేరినయెడ శ్రీకృష్ణుని చెవియందే కాంతంబుననాయవస్థంజెప్పుమనుట. ✽

శ్లో॥ సజలజలదనీలంవల్లవీకేళిలోలం
శ్రితసురతరుమూలం విద్యుదుల్లాసిచేలం।
నతసురమునిజాలం సన్మనోబింబలీలం
సురరిపుకులకాలం నౌమిగోపాలబాలమ్॥ ౧౮

టీక॥ సజలజలదనీలం సజల నీటితోగూడిన జలద మేఘమువలె నీలం నల్లనయినవాడును, వల్లవీకేళిలోలం వల్లవీ గోపస్త్రీలయొక్క కేళిసల్లాపములయందు లోలమ్ ఆసతోగూడిన వాడును శ్రితభరతరుమూలమ్ శ్రిత ఆశ్రయింపపడిన సురతరు కల్పవృక్షము యొక్క మూలం మొదలు గలవాడును విద్యుదుల్లాసి చేలం విద్యుత్ మెరుపువలె ఉల్లాసి ప్రకాశించుచున్న చేలం వస్త్రములు గలవాడును నతసురముని జాలం నత నమ్రులయిన సుర దేవతల యొక్కయు ముని మునుల యొక్కయు జాలం సమూహములుగల వాడును సన్మనోబిమ్బలీలం సత్ సత్పురుషుల యొక్క మనః

మనః-మనస్సులయందు-బి[illegible] సాకారములయిన- లీలం-విలాసములుగలవాడును సురరిపుకు కాలం- సురరిపు-రాక్షసులయొక్క, కుల వంశములకు, కాలం యమ పాయుడయినవాడును, గోపాలబాలం-గోపాలుండయిన కృష్ణుని[illegible] నౌమి-నుతి చేయుచున్నాను ॥ ఈశ్లోకార్థంబుగోపాలకృష్ణ ద్వాదశాక్షరిమంత్ర[illegible]మని సనత్కుమారసంహితయందు జెప్పంబడియున్నది,

శ్లో॥ ధ్యాయేత్ కల్పద్రుమ మధస్స్థాత్మ[illegible]పీఠాబ్జ[illegible]సుఖమ్, కృష్ణంపీతాంబరధర[illegible]ఖచక్రకరాంబుజమ్। పింఛమానంసుధాకుం[illegible]రావణకరావృతైః శక్రేణశాంతదర్పేణ నమ్న[illegible]లంతపనా[illegible]నా॥ స్తూయమానంసురగణైః పుష్పవృష్టిక[illegible]దిణావి। సేవ్యమానంచమునిభి స్సిద్ధస్సాధ్యై ర్మహోరగైః॥

మ॥ సజలాంభోధరజాలని[illegible]విలస త్సౌదామినీ చేలునిన్।
వ్రజభామానుని కేళిలోలునిసువ ర్ణద్వేషకృత్కాలునిన్।
ద్విజరాణ్మానసబింబలీలుఁ శ్రితా దిత్యద్రుమావాలునిన్।
భజియింతున్మదిగోపబాలునతనానా దేవతాజాలునిన్॥ *

తా. నీరంబుతోడంగూడిన మేఘములుంబోలె నల్లనయి గోపికలనల్లాపాది క్రీడలయందాసించుచు గల్పవృక్షమూలంబుననుండీ మెఱుగుబోని చేలంబమర సర్వదానవ వశకుఁడయి దేవతలు మునులు భజియింపస త్పురుషుల యెదుట సాక్షాత్కరించుచు వెలుఁగు గోపాలబాలు నుతించుచున్నాననుట * * * * * *

శ్లో॥ అధరబింబవిడంబితవిద్రుమం మధుర వేణునినాదవినోదినం।
కమలకోమలకమ్రముఖాంబుజం కమపిగోపకుమారముపాస్మహే॥

టీక అధరబింబవిడంబితవిద్రుమం అధరబింబ- దొండపండువంటి యధరముచేత, విడంబిత-అపహసింపఁబడిన, విద్రుమం.పవడముగలవాడును మధుర వేణునినాదవినోదినం। మధుర-శ్రావ్యమయిన వేణు-నాద వేణునినాదముచేత- వినోదనం-కాలము గడుపుచున్నవాఁడును, కమలకోమలకమ్ర ముఖాంబుజం-కమల-కమలమువలె-కోమల-మృదువయినయదియు కమ్ర సుందరమయినదియునగు, ముఖాంబుజం-ముఖకమలముగలవాడును కమపిఇట్టిదనఁజెప్పఁ నలవిగానివాడునగు, గోపకుమారం శ్రీకృష్ణమూర్తిని, ఉపాస్మహే- ఉపాసించుచున్నాను.

మ॥ మురళీనాదమహా[illegible]కాకలికైన వ్యాప్తనుధాసారమే।
ధురబింబాధరభూతవిద్రుమమువినో దుఁడ[illegible]కాంస్త్రివ్వాయి।

వరలాస్యాలసమాన ఫాలతలు శ్రీవత్సాంకవక్షస్థలుః
సరసీజాతమనోహరాననుమదిం జక్రాయుధుంగొల్చెదన్॥ *

తా. దొండపండువంటి కెమ్మోవిపవడంబు నపహసింప శ్రావ్యంబగు వేణుగానంబున గాలంబుంగడుపుచు గమలంబువలె మృదులంబునుసుందరంబునయిన నెమ్మొగంబమర నిట్టివాడని చెప్పనలవికాక వెలుంగు గోపాలకృష్ణు నుపాసించుచున్నాననుట. * * *

శ్లో॥ అధరేవినివేశ్యవంశనాళం వివరాణ్యస్యసలీలమంగుళీభిః।
ముహురంతరయన్ముహుర్వివృణ్వన్మధురంగాయతిమాధవోవనాంతే

టీక. మాధవః-శ్రీకృష్ణమూర్తి, అధరే-కెమ్మోవియందు, వంశనాళం వేణువును- నివేశ్య ఉంచి, అస్య-ఈవేణువుయొక్క- వివరాణి రంధ్రములను, సలీలం-విలాసముతోగూడి-నట్లు- ముహుః-పలుమారు- అంగుళీభిః వ్రేళ్ళచేత అంతరయన్- కప్పుచును- ముహుః- పలుమారు- వివృణ్వన్- విప్పుచును- వనాంతే- బృందావనమందు- మధురం- శ్రావ్యముగను, గాయతి-గానముచేయుచున్నాఁడు.

ఉ॥ నెమ్మదిఁదామునాంతరవ నిర్వసియించుచు గావిమోవినం
దమ్మగవంశిగీల్కొలిపి తద్వివరంబులనంగుళీతతిం
గ్రమ్మఁజిమ్ముచుం శ్రుతి సుఖంబుగ గానముదానమానముల్।
ఘుమ్మనిమ్రోయ జేయురసికుం గనుగొంటిరెకంటికింపుగన్॥ ౧౪

తా. అధరంబున వంశనాళంబునిలిపిరంధ్రింబుల వ్రేళ్ళచే మాటిమాటికింగప్పుచు విప్పుచుంబృందావనంబున శ్రీకృష్ణమూర్తి వినవింపగు నటులగానముం జేయుచున్నాడనుట *

శ్లో॥ వదనేనవనీతగంధవాహం వచనేతస్కరచాతురీధురీణమ్।
నయనేకుహనాశ్రుమాశ్రయేథాశ్చరణే కోమలతాండవం కుమారమ్॥

టీక. వదనే-ముఖమందు, నవనీతగంధవాహం నవనీత, వెన్నయొక్క- గంధ-పరిమళమును- వాహం-వహించుచున్నవాడును- వచనే-వాక్యమందు తస్కరచాతురీధురీణం- తస్కర దొంగయొక్క-చాతురీ, చాతుర్యములయొక్క- ధురీణం- భారవహుఁడయినవాడును- నయనే- కన్గవయందు- కుహనాశ్రుం కుహనా- అబద్ధమయిన అశ్రుం- కన్నీరుగలవాఁడును చరణే-పాదమందు, కోమలతాండవం-కోమల-మనోహరమయిన- తాండవం-నృత్యముగలవాఁడును-కుమారం- కుమారుడునయినకృష్ణుని- ఆశ్రయేథాః- సేవించుచు

స్నాను॥ యీశ్లోకార్థంబుగోపాలకృష్ణైకదశాక్షరీమంత్రధ్యానమని సన త్కుమారసంహితయందు జెప్పఁబడియున్నది॥శ్లో॥ హారంతంనవనీతాదిచౌర్యే ణవ్రజయోషితాం।గోపబాలైర్వృతంకృష్ణంధ్యాయన్మంత్రిమిమంజపేత్॥

ఉ॥ కమ్మనివెన్నవాసన ముఖమ్మునఘుమ్మనిపోదుమట్లవా।
క్యమ్ములశౌర్యనైపుణులు గన్పడగన్నగవన్మృషాశ్రుపు।
ల్గ్రిమ్మగగోమలాంఘ్రియుగ శమ్మునదాండవకేళియొప్పఁగాఁ।
గ్రుమ్మరుగోపబాలకు ముకుందునినామదినాశ్రయించెదన్॥ ౧౫

తా- నెమ్మొగంబుననవనీతగంధంబువెలయ మాటలయందుదొంగ తలంపుచదురుకుపోసంగఁగన్నుంగవమిథ్యాశ్రువులొలుక నడుగుదామరల నా ట్యంబువిస్తరిల్లంగ్రుమ్మరుగోపాలబాలునినామానంబాయాశ్రయింపుమనుట॥

శ్లో॥ అమునాకిలగోపగోపనార్థంయమునారోధసినందనందనేన।
దమునావనిసమ్భవఃపనేనః కిమునాసౌ శరణార్థినాంశరణ్యః॥

టీక, అమునాయీయగుపడుచున్న-నందనందనేనశ్రీకృష్ణమూర్తిచే త-యమునారోధసియమునాతటమందు- గోపగోపనార్థం గోపగోపాలకల యొక్క-గోపనార్థం రక్షించుకొరకు వనసంభవః వనమందుబొడమిన-ద మునాః దహనుడు- తపేకిలపానముచేయబడియెనుగదా అసౌయీకృష్ణమూ ర్తి-శరణార్థినాం శరణమునుప్రార్థించుచున్న,నః మాకు-శరణ్యః రక్ష కుండు-నకిము కాడాయేమి.

ద్విప్రాసమత్తేభము॥ యమునాతీరవనాంతసంజనిత దావాగ్నిస్ఫుటా ర్చిర్నికా। యమునానాజనభీకరంబగుచు డాయన్ద్రావేలవేగాచునె। య్యమ ునాయంబనిదానినానెనిటనిత్యంబున్వారిగుప్తసం। యమునారాధనచేయు నాకిపుడభీష్టావాప్తిగాకుండునే॥

తా॥ యీకానంబడుచున్నశ్రీకృష్ణమూర్తిచేయమునాతటవనంబునగో పాలరక్షణంబుకొరకు దావానలంబుపానంబు చేయంబడియెంగదా అట్టియీ కృష్ణమూర్తి శరణాగతులమగు మమ్మ్ంగావం నెటుల సమర్థుండు గాక పోవుననుట॥

శ్లో॥ జగదాదరణీయజారభావం జలజాపత్యవచోవిచారగమ్యం।
తనుతాంతసుతాంశివేతరాణాం మురనాథోపలసుందరంమహోనః॥

టీక, జగదాదరణీయజారభావం-జగత్ - లోకములచేత-ఆదరణీయ- అంగీకరింపదగిన- జారభావమ్- జారత్వములుగలదియు- జలజాపత్య వచోవ

చారగమ్యామ్ జలజాపత్యే చతుర్ముఖునియొక్క- వచః వాక్యములయిన వేదాంతములయొక్క, విచార- సంచారముగలయు త్తరమీమాంసచేత, గమ్యం- తెలియదగినయు "యు సురనాథోపలసుందరం- సురనాథోపల- ఇంద్రనీలమణివలె, సుందరమ్- సుందర యినదియునయి- మహః- తేజము- నః మాయొక్క- శివేతరాణాం అశుభములయొక్క- తనుతామ్ కార్శ్యమును- తనుతామ్- చేయుఁగాక.

చ॥ సరసిజసంభవప్రముఖ పర్వసుపర్వన వావిచారగో।
చరమగుదివ్యతేజమని శంబుజగంబులు మెచ్చజాడు ఘు।
మరకతను త్నరత్నసుమ మంజెలువంగగుమార మూర్తియై।
పరగిపయూద్రి దృష్టినశు భంబులడంచిశుభం బ లీవృత॥ *

తా. వేదాంతవాక్యంబుల విచారంబుగలయు త్తరమీమాంసచే దెలియందగియును జగంబులచే నాదరింపబడిన జారత్వంబు గలిగి యింద్రనీలరత్నంబుంబోలె సుందరంబయి వెలుంగు తేజ బు హాయశుభంబులనడంచి శుభంబుల నొసంగునను ట.

శ్లో॥ సాకాపి సర్వజగతామభిరామసీమా కామాయనో భవతు గోపకిశోరమూర్తిః। యా శేఖరే శ్రుతిగిరాం హృది యోగభాజాం పాదాంబుజే చసులభా వ్రజసుందరీణామ్॥ ౧౮

టీక- సా ప్రసిద్ధమయినదియు, కాపి- ఇట్టిదియని చెప్ప నలవిగానిదియును. సర్వజగతాం। యెల్లలోకములయొక్క। అభిరామసీమా। అభిరామ। సౌందర్యముయొక్క సీమా- ఉత్తరావధియునయిన గోపకిశోరమూర్తిః గోపకిశోర గోపాలబాలునియొక్క మూర్తిః శరీరము నః మాయొక్క కామాయ శ్రేయస్సుకొరకు భవతునగుగాక యాయేమూర్తి శ్రుతిగిరాం వేదవాక్యములయొక్క శేఖరే అంతమందు యోగభాజాం బ్రహ్మనిష్ఠులయొక్క హృది హృదయములయందును వ్రజసుందరీణాంగోపస్త్రీలయొక్క పాదాంబుజేచ పాదకమలంబునను సులభా సులభముగా ప్రవర్తించుచున్నదియో సా కామాయభవతు అని యన్వయము, *

ఉ॥ ఏలజగంబులుం దరహివహించు శుభాస్పదసీమయోగిహృ।
త్ఫుల్లసరోజషాళి బదముల్ల లకింప ద్రయీవధూటికా। హల్లకసీమల బొలుచునద్భుతగోపకిశోరమూర్తియీ వల్లవకామినీచరణవారిజసేవకులెన్నఁజిక్కఁగా॥ ౧౮

తా॥ ఏద్దియేనియు వేదాంతంబున బ్రహ్మనిష్ఠుల హృదయంబులం బ్రకాశించునదియయ్యుం గోపవధూచరణాంబు జసేవకుఁ బాల్పడియెనో, అట్టి ప్రసిద్ధంబైనదియు నెల్లలోకంబుల సోయగంబునకు నెల్లయునైన గోపాలకృష్ణ మూర్తి మాకు శ్రేయస్సుకొఱ కగుంగాక యనుట.

శ్లో॥ అత్యంతబాలమతసీకుసుమప్రకాశం దిగ్వాససం కనకభూషణభూషితాఙ్గమ్। విస్రస్తకేశమరుణాధరమాయతాక్షం కృష్ణం నమామి మనసా వసుదేవసూనుమ్॥ ౧౯

టీ॥ అత్యన్తబాలమ్- మిక్కిలి బాలుఁడైనవాఁడును, దిగ్వాససం- దిగంబరుండైనవాఁడును, విస్రస్తకేశమ్- విస్రస్త- ముడివేయని, కేశం- వెంట్రుకలుగలవాఁడును, అతసీకుసుమప్రకాశమ్- అతసీకుసుమ, నల్లవిశపువ్వుయొక్క, ప్రకాశం - ప్రకాశమువంటి ప్రకాశముగలవాఁడును, కనకభూషణభూషితాఙ్గమ్ - కనక- బంగారు వికారమైన, భూషణ - ఆభరణములచేత, భూషిత- అలంకరింపఁబడిన , అఙ్గమ్ శరీరముగలవాఁడును,-అరుణాధరమ్- అరుణ - ఎఱ్ఱనైన,అధరం అధరముగలవాఁడును, ఆయతాక్షమ్ ఆయత దీర్ఘములైన, అక్షమ్- కన్నులుగలవాఁడునైన , వసుదేవసూనుమ్ శ్రీకృష్ణమూర్తిని, మనసా- మనస్సుచేత, నమామి- నమస్కరించుచున్నాను.

ఉ॥ కోమలసుందరాకృతియు గొప్పకనుంగవ కెంపుమోవియు। న్వ్రేముల వ్రేలుముంగురులు నూత్నవిభూషణభూషితాంగముం ద్దామది గంబరాకృతియుఁ దాల్చిన వెన్నునిఁ జిన్నిబాలకున్। శ్రీమెఱయంగ భజింతు నతసీసుమభాసుని నందసూనునిన్॥ ౧౯

తా॥ మిక్కిలి పాలుండును నల్లవిశపూవుంబోని నెమ్మేనిచాయచేఁ దేజరిల్లువాఁడును, దిగంబరుండును, గనకాభరణంబులచే నలంకరింపఁబడిన శరీరంబుగలవాఁడును, ముడువని వెండ్రుకలు గలవాఁడును, వెడలుపగు కనుంగవలవాఁడును గెంపుపెంపుగణియింపని యధరంబుగలవాఁడును, వసుదేవసూనుండును నగు శ్రీకృష్ణమూర్తింగూర్చి శిరంబుచే నమస్కరించుచున్నా ననుట.

*

శ్లో॥ హస్తాఙ్ఘ్రి నిక్వణితకఙ్కణకిఙ్కిణీకం మధ్యేనితమ్బమవలమ్బితహేమసూత్రమ్। ముక్తాకలాపముకులీకృతకాకపక్షం వన్దామహే వ్రజచరం వసుదేవభాగ్యమ్॥

టీ॥ హస్తాఙ్ఘ్రి నిక్వణితకఙ్కణకిఙ్కిణీకమ్ - హస్తాఙ్ఘ్రి కరచరణ కమల

ములయందు , నిక్వణిత-మ్రోయుచున్న, కఙ్కణ- కంకణమంజీరములయొ క్క, కిఙ్కిణికమ్ చిఱుగంటలుగలవాఁడును, మధ్యేనితమ్బం- నితంబమధ్య మందు, అవలమ్బితహేమసూత్రమ్- అవలమ్బిత- ఆశ్రయింపఁబడిన, హే మసూత్రమ్- బంగరుమొలనూలుగలవాఁడును, ముక్తాకలాపముకులీకృతకాక పక్షం-ముక్తాకలాప-ముక్తావళిచేత, ముకులీకృత- మోడ్పింబడిన, కాకప క్షం- చిప్పకూఁకటిగలవాడును, వ్రజచరం-వ్రజ-వ్రేపల్లెయందు, చరం-సం చరించుచున్నవాఁడునునగు, వసుదేవభాగ్యమ్- శ్రీకృష్ణమూర్తినిగూర్చి వ న్దామహే - నమస్కరించుచున్నాము॥ ఈశ్లోకార్థంబు శ్రీకృష్ణాష్టోత్తరీవ్యా సంబనిసనత్కుమారసంహితయందుఁజెప్పంబడియున్నది॥ శ్లో ॥ వత్సపాలయన మీశానం ధావమానం వ్రజాఙ్గణే । కిఙ్కిణీ నూపురగ్రైవ కర్ణభూషోజ్జ్వలం స్మరేత్॥

చ॥ సరసనితంబమధ్యమున జాఱెడుహేమమొలనూలుచిన్నముం। గురులుదళంబుగాగమిచికూర్చినముత్తెపురావిరేకయుం। గరచరణాగ్రనిక్వణితకంకణకింకిణులొప్పనందమం। దిరమునసంచరించువసుదేవకపుణ్యఫలముఁ భజించెదన్॥ ౨౦

తా॥ హస్తంబులను బాదంబులను గంకణమంజీరంబులయొక్క చిఱుగంటలుమ్రోయుచుండఁగటిపశ్చాద్భాగమధ్యంబునబంగరుమొలనూలువ్రేలుచుండమోడ్పింబడినచిప్పకూఁకటియందు రావిరేకమెఱయు వ్రేపల్లెయందుఁదిరుగు శ్రీకృష్ణమూర్తింగూర్చిమ్రొక్కెదననుట॥ శ్లో॥ బృన్దావనద్రుమతలేషు గవాంగణేషు వేదావసానసమయేషు చదృశ్యతే యత్ । తద్వేణువాదనపరం శిఖిపిఞ్ఛచూడం బ్రహ్మాస్మరామికమలేక్షణమభ్రనీలమ్॥ ౨౧

టీ॥ బృన్దావనద్రుమతలేషు-బృన్దావన బృందావనమందలి,ద్రుమ వృక్షములయొక్క, తలేషు ప్రదేశములయందు,గవాం గోవులయొక్క,గణేషు-సమూహములయందు, వేదావసానసమయేషు వేదావసాన-వేదాంతముల యొక్క, సమయేషు సిద్ధాంతములయందు,యత్- యేబ్రహ్మము,దృశ్యతే-చూడఁబడుచున్నదియో,తత్-అప్రసిద్ధమైనయట్టి వేణువాదనపరం వేణు పిల్లనఁగ్రోవియొక్క, వాదన-వాయించుటయందు,పరం-ఆసక్తమైనదియు,శిఖిపిఞ్ఛచూడం-శిఖిపిఞ్ఛ నెమలిపురి, చూడం, శిరోభూషణముగాఁగలయదియు,కమలేక్షణం కమల-తామర రేకులవంటి,ఈక్షణ నేత్రములుగలదియు అభ్రనీలం-అభ్ర మేఘమువలె,నీలం నల్లనైనదియునగు,బ్రహ్మమ్-శ్రీకృష్ణా

ఖ్యపరబ్రహ్మమును, స్మరామి. స్మరించుచున్నాను. ※

శా॥ బృందారణ్యతరుప్రదేశములగో బృందాంగణక్రోణులన్।
ఛందోవీథులఁగానుపించు పరమస్వచ్ఛంబమౌ తేజమౌ।
నందబ్రహ్మమువందనీయముశిఖినాదానుమోదంబునౌ।
యందున్నిల్పెదఁబింఛచూడమువయోజాతంబు మేఘాభమున్।

తా. బృందావనంబులతరువులనీడలనుగోపసమూహములయందును వే
దాంతవీథులయందునేబ్రహ్మంబుగానంబడుచున్నదియో యట్టిప్రసిద్ధంబై వే
ణునాదానందంబందునాసక్తంబై నెమలిపురిశిరోభూషణంబుగ ధరియించితా
మరకేకులవంటికన్నులుంగలిగి మేఘంబుంబోలెనల్లనై వెలుంగుశ్రీకృష్ణాఖ్య
బ్రహ్మంబునుస్మరించుచున్నానట ౨౨

శ్లో॥ వ్యత్యస్తపాదమవతంసితబర్హిబర్హం సాచీకృతాననని వేశితవేణురంధ్రం। తేజఃపరం పరమకారుణికం పురస్తాత్ప్రాణప్రయాణసమయే మమసన్నిధత్తామ్॥

టీ వ్యత్యస్తపాదం-వ్యత్యస్త వ్యత్యస్తములైనపాదం, చరణములుగల
యదియు, అవతంసితబర్హిబర్హం - అవతంసిత శిరోభూషణముగఁజేయఁ
బడిన, బర్హిబర్హం నెమలిపురిగలదియు, సాచీకృతాననని వేశిత వేణురంధ్రం
సాచీకృత-అడ్డముగాఁజేయఁబడిన ఆనన- ముఖమందు నివేశిత ఉంచఁబడి
న వేణు-పిల్లనగ్రోవియొక్క, రంధ్రం బిలముగలయదియు, పరమకారుణికం-
అత్యంతదయాళువైనయదియు పరం-ఉత్కృష్టమైనయదియునగు తేజః- తేజ
మునాయొక్క, ప్రాణప్రయాణసమయే ప్రాణప్రయాణ మరణమునొ
క్క, సమయే- కాలమందు, పురస్తాత్ -యెదుట, సన్నిధత్తాం సమీపముగుగాక

చ॥ మొగమొకయోరఁజేసుకొని మోవిని వేణువుఁజేర్చితిర్యగం।
ఘ్రిగవిలసిల్లమౌళితటిఁగేకికలాపకలాపము చిఱీ।
విగఁగనుపట్టుసౌఖ్యపదవి గను వేఁడుదీయసన్నిధిన్।
నిగమనివాసతేజము విస్మితసత్కరుణాధురీణమై॥ ※

తా. వామదక్షిణభాగంబులదక్షిణవామపదంబులనునిచిశిరోభూష
ణబుగనెమలిపు ధరియించియోరగాఁజేయఁబడిన నెమ్మొగంబున వేణురం
ధ్రింబులఁజేర్చియత్యంతదయాళువైయుత్కృష్టంబగును వెలుంగు తేజంబుప్రా
ణావసానకాలంబుననాయెదుటందోఁచుఁగావుతయనుట.

శ్లో॥ ఘోష ప్రఘోషశమనాయ మథో గుణేన మధ్యే బబంధ జన
నీ నవనీతచోరమ్। తద్బంధనం త్రిజగతా ముదరాశ్రయాణా మాక్రోశ
కారణ మహో నితరాం బభూవ॥ ౭౩

టీ॥ ఘోషప్రఘోషశమనాయ- ఘోష-గొల్లపల్లియయొక్క-ప్రఘోష- ఆక్రోశముయొక్క- శమనాయ- శాంతికొఱకు జననీ తల్లియైన యశోద- నవనీతచోరం వెన్నదొంగయైన కృష్ణుని-మధ్యే- నడుమునందు-అథః కవ్వముయొక్క-గుణేన త్రాటిచేత-బబంధం- కట్టివేసెను-తద్బంధనం ఆ బంధనము ఉదరాశ్రయాణాం-ఉదర- శ్రీకృష్ణోదరము- ఆశ్రయాణాం ఆశ్రయించిన త్రిజగతాం ముల్లోకములకును, ఆక్రోశకారణం-ఆక్రోశ- అత్యంతఘోషమునకు- కారణం-బీజము నితరాం-మిక్కిలియు. బభూవ-ఆయెను-

శా॥ పాలున్వెన్నయుముచ్చిలించెనని గోపాలాంగనల్దుయ్యెడన్।
జాలింజెందుచుఁదల్లి మట్టుపఱుపంజర్చించియాబాలకున్। రోలంగవ్వఁ
పుద్రాటఁగట్టెఁబటయాక్రోశించెఁదత్కుక్షిలోఁ। ద్రైలోక్యంబునుద
న్మహామహిమముగ్ధల్గాంచఁగానేతురే॥

తా. పాలువెన్నలుముచ్చిలించెనని నందవ్రజంబునందుండెడి గోపాంగనలు సెప్పుకొను మాటలాలించి యాదొంగతనంబుడుపందలంచి యశోద నవనీతచోరుండగు కృష్ణునిఁ గవ్వపుద్రాట నులూఖలంబున గట్టినం దదుదరంబున బున్న ముల్లోకంబులును దద్బంధనంబున నగు వేదనావశంబున నాక్రోశింపం దొడంగె. తల్లియైన యాయశోద గోపికాక్రోశంబుడుపందలంచి చేయు బంధనంబెల్ల లోకంబులకును పద్రవకరంబయ్యెననుట శ్లో॥ శైవా వయం న ఖలు తత్ర విచారణీయం పంచాక్షరీజపపరా నితరాం తథాపి। చేతో మదీయ మతసీకుసుమావభాసం స్మేరాననం స్మరతి గోపవధూకిశోరమ్॥

టీక. పంచాక్షరీజపపరాః పంచాక్షరీమంత్రముయొక్క జపజప్యమందు పరాః ఆసక్తులమైన వయం మేము శైవాః శివసంబంధులము తత్ర ఆవిషయమందు విచారణీయం న ఖలు విచారింపఁగూడదుగదా తథాపి అయినప్పటికిని మదీయం నాసంబంధమైన చేతః చిత్తము అతసీకుసుమావభాసం అతసీకుసుమ నల్లవిసెపువ్వుయొక్క అవభాసం కాంతివంటి కాంతిగలవాఁడును స్మేరాననం నగుమొగముగలవాఁడునగు గోపవధూకిశోరం గోపవధూ యశోదయొక్క కిశోరం శిశువగు కృష్ణుని నితరాం మిక్కిలియు స్మరతి స్మరించుచున్నది

మ॥ అనుమానింపఁగ నేమి శైవులను మేమత్యంతపంచాక్షరీ।
మనుపారీణులఁ గాదు మాయిసనెపుడున్ మందస్మితాభాప్రజిత
వనచంద్రుం గపిలాతసీసుమనమానద్యోతని స్తంద్రుఁ గృ।
ష్ణుని గోపాలకబాలునేచ నెతలం జూంజిత్తమాసక్తితోన్॥ *

తా. పంచాక్షరీమంత్రంబు జపియించు మేము శివసంబంధము గలవార
లమగుటయం దనుమానంబు లేదయినను నల్లనిసెవ్వాపు కాంతివంటి కాంతిగ
లనెమ్మేనుగలిగి నగుమొగంబునం దేజరిల్లు యశోదాసుతుండయిన కృష్ణుని
నామనంబు గోరుచుండు ననుట. *

శ్లో॥ రాధాపునాతు జగదచ్యుతదత్తచిత్తా
మంథానమాకలయతీ దధిరిక్తపాత్రే।
తస్యాస్తనస్తబకచంచలలోలదృష్టి
ర్దేవోపి దోహనధియా వృషభం నిరుంధన్॥ * * ౩౫

టీక. అచ్యుతదత్తచిత్తా-అచ్యుత శ్రీకృష్ణునియందు- దత్త ఉంచబడిన, చిత్తా మనస్సుగలదియై- దధిరిక్తపాత్రే- దధి పెరుగుచేత, రిక్త-శూన్యమైన- పాత్రే ఘటమందు, మంథానం-కవ్వమును-ఆకలయతీ- త్రిప్పుచున్న-రాధా- రాధయనుగోపిక-జగత్-భువనమును- పునాతు,పవిత్రముగాజేయుగాక,తస్యాః-ఆరాధయొక్క- స్తనస్తబకచంచలలోలదృష్టిః- స్తనస్తబక-పూవుగుత్తులవంటిపాలిండ్లయందు- చంచల-సారెసారెకు ప్రవర్తించుచున్నయదియు, లోల-ఆసతోగూడుకొన్నయదియునగు-దృష్టిః-చూపుగలవాడై-దోహనధియా-దోహనబుద్ధిచేత వృషభం వృషభమును,నిరుంధన్ కట్టుచున్న-దేవోపి-శ్రీకృష్ణుడును-జగతీ-లోకమును- పునాతు-పవిత్రముగాజేయుగాక,

చ॥ భ్రమసి వారిందలంచి దధిభాండము దండవసి చురిక్తభాం।
డము మథియించు రాధయు మనంబున దత్కుచకుంభవీ।
భ్రమము దలంచి యొక్క వృషభంబును దోహనబుద్ధిఁ గట్టునా।
కమలదళాక్షుఁడుం గరుణ గాతురుగాత జగద్విధానముల్। *

తా. శ్రీకృష్ణమూర్తి యందు మనంబిడినది యగుటచే దధిభాండము
పొంతనుండిన పెరుగులేనిదని యెఱుంగక దానిని తరువంగ మథించు రాధ
యు దారాధకుచకుంభంబుల మాటిమాటికిం జంచలించు మనంబు గలవాడ
గుటం జేసి భ్రాంతిచే వృషభంబుం బిదుక నమకట్టు శ్రీకృష్ణుండును లోకంబు
బవిత్రంబుగాఁ జేయుదురుగాక యనుట. * * *

శ్లో॥ గోధూళిధూసరిత కోమలకుంతలాగ్రం
గోవర్ధనోద్ధరణకేళి కృతప్రయాసమ్।
గోపీజనస్య కుచకుంకుమముద్రితాంగం
గోవిందమిందువదనం శరణం భజామః॥ * * ౨౬

టీక. గోధూళిధూసరితకోమలకుంతలాగ్రమ్ గోధూళి గోసమ్మర్దనము వలనఁబుట్టిన రేణువులచేత, ధూసరిత ధూసరవర్ణముగలదిగాఁ జేయఁబడిన, కోమల మృదువులైన కుంతలాగ్రమ్-కేశాగ్రములుగలవాడును, గోవర్ధనోద్ధరణకేళికృతప్రయాసమ్- గోవర్ధన గోవర్ధనపర్వతముయొక్క - ఉద్ధరణ-ఎత్తుటయనియెడి- కేళి విహారమందు కృత-చేయబడిన- ప్రయాసం-ప్రయాసముగలవాడును-గోపీజనస్య గోపికాసమూహముయొక్క,కుచకుంకుమముద్రితాంగం కుచ స్తనములయందలి,కుంకుమ,అంగరాగవిశేషముచేత ముద్రిత చిహ్నితమైన- అంగమ్-వక్షము మొదలగుఅవయవములుగలవాడును- ఇందువదనమ్- ఇందు-చంద్రునివంటి, వదనం-ముఖముగలవాడును- శరణం రక్షకుడైన; గోవిందం శ్రీకృష్ణమూర్తిని, భజామః సేవిచుచున్నాము.

ఉ॥ గోపదధూళిధూసరిత కోమలకుంతలు గోపికాకుచ
స్థాపితకుంకుమాంకితవిశాలభుజాంతరుఁ బాణిపంకజా
రోపితభూమిభృద్వరుని రూఢసుఖాస్పదుఁ డందగోకులా
గోపకుమారునిందువదనున్ మదనుగ్రహ...గోచరా॥ *

తా. గోపదసమ్మర్దంబునం బొడమిన పరాగంబుచే ధూసరంబగు కేశాగ్రంబులుగలిగి గోవర్ధనోద్ధరణంబును విహారంబుచే జేయబడిన శ్రమంబుగలిగి గోపికాకుచకుంకుమంబున లాంఛితంబగు...రంబుచే దేజరిల్లుచుఁ జందురుఁబోలు నెమ్మొగంబున సమరి నాకుఁగతి కుంచై తనరుగోవిందుని సేవించుచున్నాననుట.

శ్లో॥ యద్రోమరంధ్రపరిపూర్తివిధావదక్షా
వారాహజన్మని బభూవురమీ సముద్రాః।
తం నామనాథమరవింద దృశం యశోదా
పాణిద్వయాంతరజలైః స్నపయాంబభూవ॥ * * ౨౭

టీక: వారాహజన్మని-వరహావతారమందు అమీసముద్రాః ఈసముద్రములు, యద్రోమరంధ్రపరిపూర్తివిధౌ- యత్-ఏశ్రీకృష్ణమూర్తియొక్క- రోమ-వెంట్రుకలయొక్క-రంధ్ర బిలములయొక్క, పరిపూర్తి-పూర్ణముయొక్క విధౌ- చేయుటయందు,అదక్షాః అసమర్థములు, బభూవుః అయి

వవిరెూ తం-ఆ-అరవిందదృశం పుండరీకాక్షుండైన, నాథం శ్రీకృష్ణమూర్తి ని-యశోదా- నందునిభార్య పాణిద్వయాంతరజలైః పాణిద్వయ-దోయి లియొక్క- అంతర-మధ్య మందలి,జలైః- ఉదకములచేత. స్నపయాంబభూ వ హాహా-స్నానముఁజేయించెఁగదా *

ఉ ॥ ఏయధికుండు క్రోడతనుపహించిననాతనిరోమరంధ్రముం।
దోయధులెల్లనించుహవణుల్గనసేరకయుండెనట్టివా।
రాయణుఁడర్భకాకృతినిరాగిలినందవధూటిదోయిటన్
దోయముజల్లగాదనిసితోఁగుచుచుండెని దేమిచి త్రమెూ ౭౭

తా॥ వరాహజన్మంబున నీసముద్రంబులే శ్రీకృష్ణునిరోమరంధ్రింబుఁ బూరింప సమర్థంబులు గాకపోయినవిరెూ యట్టి ప్రసిద్ధుండును బుండరీకా క్షుండునగు కృష్ణమూర్తిని యశోదాదేవి దోయిలిలోనినీటిచే స్నానముచే యించె నిదియెట్టివిచిత్రం బోయనుట. *

శ్లో॥ వరమిమముపదేశ మాదియధ్వం నిగమవనేషు నితాంతచార ఖిన్నాః। విచినుతభవనేషు వల్లవీనాముపనిషదర్థము లూఖలేబద్ధమ్॥

టీక-నిగమవనేషు-నిగమ-వేదములనియెడి, వనేషు-వనములయందు నితాన్తచారఖిన్నాః- నితాంత మిక్కిలియు,చారపరిశీలనముచేత,ఖిన్నాఃబడ లిన, హేసుకృతినః ఓవిద్వాంసులారా, వరం ఉత్కృష్టమయిన- ఇమముప దేశంయీయుపదేశమును,ఆదియధ్వ ఆదరింపుడు-వల్లవీనాంగోపస్త్రీలయొ క్క, భవనేషుగృహములయందు, ఉలూఖలేరోటియందు-నిబద్ధం కట్టబడిన ఉపనిషదర్థం ఉపనిషత్ వేదాంతములయొక్క- అర్థం అభీష్టమయినకృ ష్ణుని- విచినుత,వెతకుండు. *

చ ॥ నిగమమహావనాంతముల నేవెదకన్వ లెనంచుఖిన్నులై।
వగవగనేలనేయొ యుపాయము జెప్పెదజోయిచూడుడీ।
యగణితవల్లవీమణీగృహాంగణభూమి నులూఖలంబుతో।
డగుణనిబద్ధమై శ్రుతుల డాగినభావముగానవచ్చెడున్॥ * ౭౮

తా॥ వేదంబులను నరణ్యంబులం గ్రుమ్మరంబోడమిన దప్పిచేనాగిలిన యోవిద్వాంసులార నాపలుకొక్కండువినుండు, ఉపనిషదర్థంబు గోపికా గృహంబుల ముంగిళులయందు నవనీతచౌర్యాదికంబునఁ రోలయందు ఖలబం ధనంబుగలిగియున్నదిగాన వాగలగృహంబుల వెదకుండనుట. *

శ్లో॥ దేవకీతనయపూజనపూతః పూతనారిచరణోదకధౌతః।
యద్యహం స్మృతధనంజయసూతః కింకరిష్యతి స మే యమదూతః॥

టీక. అహం నేను దేవకీతనయపూజనపూతః దేవకీతనయ శ్రీకృష్ణమూర్తి యొక్క - పూజన పూజచేత, పూతః పవిత్రుడను, పూతనారిచరణోదకధౌతః - పూతనారి శ్రీకృష్ణమూర్తి యొక్క, చరణోదక పాదోదకముచేత ధౌతః పరిశుద్ధుడను - స్మృతధనంజయసూతః స్మృత స్మరియింపబడిన, ధనంజయ అర్జునుని యొక్క, సూతః సారథియైన శ్రీకృష్ణస్వామిగలవాడను, యది - అయినట్టులయ్యేనేని, మే నాకు సః అప్రసిద్ధుఁడైన, యమదూతః యమభటుడు కింకరిష్యతి - యేమిచేయగలడు. *

మ॥ సకలప్రార్థితదేవకీతనయపూజాపూతునిం బూతనాం।
తకపాదాంబుజవారిధౌతుని మునో నాశీక హేళీభవ।
త్ప్రకటాటోపకిటినూతునివచో రాజీవరాజస్మరుం।
దకథాస్వీతునిసన్నునాశనమున దూతత్సెరగాజూతురే॥ ౨౯

తా. దేవకీతనుజపూజనంబుచేఁ బవిత్రుండనయి పూతనాంతకుండగు శ్రీకృష్ణుని పాదోదకంబునం బరిశుద్ధుఁడనై యెల్లప్పుడును పార్థసారథియై న కృష్ణుని స్మరించుచుండనను యమభటుఁడేమి చేయుననుట. *

శ్లో॥ భాసతాం భవభయైకభేషజం
మే మనః సుహుర్ముహుర్ముహుః।
గోపవేషముపసేదుషస్స్వయం యా
పికాపి రమణీయతా విభోః॥ ౩౦

టీక. భవభయైకభేషజం - భవభయ సంసారభయమునకు ఏక ముఖ్యమైన, భేషజం ఔషధము - గోపవేషం గోపాలవేషమును - స్వయం తాను - ఉపసేదుషః పొందిన, విభోః శ్రీకృష్ణమూర్తి యొక్క, యాపికాపి అనిర్వాచ్యమైన - రమణీయతా - సౌందర్యము, మమ నా యొక్క - మానసే మనంబునందు - ముహుర్ముహుర్ముహుః మాటిమాటికిని భాసతామ్ - ప్రకాశించుగాక. *

చ॥ భవభయభేషజంబునుప్రీతి భావ్యమునై తగుగోపవేషము।
న్నపమున బూనినట్టిహరి సర్వమనోహరదివ్యరూపస్సై।
భవముమదీయభావమున భాసిలుగాతనిరంతరంబుమా।
ధవమమణీత్పృణీకరణ కౌశలపేశలతేజమొప్పఁగన్॥ *

తా. సంసారభయంబను రోగంబునకు ముఖ్యౌషధంబగు గోపవేషంబు

దనంతటనంగీకరించినశ్రీకృష్ణమూర్తియొక్క యీశ్వాచ్యమైనసౌందర్యంబు నామనంబునం బ్రకాశించుంగాకయనుట *

శ్లో॥ కర్ణలమ్బితకదమ్బమంజరీకే సరారుణకపోలమణ్డలమ్।
నిర్మలంనిగమవాగగోచరం నీలిమానమవలోకయామహే॥ ౩.౨

టీక. కర్ణలమ్బితకదమ్బమంజరీ కేసరారుణ కపోలమణ్డలమ్ - కర్ణ శ్రోత్రములయందు, లమ్బిత వ్రేలుచున్న-కదమ్బమంజరీ కడిమిపూగుత్తుల యొక్క, కేసర-కింజల్కములచేత, అరుణ-యెఱ్ఱనైన, కపోల గండస్థలము లయొక్క, మండలమ్- ప్రదేశములు గలవాడును, నిర్మలం- పరిశుద్ధుడైన వాడును, నిగమవాగగోచరమ్- నిగమవాక్- వేదాంతవాక్యములకు-అగోచరమ్-విషయుడుగానివాడునగు, నీలిమానం- నీలవర్ణుడగు కృష్ణుని,అవలోకయామహే - చూచుచున్నాము॥ఈశ్లోకార్థంబు గోపాల మంత్రరాజము యొక్క మోక్షప్రయోగ ప్రయోగం బందలి ధ్యానంబని గోపాల కల్పంబున జెప్పంబడియున్నది॥ శ్లో॥నీలోత్పల దళశ్యామం పీతవాససమచ్యుతమ్। శుద్ధస్ఫటికసంకాశ మథవాపురుషోత్తమమ్॥ ధ్యాత్వానిత్యంజపేన్మంత్రంమోక్షార్థీత్రిసహస్రకమ్॥

మ॥ చెవులన్ వ్రేలు కదంబమంజరులచే జిన్నారిచెక్కుల్ జ్వల
న్నపనంభ్యారుణితాధరికాంతిజెలువం దన్మందహాసప్రభా।
లలము ల్వెన్నెలతళ్కుజూపమృదులా లంకారుడయి వేదసం
స్తవనాగోచరుడయినశౌరియసి తచ్ఛాయన్విలోకించెదన్॥ *

తా. చెవులన్వ్రేలు కడిమి పూవుగుత్తుల కాంతిచే గెంపగు చెక్కులుగలిగి పరిశుద్ధుండయి వేదాంతా గోచరుండయి వెలయు శ్రీకృష్ణ మూర్తిం జూచుచున్నాననుట. *

శ్లో॥ సాచిసంచలితలోచనోత్పలం సామికుట్మలితకోమలాధరమ్।
వేగవల్గితకరాంగులిముఖం వేణునాదరసికంభజామహే॥ ౩.౩

టీ. సాచిసంచలితలోచనోత్పలం. సాచిఅడ్డముగను, సంచలితచలింపజేయబడిన- లోచనోత్పలంకలువలవంటికన్నులుగలవాడును, సామికుట్మలితకోమలాధరం- సామిసగము, కుట్మలితమోడ్పబడిన, కోమలమృదువగు అధరంమోవిగలవాడును, వేగవల్గితకరాంగులిముఖం, వేగత్వరయగునటుల,వల్గితసారెకునెత్తబడిన, కరహస్తముయొక్క, అంగులిముఖం అంగుళాగ్రములుగలవాడునునగు, వేణునాదరసికం వేణునాద వేణుగానముయొక్క, రసి

కం, సాగగ్రాహియైనకృష్ణుని, భజామహే సేవించుచున్నాను. *

చ॥ నిరతము నంఘ్రి మార్పడగ నిల్చి యొయ్యారపుటూరుమూపుతో౯।
దరళవిలోచనంబులు ముఖంబలర౯ దరహాసచంద్రిక౯।
స్ఫురువగు ముద్దుమోవిపర మోపి చెలంగ కరాంగుళీతతి౯।
స్ఫురరళి నటింపజేయునతి మోహనగానధురీణు గొల్చెద౯॥ *

తా. ఓరగా జేయబడిన కన్నులు చలించుచుండ నవమోష్ఠసరోరుహులాధరంబు వెలయ వేగంబుగనంగుళాగ్రంబుల వేణురంధ్రంబుల గప్పుచు విప్పుచుం జెలంగు వేణునాదరస గ్రాహియయిన శ్రీకృష్ణమూర్తిని సేవించుచున్నానట. * * * * * * *

శ్లో॥ స్యందనే గరుడమండితధ్వజే కుండినేశతనయాధిరోపితా।
కేనచిన్నవతమాలపల్లవశ్యామలేన పురుషేణ నీయతే॥ ౩౩

టీ. కుండినేశతనయా కుండిన, కుండినపట్టణమునకు యీశ ప్రభువయిన భీష్మునియొక్క, తనయా కూతురయిన రుక్మిణీదేవి గరుడమండితధ్వజే గరుడ గరుత్మంతునిచేత, మండిత ప్రకాశించుచున్న ధ్వజే టెక్కెము గలిగిన, స్యందనే రథమందు నవతమాల పల్లవశ్యామలేన నవనూతనమయిన తమాలపల్లవ నల్లకానుగచిగురువలె, శ్యామలేన నీలవర్ణుడయిన కేనచిత్పురుషేణ, వొకానొకపురుషునిచేత అనగా కృష్ణునిచేత- అధిరోపితా అధిరోపింపబడినదియై నీయతే. తీసుకొనిపోబడుచున్నది. * *

మ॥ కదనోర్వి౯ శిశుపాలుమాగధనృపద్యుమ్నాంతలాధీశవా।
ర్మదనిర్భేదవినోద మొప్పగ గరుత్మత్కేతుభాస్వద్రథా।
స్పదపీఠంబున రుక్మిణీరమణి నిశ్శంకస్థితిం దెచ్చెచే।
విదితుండటితమాలనీలపురుషు న్విశ్వంభరుం గొల్చెద౯॥ *

తా. కానుగుచిగురుంబోలె శ్యామలవర్ణంబగు శరీరంబుగల యొకానొకడయిన పురుషుండు అనగా శ్రీకృష్ణమూర్తి గరుడధ్వజంబుచే ప్రకాశించు రథంబున రుక్మిణీదేవి నెక్కించుకొని పోవుచున్నాడనుట. *

శ్లో॥ మాయాత పాంథాః పథి భీమరథ్యాః దిగంబరః కోపి తమాలనీలః।
విన్యస్తహస్తోపి నితంబబింబే ధూర్తస్సమాకర్షతి చిత్తవిత్తమ్॥ *

టీ. హేపాంథాః పాంథులారా భీమరథ్యాః, భీమరథియనునదియొక్క పథమార్గమునందు మాయాతరాకుండుడు, తమాలనీలః తమాల నల్లకానుగువలె, నీలః నల్లనయినవాడును- దిగంబరః దిగంబరుడయినవాడును,

కోపి వాకానోకఁడైన, ధూర్తమర్త్యుఁడు నితమ్బే- కటిప్రదేశవిశేష మందు, విన్యస్తహస్తోపి- విన్యస్త ఉంచఁబడిన, హస్తోపి హస్తముగలవాఁడై నను, చిత్తవిత్తం- చిత్త- మనమని యెడి, విత్త ధనమును, సమాకర్షతి- లెస్సగా గ్రహించుచున్నాఁడు. *

చ॥ పథికులు పోఁకుఁడచ్చటికిఁ బల్మఱుఁ భీమరథీపథంబునం। బృథు
లతమాలమేచకశరీరుఁడొకండు దిగంబరాకృతిం। బ్రథితకటీతటీఘ
టితపాణితలుండయి ప్రాప్తమన్మనోరథుఁడయి చిత్తవిత్తము నిరంతర
ముఁ బహరించు ధూర్తుఁడై॥ ౪౮

తా. ఓపథికులారా భీమరథీనదీమార్గంబున రాకుండుండేమనిన దిగంబరుండును దమాలనీలుండును నలగు పురుషుండు నితంబ ప్రదేశంబున గరంబులునిచికొని యుండియును ధూర్తుండై చిత్తవిత్తంబు నవహరించుగాన నా ప్రదేశంబునకు రాకుండుఁడనుట. *

రాసక్రీడాష్టకము.

శ్లో॥ అఙ్గనామఙ్గనామన్తరే మాధవో మాధవం మాధవం చాన్తరేణాఙ్గనా।
ఇత్థమాకల్పితే మణ్డలే మధ్యగస్సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః॥

టీ. అఙ్గనామఙ్గనామ్ - అంగనలయొక్క. అన్తరే- మధ్యమందు. మాధవః- శ్రీకృష్ణమూర్తియును - మాధవ మాధవమ్- పుండరీకాక్షపుండరీకాక్షులయొక్క- అంతరేణ - మధ్యమున- అఙ్గనా- స్త్రీయును- ఇత్థం - యీప్రకారముగా, ఆకల్పితే- కల్పింపఁబడిన- మణ్డలే సమూహమందు దేవకీనందనః శ్రీకృష్ణమూర్తి మధ్యగః మధ్యభూమినిఁ బొందినవాఁడగుచు- వేణునా- పిల్లనఁగ్రోవిచేత సఞ్జగౌ- సంగానము జేసెను.

గ్రంథకర్త యీపద్యము మొదలెనిమిది పద్యములచేతను
శ్రీకృష్ణుని రాసక్రీడలను వర్ణించి చెప్పుచున్నాఁడు.

చ॥ ఇరుదెసలందు నంగనలు తనకింతులు పార్శ్వములను లన్వసింపఁగాఁ।
గరములఁగవల్లిఁ జెలఁగి బలభిన్మణివిభ్రమమొంది వరమోహ
ని చిన్నెలు కరసస్థితిమండలమధ్యవర్తియై। మురళీరవంబునం జెలఁగు
మోహనమూర్తి మురారి గొల్చెదన్॥ ౩౯

తా. ఇరుదెసలందును దనకిరుగడలనిరుతుంబుల్వానీతెరగున గల్పింపఁబడిన మండలంబునం గృష్ణుండు మధ్యముననుండి ధ్వనివిశేషము నా గ్రోవిచే పిల్లఁగ్రోవిచే విశిష్టముగాను గానంబుచేసెననుట. *

శ్లో॥ కేకికేకాద్భుతానేకపంకేరుహాలీనహంసావళీ హృద్యతా హృద్యతా।
కంసవంశాటవీదాహదావానలస్సంజగౌ వేణునా దేవకీనందనః॥ ౩౯

టీ. కేకికేకాద్భుతానేకపంకేరుహాలీనహంసావళీ హృద్యతాహృద్యతా కేకినెమళులయొక్క, కేకాధ్వని శేషములయొక్క అద్భుత ఆదరించుటచేత అనేక అనేకములయిన పంకేరుహ కమలములనుండి ఆలీన లేచుచున్న హంసలంచలయొక్క ఆళిపంక్తులకు హృద్యతా సంతోషమును అహృద్యతా సంపాదించుచున్న వేణునాపిల్లనగ్రోవిచేత కంసవంశాటవీదాహదావానలః కంసవంశకంసకులమనియెడి అటవీ అడవియొక్క దాహ కాల్చుటయందు దావానలః వనవహ్నియైన దేవకీనందనః శ్రీకృష్ణమూర్తి సంజగౌ లెస్సగాగానము చేసెను. *

మ॥ తనుకాంతుల్ జలదంబటంచుశిఖిసంతానంబుగేకాస్వనం।
బునుమించ్వనియ చపిండులలితాంభోజాళిలోనుండిచ।
య్యనలేఖభ్రమనొంచినంతనముచే యంజాలువంశీమృదు।
స్వనమంగా చినకంసవంశదహనజ్వాలిహరింగొల్చెదన్॥ ౩౭

తా. నన్నేకృష్ణునిచాయందిలకించి మొగులనుచుంజెలంగు నెమళులకేకారావంబులవినినచూత వానతతిదారకొనియెనను తెలంపువదామరపిదునుండి లేవనుంకించు నంచలకిదిమేఘంబుగాదు కృష్ణుండని తెలియంజేసి సంతసంబు నాపాదించు పిల్లనగ్రోవిచె గంసునికులంబను నడవికి గార్చిచ్చగు శ్రీకృష్ణమూర్తి గానబుజేసెనట.

శ్లో॥ క్వాపివీణాభిరారావిణాకంపితః క్వాపివీణాభిరాకింకిణీనర్తితః।
క్వాపివీణాభిరామాంతరంగాపితస్సంజగౌ వేణునా దేవకీనందనః॥ ౩౭

టీక దేవకీనందనః- శ్రీకృష్ణమూర్తి క్వాపి యొకచోటను వీణాభిః వీణలచేత ఆరావిణా గానవంతుడయినవానిచే కంపితః నాట్యము నొందింపబడినవాడగుచు వేణునా పిల్లనగ్రోవిచె సంజగౌ గానముజేసెను క్వాపి యొకచోట వీణాభిరా కింకిణీనర్తితః వీణాభిరా వీణానుగుణధ్వని జేయుచున్న కింకిణీ చిరుగంటలతోడ నర్తితః నర్తనము బొందింపబడినవాడగు సంజగౌ గానముజేసెను క్వాపి యొకచోట వీణాభిరామాంతరమ్ వీణా వీణయొక్క అభిరామాంతరమ్- అభిరామ మనోహరములయిన- అంతరం గానవిశేషములుగలుగునట్టులుగా గాపితః గానము బొందింపబడినవాడగుచు సంజగౌ గానముజేసెను. * * * * * *

మ॥ ఒకచో గానలువీటువీణియలతో యుక్తంబుగా నాదువే।
రొకచో వీణెకు వియ్యమైయొనరఁజేయుంగింకిణీనాదమొం।
డొకచో వీణియతోడఁ బాడఁజతగా నుత్సాహియై యట్టినం।
దకుమారాగ్రణి వేణునాదమొనరన్ స్ఫూర్తిల్లెనుల్లాసియై॥ *

తా, ఒకచోట గానవంతులు మీటువీణియలరవంబులకుఁ దగునటుల వాయుచు వేరొకచోట వీణారవంబుగలసి మిలయునటులఁ జిఱుగంటలు మ్రోయించుచు నొకచో వీణాధ్వని వికేపంబులకుం దోడుగఁ బాడుచు దేవకీసుతుఁ డగు శ్రీకృష్ణమూర్తి వేణువుచే గానంబు చేసెకదల.

శ్లో॥ చారుచన్ద్రావళిలోచనైశ్చుమ్బితో గోపగోబృందగోపాలికావల్లభః।
వల్లవీబృన్దబృన్దారకః కాముకస్సంజగౌ వేణునా దేవకీనందనః॥

టీక ॥ చారుచన్ద్రావళిలోచనైః॥ - చారుచంద్ర- సుందరములయినభూషణములుగలగోపికలయొక్క, ఆవళిపఙ్క్తులయొక్క, లోచనైః- నేత్రముల చేత,చుమ్బితః - జూడఁబడుచున్నవాఁడును, గోపగోబృందగోపాలికావల్లభః- గోప గోపాలకులయు,గో- గోవులయు,బృదం- సమూహమునకును,గోపాలికా స్త్రీలకును, వల్లభః - ప్రభుఁడైనవాఁడును, వల్లవీబృన్దారకః - వల్లవీబృదం- గోపికాసమూహములకు, బృన్దారకః- దైవతమైనవాఁడును కాముకః-గోపికాకాముకుఁడునైన దేవకీనందనః-శ్రీకృష్ణమూర్తి, వేణునా పిల్లనఁగ్రోవిచే, సఞ్జగౌ-గానముచేసెను. *

ఉ॥ క్రేఁపులుగోపదంపతులు గేవలభక్తిభజింపనస్సరో।
రూపముగట్టు క్రేఁతలు మారుల్కోనిక్రీడయొనర్పసంభృతా.
ట్టోపదభూషలొ చెలులు సౌధములందిలకించిజూడఁగా
గోకులకువారుఁడొప్పెరసగుంభిత వేణునినాదలోలుఁడై॥ *

తా సుందరంబులగు భూషణంబు ధరించిన గోపస్త్రీల నేత్రంబుల చేఁ జూడఁబడుచు గోపికాసమూహంబులకు దైవతంబయు గోపస్త్రీకాముకుండై గోపాలగోపికా గోసమూహంబులకు ప్రభుండై వెలయు గోపాల దేవుండు వేణువుచే గానంబుచేసెనుట,

శ్లో॥ మాళీమావామిళన్మత్తభృంగీలతభిత్రపిఞ్ఛావిభ్రమమాలిగితః।
ప్రస్తగోపీకుచాభోగసమ్మీళితస్సంజగౌ వేణునా దేవకీనందనః॥

టీక, దేవకీనందనః శ్రీకృష్ణమూర్తి మాళీమాల మిళన్మత్తభృంగీలతా భితభిత పిఞ్ఛావిభ్రమమాలిగితః - మాః - సిగయందుఁ జెండిన, మాలా- పుష్ప

మాలికలయందు, మిళిత- కూడుకొన్న, మత్తభృంగీలతా- తీవియలవంటి మెలదేటిబోటులవలన, భీతభీత - భీతసదృశులయిన - ప్రియా- ప్రియురాండ్రచే, విభ్రమ. విలాసముగా గూడుకున్న భుజల, ఆలింగితః- కౌగిలింపఁబడినవాఁడగుచు- స్రస్తగోపికుచాభోగసమ్మీలితః- స్రస్త- జారుచున్న వస్త్రములుగలిగిన- గోపీ- గోపికలయొక్క, కుచ- స్తనములయొక్క, ఆభోగ - పరిపూర్ణతచే, సమ్మీలితః- ఆలింగనము చేయఁబడినవాఁడగుచు, వేణునా- పిల్లఁగ్రోవిచేత, స-జగౌ- గానముచేసెను. ❀

ఉ॥ మాలితటీ ఘటించినసుమమ్ముల వెంబడివచ్చు భృంగికా।
జాలిత ధ్వనింగలఁగి చేలములాడఁగఁ గౌఁగిలించు గో।
పాలకభీరుకోటి కుచభార మురమ్మున నానురాఁగలీ,
లాలనమానసానన విలాసుఁడు వేణువినోదము గాఁచెసఁ॥

తా. సిగలయందు జలుకింపఁబడిన యలుగుల సరంబులపై మూసకు తేఁటిమొత్తలకలికి చేలంబులూడగ నులై కౌఁగిలించు గొల్లమెరుంగు బోండ్లపాలిండ్లరాయిడి గడునుమూటిన విగ్రహంపు జెవచేఁ జెలువొందు వేణుగానంబు చేయు గోపాలదేవునిం గాంచెనుట.

శ్లో॥ చారుచామీకరాభాసభామావిభుర్వైజయంతీలతావాసితోరస్థలః।
నందబృందావనేవాసితా మధ్యగస్సంజగౌ వేణునా దేవకీనందనః॥

టీక. చారుచామీకరాభాసభామావిభుః-చారు-సుందరమయిన, చామీకర-బంగారుయొక్క-ఆభాస- కాంతివంటి కాంతిగలిగిన, భామా-లక్ష్మీదేవికి, విభుః- ప్రభుఁడైవాఁడును, వైజయంతీలతావాసితోరస్థలః వైజయంతిలతా తీవియువంటి వైజయంతి యను వనమాలికచేత, వాసిత- పరిమళించుచున్న, ఉరస్థలః వక్షస్థలముగల, దేవకీనందనః- శ్రీకృష్ణమూర్తి, నంద బృందావనేవాసితామధ్యగః నంద,నందునియొక్క, బృందావనే- బృందావనమను వనమందు, వాసితా-నివసించెడిగోపికలయొక్క, మధ్యగః-మధ్యదేశమునుండువాఁ డగుచు, వేణునా-పిల్లఁగ్రోవిచేత, సంజగౌ-గానము చేసెను. ❀

మ॥ జతలైబ గరుతీఁగెజాలకదలించంబాలుబృందావనాం । చితబిబ్బోకదతుల్యరాసగతులన్ వివిచి వాసక్రియా । చతురత్వంబున వైజయంతినటియుంచ వేణుగానస్వనా । మృతధారాపటిఁ జెలఁగు హారినెమ్మిం బ్రోచు నిమ్మోక్షమున్ ॥ ౪౦

తా. పుటపాకశోభితంబగు సువర్ణనిభంబగు శరీరకాంతిచేఁ దేజరిల్లునిందిరకు విభుండును వైజయంతియనియెడి వనమాలికచేఁ బరిమళించుచు నెడగలుగువాఁడునగు శ్రీకృష్ణమూర్తి బృందావననివాసినులగుగోపికలమధ్యంబునం జేరి వేణువుచేగానంబు జేసెననుట. *

శ్లో॥ బాలికాతాలికాతాళ లీలాలయాసంగసందర్శిత భ్రూలతావిభ్రమః।
గోపికాగీతదత్తావధానస్స్వయం సంజగౌ వేణునా దేవకీనందనః॥ ౪౧॥

టీక. బాలికాతాలికాతాళలీలాలయాసంగసందర్శితభ్రూలతావిభ్రమః। బాలికా-గోపాలబాలికలనెడి, తాళికాతాళిక త్రియలయొక్క-తాళలీలాతాళక్రియయొక్క-లయ న్యూనాధికరాహిత్యముయొక్క-ఆసంగ ఉద్యోగమందు-సందర్శితచూపబడిన-భ్రూలతా తీగెవంటికనుబొమలయొక్క-విభ్రమః విలాసములుగల దేవకీనందనః శ్రీకృష్ణమూర్తి-స్వయంతాను-గోపికాగీతదత్తావధానః-గోపికాగోపికలయొక్క-గీతగానమందు-దత్తఉంచబడిన అవధానః తత్పరత్వముగలవాఁడగుచు-వేణునా వేణువుచేత సంజగౌగానముచేసెను.

ఉ॥ తాళములుగ్గడించుపని తాకరతాళలయానుభావితా।
భ్రూలతసాపుపల్లవసరోజముఖీమృదుగానవైఖరిన్।
దాళిమి నెచ్చరించునవధానము మీరఁగ వేణుపాణియై।
లాలితగానవైభవకళా నిపుణుండగు శౌరిగొల్చెదన్॥ *

తా. తాళంబులనుగ్గడించు గోపబాలికా కరతాళంబులం గనుబొమలీలలచే మెచ్చుచు గోపికలసంగీతంబుల దత్పరంబగు మనంబుగలిగి గోపాలదేవుండు వేణువుచే గానంబు చేసెననుట. *

శ్లో॥ పారిజాతం సముద్ధృత్య రాధావయో
రూపయామాసభామాగుణైరంగణే।
శీతశీతేవటేయామునీయే తటే సంజగౌ
వేణునా దేవకీ నందనః॥　　　౪౨

టీక. దేవకీనందనః- శ్రీకృష్ణమూర్తి, రాధావయోరూపయో లక్ష్మీదేవియవయవసౌష్టవమువంటి యవయవసౌష్టవముగలిగినయట్టిన్ని-గుణైః-సౌందర్యాదిగుణములచేత, మాసభామా-మా లక్ష్మీదేవికి- సభా సమానురాలయినయొకానొకయువతిచేత, అంగణేముంగిలియందు. పారిజాతం పారిజాతతరువును- సముద్ధృత్య స్థాపించి- యామునీయే యమునాసంబంధమైన- తటే గట్టునందు- శీతశీతే- శీతసదృశమైన, వటే భాండీరమనియెడి పేరుగలన్య

గ్రోధవృక్షమందు- వేణునా వేణువుచేత సంజగౌ-గానముచేసెను.

మ॥ రమతోడన్ సమమైనకాంతిగుణముల్ రాధావయోరూపవి
భ్రమముల్ గలిగిన భామముంగిటను గల్పద్రుమమ్మున్నిల్పి యు
య్యమునాసైకతమధ్యశీతలతల న్యగ్రోధవీధిన్ ముదం
బు రసన్వేణువినోదనాదరతుఁడై నబ్జాక్షు నీక్షించెదన్॥ ౮౨

తా. నిరుపమానకాంతిగుణంబులచే బదాఱేండ్లప్రాయంబుచే దేజరిల్లు సిందిరాదేవియుంబోని యొకానొకయువతిముంగిటం బారిజాతంబు నెలవుకొల్పి యమునాతటంబున నుండు భాండీరవటతరువు నీడయందు శ్రీకృష్ణమూర్తిన్ వేణువుచే గానంబుచేసెననుట. ※

శ్లో॥ అగ్రేదీర్ఘతరోయమర్జునతరుస్తస్యాగ్రతోవర్త్మనీ।
సాఘోషం సముపైతి తత్పరిసరే దేశే కళిందాత్మజా।
తస్యాస్తీరతమాలకాననతలే చక్రంగవాంచారయన్।
గోపః క్రీడతి దర్శయిష్యతి సఖే పంథానమవ్యాహతమ్॥ ※

టీక. ఈశ్లోకంబు కర్థంబు రెండుగాన నీక్రిందవివరింపంబడుచున్నవి- హే సఖే ఓ మిత్రుండ- అగ్రే-యెదుట అయం ఈకానంబడుచున్న- దీర్ఘతరః మిక్కిలిపొడవయిన- అర్జునతరుః కదంబవృక్షము-తస్య ఆకదంబతరువుయొక్క-అగ్రతః-ముందరను వర్త్మనీ కాలిత్రోవ-సా ఆకాలిత్రోవ- ఘోషం- గొల్లపల్లియును, సముపైతి పొందుచున్నది- తత్పరిసరే-తత్ ఆవ్రేపల్లియొక్క-పరిసరే-సమీపదేశమందు- కళిందాత్మజా యమునానది-తస్యాః-ఆయమునానదియొక్క -తీరతమాలకాననతలే తీరగట్టునందు-తమాల- నల్లకానుగు చెట్లయొక్క, కాననవనముయొక్క-తలే ప్రదేశమందు- గవాం- గోవులయొక్క-చక్రంసమూహమును- చారయన్ సంచరింపజేయుచు- గోపః గోపాలుడు క్రీడతి విహరించుచున్నాడు- సః ఆగోపాలుడు- అవ్యాహతం- అక్షతమయిన పంథానం- మార్గమును- త్వాం- నినుగూర్చి - దర్శయిష్యతి- చూపెంచుచున్నాడు. [రెండవయర్థంబు] హేసఖే-ఓమిత్రుడా- అగ్రేరథాగ్రమందు దీర్ఘతరః మహోన్నతుడయినవాడును- అయం,ఈప్రసిద్ధుడయిన- అర్జునతరుః- తరువువంటి యర్జునుడు- తస్య- అయర్జునుని యొక్క- అగ్రతః-ముందర వర్త్మనీ ఉపదేశమార్గము- సా- అమార్గము- ఘోషం ఉపనిషత్తును, సముపైతిపొందుచున్నది- తత్పరిసరే తత్ ఆయుపనిషత్తుయొక్క- పరిసరే- సమీపమందు, కళిందాత్మజా- యమునానది- త

స్యాః అసదియొకటి, తీరతమాలకాననతలే. తీరగట్టున దుండు-తమాలకాన
న-కానుగయడవియొక్క- తలేప్రదేశమందు- గవాంఉపనిషద్వాక్యములయొ
కటి- చక్రంపసమూహమును చారయన్ ఆధ్యయనము చేయించుచు- గోపః
శ్రీకృష్ణమూర్తిః- క్రీడతివిహరించుచున్నాడు సఃఆకృష్ణుడు త్వాం నినుగూ
ర్చి-అవ్యాహతం, అక్షతమైన- పంధానమ్ మార్గమును- దర్శయిష్యతి.
చూపించుచున్నాడు॥ ఈశ్లోకార్థంబు గోపాలకృష్ణసార్వాకృష్ణైకాక్షరీ మం
త్రధ్యానమని సనత్కుమారసంహితయందు జెప్పంబడియున్నది, *

శ్లో॥ పార్థేదిశంత గీతార్థం ధ్యానముద్రాలిలసత్కరమ్।
రథస్థంభావయన్ జప్త్వా దశలక్షమిమంమనుం।
నోచిరల్లభతేజ్ఞానం పరమైశ్వర్యదాయకమ్। *

మ॥ అదిగో ముంగల పెద్దమద్దియటపో నాచెంతవ్రేపల్లెయు।
న్నదియాదండగళిందజాతటమునం దాపింఛభూజాళినా।
కనుపుల్మేపుచుగోపబాలకుడు నిక్కంబొప్ప గాదెల్పస।
త్పదవింబామ్నసుఖాస్పదముగా భావంబురంజిల్లెడున్॥ *

తా. ఓయిమిత్రుడా విను ముందరనొకయత్యున్నతంబగునర్జు
నతరువుగలదు దానికిముందొకకాలికొంకయున్నది యాక్రోవ వ్రేపల్లియం
గూర్చిపొందుచున్నది యప్పల్లియపొంతయమునా నదీతీరంబునంబొడవగు
కానుగయడవిలోపల నావులగుంపులమేపుచు నొకగోపాలుండు న్నాడతండ
వ్యాహతంబగు మార్గంబుజూపుననుట. ఈయర్థంబుగాక మఱియొకతా
త్పర్య విషయీభూతంబగు నర్థంబుగలదదియెట్లనిన నొకండు సంసారార
ణ్యంబునంబడి పుణ్యపాపంబులచే సంపాదింపబడిన మార్గ విశేషంబులచే
బోయిపోయి పరిభ్రమించుచు వెండియుసంసారగహనంబునబ్రవేశించి య
తిదుఃఖంబగుజీవితంబుగూర్చి బెగడునొకనికింజెప్ప నలవిగాని సన్మార్గంబు
నుపదేశించువానిం జూపుచున్నాడు. ఓయిమిత్రుండాముందర రథాగ్రంబు
నంబ్రసిద్ధుండై మహోన్నతుండై బంధులంజంపబోవుకతంబునం బొడమి
నదుఃఖంబున దగువుంబొలెజడుండయిన యర్జునుండున్నాడతనిముందట ను
పదేశమార్గంబున్నది యయ్యుపదేశమార్గంబు శబ్దప్రధానంబగు నుపని
షత్తుంబొందుచున్నది యప్పట్టునయమునాతీరంబునంబుట్టిన తమాలకాంతా
రంబుబోనికాంతిపుంజంబుండున త్తలంబున నుపనిషద్వాక్యంబులంజెప్పుచుశ్రీ
కృష్ణదేవుండు విహరించుచున్నాడతండవ్యాహతంబగుమార్గంబుజూపనట.

శ్లో॥ గోధూళిధూసరిత కోమలగోపవేషం
గోపాలబాలకశతై రనుగమ్యమానమ్।
సాయంతనే ప్రతిగృహం పశుబంధనార్థం
గచ్ఛంతమచ్యుతశిశుం ప్రణతోస్మి నిత్యమ్॥ ౪౪

టీక. గోధూళిధూసరిత కోమలగోపవేషం, గోధూళి- గోసమ్మర్దమువలనబుట్టినపరాగముచె- ధూసరిత- ధూసరవర్ణముగలదిగాజేయబడిన కోమల మృదువయిన గోపవేషం గోపాలవేషముగలవాడును- గోపాలబాలశతైః- అనేకులగుగోపాలబాలురచె- అనుగమ్యమానం, అనుసరింపబడుచున్నవాడును- సాయంతనే సాయంకాలమందు పశుబంధనార్థం పశు- ఆవులయొక్క- బంధనార్థం కట్టివేయుటకొరకు- ప్రతిగృహం గృహగృహమును గూర్చి- గచ్ఛంతం పోవుచున్న- అచ్యుతశిశుం అచ్యుతనారాయణుడనెడి శిశు బాలునిగూర్చి- ప్రణతః- నమ్రుడను- అస్మి అయితిని *

ఉ॥ గోపదధూళిధూసరిత కోమలవేషముతోడ నందలం
గోపకబాలకాలితననుంగు జతోడుగనింట నింటనుం।
గ్రేపులగట్టగాదిరుగు కృష్ణునిబాలకరాభిశోభితున్।
గోపకుమారునిందువదనున్మనమందగని నయ్యగొల్చెదన్॥ *

తా. గోవులసమ్మర్దంబునం గొడమిన ధూళిచే ధూసరవర్ణంబగు గోపాలవేషంబుగలిగి గోపాలబాలకసమూహంబులు వెంటనంటిరా ప్రేపల్లియం బ్రతిగృహంబునకుం దిరుగు గోపాలకృష్ణునింగూర్చి ప్రణతుండనయితినని *

శ్లో॥ నిధింలావణ్యానాం నిఖిలజగదాశ్చర్యనిలయంనిజావాసంభాసాంనిరవధికనిశ్శ్రేయసరసం। సుధాధారాసారంసుకృతపరిపాకం మృగదృశాంప్రపద్యేమాంగల్యం ప్రథమమధిదైవంకృతధియాం॥ ౪౫॥

టీ॥ లావణ్యానాం- కాంతివిశేషములకు, నిధిం- ఆకరమైనవాడును, నిఖిలజగదాశ్చర్యనిలయం- నిఖిలసమస్తమయిన జగత్, లోకములయొక్క- ఆశ్చర్య అచ్చెరువులకు- నిలయం ఇల్లయినవాడును- భాసాం కాంతులకు, నిజావాసం- నిజస్వకీయమైన ఆవాసం గృహమయినవాడును- సుధాధారాసారం సుధా అమృతముయొక్క, ధారాసారం జడియయినవాడును, మృగదృశాం యువతులకు సుకృతపరిపాకం సుకృత అదృష్టముయొక్క, పరిపాకం, ఫలస్వరూపమయినవాడును, కృతధియాం విద్వాంసులయొక్క, మాంగల్యం

శుభమయినవాఁడును అధిదైవం, దైవమయినవాడును- నిరవధికనిశ్రేయస
కనం ఆనందరసస్వరూపుఁడయినవాఁడును- ప్రథమం-జగత్కారణుండునగు
నకృష్ణుని ప్రపద్యే-సేవించుచున్నాను, *

ఉ॥ చక్కఁదనంబు ప్రోవు రుచి సంతతి బాల్చిన తావు లోకము।
మ్రొక్కఁ నమ్ముండదంటవికచాంబుజనేత్రలనోము పంట పెం।
పెక్కుడు సుకృత్రి ధామము నీకులకాదిమ ధామ మార్యస।
మ్యక్కృతసాధపర్వము జహార్షము నయినము గాంచి గొల్చెదన్॥ *

తా. కాంతివిశేషంబులకు నాకరంబయి యెల్లలోకంబులయు చ్పెరువు
లకునిల్లయినవాడును గాంతులకుబుట్టినిల్లయి నిరవధికానంద రసస్వరూపంబ
యియమృతంబుజడిమై వెల్లయువతులయదృష్టఫలస్వరూపంబయి జ్ఞానవం
తులకధిష్ఠానదయి వతంబయి సర్వశుభంబులకు క్షేపంబయి యాద్యంబగుచువె
లయు శ్రీకృష్ణపరబ్రహ్మంబు సేవించుచున్నాననుట. *

శ్లో॥ ఆతామ్రపాణికమల ప్రణయప్రతోద
మాలోలహారమణికుండలహేమసూత్రమ్।
ఆవిశ్శ్రమాంబుకణమమ్బుదనీలమవ్యా
దాద్యం ధనంజయరథాభరణం మహో నః॥ ౮౭

టీ॥ ఆతామ్రపాణికమల ప్రణయప్రతోదమ్- ఆతామ్ర- అంతటనెర్ర
నయిన-పాణికమల- హస్తకమలంబున ప్రణయ-ప్రేమగలిగిన- ప్రతోదం-
కశావిశేషను గలయదియు ఆలోలహారమణికుండలహేమసూత్రమ్ ఆలోల
చలించుచున్న- హార-హారములును-మణి-మణివికారమయిన- కుండల కుం
డలములును- హేమసూత్రం-బంగరు మొలనూలుగలిగినయదియు-ఆవిశ్శ్ర
మాంబుకణం ఆవిః-ప్రకాశించుచున్న, శ్రమాంబుకణం శ్రమోదకబిందువు
లుగలదియును- అంబుదనీలం-అంబుది మేఘమువలె- నీలం,నల్లనైనయదియు
ధనంజయరథాభరణం-ధనంజయ- అర్జునునియొక్క -రథ-రథము కు -భర
ణంభూషణమైన- మహః తేజము- నః మమ్మ్- అవ్యాత్ - రక్షించుగాత,

ఉ॥ కెంజిగురాకు కేలమల కించుప్రతోదము చేతఁ బూని యా।
నంజయవాజి జగత్తు నక్రియ దేర్పరుపన్నగంబున।
గ్రొజేమటూరహారమణి కుండలముల్ చలింప పనోప్పన।
య్యంజననీల తేజగు రథాభరణంబునయుంబుబోవుత॥ *

తా, కెంజిగుఁ . బోలికరంబున బ్రతోదంబు మెరయహారంబులుకుం

డలంబులుమై లనూలునుంజలియింప నెమ్మొగంబునం గొంగ్రెంజెమ్మటలూఅని
అమేఘంబుబోలె ధనంజయుని యరదంబున వెలుంగు తేజంబు ననుంబ్రోచు
గావుతయనుట, *

శ్లో॥ నఖనియమితకండూన్పాండవస్యందనాశ్వానసుదినమభిషించ
న్నంజలిస్థైః పయోభిః| అతులితతగాత్రస్తోత్ర నిస్యూతమాలిర్దశ
నవిధృతరశ్మి ర్దేవకీపుణ్యరాశిః॥

టీ, దశనవిధృతరశ్మిః దశసదంతములచేత- విధృత-ధరిఇంపబడినర
శ్మిః పగ్గములుగలవాడును తోత్రనిస్యూతమాలిః, తోత్ర మునికోలతోడ-
నిస్యూతః కూర్పబడిన- మాలిః శిరముగలవాడును నఖనియమితకండూన్
నఖ గోళ్ళచే- నియమిత నివురబడిన కండూర్ దురదగల పాండవస్యందనా
శ్వాన్- పాండవ- అర్జుననునియొక్క- స్యందన రథముయొక్క- అశ్వాన్ గు
ర్రములను అంజలిస్థైః దోయిటనున్న పయోభిః ఉదకములచేతఅనుదినం
ప్రతిదినమును అభిషించన్ స్నానము సేయించుచున్నవాడునగు దేవకీపుణ్య
రాశిః దేవకీ దేవకీదేవియొక్క- పుణ్యరాశిః పున్నియంపుబ్రోవగుకృష్ణుడుఅ
వతు రక్షించుగాక,

మ॥ తలతోత్రింబుధరించిపగ్గములుదంతశ్రేణిగీలించియు।
గ్గలికన్మోగుడించిపార్థరథకంఖాణంబులన్ద్రోయిటి।
జలముల్ నల్లినఖాలిమఇనీరువెచుర్ రక్షించునా దేవకీ।
లలనాపుణ్యఫలంబునన్నుగరుణా లంకారుగా జేయుతన్॥ *

తా, దంతంబులచే బగ్గంబులధరిఇంచి మునికోలశిరంబునం బెట్టికొని
పెంపంబడిన నెమ్మేనుకలవాడగుచు నర్జుననరదంపుగుర్రంబుల మేనులని
వురుచుందోయిటినీటిచె వానింగడుగుచు ననుదినంబు నిక్రమంబునం జేయుచు
న్న దేవకీపుణ్యఫలంబగు శ్రీకృష్ణమూర్తిననురక్షించుగాత,

శ్లో॥ వ్రజయువతిసహాయే యౌవనోల్లాసికాయే
సకలశుభవిరాసే కుందమందారహాసే।
నివసతుమమచిత్తం తత్పదాయత్తవృత్తం
మునిసరసిజభానౌ నందగోపాలసూనౌ॥ *

టీక, వ్రజయువతిసహాయే- వ్రజ వ్రేపల్లెయందలి, యువతి జవ్వను
లకు- సహాయే సహాయుండఇనవాడును- యౌవనోల్లాసికాయే- యౌవన-వ
యస్సుచేత - ఉల్లాసి ప్రకాశించుచున్న- కాయే శరీరముగలవాడును, సక

లశుభవిలాసే-సకలసమస్తమయిన, శుభశుభములరెయొక్క- విలసేలీలలుగ
లవాడును- కుందమందారహాసే-కుంద మల్లెలవంటి-మందారమందారవుష్ప
ములవంటి,హాసేనగవుగలవాడును- మునిమనసిజభావే-ముని మానులనిఱె
డి- మనసిజములనులకు- భావే నామూర్త్యయును నదగోపాలసూనోః శ్రీకృష్ణ
మూర్తియందు- తత్పదాయత్తవృత్తమ్ తత్ ఆస్వామియొక్క- పత్ పాద
ములకు-ఆయత్తఅధీనమయిన వృత్తంవ్యాపారముగల- మమ నాయొక్క- చి
త్తచిత్తము- నివసతు-ఉండుగాకనుట. *

చ॥ వ్రజయువతిసహాయునతి రాజితయౌవనకాయుమానిచి।
త్రజలజమిత్రువిస్ఫజన తానుతిపాత్రువినీలగాత్రువో।
యజదళనేత్రుగుందనిభ హాసుశుభైకదయావిలాసుస్వ।
సుజ హితు-దదంఘ్రిస్థితి జొప్పడునాదతినామతించెదన్॥ *

తా. గోపస్త్రీసహాయుండయు జవ్వనంబుచేదేజరిల్లు నెమ్మేనుగలిగి
సకలశుభవిలాసములుగలిగి మెల్లవిరులంబోలినగవు నెమ్మోగంబునంగ
నుపట్ట మహాత్మకమలంబు కుమాతారాండుండగు శ్రీకృష్ణమూర్తియొక్క పా
దంబులకధీనంబయి నామంబుండుగాతయనుట. *

శ్లో॥ అరణ్యానీమార్ద్రస్మిత మధురబింబాధర సుధాసరణ్యా
సంక్రాంతైస్సపదిమయ వేణువినదైః।
ధరణ్యాసానందోత్పులక ముపగూఢాంఘ్రికమల
శ్శరణ్యానామాద్య స్సజయతుశరీరీమధురిమా. ౪౭

టీక॥ ఆర్ద్రస్మితమధురబింబాధరసుధాసరణ్యా ఆర్ద్ర ఆర్ద్రమైనయిన స్మి
తచిఱునగవుచేత- మధురమనోజ్ఞమయిన బింబాధరదొండపండువంటియధర
మందలి సుధాఅమృతముయొక్క- సరణ్యాప్రవాహముచేత-సంక్రాంతైః-
సంక్రమించిన- వేణునినదైః వేణునాదములచేత- సపదితత్కాలము-ఉల్-అ
రణ్యానీ అరణ్యమును- మయం యలమదము లదిగాజేయుచున్నయుదియు ధ
రణ్యాభూమిచేత- సానందోత్పులకం-సంతోషపులకాంకురములతోగూడిన
ముల-ఉపగూఢాంఘ్రికమలః ఉపగూఢఆలింగనముచేయబడిన అంఘ్రికమ
లః పాదకమలములుగలయదియు-శరణ్యానాం రక్షకులలోపల ఆద్యం మొ
దటిదైనదియు, శరీరీశరీర గలిగిన-సఃఅప్రసిద్ధమైన- మధురిమాసౌందర్య
ము-జయతు- సర్వోత్కృష్టముగావర్తించుచును *

మ॥ స్మితబింబాధర మధురీకలిత వశీ దమోహనంబుచే।

సలిలస్ఫూర్తిని నిగానవంబలర బాధాంభోజనం క్తిచే।
క్షితిరోమ ంచము గ్రాం చెనోయని వితర్కింపం బ్రవర్తించున।
నృతుడుద్యన్మధురాభిరూప్యమున సర్వోత్కృష్టుడై వర్తిలుల్ ।

తా. శ్రోత్రియగుచిడునగవ్రు చేయనోహరంబగునధరబింబంబుంగలియ మృతప్రవాహంబున బోడమిన వేణునినాదంబులచే సరణ్యంబులరానందంబు ననఘున గగ్గురుపాటుచే వెలయుపులకములతోడ గాఢాలింగనంబుచేయు సాదకము లంబులగలిగి రమ్యకంబులలోపలనాద్యంబయి ప్రసిద్ధంబయిన శరీరవతిబగు సౌందర్యంబుసర్వోత్కృష్టంబుగావర్తించుననుట, *

శ్లో॥ విదగ్ధగోపాలవిలాసినీనాం సంభోగచిహ్నాంకితసర్వగాత్రమ్।
పవిత్రమామ్నాయగిరామగమ్యం బ్రహ్మప్రపద్యే నవనీతచోరమ్॥

టీక. విదగ్ధగోపాలవిలాసినీనాం- విదగ్ధసుందరులగున- గోపవిలాసినీనాం, గోపస్త్రీలయొక్క- సంభోగచిహ్నాంకితసర్వగాత్రం- సంభోగచిహ్న రతిచిహ్నములచేత- అంకితముద్రింపబడిన సర్వసమస్తమయిన-గాత్రంశరీర ముగలయదియు-పవిత్రంవిమలమయినదియు- ఆమ్నాయగిరాం- వేదాంతవాక్యములను- అగమ్యంపొందనలవిగానిదియైన-నవనీతచోరమ్-నవనీతవెన్నను-చోరందొంగిలించుచున్న- బ్రహ్మంపరబ్రహ్మమును- ప్రపద్యే భజించుచున్నాను. * * * * *

మ॥ నవలావణ్యవిలాసినీనికరనానాబంధసంబంధసం।
భవదభాంకశరీరువిశ్వపరమామ్నాయాంతవాచావిధే।
యవిహారున్నవనీతచోరునిబవిత్రాచారసంచారుని।
న్నవనాథారునిశాంతసారునిమదిం బూజింతునెల్లప్పుడున్॥ ౫౦

తాత్పర్యము. సౌందర్యవంతులగు గోపాలస్త్రీలయొక్క సంభోగచిహ్నంబులచే నంకితంబగు శరీరంబుగలిగి నిత్యశుద్ధంబయి వేదంబులచె డలియ నగమ్యంబయ్యును నవనీతచోరంబయి వెలయు బ్రహ్మంబు భజించుచున్నాననుట. *

శ్లో॥ అన్తర్గృహే కృష్ణమవేక్ష్య చోరం బద్ధ్వా కవాటం జననీం గతైకా।
ఉలూఖలే దామనిబద్ధమేనం తత్రాపి దృష్ట్వా స్తిమితా బభూవ॥ ౫౧

టీక. ఏకాచికగోపిక- అంతర్గృహే, లోపలియింటను- చోరంనవనీతంబుదొంగిలించునట్టి- కృష్ణం శ్రీకృష్ణుని- అవేక్ష్య చూచి- కవాటం- తలుపు- బద్ధ్వా బంధించి। జననీంతల్లినిగూర్చి- గతా సతిపోయినదగుచును- ఉలూఖ

లే- రోటియందు, దామనిబద్ధం-దామ. త్రాటిచేత, నిబద్ధం,కట్టఁబడిన యే
వం-ఈశ్రీకృష్ణుని, తత్రాపి అక్కడను, దృష్ట్వా- చూచి, స్తిమితా-నిశ్చే
ష్టురాలు, బభూవ-ఆయెను.

చ॥ నిలయములోనొకతుక లవనీతహారుఁ హరిఁగాంచికట్టిగాఁ।ద
లుపుబిగించియక్కొడుకుతల్లికిఁజెప్పఁగబోయియుందులా । ఖలగుణ
బద్ధుఁడౌనతనిఁగఁ గొనియాఁడివచ్చిది త్తదా।వలుగనిసారెకేకలిడన
ర్తిలునాబలుపంట.గొల్చెదఁ॥ ౫౧

తా. వ్రేపల్లియందొక గోపికలోపలియింట వెన్నదొంగిలించుచున్న
శ్రీకృష్ణదేవునింగాంచి యుయ్యెంటితలుపుమూసి యశోదాదేవికిం జెప్పరాన
క్కడరోలంగట్టఁబడియుండు శ్రీకృష్ణుఁ గాంచియూరడిలి యింటికిమగుడనే
తెంచివెన్నలేనికుండలంజూచి శ్రీకృష్ణుని కృత్యంబునకు వెఱఁగుపడియెననుట,

శ్లో॥ రత్నస్థలేజానుచరఃకుమారస్సంక్రాంతమాత్మీయముఖా
రవిందం।ఆదాతుకామస్తదలాభఖేదాద్విలోక్యధాత్రీవదనంరురోద॥

టీక. జానుచరః- జాను- మోకాళ్ళచేత,చరః-సంచరించుచున్న కు
మారః- శ్రీకృష్ణమూర్తి,రత్నస్థలే తర్నమయప్రదేశమందు, సంక్రాంతం-
ప్రతిబింబించిన, ఆత్మీయముఖారవిందమ్-ఆత్మీయా- తనసంబంధమయిన- ము
ఖారవిందమ్ ముఖకమలమును,ఆదాతుకామః గ్రహింపనిచ్ఛయించినవాఁడ
గుచు,తదలాభఖేదాత్ తత్-ఆముఖకమలము యొక్క,అలాభ-అప్రాప్తివ
లననయిన-ఖేదాత్-క్లేశమువలన, ధాత్రీవదనం-ధాత్రీ దాదియొక్క,వదనం
ముఖమును,విలోక్య-చూచి,రురోద యేడిచెను.

వ॥ ఘనరత్నస్థగితావనిన్నిజముఖాకారంబుపద్మాకృతిం।గను
పట్టంగనినవ్వితద్గ్రహణకాంక్షఁజిన్నికేల్సాఁచిచే। రనిఖేదంబునజా ను
యానముదలిర్చఁ దాదినీక్షించిరా। వముఖంబోరెడునందనందనుని
మాయాడింభకుంగొల్చెదఁ॥ ౫౨

తా. జానువులచే సంచరించు శ్రీకృష్ణమూర్తి మణివికారంబగుప్రుడ
మిస్సైఁ గ్రీడించుచునక్కడఁ బ్రతిబింబించిన తనమొగంబుకమలంబని గ్రహిం
పఁ బోయి రాకుండినఖేదంబున దాదిముఖంబుఁజూచి యేడ్చెననుట,

శ్లో॥ ఆనందేనయశోదయాసమదనంగోపాంగనాభిశ్చిరంసాశ
ఙ్కంవలవిద్విషాసకుసుమైస్సిద్ధైఃపృథివ్యాకులమ్। సేర్ష్యంగోపకు
మారకైస్సకరుణంపౌరైర్జనైస్సస్మితం యోదృష్టస్సపునాతు నో

మురరిపుః ప్రోత్క్షిప్త గోవర్ధనః॥ ౫౩

టీక యశోదయా-యశోదాదేవిచేత ఆనందేన సంతోషముతోడను, గోపాంగనాభిః గోపస్త్రీలచేతను- సమదనం మన్మథునితోఁ గూడుకొన్నటుల-సిద్ధైః సిద్ధులచేత, సకుసుమ్మైః-పుష్పములతోడ-వృద్ధిప్యా భూమిచేత ఆకులం వ్యాకులముగునటుల- గోపకుమారైః గోపాలకుమారులచేత- సేర్ష్యం ఈర్ష్యతోఁగూడుకొన్నటుల సకరుణైః - దయతోఁగూడినయట్టియు పౌరైః పురసంబంధులైన-జనైః జనులచేత సస్మితం చిఱునగవుతో గూడుకొన్నటుల యః-ఏవఁడు దృష్టః చూడఁబడియెనో- ప్రోత్క్షిప్తగోవర్ధనః- ప్రోత్క్షిప్త ఎత్తఁబడిన- గోవర్ధనః గోవర్ధనపర్వతముగలిగిన- సః ఆ ప్రసిద్ధుఁడైన-మురరిపుః శ్రీకృష్ణమూర్తి-నః-మమ్మ పునాతు పవిత్రులఁ జేయుఁగావుత.

చ॥ ముదమున నందగోపికలు మోహమునన్ జనపాళి నవ్వఁగన్।
ద్రిదశవిభుండు సాధ్వసమతిన్ వరివానల సిద్ధపుంగవుల్। పౌరలి నయ్యాకు
లత్వమున భూమియు గోపకుమారులేపునన్ । సదయతఁ బౌరులున్ గ
వరసాధరమెత్తిన చక్రి ప్రోవుతన్॥ .౫౩

తా॥ యశోదచే నానందంబునను గోపస్త్రీలచే మన్మథోద్రేకంబునను ఇంద్రునిచే సందేహంబునను సిద్ధులచే నలఘువానలం గనుగొనంతులను పౌరజనంబులచే నవ్వానంబడుటచేత నాకులంబున గోపకుమారులచే సీమనం జూడఁబడుచు నెవ్వఁడు గోవర్ధనం బెత్తెనో యట్టి శ్రీకృష్ణమూర్తి నను బవిత్రునిగా జేయుఁగాత యనుట.

శ్లో॥ ఉపాసతామాత్మవిదః పురాణాః పరం పరస్మాన్నిహితం గుహాయామ్।
వయం యశోదాశిశుబాలలీలాకథాసుధాసింధుషు లీలయామః॥

టీక. పురాణాః-పూర్వికులయిన, ఆత్మవిదః-జ్ఞానులు-గుహాయామ్-గుహాయను హృదయమందు, నిహితం-ఉంచఁబడిన పరస్మాత్-పరముకన్నను- పరం- పరమయిన తత్త్వమును ఉపాసతామ్- ఉపాసింపని వయం. మేము-యశోదాశిశుబాలలీలాకథాసుధాసింధుషు యశోదా-యశోదాదేవియొక్క శిశు బిడ్డఁడైన శ్రీకృష్ణమూర్తియొక్క బాలలీలా బాలక్రీడా సంబంధములయిన కథా కథలనియెడి సుధాసింధుషు అమృతనదులయందు. లీలయామః విహరించుచుందుము.

మ॥ దహరాకాశనివాసమావరము నాత్మజ్ఞాపలీక్షించు ప్ర।
త్యహమేఁగాంతురుగానసేకలయశో దాబాలలీలాసుధా।
లహరీవీచివరంపరంగదిసిశో ల్లాంగ్రీడించున।
న్నహనప్రౌఢిజెలంగుడెందమునసా నందంబునందించెర్॥   ౫౪

తా. పురాతనలగునాత్మవిదులు దహరాకాశంబునంబరతత్వంబునిలిపియు పాసింతురుగాత నేనల్లయశోదాశిశు డగు శ్రీకృష్ణునిబాలక్రీడలకథలనియెడియ మృతంపునదులయందు విహరించి యానందంబుగొందుచున్నాననుట.

శ్లో॥ విక్రేతుకామాకిలగోపకన్యా మురారిపాదార్పితచిత్తవృత్తిః।
దధ్యాదికంమోహవశాదవోచ ద్గోవిందదామోదరమాధవేతి॥

టీక. దధ్యాదికం-పెరుగు మొదలగువాని విక్రేతుకామా విక్రయింప వలయుననునిచ్ఛగలిగిన- గోపకన్యా గోపక న్యక- మురారిపాదార్పితచిత్తవృత్తిః మురారి శ్రీకృష్ణమూర్తియొక్క- పాదపాదములయందు-అర్పితవను ర్పింపపడిన- చిత్తవృత్తిః చిత్తవ్యాపారముగలిగినదియై, మోహావశాత్- మోహావశమువలన- గోవిందదామోదరమాధవేతి, గోవింద గోవిందాయని యు- దామోదరదామోదరాయనియు- మాధవేతిమాధవాయనియు- అటీ చక్కల- పలికెనుగదా.

*

మ॥ నవలావణ్యవిలాసినీతిలకమా నందంబునన్నందనం।
దనపాదార్పితచిత్తవృత్తిమరలిం పన్నేరకస్వీటిలో।
నవనీతాదికమమ్మ్ముచోమరవు జెందంబౌరులంగాంచిమా।
ధవగోవిందముకుందకృష్ణయనుచు ద్యన్మోహవిభ్రాంతితోన్॥ ౫౫

తా. వ్రేపల్లెయందొక్క గోపయువతి పెరుగుమొదలగువానినమ్మబో యి శ్రీకృష్ణునిపాదంబులయందు జిక్కిన మనంబుమరలింపనేరక యత్యంత మోహావంరగిలి పెరుగుమొదలగువానినమ్మమరిచి గోవిందా దామోదరా మాధవాయనియెడు నామంబులనుగ్గడించుచుం దిరిగెననట.

శ్లో॥ ఉలూఖలంవాయమినాంమనోవా గోపాంగనానాంకుచకుట్మలంవా। మురారినామ్నఃకలభస్యనూన మాలానమాసీత్త్రయమేవ భూమౌ॥   ౫౬

టీక, మురారినామ్నః-మురారిశ్రీకృష్ణుడనియెడి- నామ్నః పేరుగలిగి న- కలభస్య గున్నయేనుగునకు- ఉలూఖలంవారోలైనను. యమినాం మును లయొక్క- మనోవామనమయినను. గోపాంగనానాం-గోపస్త్రీలయొక్క కు

చతుష్కాలంవాఁడుచతుష్కాలముయిన- భూమరాభూమియం దు- త్రయ మెవ,మూ
డే- ఆలానంకట్టుకంబము- ఆనీక్ ఆమెను నూనం- నిశ్చయము.

చ ॥ మునిజనమానసా బుగహ ముంబజు బాలక బాలికామణీ।
స్తనవనజాతకోరకవి తానములూఖలమ కనుమురారిమో।
హానకలభంబునిల్పుటకు నయివి-పిన్నికట్టుకంబు నల్ ।
దనరెడునొండుకె దునికిడక్కుధరాస్థలిగల్గ నేర్చునే॥

తా. మునిజనంబుల మానసంబును గోపస్త్రీల మొగ్గలవంటి చన్ను
లవింటును రోలును నిష్పుకమియందు శ్రీకృష్ణుండను ముప్పదియేండ్లప్రాయం
బుగల గజంబునకు నిమ్మాణం గట్టుకంబంబులయ్యె నొండొక్కటికెట్లయ్యె
నిది నిక్కంబనుట,

శ్లో॥ కరారవిందేన పదారవిందం ముఖారవిందే వినివేశయంతం। వటస్యప
త్రస్యపుటేశయానం బాలంముకుందం మనసాస్మరామి॥ ౫౭

టీక. కరారవిందేన, హస్తకమలములచేత, పదారవిందం పాదకమల
మును, ముఖారవిందే ముఖకమలము నందు వినివేశయంతం ఉంచుచున్నవాని
ని, వటస్య వటవృక్షముయొక్క, పత్రేపుటమందు- శయానం శత్తమిల్లిన-
బాలం బాలుడయిన, ముకుందం శ్రీకృష్ణుని, మనసా మనస్సుచేత, స్మరామి-
స్మరించుచున్నాను.

శా॥ కేలుందామరచేబదాబ్జమెలయుం గీలించి మోమ్మామునన్।
హేలిన్నిల్పివటప్రవాళమ్మున శయ్యజోల్చు బాలునిన్ ।
లీలాలోలవిశాలలోచనునిలాలింపట్టిలాలించుచున్।
జోలల్పాడుయశోదభాగ్యమునకే శోభారుగావి చెనన్॥ ౫౭

తా. కరకమలంబునం బాదకమలం ముఖకమలంబున నిడికొని వ
టపత్రంబునం బవ్వళించి బాలుండయి వెలుగు ముకుందుని మనంబున స్మరిం
చుచున్నాననుట.

శ్లో॥ శంభోస్స్వాగతమాస్యతామిత ఇతో వామేనపద్మాసన
క్రౌంచారే కుశలం సుఖంసు పతే విత్తేశనో దృశ్యసే।
ఇత్థంస్వప్నగతస్యకైటభజితశ్శ్రుత్వా యశోదాగిరః
కింకింబాల జల్పసీతిరచితం ధూధూకృత పాతునః॥ ౫౮

టీక. హేశంభో ఓయిశివుడా, స్వాగతం కుశలమాయేమి, హేప
ద్మాసన-ఓ- పితామహుండా, వామేన- వామమార్గముచేత, ఆగచ్ఛ- ర

ముగ్ధ్న, ఇతః ఇతః ఈవ ద్వేషము న, అగ్ర్యగామి - కూర్పుండగినది, హేగ్రీ
ష్మోచ్చరే-ఓయిగు తాడా, కుశలం- క్షేమమాయేమి, హేసురపతే- ఓయి
యింద్రుడా, సుఖం-సుఖమాయేమి, హేవిత్తేశ - ఓయికుబేరుడా - నోద్య
శ స్సే-చూడఁబడ లేమి-ఇత్థమ్ - ఈప్రకారముగా - స్వప్నగతస్య -కలగను
చున్న, కైటభజితః - శ్రీకృష్ణమూర్తి యొక్క- గిరః వాక్యములను-యశో
దా- యశోదాదేవి-శ్రుత్వా విని హే బాలక - ఓయిశ్రీకృష్ణా- కింకి జల్పసి-
ఏమేమి మాటలాడితివి- ఇతి-ఇట్లని- రచితం, చేయఁబడిన థూత్కృతం థూ
థూత్కారము- నఃమమ్ము పాతు రక్షించుగాత. *

మ॥ హరరార త్మశో భంబెవాఁ పలసు భా షాధీశ మూచుండుమా। వ
రిణామంబెవు మారయింద్ర సుఖమే పోల స్త్యవీక్షింపమే। సరణిన్నిన్నఁగా
యశోదవినివ త్సా యేమియేమంచుఁ। ద్భుతముబ్బాలునకృష్ణుపయి నిడినథూ
థూంకారముల్ వో ప్రుతకః ॥ *

తా. ఓయిశివుడా నీకుగళలంబెయోపి తామహుడా యిటువచ్చిడా
పలంగూర్చుండుమా కుమారస్వామి నీకుభద్రంబెయోయింద్రా నీకుసుఖంబె
యోకుబేరుడా నీవు మాడఁబడ వేమియని నిద్రలోన సుతుడుశ్రీకృష్ణుని
యాలాపంబులవిని యశోదయేమేమిరా బాలకా యిర్విధంబునబలికెద వను
చుంజేయు థూథూత్కారంబు నన్ను బ్రోచుగావుత. *

శ్లో॥ మాతఃకింయదునాధదేహి చషకం కింతేనపాతుంపయ
స్తన్నాస్త్యద్యకదాస్తివా నిశినికాకా వాంధకారోదయే।
అమీల్యక్షియుగంనిశాప్యుపగతా దేహీతిమాతుస్ముహుః।
వక్షోజాంశుకకర్షణోద్యతకరః కృష్ణస్సవుష్ణాతునః॥

టీక కవి- ఈశ్లోకంబునయశోదాశ్రీకృష్ణులయుత్తర ప్రత్యుత్తరము
లఁజెప్పుచున్నాఁడు॥ టీ॥ హేమాతః-ఓతల్లి, హేయదునాధ ఓశ్రీకృష్ణా,కిం-
ఏమి, చషకమ్ - పానపాత్రమును, దేహి -ఇమ్మ్మ, తే- ఆపానపాత్రముచే
కిం ఏమి పయః పాలను, పాతుం పానముచేయుటకొఱకు, తత్ -అక్షీరము,
అద్య-ఇప్పుడు, నాస్తి- లేదు,కదావా- ఎప్పుడు- అస్తి,కలదు,నిశి రాత్రియం
దు , నిశా రాత్రి కావా ఏది- అంధకారోదయే - అంధకార , చీకటియొ
క్క, ఉదయే ఉత్పత్తియందు,అక్షియుగం కనుదోయిని, అమీల్యమూసుకొని
నిశాపి రాత్రియును అగతా వచ్చినది చషకం పానపాత్రమును, దేహీతి ఇ

మ్మని- మూహ౦ సారెసారెకును- మాతుః తల్లియైన యశోదయొక్క- వక్షో జాంశుకకర్షణ వ్యాపృతకరః- వక్షోజాంశుకపయ్యెదయొక్క- కర్షణలాగుట యందు ఉద్యతకరః, ఉద్యతఉద్యుక్తమయిన-కరః హస్తముగల నః అప్రసిద్ధుడయిన- కృష్ణః శ్రీకృష్ణమూర్తి నః, మమ్ము పుష్ణాతుపోషించుగావుత.

ఉ॥ అమ్మయిదేమిరాయదుకులాగ్రణిఁగిన్నెయెసంగుమేలపా।
లిమ్మనిగ్రాపలేదిపుడు డెప్పుడు రేయుదిరెట్టిదంధకా। రమ్మగునన్న
గన్మొగిచి రాతిరివచ్చెను వేగ బాలుతే। తెమ్మనితల్లిపైటవడి దియ్యు
మ కుందుడునన్నుబ్రోవుతన్॥ ౫౯

తా. ఓతల్లీయోయదుకులనాథా యేమిరాయసినబానపాత్రము నిమ్మని నదానిచేనేమనగాలుబ్రాపవనినం బాలిప్పుడులేవనిననిఁకెప్పుడనియె రాతిరి కనిననారాతిరియెప్పుడనియె నంధకారోదయమందనినంగన్నులుమిఁగిచిరాతిరివచ్చెనింకదెమ్మని తల్లిపయ్యెదచెరగు నాకర్షింపనుద్యుక్తంబగు కరంబుగలగోపాలదేవుఁడు నన్నుబ్రోచుగాతయనుట. ౪౨

శ్లో॥ కాళిందీపులినోదరేషు ముసలీ యావద్గతః ఖేలితుం
తావత్కార్పరికం పయః పిబ హరే వర్ధిష్యతే తే శిఖా।
ఇత్థం బాలతయా ప్రతారణపరశ్శ్రుత్వా యశోదాగిరః
పాయాన్నస్స్వశిఖాం స్పృశన్ప్రముదితః క్షీరేఽర్ధపీతే హరిః॥ ౬౦

టీక. ముసలీబలరామస్వామి- కాళిందీపులినోదరేషు- కాళిందీ యమునానదియొక్క, పులినయిసుకదిన్నెలయొక్క- ఉదరేషు-మధ్యప్రదేశముల యందు, ఖేలితుం విహరించుటకొఱకు యావత్ ఏంపర్యంతము గత పోయెనో తావత్ అతలోపలను హేహరే, ఓశ్రీకృష్ణా కర్పరికం బంగరుగిన్నెయందుండిన, పయః క్షీరమును, పిబ పానముచేయుము తే నీయొక్క, శిఖా సిగ వర్ధిష్యతే వృద్ధిఁబొందుచున్నది, ఇత్థం ఈరీతిని బాలతయా బాలుఁడౌటచేత ప్రతారణపరః, ప్రతారణ శిఖావర్ధనమందు పరః ఆసక్తుఁడగుచు యశోదాగిరః యశోదావాక్యములను శ్రుత్వా విని ప్రమోదితః సంతోషించినవాఁడగుచును క్షీరే క్షీరము అర్ధపీతేసతి సగము పానముచేయంబడుచుండఁగా స్వశిఖామ్ స్వ స్వకీయమయిన శిఖామ్ సిగను స్పృశన్ స్పృశించుచున్న హరిః శ్రీకృష్ణమూర్తి నః మమ్ము పాయాత్ రక్షించుఁగాత,

ఉ॥ కేళితమూభవాపులినకేళిఁజరించుబలుండు రాకముౝ।

బాలకనైఁడిగిన్నెఁగలపాల్వెసఁద్రానుముగొప్పవెండ్రుకల్ । గ్రాలునట
న్ననందసతీలోలనమాటలకుబ్బిసాముపాల్ । గ్రోలుచుఁజుంచుఁజూచు
కొనిగోపకుమారుఁడునన్నుఁబ్రోవుతన్ ॥ ౫౯

తా॥ ఓయి శ్రీకృష్ణా బలరాముండు యమునానది యిసుక దిన్నెల సమును క్రీడింపఁబోయె నతండు రాకమున్న బంగరుగిన్నె యందలిపాలఁ ద్రావుము శిగ పెరుగునని యశోదమాటలువిని బాల్యంబుగాన సిగ పెరుగుటయందాసక్తుఁ డగుచు నప్పాలు సగంబు ద్రావి పెరిగినదో లేదోయనిసిగ చూచుకొను శ్రీకృష్ణమూర్తి నన్నుఁ బ్రోచుఁగాతయనుట, *

శ్లో॥ కైలాసోనవనీతతి క్షితిరియం ప్రాగ్జగ్ధమృల్లోష్టతి। క్షీరో
దోపినిపీతదుగ్ధతిలసత్స్మేరే ప్రఫుల్లేముఖే। మాత్రాజీర్ణధియాదృఢం
చకిత యా నష్టాస్మిదృష్టఃకయాధూ ధూ వత్సకజీవజీవ చిరమిత్యుక్తోవ
తాన్నోహరిః॥ ౬౦

టీక॰ లసత్స్మేరే లసత్-ప్రకాశించుచున్న, స్మేరే॰ చిఱునగవుగలిగిన, ముఖే. శ్రీకృష్ణముఖము ప్రఫుల్లేసతి-వికసించినదియగుచుండఁగా, కైలాసః. కైలాసపర్వతము, నవనీతతి-వెన్నవలెనాచరించుచుండఁగా, ఇయం-ఈ. క్షితిః-భూమి, ప్రాగ్జగ్ధమృల్లోష్టతి ప్రాగ్జగ్ధ పూర్వమందుఁభక్షింపఁబడిన, మృల్లోష్టతి-మట్టియుండవలెనాచరించుచుండఁగా, క్షీరోదోపి-పాలకడలియును, నిపీతదుగ్ధతి నిపీత. పానముచేయఁబడిన, దుగ్ధతి - పాలవలెనాచరించుచుండఁగా ఆజీర్ణధియా. ఆజీర్ణబుద్ధిచేత- దృఢం దృఢముగాను-చకితయా-భయపడినయట్టి- మాత్రా-తల్లియైనయశోదచేత- కయా - ఏవ్వరిచేతను దృష్టః- చూడఁబడితినో॰ నష్టాస్మి- నష్టురాలనయితిని- సోవత్సక - ఓయికృష్ణ- ధూధూ-ధూధూకారము- చిరం చిరకాలము జీవజీవ-జీవింపుమా- ఇతిఈ ప్రకారము-ఉక్తః- చెప్పఁబడిన హరిః- శ్రీకృష్ణమూర్తి- నః- మమ్మ- అవతాత్-రక్షించుఁగావుత. *

చ॥ నవిచిననవ్వువెన్నెగమునన్ ధరభక్షితమృత్తుగాఁబయో।
వనధినిపీతదుగ్ధ సమవస్థితిగ న జత ద్రివెన్నగాఁ। గనిభ్రమఁజెల్లనే
చెలువగాంచెనొదృష్టిగనంచునంబుధీ। వనటనధూత్కృతుల్ నినువ
వర్తిలుపనిప్రాపుగాంచెదన్॥ ౬౧

ఒకనాఁడు యశోద కృష్ణునినోరు చూచి యందు కైలాసాదులఁగ

నుపడవానినవనీతాదులుగానెంచి తనకుమారుఁడుద్రమించిన యనియన్నియుశీర్ణముగాలేదు, ఎవ్వతెచూచినందున దృష్టితాఁకెనో నేనేమిసేతును చెడిపోతునని మూఁకుంచి ధగాధగాకారపూర్వకముగా నోబాలుఁడా చిరకాలము నివు జవింతువుగాకయని దీవింప వెలుంగ కృష్ణుఁడువమ్ముఁబ్రోచుఁగాక యనుట.

శ్లో॥ కించిత్కుఞ్చితలోచనస్యపిబతఃపర్యాయపీతం స్తనం। సద్యఃప్రస్నుతదుగ్ధబిందుమపరంహస్తేనసమ్మార్జతః। మాత్రా కాంగులి లాలితస్యచుబుకే స్మేరాననస్యాధరే। శౌరేః క్షీరకణాన్వితానిపతితా దంతద్యుతిః పాతునః॥ ౬౨

టీక- పర్యాయపీతం-పర్యాయ- వరుసగా-పీతం యథాతథా-త్రాగఁబడినట్లుగా- స్తనం-ఒక స్తనమును-పిబతః పానముసేయుచున్నట్టినిన్ని కించిత్కుఞ్చితలోచనస్య- కించిత్-కొంచెము-కుఞ్చిత- వంచబడిన-లోచనస్య నేత్రముగలయట్టిన్ని- సద్యఃప్రస్నుతదుగ్ధబిందుమ్-సద్యః-అపుడు.ప్రస్నుత-కారుచున్నట్టి- దుగ్ధబిందుమ్-పాలబిందువులుగలిగిన అపరమ్ మఱియొక స్తనమును హస్తేన చేతితో సమ్మార్జతః-స్పృశించుచున్నట్టిన్ని మాత్రా తల్లిచేత, చుబుకే- గడ్డమునందు, ఏకాంగులిలాలితస్య- ఏకాంగులి-ఒకవ్రేలిచేత లాలితస్య లాలింపఁబడినట్టిన్ని, స్మేరాననస్య- చిఱునవ్వుతోఁగూడినముఖము గలయట్టి, శౌరేః కృష్ణునియొక్క, అధరే-మోవియందు, నిపతితా పడియున్నట్టి క్షీరకణాన్వితా-పాలబిందువులతోఁగూడినట్టి- దంతద్యుతిః- దంతకాంతి నః మమ్ము పాతు రక్షించుఁగాక. *

చ॥ ఒకకుచమానిపాలిఱియ నొక్కకుచంబొకకేలఁబూనియా
ముకుళితనేత్రుఁడై జనని ముద్దునకుంజుబుకంబు వ్రేలనే
ట్లుకముగనంటమోవిబిరికటంబగులేనగవొప్పశౌరిని
గ్గకనసమేతదంతరుచితత్పరతన్మనుబ్రోచుగావుత॥

తా. ముందొకచన్నుద్రాగి తగువాలమఱియొక చన్నుద్రాగునవుడుకన్నులనుగొంచెముమంచుకొని యొకచేతితోవాత్సల్యమువలన బాలుగారుచున్నట్టియొకచన్నుస్పృశించుచునుండఁగ నప్పుడుతల్లియొకవ్రేలిచే గడ్డము పట్టిలాలింపఁగ నవ్వుచున్నటిచిన్నికృష్ణునియొక్క మోవియందు బాలబిందువులతోఁగనుపడుచున్న చిరునవ్వునన్నురక్షింపవలయ ననుట. *

శ్లో॥ ఉత్తుంగస్తనమండలోపరిలసత్ప్రాలంబముక్తామణేరంతర్బింబితమింద్రనీలనికరచ్ఛాయానుకారిద్యుతిః। లజ్జావ్యాజముపేత్య న

ద్రమవదనాస్పష్టం మురారేర్వపుఃపశ్యంతీ ముదితాముదేస్తుభవతాం
లక్ష్మీర్వివాహోత్సవే।   ౬౩

టీక. వివాహోత్సవే, వివాహరూపమయినయుత్సవకాలమందు,ల
జ్జావ్యాజం- సిగ్గునువ్యాజమును- ఉపేత్యపొం-ది. నమ్రవదనా నమ్రవంగియు
న్నవదనా-ముఖముగలయదియై- ఉత్తుంగస్తనమండలోపరిలసత్ప్రాలంబము
క్తామణేః, ఉత్తుంగఉన్నతములయిన. స్తనచన్నులయొక్క- ఉపరిపయిన-ల
సత్ ప్రకాశించుచున్న- ప్రాలంబహారముయొక్క,ముక్తామణేః- ముత్యముల
యొక్క- అంతఃనడుమ-బింబితంప్రతిఫలించుచున్న- ఇంద్రనీలనికరచ్ఛాయా
నుకారిద్యుతిః- ఇంద్రనీలసీలమణులయొక్క, నికరసమూహముయొక్క, ఛా
యాకాంతిని- అనుకారిఅనుకరించుచుచున్న- ద్యుతిఃకాంతిగల మురారేఃశ్రీ
కృష్ణునియొక్క- వపుః దేహమును- స్పష్టంస్వచ్ఛముగ- పశ్యంతిచూచుచు
న్నదియు, ముదితాసంతోషముపొందియునయిన- లక్ష్మీఃరుక్మిణీరూపిణియైన
లక్ష్మీదేవి-భవతాంమీకు- ముదేసంతోషముకొరకు- అస్తుఅగుంగాక. ❋

మ॥ హరినీలచ్ఛవిగోరుశౌరిమృదుదేహచ్ఛాయవక్షోరుహా।
పరిముక్తామణియందుగన్వశద్రపా వ్యాజంబునంబెండ్లికన్।
తుకుదాగావునమోముఁవాంచకొని సంతోషస్థితిం జెందునిం।
దిరమాకీపుతనిష్టసంపదదయా దృష్టిన్విలోకించుచున్॥ ❋

తా. రుక్మిణీదేవివివాహకాలమందు గృష్ణునిఁజూడవలయునను నభీ
ప్రాయముగలదియై లజ్జాతిశయమువలనముఖంబును వంచుకొనునవుడు తన
కంఠమందువిలసిల్లుహారపుముత్యములయందుఁ ప్రతిబింబరూపముగాగనుప
డునాశ్రీకృష్ణు నీలమణిచ్ఛాయమెఱయు దివ్యమూర్తినిగనుగొని మనోరథసి
ద్ధిబొందెను- అట్టిరుక్మిణిమీకుసంతోషంబులొసంగుగాక యనుట. ❋

శ్లో॥ కృష్ణేనాంబగతేనరంతుమధునా మృద్భక్షితాస్వేచ్ఛయా
తద్యంకృష్ణకఏవమాహముసలీ మిథ్యాంబపశ్యాననమ్।
వ్యాదేహీతివిదారితేశిశుముఖే దృష్ట్వాసమస్తంజగ
మాతాయస్యజగామవిస్మయపదం పాయాత్సనఃకేశవః॥ ౬౪

టీక. హేఅంబ-ఓయమ్మా- రంతుంఆటలాడుటకు- గతేనపోయినట్టి
కృష్ణేనకృష్ణునిచేత- స్వేచ్ఛయాతనయిచ్ఛచేత- మృత్ మన్ను- భక్షితాభ
క్షింపబడినది [అనిబలభద్రుండుచెప్పగావిని] హేకృష్ణాఓయికృష్ణా తథ్యం
యథార్థమా [అనియశోదచెప్పగావిని[ఏవ-ఇట్లు- కః ఎవ్వఁడు- అహచెప్ప

ను [అనికృష్ణుడుపలుగానందుకు] మాసలీబలరాముడు [అనియశోద యుత్త రముచెప్ప నదివిని] మిథ్యాఅబద్ధము- ఆననంనోటిని- పశ్య చూడుము (అని కృష్ణుడుపలుకగావిని) వ్యాదేహి తెరువుము, ఇతిఅని [యశోదపలుకుటవిని] విదారితే తెరవబడిన శిశుముఖే బాలరూపుడయిన కృష్ణునినోటియందు- సమస్తసకలమయిన జగత్ లోకమును- దృష్ట్వాచూచి. యస్యయొక్కనియొక్క- మాతా-తల్లియేనయశోద- విస్మయపదం ఆశ్చర్యస్థానము-జగామపొందినదో సః అటువంటి- కేశవః శ్రీకృష్ణుడు- సః మమ్ము పాయాత్-రక్షించుగాక, ❋

మ॥ మనుభక్షించితె కృష్ణ యెవ్వరని రమ్మా యన్న యెవ్వాడె చెక।
గొనునా మోమదికల్ల చూపుమనుచు న్నోరెత్తవిశ్వంబులె।
ల్లనుగన్పించిననింత పెల్లదిన నీలాగయ్యెనాశ్చర్యమం।
చుచు వీక్షింపయశోదగాంచినగు కృష్ణుం గాంతునశ్రాంతమున్॥ *

తా॥ ఓయికృష్ణా మన్నారగించితివాయనియశోద యడుగ కృష్ణుండమ్మా యెవ్వరట్లు చెప్పిరనియె బలరాముండు చెప్పెన తల్లి చెప్పనదికల్లనో టంజూడుమని చెప్పి సకలజగంబులకును నికిపట్టగు తనవక్త్రము జూపి నిజ మాతయగు యశోదనచ్చెరువుకలుగంజేయు కేశవుండు మిమ్ముంబ్రోచుగాత యనుట.

శ్లో॥ స్వాతీసపత్నీకిలతారకాణాం
ముక్తాఫలానాంజననీతిరోషాత్।
సారోహిణీనీలమనూనరత్నం
కృతాస్పదంగోపవధూకుచేషు॥ ౬౫

టీక తారకాణాంనక్షత్రంబులకు సపత్నీ సవతియైనట్టి స్వాతీస్వాతీనక్షత్రము- ముక్తాఫలానాంముత్యంబులకు జననీఉత్పాదకము- ఇతిఅని-రోషాత్ రోషమువలన- సారోహిణీరోహిణీనక్షత్రము- గోపవధూకుచేషు-గోపవధూగోపస్త్రీలయొక్క- కుచేషుగుబ్బలయందు- కృతాస్పదం-కృతచేయబడిన- అస్పదంస్థానముగలిగినట్టి- నీలంనీలవర్ణమైన- రత్నంరత్నమును- అనూత-కనెను. ❋

ఉ॥ తారలకెల్లనుం సవతి దానగుస్వాతివిశుద్ధమౌక్తికో।
దారమణుల్ గనంగనిని జాత్మననూయవహించిరోహిణీ।
తారకగాంచెగోపవనితా కుచకోరకహారసంగతిం।
జేరినకృష్ణునాయకమణిం దివికోటిఘృణిస్మదంబునన్॥ ❋

తా॥ శ్రీకృష్ణమూర్తి రోహిణీనక్షత్రమందవతరించెను గావున దాని నుత్ప్రేక్షించుచున్నాడు. యెట్లనగా స్వాతిముత్యములను త్పాదించి ప్రసిద్ధిబొం దెను గదా దానికి సమానమైన నేను దానికధికమయిన ప్రసిద్ధిబొందవలయునని తలంచి రోహిణీనక్షత్రము శ్రీకృష్ణుడను నీలరత్నమును గనెనని తోచుచున్నది రత్నము స్త్రీలకుచంబులపై విలసిల్లును. ఆటువలెనీరత్నంబును గోపికలకుచంబు లయందు బ్రకాశించుచున్నది. ఇందువలన ముత్యములకంటె రత్నము విశేషము గావున స్వాతికంటె రోహిణి యాధిక్యమును బొందెను స్వాతిముత్యములను గ నుట స్వాతిప్రదేశమందు గురియు వానబిందువులు ముత్యములౌనని ప్రతిపాది స్పుటరత్నశాస్త్రమువలన స్పష్టము ఇదియునుంగాక స్వాతిముక్తముక్తిపొం దినవారలకు నఫలఫలముకాని వారలకగనుచున్నది. యీరోహిణి యోముక్తులకు ఫలరూపమయినట్టి నీలమణి గనుచున్నదియనియు నొకతాత్పర్యము ధ్వనించుచున్నది.

శ్లో॥ నృత్యంతమత్యంత విలోకనీయం కృష్ణం మణిస్తంభగతం మృగాక్షీ। నిరీక్ష్య సాక్షాదివకృష్ణమగ్రే ద్విధా వితేనే నవనీతమేకమ్॥ ౬౬

టీక. నృత్యంతం- నర్తనము చేయుచున్నవాడును. అత్యంతవిలోకనీయం- అత్యంత- మిక్కిలి, విలోకనీయం చూడదగినవాడును. మణిస్తంభగతమ్. మణిస్తంభ రత్నస్తంభమును. గతం [ప్రతిబింబరూపముగ] పొందినవాడును. కృష్ణం కృష్ణుని. మృగాక్షీ యశోద. అగ్రే యెదుట సాక్షాత్ యథార్థమయిన- కృష్ణమివ కృష్ణునివలె నిరీక్ష్య జూచి. యేకం ఒకటియైన- నవనీతం వెన్నను. ద్విధా రెండుఖండములుగాను- వితేనే, చేసెను. *

మ॥ ప్రకటానందవిచిత్రనాట్యపరుడౌ బాలున్విలోకించుచు।
జకితాలోకకురంగలోచనమణిస్తంభంబులో నికరూపై।
నకుమారున్వలెదోచనీడచెలువొందంగాంచి భాగించె వా।
త్సకరాంభోజమునందునున్న నవనీతంబు వ్యోర్చ రెండుగన్॥ ౬౬

తా॥ యశోద కృష్ణుడాడుచుండగా వాని ప్రతిబింబమును రత్నస్తంభమునందు జూచి యథార్థమయిన కృష్ణుడని తలచి వెన్నముద్దను రెండు ముద్దలుగా బంచెననుట. *

శ్లో॥ వత్స జాగృహి విభాతమాగతం జీవకృష్ణ శరదాం శతం శతం। ఇత్యుదీర్య సుచిరం యశోదయా దృశ్యమాన వదనం భజామహే॥ ౬౭

టీక. హేవత్స వో బిడ్డా, విభాతం ప్రాతఃకాలము. ఆగతం వచ్చెను

జాగృహి - మేల్కొనుము, హేకృష్ణ - ఓకృష్ణ , శతం అనేకమైన శరదామ్ సంవత్సరములయొక్క శతంను టియుండు జీవ - జీవింతువుగాక, ఇతి, ఈ లాగున ఉదీర్య చెప్పి సుచిరం బహుకాలము యశోదయా - యశోదచేత, దృశ్యమానవదనమ్ దృశ్యమాన చూడఁబడినవదనంముఖము గలిగినకృష్ణం శ్రీకృష్ణుని భజామహే భజించుచున్నాము

ఉ॥ వెన్నయుఁ బాలు ద్రాగుదువు వేగ మలెమ్ము కుమార తెల్లవా।
రెన్నఁగ నతండ్రిని మరి పకు లేఁది వేలయేండ్లును।
కన్నులఁ జూయువమ్మోదు ముఖంబ దయట న యశోదఁ జూచున।
వెన్నుని ముద్దునెమ్మనము వేడుక మీర భజింతు నెప్పుడున్॥

తా॥ యశోదాదేవి ప్రేమించియున్న శ్రీకృష్ణునిఁ కృష్ణా తెల్లవారెను మేల్కొమ్మని లేపి చిరంజీవయని దీవించి వానిముఖముఁ జూచి సంతోష పడెను అట్టి శ్రీకృష్ణుని ధ్యానించుచున్నానట-

శ్లో॥ ఓష్ఠం జిఘ్రన్ శిశురితి ధియా చుమ్బితో వల్లవీభిః।
కణ్ఠం గృహ్ణన్నరుణితపదం గాఢమాలిఙ్గితాఙ్గః।
దోష్ణాం లజ్జాపదమభిమృశన్నఙ్కమారోపితా।
త్మా ధూర్తస్వామీ హరతు దురితం దూరతో బాలకృష్ణః॥

టీక- శిశురితి బిడ్డండను ధియా బుద్ధిచేత వల్లవీభిః గోపస్త్రీలచేత, చుమ్బితస్సన్ చుంబనము చేయఁబడినవాఁడై అరుణితపదమ్ అరుణితపరంగా జేయఁబడిన పదం ప్రదేశముగలుగునట్టుగా ఓష్ఠమ్ అధరమును, జిఘ్రన్ సీత్కారపూర్వకముగా గ్రహించుచును గాఢమ్, దృఢముగా, ఆలింగితాఙ్గస్సన్ ఆలింగిత కౌఁగిలింపఁబడిన అఙ్గస్సన్ - దేహముగలవాఁడై కంఠమ్ కంఠమును గృహ్ణన్ ఆలింగనము సేయుచును అఙ్కమ్ ఒడిని ఆరోపితాత్మా ఆరోపి, తపెక్కింపఁబడిఁ ఆత్మాసన్ దేహముగలవాఁడై లజ్జాపదం లజ్జాస్థానమును దోష్ణాం చేతతో అభిమృశన్ స్పృశించుచున్నవాడును ధూర్తస్వామి ధూర్తవిటులకు, స్వామిఅధిపతియైనవాఁడులగు, బాలకృష్ణః బాలకృష్ణుడుడు తంపాపమును దూరతః దూరమున, హరతు హరించుగాక

ఉ॥ బాలుఁడటంచు ముద్దులిడు బాలలఁబట్టుక మోవినొక్కుకెం।
గేలఁ దెమల్చి సన్నఖని కేతనమంకము మీఁద నుంపఁగా।
ల్బాలునటంచు నెత్తినఁ జంగవఁ బట్టుక కౌగిలించు గో।
పాలకధూర్తశేఖరుఁడు పాపముఁ బాపి కృతార్థుఁ జేయుతన్॥

తా॥ గోపికలు చిన్నిబిడ్డఁడనితలఁచి ముద్దిడఁగా మహావిటుని వలె వారలమోవి నొక్కరగాఁబంటిగిఱుతులగుబుసటులఁజుంబనము సేయుచుబిడ్డఁ డనియాలింగనము సేయువారల నాలింగనము సేయుచు నొడియందెత్తిపెట్టు కొనఁగాఁజఘనస్థానమగు మదనగృహముం గేలస్పృశించుచు వినోదకారుఁడైన బాలకృష్ణుఁడుపాపములనుబోగొట్టుంగాకయనుట. *

శ్లో॥ ఏతేలక్ష్మణజానకీవిరహితం మాంఖేదయంత్యమ్బుదామర్మాణీవచఘట్టయంత్యలమమీక్రూరాః కదమ్బానిలాః । ఇత్థంవ్యాహృతపూర్వజన్మచరితం యోరాధయావీక్షితస్సేర్ష్యాశఙ్కితయాసనస్సుఖయతుస్వప్నాయమానోహరిః ॥ ౭౯

టీక- హేలక్ష్మణ-ఓలక్ష్మణ ఏతే-ఈ, అమ్బుదాః- మేఘములు-జానకీవిరహితమ్, జానకీ సీతచేత విరహితం- నావ్యెడఁబాసిన-మాం ప్రతి-నన్నుగూర్చి-ఖేదయంతి-దుఃఖించుచున్నవి క్రూరాః-క్రూరములైన అమీ-ఈదమ్బానిలాః-కడిమిపువ్వులవాయువులు మర్మాణి-మర్మస్థానములను-అలం-మిక్కిలి-ఘట్టయంతీవచ-ప్రహరించుచున్నవి ఇత్థం-ఈలాగుగ వ్యాహృతపూర్వజన్మచరితం యథాతథా- వ్యాహృత-చెప్పఁబడిన-పూర్వజన్మ పూర్వజననముయొక్క-చరితంచరిత్రములుగలునట్టులుగా, స్వప్నాయమానః-స్వప్నముఁ నుభవించుచున్నవాఁడు, సేర్ష్యాశఙ్కితయా సేర్ష్య-అసూయతోఁగూడి నట్టులు-ఆశఙ్కితయా సందేహపడుచున్న రాధయా, రాధచేత వీక్షితః చూడఁబడినవాఁడునగు హరిః కృష్ణుడు, నః మమ్ము సుఖయతు-సుఖవంతులుగా జేయుగాతఁ. *

శా॥ అన్నాలక్ష్మణ జానకీ హితు నన్నంభోధర శ్రేణియీ । వన్నంపుల్ గాలిగాలిమర్మములనొంచం జొచ్చెనంచుంబురా । ఖిన్నత్వం బునచింపనీన పెనుపుల్ గీల్కొన్నచిత్తంబుతోఁ । దన్నుల్ రాధికగాంచఁ గాగలనంతంగూర్కు వాఁడేలుతన్ ॥ ౭౦

తా. కృష్ణుఁడొకనాడుకలలోలక్ష్మణునిజూచితనకుసీతావిరహకాలమందు మేఘములును జల్లనిగాలియుమిక్కిలి బాధకంబులై యున్నవి యనితనరామావతారచరిత్రము సెప్పవినిరాధాదేవి వేఱువని తయందితనకిప్రీతియధికముగనున్నదియని యోర్వలేనితనముతోఁగృష్ణునిజూచెను. అట్లుచూడబడినకృష్ణుడుమాకుసుఖముఁగలుగజేయుగాకయనుట. *

శ్లో॥ ఓష్ఠంముఞ్చ నహారేబిభేమిభవతా పాన్త్యైర్ధ తాపూతనాకం

తాశ్లేషమముంజహీహిదళితావాలింగనేనార్జునౌ । మాదేహిచ్ఛురి
తంహిరణ్యకశిపుర్నీతోనఖైఃపఞ్చతామిత్థంవారితరాత్రికేళిరవతాల్ల
క్ష్మ్యాపహాసాద్ధరిః॥ ౭౧

టీక- హాహా రేఓయి కృష్ణా ఓష్ఠం అధరమును- ముఞ్చ-విడువుమా, బిభేమి-భయపడు చున్నాను. భవతా-నీచేతను- పానైః-పానములచేత,పూతనా-పూతనయనురక్కసి, హతా- చంపబడెను, అముంకంఠాశ్లేషం-ఈకంఠాలింగనమును,జహీహి విడువుమా, బిభేమి- భయపడుచున్నాను, ఆలింగనేన- కౌగిలింతచేత,అర్జునౌమద్దిచెట్లుదళితౌకొట్టబడినవి,ఛురితం నఖక్షతమును,మాదేహి-చేయకుము-బిభేమి భయపడుచున్నాను- హిరణ్యకశిపుః హిరణ్యకశిపుడు నఖైః, గోళ్ళచేత, పఞ్చతాం.మృతిని-నీతః-పొందింపబడెను, ఇత్థం ఈప్రకారముగా, లక్ష్మ్యాః- రుక్మిణీదేవిచేత ,అపహాసాత్ - అపహాసమను హేతువువలన, వారితరాత్రికేళిః వారిత- నివారింపబడిన, రాత్రికేళిః- నిశాక్రీడగల, హరిః- శ్రీకృష్ణమూర్తి, అస్మాన్, మమ్మును,అవతాత్ -రక్షించుగావుత. ※

ఉ॥ అమ్మకచెల్లమోవిచవియానకు పూతనసోలెఁగ్రోలఁగా ।
గ్రమ్మకురొమ్ముబల్మినిథరంబడెమద్దులుగానగోటిచేఁ । జిమ్మకుమీహి
రణ్యకథచేమదిభీతిలెనంచుఁదచ్చునల్ । బ్రమ్మచుగేళిమాన్పరమ
బైకొనికూడినశౌరిఁగొల్చెదన్॥

తా, ఓకృష్ణాయోష్ఠంబువిడువుము నీవుచుంబనంబుచేసినపూతనపడిసెనాలింగనంబుచేయుకుము నీయాలింగనంబు నమద్దికవగూలెనక్షతంబు జేయకుము హిరణ్యకశిపుండు నీనఖంబుల వ్రేటుపడి కూలెగావున భయంబగుచున్నది యనుచు నపహాసంబు గాపలుకు లక్ష్మీదేవింబైకొనిక్రీడించునారాయణుండు నన్ను రక్షించుగాక యనుట- *

శ్లో॥ రామోనామ బభూవ హుంతదబలా సీతేతిహుంతౌ పితు
ర్వాచాపంచవటీవనేవిహరతస్తామాహరద్రావణః ॥ నిద్రార్థంజననీ
కథామితిహరేర్హుంకారతశ్శృణ్వతస్సౌమిత్రేక్వధనుర్ధనుర్ధనురితివ్యగ్రాగిరఃపాతునః॥ ౭౨

టీక- హేకృష్ణ ఓకృష్ణుడా , రామోనామ - రాముడని యొకరాజు, బభూవ- ఆయెను- అనియశోదకథ చెప్పగా హుం హుంకార ధ్వనిచే నంగీకరించెను తదబలా తత్ ఆశ్రీరామునియొక్క అబలా , భార్య , సీతే

తి సీతయను నెలంత, బభూవ ఆమెను, హ-హమ్మనెను, తత్పితుః తత్ ఆశ్రీరాముని యొక్క, పితుః తండ్రియైన దశరథుని యొక్క, వాచా-వాక్యముచేత, పఞ్చవటీవనే పంచవటీవనమందు, విహరతః విహరించుచున్న, తామ్ ఆ శ్రీరాముని యొక్క భార్యయైన సీతను, రావణః-రావణాసురుఁడు అహరత్-హరించెను. ఇతి యీప్రకారముగ నిద్రార్థమ్ నిద్రవుచ్చుటకొఱకు, జననీ తల్లిచేఁజెప్పఁడియెడు కథామ్- కథను, హుంకారతః హుంకారమువలన, శృణ్వతః-వినుచున్న, హరేః శ్రీకృష్ణమూర్తియొక్క, హే సౌమిత్రే-ఓలక్ష్మణా, ధనుర్ధనుః ధనుస్సు ధనుస్సు, క్వేతి యెక్కడనని యెడు, వ్యగ్రాః-భ్రమతో చ్చరితములయిన- గిరః వాక్యములు. వః మమ్ము-పాతు రక్షించుగావుత.

మ॥ ఇలరాఘవుఁడొప్పవానినతియ య్యోసీతవారిన్వనం।
బులకుంబంచెగురుండటచు నిదురం బొందించునయ్యాఁబవ।
లుడానుకొని రావణుండుమహిజం గొంపోయెనాను ల్కవి।
ల్విలు దేలక్ష్మణయంచుబల్కుహరియుక్తోక్తివర్గంబొప్పుతన్॥

తా. ఒకనాడు యశోదాకుమరుని నిద్రపుచ్చుటకయి కథఁ జెప్పంబూనిరాముండను నొకరాజుగలడతనికి సీతయను నొకయువతిగలదు రాఘవుడుతండ్రిపనుపువనయ్యాగనంగూడి పంచవటీప్రదేశంబున గుమ్మరంగని రావణుండనువాడు సీతనపహరించెననఁగొనుచు నభ్రిమంబున నోలక్ష్మణావిల్విలు విలుదెమ్మని యెనట భ్రమతోచ్చరితంబులగు శ్రీకృష్ణవచనంబులు సమ్రోచుగాతమనుట. *

శ్లో॥ బాలోపిశైలోద్ధరణాగ్రపాణి
ర్నీలోపినీరంధ్రతమఃప్రదీపః।
ధీరోపిరాధానయనావబద్ధో
జారోపిసంసారహరః కుతస్త్వమ్॥ ౭౦

టీక. హే కృష్ణ-ఓకృష్ణుఁడ, త్వం నీవు-కుతః యెందువలన- బాలోపి బాలుఁడవయినప్పటికిన్ని- శైలోద్ధరణాగ్రపాణిః- శైల గోవర్ధనాచలము యొక్క. ఉద్ధరణ యెత్తుటయందు అగ్రవ్యగ్రమయిన- పాణిః హస్తముగలవాఁడవయి వి- నీలోపి నల్లనివాఁడవయినను- నీరంధ్రతమఃప్రదీపః। నీరంధ్ర దట్టమయిన. తమః అంధకారమునకు- ప్రదీపః దీపమైనవాఁడవయితివి- జారోపి జారుఁడవైనప్పటికిని- సంసారహరః సంసారమును హరించుచున్నవాఁడవయితివి ధీరోపి ధైర్యవంతుఁడవయినప్పటిని రాధానయనావబద్ధః- రాధా- రా

ధికరయొక్క- నయననేత్రములకొఱకు-అవబద్ధః వశుడవయినవాడవు-అసి ఐతివి.

ఉ॥ బాలుడవయ్యుశైలమొక పాణితలంబున దాల్చినిల్పఁగా।
జాలుటపాపపుంజములు జారుడవయ్యుహరించుటక్ మహా।
నీలతను డవయ్యునతినిర రగాఢత మఃప్రతీపమై।
వాలుటధైర్యశాలివయి రాధకుజిక్కుటవింతిగాహరీ॥ *

తా. బాలుండవయ్యుగోవర్ధనంబు గరాగ్రంబున దాల్చుటయుఁ గల్ల నిసమ్మోహంగలవాడవయ్యు గాఢాంధకారంబునకుదీపంబుబోలెనుండుటయు జారుండవయ్యు సంసారదుఃఖంబులబోనడంచుటయు ధీరుండవయ్యు రాధకు వశ్యుడయినుండుటయు నివియొంతయువింతయగుచున్నది యనుట. *

శ్లో॥ బాలాయనీలవపుషే నవకింకిణీక
జాలాభిరామజఘనాయ దిగంబరాయ।
శార్దూలదివ్యనఖభూషణభూషితాయ
నందాత్మజాయనవనీత ముషేనమస్తే॥ ౭౪

టీక. నీలవపుషే-నీలనల్లనయిన- వపుషే.శరీరము గలవాడును. నవకింకిణీకజాలాభిరామజఘనాయ నవనూతనములయిన కింకిణీకచిఱుగంటలయొక్క-జాలసమూహము చేత అభిరామసుందరమయిన జఘనాయకటిపుశోభ గల గలవాడును- దిగంబరాయదిగ బరుడయినవాడును- శార్దూలదివ్యనఖభూషణభూషితాయ, శార్దూలపులియొక్క- దివ్యశ్రేష్టమైన- నఖ గోటికెంపులిగోరనియెడు- భూషణసొమ్ముచేత-భూషితాయఅలంకరింపబడినవాడును నవనీతముషే వెన్నదొంగిలించుచున్నవాడును- నందాత్మజాయ నందునికొమరుడయినవాడును- బాలాయ బాలుడైనవాడునైన- తేనీకొఱకు- నమః-నమస్కారము. *

చ॥ అలఘుకసిరిక కణాగులందెలుమువ్వలురావిరేకసం।
కలపులిగోరుదామెతుక కుస్తిదవుమ్మోలగాలుమద్దికా।
యలుఁగలనందనందనుది గంబరుజానుకటీతటోజ్జ్వలం।
బ్విలసితనీలదేహునవనీతహరుండగు బాలుగొల్చెదన్॥ *

తా. నల్లనైననెమ్మేనును జిఱుగంటలుచేసోయగంబుగనొప్పుచుండుమలుంగలిగిదిగంబరుండై పులిగోరుసొమ్మునంజెలంగు వెలుంగుచు వెన్నదొంగిలించుచుండు బాలుంటగునందసుతుననెనుత్రెమొక్కెదననుట.

శ్లో॥ పాణౌపాయసభక్తమాహితరసం బిభ్రన్ముదాదక్షిణే।

సవ్యే శారదచంద్రమ ణ్డలనిభం హైయ్యంగవీనం దధత్।
కంఠే కల్పిత పుండరీకనఖము ప్యుద్దామదీప్తింవహన్।
దేవో దివ్యదిగంబరో దిశతు వ స్సౌఖ్యం యశోదాశిశుః॥　　　౭౫

టీక. సవ్యే-డాపలి- పాణౌ హస్తమునందు- అహితరసం- అహిత ఉంచబడిన- రసం మధురరసముగల- పాయసభక్తం పరమాన్నమును. ముదా సంతోషముచేత- బిభ్రత్ ధరించుచున్నవాడును దక్షిణేవలపలి- పాణౌ కరమునందు- శారదచంద్రమణ్డలనిభం- శారద శరత్కాలసంబంధమైన చంద్రమండలచంద్రమ ణ్డలముతోడ- నిభం సమానమైన హైయ్యంగవీనం- సద్యోఘృతమును- దధత్ వహించుచున్నవాడును కంఠే గళమందు- ఉద్దామదీప్తం-ఉద్దామ అతిశయమైన- దీప్తి కాంతిగల కల్పితపుండరీకనఖమపి కల్పి కల్పింపబడిన పుండరీకనఖం పెపులిగోరును వహన్ వహించుచున్నవాడును- దివ్యదిగంబరః దివ్యదిగంబరుడైనవాడును- యశోదాశిశుః యశోదబిడ్డడునైన దేవః శ్రీకృష్ణమూర్తి- వః మాకు. సౌఖ్యం సుఖమును- దిశతు ఇచ్చుగాక.

మ॥ అలడాకేకశరన్మృగాంకనిభమౌ హైయ్యంగవీనంబును।
వ్వాలికేలన్ రసయుక్తపాయసము గ్రీవ బద్ధచామీకరో।
జ్జ్వలశార్దూలనఖ బనంబుకటి చక్రంబు బెంపారంగని।
చ్చలు గ్రీడించు యశోదపట్టి కరుణన్ సౌఖ్యంబు మాకీవుతన్॥　　　*

తా. డాకేలమధురసప్రధానంబగు పరమాన్నంబును వలకేల గ్రొత్తయగునేతి ముద్దను ధరియించి పులిగోరు గళంబున వేలుంగదిగంబరుడై వెలయు గోపాలదేవుండెల్ల సౌఖ్యంబుల నొసంగుంగాతయనుట.　　　*

శ్లో॥ కిం కిణికిణికిణిరభసైః రింగణైఘువి రింగణైస్సదాటంతిమ్। కుణుకుణుకుణు పదయుగళం కంకణకణభూషణం హరిం వందే॥　　　౭౬

టీక. కిం కిణికిణికిణిరభసైః కింకిణి చిరుగంటల యొక్క- కిణికిణికిణి యనెడి- రభసైః ధ్వనులుగల రింగణైః స్ఖలనములచేత- అంగణభువి ముంగిలియను ప్రదేశమందు సదా యెప్పుడును- అటంతమ్ సంచరించుచున్నవాడును- కుణుకుణుకుణుపదయుగళం, కుణుకుణుకుణు- కుణుకుణని యెడి ధ్వనితోగూడిన- పదయుగళం పాదద్వంద్వముగలవాడును, కంకణకరభూషణం-కంకణక కణ యనియెడి- కరభూషణం కంకణములుగలవాడును. హరిం- శ్రీకృష్ణమూర్తి-గూర్చి- వందే నమస్కరించుచున్నాను,　　　*

చ॥ గణగణ మొక్కడైన కర కంకణనిక్వణనంగు నిమ్ముగు౦।

కణుకణునాదనాదములకుందగు హేమమణీ పద్ధకిం।
కిణికిణి నాదసంభ్రమము గీడ్పడదాటుచు నందుమందిరాం।
గణమునసంచరించునయ గారవు ముద్దులబాలుగొల్చెదన్॥ *

తా, కిణికిణీయనెడు నాదంబులచె జిఱుగంటలు మ్రోయగు కణకణనియెడి రావంబులగాలియందియలు మ్రోయం గణకణయునియెడి నినదంబునసం గడియంబులు రవళియొసర్పనందుని ముంగిటియందు గ్రుస్సరుప తంగూచిన మొగ్గకెదనట. *

శ్లో॥ సంబాధేసురభీణామంబా మాయాసయంతమనుయాంతీం। లంబాలకమవలంబేతం బాలంతనువిలగ్నజమ్బాలమ్॥ ౭౭

టీక సురభీణాం-గోవులయొక్క, సంబాధే సమ్మర్దనమందు- అనుయాంతీం వెండిగావచ్చుచున్న అంబాంతల్లిని ఆయాసయంతం-ఆయాసము నొందించుచున్నవాడును లంబాలకం లంబ వ్రేలుచున్న అలకంచూర్ణకుంతలములుగలవాడును- తనువిలగ్నజంబాలం- తనుశరీరమునందు-విలగ్నకూడుకొన్న- జంబాలంబురదగలవాడును- తం అప్రసిద్ధుడయిన బాలం బాలకృష్ణమూర్తిని- అవలంబే-ఆశ్రయించుచున్నాను॥ *

ఈశ్లోకార్థంబుగోపాలకృష్ణసంపత్కృష్టాక్షరీ మంత్రధ్యానమనిసనత్కుమారసంహితయందు జెప్పబడియున్నది॥ *

శ్లో॥ పంచహాయనమీశానం ధావమానం వ్రజాంగణే।
కింకిణీనూపురగ్రీవా కర్ణభూషోజ్జ్వలంస్మరేత్॥ ౭౭

ఉ॥ బాలకకేళినాలగుమి బల్మరునాడగవెంబడిం।
దాలిమిలేకరాగునుగునం బరువెత్తులలాటభాగలం।
బాజకుజక్రవాతిశకటాదివిఘాలకువంగలగ్న జం।
బాలకుబాలకుంతలతు బాలికదిక్కటలోకపాలకున్॥

తా. నసిగ్గంబున నెర్రముంగురులు వ్రేల నమ్మోనంబురదకలయుం బెరసియుండదనతల్లివెంట నేతేర గునగునంబరువిడు బాలకృష్ణమూర్తినాశ్రయించున్నానట.

శ్లో॥ ఆశ్చోతపిఞ్ఛచూడం నశ్చోతసౌజన్యవల్లీవలయమ్। అధరమణినిహితవేణుం బాలగోపాలమనిశమవలమ్బే॥ ౭౮

టీ॥ అశ్చోతపిఞ్ఛచూడం-అశ్చోత-ఓప్పుచున్న- పిఞ్ఛ నెమలిపురితోగూడిన, చూడం సిగగలవాడను, నశ్చోతసౌజన్యవల్లీవిలయం- నశ్చో

త సంగ్రహింపఁబడిన- సౌజన్య- సుజనభావముగలవల్లవీవలయం- గోపస్త్రీ సమూహముగలవాఁడును, అధరమణినిహితవేణుం - అధరమణి - మణివంటి యధరమందు నిహిత-ఉంచఁబడిన వేణుం- పిల్లనఁగ్రోవిగలవాఁడును- గోపాలం- గోపరిపాలకుఁడైన బాలం- బాలకృష్ణమూర్తిని అవలమ్బే అశ్ర యించుచున్నాను

మ॥ విలసత్పింఛవతంసుఁడై చిగురుమోవి న్వేణువుం జేర్చి కం।
దళితాలాపసుధాపరంపరలచేతం జేతనాచేతన। వ్యాలకున్నిశ్చలతా
చలత్వములఁ బెంపుల్ గూర్చునగ్గోపికా। లలితాంగీసుజనత్వవైభవునిఁ
గొల్వంగాఁ దగుగోపాలకున్॥

తా, పింఛము నలంకరింపఁబడిన నెమలిపురి మెఱయ నధర మణియందుంచిన వేణువు వెలుంగ గోపస్త్రీ సుజనభావంబు గ్రహించుచు గోపరిపాలకుండై వెలయు బాలకృష్ణు నాశ్రయించుచున్నా నుట

శ్లో॥ ప్రహ్లాదభాగధేయంనిగమమహాగుహాంతరాధేయమ్।నర
హరిపదాభిధేయంవిబుధవిధేయంమనూనుసంధేయమ్॥

